
epaper.vaartha.com

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years

WWW.VAARTHA.COM
హైదరాబాద్ సిటీ
fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-1-2018 గురువారం సంపుటి :23 సంచిక : 341 పేజీలు :16 వెల : 5.00



పత్రికా స్వేచ్ఛకు సుప్రీంకోర్టు గట్టి మద్దతు

పరువు నష్టం పేరుతో పత్రికలను వెంటాడొద్దు

2లో

1984 సిక్కుల ఊచకోత కేసులపై

పునర్విచారణ

186 కేసులను తిరిగి విచారించాలన్న ధర్మాసనం

ముగ్గురు సభ్యులతో మరో ప్రత్యేక దర్యాప్తు బృందం

సభ్యుల పేర్లను సూచించాలంటూ కేంద్రానికి సుప్రీం కోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ,జనవరి10,ప్రభాతవార్త: 1984లో ఢిల్లీ పరిసర ప్రాంతాలలో జరిగిన సిక్కుల ఊచకోతపై నమోదైన కేసులలో 186కేసులను అప్పటి సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) ఎలాంటి నేర విచారణ జరపకుండానే మూసివేసిందని.. ఇప్పుడు ఆ కేసులపై విచారణ చేపట్టేందుకు మరో సిట్‌ను ఏర్పాటు చేయాలని బుధవారం సుప్రీంకోర్టు పేర్కొంది. ఢిల్లీ సిక్ గురుద్వారా మానేజ్‌మెంట్ కమిటి సభ్యుడు గుర్లాద్ సింగ్ ఖలోన్ 293 సిక్కుల ఊచకోత కేసులను త్వరగా విచారించాలని ఆదేశించాలని సుప్రీంలో పిటీషన్ దాఖలు చేసారు. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం పిటీషన్‌ను విచారిస్తూ..మొత్తం 241 కేసులు నమోదవ్వగా అందులో 186కేసులను ఏలాంటి నేరపరిశోధనకు ఆదేశించకుండానే మూసివేసిందని గుర్తించినట్లు ధర్మాసనం తెలిపింది. ధర్మాసనమే ముగ్గురు సభ్యులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేస్తుందని సభ్యుల పేర్లను సూచించమని కేంద్రాన్ని సుప్రీం ఆదేశాంచింది. రిటైర్డు హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఒక రటైర్డు న్యాయమూర్తి,ఒక సిట్టింగ్‌న్యాయమూర్తి సభ్యులుగా ఉంటాని బుధవారం కేంద్రానికి ఆదేశాలు జారీ చేసింది.1984లో మాజీ భారత ప్రధాని ≫2

ప్రభుత్వం నూతన సంవత్సరం నుంచి ప్రారంభించిన 24 గంటల నిరంతర కరెంట్ సరఫరా విషయంలో రైతులకు జరిగే మేలు ఎలా ఉన్నా, ఈ విషయంపై అధికార టిఆర్ఎస్, ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల నేతల మధ్య విమర్శల మంటలు పెరిగాయి. విద్యుత్ పోరాటంలో ఎత్తులు పైఎత్తులతో ప్రధాన పార్టీలు వ్యూహ రచన చేస్తున్నాయి. అధిక రేటుకు విద్యుత్ కొనుగోలుతో ఖజానాపై భారీగా భారం పడుతున్నదని, ఇందులో కుంభకోణం దాగిఉందని కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతూ లోటుపాట్లపై బహిరంగ చర్చకు సవాల్ చేశారు. దీనికిప్రతిగా తాము సిద్ధమని టిఆర్ఎస్ నేతలు బాల్కసుమన్ తదితరులు ప్రతిసవాల్ విసిరారు. దీనిపై రేవంత్ స్పందిస్తూ తేదీ సమయం ప్రకటించి, స్థలం విషయంలో టిఆర్ఎస్ నేతలు ముందుకు రావాలని ఎక్కడైనా తాము చర్చకు సిద్ధమని రేవంత్ ప్రకటించారు. దీంతో విద్యుత్ కొనుగోలు, సరఫరా, ప్రభుత్వంపై భారం వంటి సమస్యలు ప్రజల దృష్టికి వెళ్లి పరిస్థితి ఆసక్తికరంగా మారింది.

'కరెంటు' వార్!



చర్చకు రా..!

ఎవరివి కరెంటు దొంగ లెక్కలో తేల్చుకుందాం! తప్పతే ముక్కు నేలకు రాస్తావా?: రేవంత్‌రెడ్డికి టిఆర్ఎస్ ఎంపి బాల్కసుమన్ సవాల్ !!

6లో

నేను రెడీ

12న వస్తా.. ప్రగతి భవన్‌కు రావాలో ఎక్కడికి రావాలో మీరే చెప్పండి... 24 గంటల విద్యుత్ వెలుగుల

వెనక చీకటికోణం రేవంత్‌రెడ్డి



మళ్లీ ఓట్ల గల్లంతు

నిర్లక్ష్యంగా ఓటర్ల సవరణలు

మారని ఓటరు సవరణ పద్ధతులు

టెక్నాలజీ ఉపయోగించినా అదేతీరు

సిబ్బందికి శిక్షణ లేకపోవడం

పరిశీలనకు గడువు తక్కువ

క్షేత్రస్థాయి సమస్యలను పట్టించుకోని ఉన్నతాధికారులు

హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: చట్ట సభలకు తమతమ ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడానికి, దేశ పౌరునిగా గుర్తింపు ఉండటానికి అతి కీలకమైనది ఓటు హక్కు. మరి ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతుసై పెద్ద దుమారం వ్యక్తమవుతున్నా పాలన యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నది. పైగా కొత్తగా పేర్లు నమోదు చేసుకోవడానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అధికారులు, ఈ ప్రక్రియలో నిర్లక్ష్యంగా వ్యహారించడం వల్ల ఆశించిన ఫలితం రావడం లేదు. తమ తమ పార్లీలకు సంబంధించిన ఓట్లను కావాలని ఏరి వేస్తున్నారని స్వయంగా ఆయా రాజకీయ పార్టీల నేతలు బహిరంగ విమర్శలు చేస్తున్నప్పటికీ వారిలోవిశ్వాసం పెంచి, లోటుపాట్లను అరికట్టి వారిలో విశ్వాసం పెంచే చర్యలు తీసుకోవడం లేదు. పైగా ప్రతి ఎన్నికల సమయంలోనూ ప్రజలు తమ పేర్లు ఓటర్ల జాబితాలో గల్లంతు కావడాన్ని ప్రస్తావిస్తున్నా... ఓటర్ల సవరణ సందర్భంగా అధికారులు పకడ్బందీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించలేకపోవడం వల్ల లోటుపాట్లు సరిదిద్ధడంలో సమర్థవంతంగా వ్యవహారించలేకపోవడంతో పరిస్థితిలో మార్పు కనబడటంలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఏర్పడుతుండగా జంటనగరాల్లో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఓటర్ల ≫2

పెండింగ్ నిధులివ్వండి



బుధవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి సురేష్ ప్రభుతో భేటీ అయిన మంత్రి కెటిఆర్

నిమ్స్‌కు రూ.1500కోట్లు.. స్పైస్ పార్కుకు రూ.20కోట్లు విడుదల చేయండి

తెలంగాణ ప్రభుత్వం దావోస్ సదస్సుకు రండి

కేంద్ర మంత్రి సురేష్‌ప్రభును కోరిన మంత్రి కెటిఆర్

పార్లమెంటేరియన్ సమావేశంలో పాల్గొన్న మంత్రి కెటిఆర్

హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం తరుపున దావోస్ సదస్సుకు రావాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి సురేష్ ప్రభును రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు కోరారు. బుధవారం ఢిల్లీలోని ఉద్యోగ భవన్‌లో కేంద్ర మంత్రి సురేష్ ప్రభును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలకు సహకరించాలని కోరారు. అనంతరం మంత్రి కె.తారకరామారావు మాట్లాడుతూ దేశంలోనే టిఎంఐపాస్, ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో తెలంగాణ రాష్ట్రం ముందజలో ఉందన్నారు. దేశానికి ఆదర్శవంతంగా అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ ప్రభుత్వం తరుపున దావోస్ సదస్సుకు రావాలని కేంద్ర మంత్రిని ఆహ్వానించగా, తప్పకుండా వస్తానని హామి ఇచ్చారని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌లో ఫార్మాసిటీ ఏర్పాటుకు కావాల్సిన నిమ్జ్ స్టేటస్, ఫార్మాసిటీ అభివృద్ధికి రూ.1500కోట్లు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. నిజామబాద్ స్పైస్ పార్కుకి రూ.20కోట్లను కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ ప్రకటించిందని, ఈ నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరినట్లు తెలిపారు. హైదరాబాద్-వరంగల్, హైదరాబాద్- రామగుండం, హైదరాబాద్-బెంగుళూరు పరిశ్రమల కారిడార్లకు కావాల్సిన నిధు లను కేటాయించాలని సురేష్‌ప్రభుకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో మెగాలెదర్ పార్కు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించబడిందని, తెలంగాణకు మెగా లెదర్ పార్కును కేటాయించాలని కోరామన్నారు. ఫిబ్రవరి 22, 23న హైదరాబాద్‌లో నిర్వహించే బయో ఆసియా సదస్సుకు గౌరవ అతిథిగా కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి సురేష్ ప్రభును ఆహ్వానించామని, ప్రభుత్వ ఆహ్వానం మేరకు పాల్గొంటారన్నారు. అంతకుముందు కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి సుష్మాస్వరాజ్ ఆధ్వర్యంలో జరిగిన పిఐఓ పార్లమెంటేరియన్ (భారత సంతతి పౌరులు) సమావేశంలో రాష్ట్ర ఎన్ఆర్ఐ సంక్షేమ శాఖ మంత్రి కెటిఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు అందించారు. దేశంలోనే పాస్‌పోర్టుల వెరిఫికేషన్, ఇమ్మిగ్రేషన్ విషయాల్లో తెలంగాణ ప్రభుత్వం ముందు వరుసలో ఉందని కేంద్ర విదేశాంగ మంత్రి ప్రశంసించారన్నారు. పశ్చిమాసియాల దేశాలలో చాలామంది తెలుగువారు ఉన్నారని, ఈ నేపథ్యంలో అక్కడ రాయబార కార్యాలయాల్లో నలుగురు చొప్పున తెలుగు ట్రాన్స్‌లేటర్లను నియమిస్తే బాగుంటుందని సమావేశంలో సూచించినట్లు తెలిపారు.యెమెన్, లిబియాలాంటి దేశాల్ల చిక్కుకున్న భారతీయులను వెనక్కి తీసుకువచ్చినా, ఆ దేశాల్లో దక్కే వేతనాలను చూసి మళ్లీ బాధితులు పర్యాటక, ఆరోగ్య వీసాలపై అక్కడికి వెళ్తున్నారని తెలిపారు. ఇకపై సరైన వీసా లేకుండా అవే దేశాలకు బాధితులు పలు మార్లు వెళ్లే వారి పాస్‌పోర్టును ఐదేళ్ల రద్దు ≫2

ఇది బిసినామ సంవత్సరం

బిసిల సమగ్రాభివృద్ధికి పక్కా ప్రణాళిక

మంత్రి జోగురామన్న



హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: ఇది బిసినామ సంవత్సరమని బీసీ సంక్షేమం, అటవీ మంత్రి జోగు రామన్న అన్నారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో బీసీ సంక్షేమం, అటవీ, పర్యావరణ అభివృద్ధి సంస్థల క్యాలెండర్‌ను, బీసీ సహకార సమాఖ్యల వెబ్‌సైట్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీసీల సమగ్రాభివృద్ధికి పక్కా ప్రణాళికలను రూపొందించామన్నారు. బీసీ వర్గాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్ళేందుకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు దిశానిర్దేశం చేశారని, అందుకు అనుగుణంగా బీసీ ప్రజా ప్రతినిధులంతా కలిసి ప్రణాళికలను రూపొందించినట్లు ≫2

పెట్టుబడి సాయానికి ఎకరాల పరిమితి లేదు

నగదుకై త్వరలో ఢిల్లీకి: మంత్రివర్గ ఉప సంఘం ఛైర్మన్ పోచారం



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కేబినెట్ సబ్‌కమిటీ సమావేశం దృశ్యం

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: పంట పెట్టుబడి సాయం విషయంలో ఎకరాల పరిమితి లేదని మంత్రివర్గ ఉపసంఘం ఛైర్మన్, వ్యవసాయ శాఖ మంత్రి పి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. పంట పెట్టుబడి పథకంపై సచివాలయంలో బుధవారం క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ పంట పెట్టుబడి పథకంలో నగదును రైతులకు ఏవిధంగా చేర్చాలనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా 551 మండలాల్లోని 624 గ్రామాలకు చెందిన 62,377 మంది రైతుల నుండి అభిప్రాయాలను సేకరించామన్నారు. చెక్కుల ద్వారా పంపిణీకి మెజారిటీ రైతులు మొగ్గ చూపారని చెప్పారు. రైతుల అభిప్రాయాలను తుది నివేదిక రూపంలో ముఖ్యమంత్రికి సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతీ సీజనులో రైతులకు ముందస్తు పెట్టుబడిగా ఎకరానికి నాలుగు వేల రూపాయలు అందివ్వాలనే పట్టుదలతో ప్రభుత్వం ఉందన్నారు. వచ్చే వానాకాలం నుండి ముందస్తు పెట్టుబడిగా ఎకరానికి నాలుగు వేల రూపాయలు ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. రైతుల కోసం ఇంత పెద్ద ఎత్తున వేల కోట్లరూపాయలను రైతులకు గ్రాంటుగా ఇవ్వడం దేశంలోనే ఇది మొదటిసారని పేర్కొన్నారు. మరే ఇతర రాష్ట్రం కూడా ఇటువంటి సాహసాన్ని చేయకపోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. పెట్టుబడుల కోసం రైతులు అప్పులు చేసి ఇబ్బందులపాలు కాకూడదన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన తర్వాత కేటగిరి ఎ కింద రాష్ట్రంలో 71.75 లక్షల మంది రైతు ఖాతాలు ఉన్నాయని, వీరి ఆధ్వర్యంలో 1.42 కోట్ల ≫2



పెట్రో 'మంట'!

గరిష్ట స్థాయికి డీజిల్ రేట్లు

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: పెట్రో ధరలు మళ్ళీ పైపైకి ఎగబాకుతున్నాయి. వినియోగదారుల నడ్డివిరిచేలా డీజిల్ ధర గరిష్టస్థాయికి పెరిగింది. దీంతో ధరలు దిగివస్తాయనుకున్న వినియోగదారులకు తీవ్ర నిరాశ ఎదురయ్యింది. బుధవారం హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్ దర రూ. 74.78 కాగా డీజిల్ లీటరు రూ.66.07కు చేరుకుంది. ముందటిరోజుతో పోల్చుకుంటే డీజిల్ ధర లీటరుకు 17 పైసలు, పెట్రోల్ 10పైసలు పెరిగింది.ధరల పెరుగుదల పైసల్లోనే కనిపిస్తున్నా వాహనచోదకులకు నడ్డి విరిచేలా ఉన్నాయన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇదిగో దిగివస్తాయి అంటూ పెట్రో ధరలపై ఊదరగొట్టిన కేంద్రంభారాన్ని తగ్గించాల్సింది రాష్ట్రాలేనని చేతులు దులుపుకుంది. పెట్రోల్, డీజిల్ పై ఆయా రాష్ట్రాలు విధిస్తున్న వ్యాట్‌ను 5% మేర తగ్గించుకోవాలని ఉచిత సలహా ఇచ్చింది. సుంకాన్ని కేవలం రెండు రూపాయలు ≫2

26న పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ

నకిలీలకు అవకాశం లేకుండా

18రకాల భద్రతా ఫీచర్లు

భూరికార్డుల డిజిటలైజేషన్ కోసం టెండర్లు, నేడే ప్రిబిడ్డింగ్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 10: ఈ నెల 26న పట్టాదార్ పాస్ పుస్తకాలను టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్లకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా ఆవిష్కరింపచేసేందుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. నకిలీలకు,ట్యాంపరింగ్‌కు అవకాశం లేకుండా 18 రకాల భద్రతా ఫీచర్లతో భూయాజమాన్య హక్కుపత్రంతో కలిపి పట్టాదార్ పాస్ పుస్తకాలను సిద్ధం చేస్తున్నారు. భూరికార్డుల ప్రక్షాళనలో 71లక్షల75వేల 096 లక్షల రైతుల ఖాతాలపై స్పష్టత వచ్చింది. వీరికి సంబంధించిన వ్యవసాయ భూమి కోటీ 42 లక్షల ఎకరాలు ఉండగా, మరో 12 లక్షల ఎకరాల భూమి వ్యవసాయ యోగ్యం కానీ భూమిఉన్నది. ఈ భూములన్నింటికీ కొత్తపట్టాదార్ పాస్‌పుస్తకాలు అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.అయితే కొత్తపాస్ పుస్తకాలను ముద్రించి, సరఫరా చేయడం కోసం రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ టెండర్లను పిలిచింది. ఈనెల 11న ప్రిబిడ్డింగ్ సమావేశాన్ని భూ పరిపాలనా ప్రధాన కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా ముగించి రికార్డులన్నింటినీ డిజిటలైజ్ చేయనున్నారు.దీని ద్వారా రాష్ట్రంలోని అన్ని భూముల వివరాలు ఇంటర్నెట్‌లో లభ్యమవుతాయి. దీంతో ప్రపంచంలోని ఏ దేశంలో ఉన్నవారైనా తమకు తెలంగాణలో ఉన్న భూమి వివరాలను ప్రత్యేక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఎలాంటి భూఅక్రమాలు, ఆక్రమణలకు ఆస్కారం లేకుండా దీనిని రూపొందించనున్నారు. కొత్తగా రూపొందించే ఈ విధానంలో ప్రతి సర్వేనెంబర్‌కు ప్రతి గ్రామానికి, ప్రతి మండలానికి ఒక కోడ్ వేర్వేరుగా ఇస్తారు. అలాగే జిల్లాకు కూడా ప్రత్యేక కోడ్ ఉంటుంది. ఇలా ప్రతిదానికి ఒక కోడ్, అలాగే ప్రతి అప్లికేషన్‌కు ఒక ఐడి నంబర్ ఇస్తారు. దీంతో ఎక్కడ? ఏ స్థాయిలో ఎవరు ఈ రికార్డులను పరిశీలించారు? ఎవరు మార్పులు చేశారు? అనే విషయాలు క్షణాల్లో సిసిఎల్ఏకు తెలుస్తాయి. అలాగే ఈ రికార్డులను మార్చాలంటే ప్రత్యేక పెన్నుతో తహసీల్దార్ సంతకంచేయాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ప్రతిదానికి వివరణ,క్లారిటీని పైఅధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. ఇలా ప్రతి చోట భద్రత కల్పిస్తూ నూతన విధానాన్ని తీసుకొస్తున్నారు. భూ క్రయవిక్రయాలకు సంబంధించిన వివరాలు కూడా నమోద వుతాయి.ఇక నుంచి భూ క్రయవిక్రయాలు జరిగిన వెంటనే మ్యుటేషన్‌ను ఆన్‌లైన్‌లో చేస్తారు. భూములు కొనుక్కున్న వాళ్లు మ్యుటేషన్ కోసం మండల కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా నూతన సాఫ్ట్ వేర్‌ను రూపొందిస్తున్నారు. ఈ ప్రక్రియ పూరయిన తర్వాతే ఆన్‌లైన్‌లో మ్యుటేషన్లు జరుగుతాయి.మొత్తంగా భూరికార్డుల ప్రక్షాళన కార్య క్రమాన్ని విజ యవంతంగా పూర్తి చేసిన ప్రభుత్వం, ఆయా రికార్డులను పక్కాగా రూపొందించి భద్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టింది. రికార్డుల ప్రక్షాళన ఆధారంగా రూపొందించిన రికార్డులన్నింటినీ ≫2



మృతురాలు జానకి

ప్రేమోన్మాదానికి యువతి బలి

కత్తితో యువతిపై దాడి.. చికిత్స పొందుతూ మృతి

2లో



నిందితుడు ఆనంద్

ప్రేమోన్మాదానికి యువతి బలి

కత్తితో యువతిపై దాడి

చికిత్స పొందుతూ మృతి

మలేసియా టౌన్‌షిప్, జనవరి10 ప్రభాతవార్త: ప్రేమకు నిరాకరించిందని కక్ష పెంచుకుని యువతిపై కత్తితో దాడి చేయడంతో తీవ్ర గాయాలకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం శ్రీకాకుళం జిల్లా రాజం మండలం గయ్యనవలస గ్రామానికి చెందిన బోను జానకి(24) ఉద్యోగ నిమిత్తం నగరానికి వచ్చి రూప అనే యువతితో కలిసి మూసాపేటలోని హబీబ్‌నగర్‌లో నివాసం ఉంటూ కెపిహెచ్‌బికాలనీలోని డిమార్ట్‌లో పనిచేస్తుంది. అయితే అక్కడే పనిచేస్తున్న రంగారెడ్డి జిల్లా మారేపల్లి గ్రామానికి చెందిన అనందప్ప అలియాస్ ఖనంద్ గత కొంతకాలంగా తనను ప్రేమించాలని జానకిని వేదించడంతో పాటు పదిరోజుల క్రితం తనను ప్రేమించకుంటే చంపేస్తానని బెదిరించినట్లు స్నేహితులతో జానకి అన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. కాగా మంగళవారం సాయంత్రం రూప ఇంటికి వచ్చి చూడగా గది తలుపులు తెరిచి ఉండడన్ని చూసి ఆందోళనకు గురై రక్తపు మడుగులో ఉన్న జానకిని చూసి వెంటనే స్థానికుల సహాయంతో సమీపంలోని ఓ ఆసుపత్రికి తీసుకెళ్ళగా పరిస్థితి విషమించిందని చెప్పడంతో మరో ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ కొద్ది సేపటికే జానకి మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. రూప కూకట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన పోలీసులు క్లూస్‌టీం సహాయంతో వివరాలను సేకరించారు. కొంత కాలంగా ఆనంద్ అనే వ్యక్తి జానకిని ప్రేమించాలని వేదింపులకు గురిచేస్తున్నట్లు తెలిసింది. అయితే ఆమె తిరస్కరించడంతో అతడే ఘాతుకానికి పాల్పడి ఉంటాడనే కోణంలో పోలీసులు కేసును దరాప్తు చేపట్టారు. నిందితుని కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు.

పత్రికా స్వేచ్ఛకు సుప్రీంకోర్టు గట్టి మద్దతు

పరువు నష్టం పేరుతో పత్రికలను వెంటాడొద్దు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 10: దేశంలోని పత్రికలు, న్యూస్ ఛానెళ్లు, వెబ్‌సైట్లు నడుపుతున్న మీడియా సంస్థలకు సర్వోన్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు భారీ ఊరట నిచ్చేలా తీర్పును ఇచ్చింది. పత్రికా స్వేచ్ఛకు సుప్రీంకోర్టు గట్టి మద్దతును ఇచ్చింది. మీడియాకు ఉన్న వాక్‌స్వాతంత్ర్యం, భావ ప్రకటన స్వేచ్ఛను పరిపూర్ణంగా అనుమతించాలని స్పష్టం చేసింది. ఏదో తప్పుడు రిపోర్టింగ్ చేశారంటూ పరువు నష్టం పేరుతో పత్రికలను వెంటాడకూడదని తెలిపింది. ఉద్దేశ పూర్వకంగా చేయని తప్పులతో మీడియా సంస్థలు పలుకేసుల్లో చిక్కుకుంటున్నాయన్న కోణంలో ఆలోచించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా సంచలన తీర్పు చెప్పారు. మీడియా సంస్థలు ప్రసారం చేస్తున్న వార్తల వల్ల తమ పరువుకు భంగం కలిగిందని సదరు మీడియా సంస్థలపై పరువు నష్టం కేసులు దాఖలు చేయాలని కోరుతూ కోర్టులను ఆశ్రయిస్తున్న వ్యక్తులను ఉద్దేశించి జస్టిస్ దీపక్ మిశ్రా చేసిన వ్యాఖ్యలు మీడియా సంస్థలకు శ్రీరామరక్షలాగా ఉపకరించనున్నాయి. మీడియా సంస్థలు రాసిన, ప్రసారం చేసిన వార్తల్లో ఏవైనా తప్పులు దొర్లినా అవి పరువు నష్టం కిందకు రావని పేర్కొన్నారు. ఎందుకంటే ఆయా మీడియా సంస్థలు ప్రసారం చేసిన వార్తల వల్ల అవతలి వ్యక్తికి పరువు భంగం కలిగినా కూడా ఆ వార్తలను పరువు నష్టం కేసుల కిందకు రావని చెప్పారు. అసలు మీడియా సంస్థల్లో తప్పులెలా జరుగుతాయన్న విషయాన్ని కూడా జస్టిస్ మిశ్ర చాలా సునిశిత దృష్టితో పరిశీలించి ఈ వ్యాఖ్యలు చేశారని తెలుస్తోంది. మొత్తంగా జస్టిస్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం చాలా క్లియర్‌గా ఈ అంశంపై తన అభిప్రాయాన్ని వెల్లడించింది. 'వార్తను త్వరితగతిన ఇవ్వాలన్న ఆత్రుత వల్లనో లేక మరే ఇతర కారణంతో చిన్న చిన్న తప్పులు చేస్తూ మీడియా సంస్థలు వివాదాల్లో చిక్కుకుంటున్నాయి. తమ పరువుకు భంగం వాటిల్లినప్పుడు బాధితులు కోర్టులను ఆశ్రయించవచ్చు. అది రాజ్యాంగ బద్ధంగా వారికి లభించిన హక్కు. అయితే మీడియా సంస్థలు చేసే పొరపాట్లు అవతలి వారికి నష్టం కలిగించేవే అయినా అవి పరువు నష్టం కిందకు రాబోవు' అని ధర్మాసనం పేర్కొంది. ఓ హిందీ టీవీ ఛానెల్ తనపై అసత్య వార్తలు ప్రచురించాయని బీహార్‌కు చెందిన ఓ మహిళ ఏడేళ్ల క్రితం పాట్నా హైకోర్టులో ఓ పిటీషన్ దాఖలు చేశారు. భూకబ్జా వ్యవహారంలో తన పేరు తన కుటుంబ సభ్యుల పేర్లను ప్రస్తావిస్తూ తప్పుడు కథనాలతో తన పరువుకు భంగం కలిగించారని ఆమె పిటీషన్‌లో పేర్కొన్నారు. అయితే వెంటనే ఈ మీడియా సంస్థ క్షమాపణలు తెలియజేస్తూ ప్రకటన ఇవ్వగా, ఆమె ఆ మాత్రం వెనక్కి తగ్గలేదు. గత ఏడాది సెప్టెంబర్‌లో హైకోర్టు బెంచ్ ఈ పిటీషన్‌ను కొట్టేసింది. దీంతో ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించటంతో మంగళవారంనాడు ఆ పిటీషన్ విచారణకు రాగా, జస్టిస్ మిశ్రా పైన పేర్కొన్న విధంగా స్పందించారు. ప్రజాస్వామ్యంలో సహనంగా ఉండటాన్ని తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు.



సరదాగానే.....ఆరోగ్యాన్ని ముంచేస్తుంది!

సిగరెట్ బానిసల వెతలు.. 69% మందివి రోజూ పొగబారే జీవితాలు

తొలిరోజులలో మానితేనే మేలు అంటున్న శాస్త్రవేత్తలు

వార్త సైన్స్‌డెస్క్: ఏకైవచ్చి మేకయ్యాడు అని ఓ సామెత ఉంది. సరిగ్గా ఇది సిగరెట్ వ్యామోహానికి సరిపోతుంది అని అంటున్నారు లండన్‌లోని క్వీన్ మేరి విశ్వవిద్యాలయం పరిశోధకులు. ఏదో సరదాకి అని ఓ పొగచుట్ట ఊదితే, ఆ సరదా కాస్తా జిడ్డులా పట్టుకొని జీవితాంతం వేధిస్తోందట. మానాలన్నా మానలేకపోతేన్నారట చాలామంది. ఈ విషయాన్ని సుమారు రెండు లక్షలమందికి పైగా పొగరాయుడ్లపై ప్రశ్నల వర్షం కురిపించి పరిశోధకులు కనిపెట్టారట. అందులో దాదాపుగా 69శాతం మంది మొదటిసారి వెలిగించిన సిగరెట్‌కు ఫిదా అయిపోయి, పొగతాగే అలవాటును జీవితంలో ఓ భాగం చేసుకున్నారట. మరీ విచిత్రంగా 82శాతం మంది సిగరెట్ మాయలో పడి కొన్నేళ్లపాటు బానిస అయిపోయి రోజూ పెట్టెలు పెట్టెలు ఊదేస్తున్నారట. వాళ్లు ఎంతో కష్టపడి ట్రీట్‌మెంట్లు తేసుకుంటేగానీ మానలేక పోతున్నారట. అయితే ఇందులో ఓ సుగుణం ఉందంటున్నారు. పొగతాగే అలవాటును చిన్న వయసులో మొదలెట్టిన వాళ్లు అప్పుడే ధృడ చిత్తంతో కనక వదిలించుకుంటే... ఇహ ఆతర్వాత దాని వైపు చూడరని పరిశోధనలో తేలింది. డబ్బులను చుట్టగా చుట్టి తగలేసే ఇలాంటి అలవాటు వల్ల దజన్ల కొద్దీ క్యాన్సర్లను కొని తెచ్చుకోవటం మినహా ఎలాంటి లాభంలేదు. ఈ విషయాన్ని తొలి రోజులలోనే గ్రహించి మానటం మంచిదని శాస్త్రవేత్తలు నొక్కి చెబుతున్నారు.

ఇది బిసినామ సంవత్సరం

వెల్లడించారు. నూతన సంవత్సరంలో బీసీ వర్గాల కోసం అనేక కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించి, వాటిని దశల వారిగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల మూడవ వారం నుంచి ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రగతిభవన్‌లో ప్రారంభమయ్యే ఈ బీసీ కార్యక్రమాలు నిరంతరంగా అమలవుతున్నాయన్నారు. ప్రస్తుత బడ్జెట్‌తో పాటు రానున్న బడ్జెట్‌లోనూ బీసీలకు పెద్ద వేయనునానరని తెలిపారు. అందులో భాగంగానే బీసీ సంక్షేమ సహకార సమాఖ్యకు సంబంధించిన http://tsbcwd.cgg.gov.in f వెబ్‌సేట్‌ను ప్రారంభించామన్నారు. 11 సమాఖ్యలకు చెందిన సభ్యులు వెబ్‌సైట్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బాపురావు రాథోడ్, గడ్డం వివేల్‌రెడ్డి, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరు శ్రీనివాస్, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, బీసీ కమిషన్ సభ్యులు వకుళాభరణం కృష్ణమోహన్ రావు, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రావెంకటేశం, కమిషనర్ అనితా రాజేంద్ర, ఎఫ్‌డీసీ ఎండీ చందన్ మిత్రా, బీసీ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి సైదా, అదనపు సంచాలకులు కిరాడ్ అలోక్ కుమార్, మల్లయ్య భట్టు, జాయింట్ డైరెక్టర్లు రాజశేఖర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమితులైన బుర్రా వెంటకేషం బుధవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్నను సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ వర్గాల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ నూతన కమిషనర్ అనితా రాజేంరద కూడా మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పెట్రో 'మంట'!

తగ్గించుకున్న కేంద్రం రాష్ట్రాలను మాత్రం 5 శాతం మేర తగ్గించుకోవాలని సూచించింది. కేంద్రం సూచనను రాష్ట్రాలు ఖాతరు చేసినట్లు కనబడుట లేదు. కొన్ని రాష్ట్రాలు మినహా పన్నులు తగిస్తున్నట్లు ఎవరూ ప్రకటించలేదు. గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తారఖండ్, మహారాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం వ్యాట్‌ను తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. అది కూడా రెండు మూడు శాతం మాత్రమే, కేంద్రం సూచించినట్లు 5 శాతం తగ్గింపుకు ఎవరూ ముందుకు రాకపోవడం గమనార్హం. దీంతో పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపు కాగితాలకే పరిమితం అయ్యింది. పెట్రో ధరలు దిగిరాక పోవడంతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఇప్పట్లో దరలు దిగివచ్చే అవకాశాలు కనబడటం లేదనే భావన వ్యంక్తం అవుతోంది. రోజు వారి ధరల సవరణ తర్వాత పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంది. గరిష్టంగా 2014లో పెట్రోల్ లీటరుకు రూ. 81.75 కు పెరిగింది. తాజాగా హైదరాబాద్‌లో గురువారం నాడు పెట్రోల్ లీటరు రూ. 72.48 గా ఉంది. డీజిల్ హైదరాబాద్‌లో ప్రస్తుతం రూ.61.94గా ఉంది. పెట్రోల్, డీజిల్ ధరలు జీఎస్టీ పరిధిలోకి రాకపోవడం తో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ధరలు ఉన్నాయి. ధరల పెరుగుదల కూడా ఒకే విధంగా ఉండడం లేదు. దీంతో సామాన్యులపై నానాటికి భారం పెరుగుతూనే ఉంది.

పెండింగ్ నిధులివ్వండి

చేయాలన్న కేంద్ర నిర్ణయాన్ని సమర్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు. నకిలీ ఏజెంట్లపై తెలంగాణ ప్రభుత్వం కొరడా ఝుళిపిస్తుందన్నారు. ఇప్పటికే చాలా నకిలీ ఏజెంట్ల దుకాణాలు మూసి వేయడమే కాకుండా, వారిపై విదేశాంగ చట్టాలను అనుసరించి కేసులు నమోదు చేసినట్లు మంత్రి తెలిపారు. హైదరాబాద్‌లో విదేశీ భవన్ ఏర్పాటుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రిన్సిపల్ రెసిడెంట్ కమిషనర్ జి.అశోక్‌కుమార్ పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవాలకోసం బుధవారం న్యూఢిల్లీలో మహిళాజవాన్లు రిహార్సల్స్ జరిపిన దృశ్యం

1984 సిక్కుల ఊచకోత కేసులపై పునర్విచారణ

ఇందిరాగాంధీ హత్య తరావ్త ఢిల్లీలో చెలరేగిని అల్లర్లలో 2,733 మంది చనిపోయారు. అంతకముందు పిటీషనర్ తరపు న్యాయవాది తన వాదనలను వినిసిస్తూ.. అప్పటి సిట్ విచారణ ఏకపక్షంగానూ గందరగోళంగా సాగిందని. 293 అల్లర్ల కేసులలో 199 కేసులను ఏమాత్రం విచారించకుండా..ఏకపక్షంగా మూసివేసిందని అన్నారు.అయితే గత ఏడాది సిట్ సుప్రీం ఆదేశాలతో 241 మూసివేసిన కేసుల వివరాలను ధర్మాసనానికి తెలిపింది. బుధవారం సుప్రీం 293 కేసులలో విచారణ జరపకుండా మూసివేసినవి 186గా గుర్తించింది. ఈ కేసులలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై తిరిగి నేర పరిశోధన,విచారణలను చేపట్టేందుకు ముగ్గురు సభ్యులతో కూడికి నూతన సిట్‌ను ఏర్పాటుకు నిర్ణయించింది.

మళ్లీ ఓట్ల గల్లంతు

సవరణలోనూ ఇదే లోపాలు కొట్టవచ్చినట్లు కనిపిస్తున్నాయి. ఓటర్ల సవరణ సంబంధించి ఒక్కొక్కసారి ఒక్కోవిధంగా సమస్యలు వస్తున్నాయి. పలు ప్రాంతాలలో మృతి చెందిన వారి ఓట్లు కనిపిస్తే, మరికొన్ని ప్రాంతాలలో బతికి ఉన్నవారి ఓట్లు కనిపించడం లేదు. మరికొన్ని సార్లు కాలనీలకు కాలనీలు గల్లంతు అవుతున్నాయి. ఒక ఇంట్లో ఇద్దరు ఓట్లు ఉంటే అందులో ఒకరిది గల్లంతులు అవుతుండగా, మరొకసారి ఇద్దరికి ఓట్లు కనిపించకుండా పోతున్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే ఓటర్ల సవరణ ఒక పద్దతి ప్రకారం చేయడం లేదు. గడిచిన ఐదారు సంవత్సరాలుగా ఓటర్ల సవరణ ఎప్పుడూ చేసినా అస్తవ్యస్థంగానే చేస్తున్నారు హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో ఓట్ల గల్లంతు వ్యవహారం రాజకీయ రంగు పులుపుకుంటుంది. కాంగ్రెస్ పార్టీకి ఎక్కడైతే ఎక్కువ ఓట్లు వస్తాయని భావించారో అక్కడ ఓట్లను తొలగించారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంలో అధికారులు మాత్రం అలాంటిది ఏమీ లేదంటున్నారు. హైదరాబాద్ మహానగరంలో 17లక్షల ఓట్లు గల్లంతు అయినట్లు తెలుస్తుంది. అధికార పార్టీకి వ్యతిరేకంగా ఓట్లు పడే అవకాశం ఉన్న ప్రాంతాలలో వారి ఓట్లను తొలగిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. మరోవైపు తన ప్రాంతంలో ఉన్న ఓట్లను భారీగా తొలగించారంటూ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆరోపిస్తున్నారు. తన తల్లి, భార్య, కుమారుల పేర్లను తొలగించారని ఆరోపిస్తున్నారు. మొత్తం మీద నగరంలో ఓట్ల వ్యవహారం రచ్చరచ్చగా మారుతుంది. మరోవైపు కొత్త ఓటర్ల నమోదు కూడా గగనంగా మారింది. ఈవిషయంలో ఎన్నికల సంఘం కూడా జోక్యం చేసుకోవడం లేదని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఈ యేడాది విడుదల చేసిన ఓటర్లను పరిశీలిస్తే...హైదరాబాద్ జిల్లాలో 41లక్షల మంది ఓటర్లు ఉండగా, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో 82లక్షల ఓటర్లు ఉన్నారు. 24 నియోజకవర్గాల పరిధిలో మొత్తం 82,66,775 మంది ఓటర్లు ఉండగా, పురుష ఓటర్లు 44,09,648 మంది, మహిళలు 38,55,813 ఉన్నారు. ఇక ఇతరులు 1314 మంది ఉన్నారు. ఇక గ్రేటర్ పరిధిలో 80.72 లక్షల ఓటరుల ఉన్నారు. తాజాగా ఓటర్ల సవరణలో 17లక్షల ఓట్లు గల్లంతు కాగా, వాటిలో ఎక్కువగా కుత్బుల్లాపూర్, ఎల్‌బినగర్, మహేశ్వరం, మల్కాజిగిరి, ఎల్‌బినగర్, ఉప్పల్,కుకట్‌పల్లిలు ఉన్నాయి. కాగా గ్రేటర్ హైదరాబాద్‌లో 80.72లక్షలు ఓటర్లు ఉంటే ఓటర్ల సర్వే తరువాత 17.23లక్షల ఓట్లు తగ్గడం ఆశ్యర్యంగా ఉందన్నారు. వెంటనే కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాలని సిపిఐ హైదరాబాద్ నగర కార్యదర్శి ఇ.టి.నరసింహా డిమాండ్ చేశారు. పాతబస్తీలో అనేక నకిలీ ఓట్లు ఉంటే నామ మాత్రంగా తొలగించారన్నారు. ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో జరగాల్సిన సర్వే జిహెచ్‌ఎంసి అధికారులతో చేయించడం వల్లే ఇలా జరిగిందన్నారు. ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇటీవల హైదరాబాద్ మహానగరపాలక సంస్థచేస్తున్న ఓటర్ల సవరణ గందరగోళంగా మారింది. ఎక్కడా లేని, ఎవరూ లేని విధంగా ట్యాబ్‌లనుపయోగించి ఓటర్ల సవరణ చేస్తున్నామని ప్రకటించారు. కానీ ట్యాబ్‌లు ఉపయోగించి చేసినా, గతంలో ట్యాబ్‌లు లేకుండా చేసిన ఒకే ఫలితాలు వచ్చాయి. గతంలో కంటేఈసారి మరీ అధ్వాన్నంగా మారాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయాన్ని అధికారులను ప్రశ్నిస్తే కొత్తగా నమోదు చేసుకోవాలంటూ చెప్పి చేతులు దులుపుకుంటున్నారు. మరోవైపు ఇటీవల ఓటర్ల సవరణకు సంబంధించి అక్టోబరు నెలలో ఏజెన్సీల బిల్లులు విడుదల చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు విడుదల కాకపోవడం, గతంలో ఎన్నికల విధులు నిర్వహించిన అధికారులకు నిధులు విడుదల కాలేదు. దీంతో అధికారులు, ఏజెన్సీలు ఎన్నిసార్లు ఉన్నతాధికారులు దృష్టికి తీసుకుని వచ్చిన ఫలితం కనిపించడం లేదు. 'పిండికొద్ది రొట్టె అన్న' విధంగా సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో ఫలితాలు కూడా అదేవిధంగా వచ్చాయి.

ఎకరాల పరిమితి లేదు

ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు లెక్క తేలిందని వెల్లడించారు. కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల, వ్యవసాయ అధికారులు గ్రామాల్లో సభలు, సమావేశాల ద్వారా రైతుల సూచనలను, సలహాలను తెలుసుకున్నారని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే పంట పెట్టుబడి సాయం నేరుగా రైతులకు చేరాలన్నదే లక్ష్యమని తెలిపారు. కాగా సాగుకు యోగ్యం కాని భూములను ఈ పథకం పరిధి నుండి తొలగించాలని సబ్ కమిటీ సభ్యులు సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని రైతులందరికీ ఈ పథకాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 97.2 శాతం మంది రైతులు 10 ఎకరాల లోపే ఉన్నారన్నారు. ఈ పథకంలో ఎటువంటి అక్రమాలు, అవినీతి, అవకతవకలు జరగకుండా సమర్థవంతంగా అమలు చేస్తామని చెప్పారు. కాగా రైతులకు అవసరమైన నగదు నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని బ్యాంకులను కోరినట్లు ఆయన తెలిపారు. ఈ పథకం అమలు తర్వాత బ్యాంకుల్లో నగదు లేక రైతులు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు టి హారీష్‌రావు, టి నాగేశ్వరావు, ఈ రాజేందర్, జి జగదీశ్‌రెడ్డి, పి మహేందర్‌రెడ్డితోపాటు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్‌శర్మ, వ్యవసాయ కార్యదర్శి పార్థసారధి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణ, టిఎస్‌సిఎబి ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు, ఎస్‌ఎల్‌బిసి కన్వీనరు మణికందన్, పోస్టల్ సిజిఎం ఎలీషా, ఉద్యాన శాఖ డైరక్టర్ ఎల్ వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు 15న సెలవు

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని కేంద్ర కార్యాలయాలకు ఈనెల 15వ తేదీని సెలవుగా ప్రకటించింది. గతంలో జనవరి 15వ తేదీన కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు లేదు. అయితే ఆప్షనల్ హాలిడేగా ఉన్న ఈ రోజును పూర్తి సెలవు దినంగా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం ఎంప్లాయిస్ కో ఆర్డినేషన్ కమిటీ ఆదేశాలు జారీ చేసింది. ఇంతకు ముందు సెలవు దినంగా ప్రకటించిన సెప్టెంబర్ 3వ తేదీన కార్యాలయాలు యధావిధిగా పనిచేస్తాయని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

పాస్ పుస్తకాల పంపిణీ

ముందుగా మాన్యువల్‌గా తయారు చేస్తున్నారు. తర్వాత వాటిని ఆదునిక రికార్డు రూముల్లో భద్రపరుస్తారు. ఇప్పటికే దాదాపుగా మాన్యువల్ రికార్డుల రూపకల్పన పూర్తి కావచ్చిందని అధికారులు అంటున్నారు. ఈ మేరకుసమీకృత భూరికార్డుల నిర్వహణ విధానాన్ని డిజిటలైజ్ చేస్తున్నారు.

వారం - వర్జ్యం

11-1-2018 గురువారం
హేవళంబి నామ సంవత్సరం
దక్షిణాయనం, పుష్యమాసం కృష్ణపక్షం
దశమి రా. 7.10
విశాఖ పూర్తి (24గం.)
రా. మ. 1.30-3.00
యమ. ఉ. 6.00-7.30
వ. ఉ. 11.11-12.57

వార్తాఫలం

మేషం: అనారోగ్యానికి అవకాశం. మానసిక బాధలకు అవకాశం. సుఖహానికి అవకాశం. వివాదాలకు దూరంగా వుండండి.

వృషభం: కొన్ని ప్రమాదాలకు అవకాశం. కావున వాహనాన్ని జాగ్రత్తగా నడపగలరు. మిత్రద్రోహం వల్ల కొన్ని నష్టాలకు అవకాశం.

మిథునం: దూరప్రయాణాలు చేస్తారు. వృత్తిరీత్యా ధనలాభాలను పొందుతారు. రుణాలు తీర్చడంలో కొన్ని ఇబ్బందులకు అవకాశం. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం పొందుతారు.

కర్కాటకం: గృహంలో శుభకార్యప్రాప్తి, ధనలాభాలను పొందుతారు. మనోవ్యధలకు అవకాశం. అయినా ధైర్యంగా ఉంటారు.

సింహం: కొన్ని ఆపదలకు అవకాశం. రుణయోగం, సంతానంపై చర్చలు చేస్తారు. కొన్ని శారీరక సమస్యలకు అవకాశం. అనుకోని అతిథుల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

కన్య: కొన్ని ఆపదలకు అవకాశం. కావున వాహనం నడిపేటప్పుడు జాగ్రత్తగా నడపగలరు. సంతానంపై చర్చలు చేస్తారు.

తుల: యత్నకార్యసిద్ధి, ఉద్యోగంలో ప్రమోషన్స్ పొందగలరు. దారిద్ర్య సమస్యలకు అవకాశం. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

వృశ్చికం: వ్యాపారంలో లాభాలను పొందుతారు. ఆకస్మిక సంఘటనలకు అవకాశం. మిత్రద్రోహం వల్ల కొన్ని నష్టాలకు అవకాశం. జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు.

ధనుస్సు: వ్యాపారంలో ధనలాభాలను పొందుతారు. అధికారుల ఒత్తిడిపై మీ ఉంటుంది. కొన్ని సమస్యలకు అవకాశం. సంతాన విషయ చర్చలకు అవకాశం.

మకరం: భయం, వృత్తియందు సామాన్య విజయాలను పొందుతారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. వ్యాపారంలో వృద్ధి, యత్నకార్య జయం.

కుంభం: మానసిక ఆందోళనలకు అవకాశం. వృధా కాలక్షేపం చేస్తారు. సంతానాభివృద్ధి, ధర్మరక్షణ, వ్యాపారంలో లాభాలను పొందుతారు.

మీనం: ప్రయాణం వల్ల లాభాలను పొందుతారు. ధార్మిక చింతనలు కలిగి వుంటారు. వాహన యోగం, రుణాలు తీరుస్తారు. ఆరోగ్యం, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
Draw No:135 DrawDate on:10/01/18

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 777237
2nd Prize Rs.7,000/- 62566
3rd Prize Rs.3,500/-
01421 03431 24311 41429 44868
58284 83192 86395 96317 97754
4th Prize Rs.200/-
1098 1165 3530 7482 7624 7689 8701
9598 9611 9930
5th Prize Rs.100/-
0359 1226 1661 2680 3813 4057 4299
7739 8742 9239
6th Prize Rs.50/-
0024 1367 3093 4359 6076 7403 8383
0041 1457 3095 4554 6242 7422 8439
0068 1811 3137 4686 6341 7477 8658
0116 1865 3236 4734 6377 7550 8842
0222 2103 3372 4956 6445 7677 8984
0402 2144 3490 5163 6557 7681 9020
0492 2360 3578 5301 6793 7935 9220
0524 2577 3662 5440 6795 8032 9301
0697 2618 3854 5477 6895 8046 9526
0924 2672 3869 5588 6932 8163 9769
1068 2727 4036 5590 7028 8172
1197 2793 4218 5639 7120 8188
1289 2882 4256 5758 7194 8247
1292 2892 4306 5904 7300 8263
1336 3014 4336 6020 7318 8366

KUIL SERIES
1st Prize Rs.50,000/- 934927
2nd Prize Rs.7,000/- 82544
3rd Prize Rs.3,500/-
01839 04391 20603 40317 42784
54641 59657 87116 89213 99516
4th Prize Rs.200/-
0957 2196 2290 4890 5005 5217 6027
9104 9252 9747
5th Prize Rs.100/-
0948 1149 2752 3377 4227 6403 8961
9015 9558 9965
6th Prize Rs.50/-
0240 1526 3415 4710 5930 7419 8452
0259 1648 3422 5133 5948 7475 8651
0268 1662 3487 5206 6136 7510 8877
0292 1719 3497 5274 6214 7520 9036
0345 1740 3630 5344 6227 7561 9299
0419 1803 3631 5508 6241 7696 9437
0534 2161 3771 5578 6431 7775 9461
0558 2171 3866 5619 6655 7966 9647
0637 2524 3953 5638 6750 7993 9711
0728 2648 3963 5646 6752 8008 9805
0762 2910 4025 5669 6791 8058
0824 3110 4042 5720 6954 8072
0911 3225 4197 5748 7144 8126
1467 3242 4389 5798 7252 8257
1482 3381 4435 5900 7384 8265

ROSA DEER PEARL WEDNESDAY
Draw No:135 DrawDate on:10/01/18

ROSA SERIES
1st Prize Rs.50,000/- 373294
2nd Prize Rs.7,000/- 96626
3rd Prize Rs.3,500/-
11319 13267 19809 20197 51828
58403 59318 62695 71591 91724
4th Prize Rs.200/-
0001 0494 1171 2133 2802 2914 3738
5272 9107 9685
5th Prize Rs.100/-
0593 2166 2465 2984 4221 4908 5302
5411 6352 8433
6th Prize Rs.50/-
0115 2385 3721 4711 6034 7997 9398
0465 2452 3741 4784 6164 8258 9450
0505 2456 3784 4996 6480 8285 9452
0530 2575 3839 5109 6764 8313 9517
0690 2607 3848 5152 6813 8438 9552
0748 2645 3908 5268 7263 8472 9555
1241 2662 4040 5278 7287 8505 9791
1263 2743 4137 5543 7408 8772 9889
1356 2804 4188 5583 7460 8823 9963
1478 2885 4307 5719 7539 8840 9988
1628 3055 4364 5828 7669 8876
1755 3117 4423 5860 7752 9003
1783 3331 4569 5902 7784 9248
1845 3405 4572 5972 7853 9357
1925 3434 4691 5986 7943 9365

DEER SERIES
1st Prize Rs.50,000/- 134241
2nd Prize Rs.7,000/- 25158
3rd Prize Rs.3,500/-
04075 21070 32231 37277 41998
69866 80437 81510 88615 92115
4th Prize Rs.200/-
0320 1453 1612 2533 3416 3754 4568
7205 8530 9141
5th Prize Rs.100/-
0076 0852 3913 4115 4369 5288 5714
6124 7566 8398
6th Prize Rs.50/-
0002 1497 2851 4116 5199 7169 9179
0035 1534 2970 4201 5343 7184 9350
0043 1549 3144 4235 5369 7284 9413
0146 1600 3308 4282 5457 7339 9523
0193 1682 3420 4308 5592 7572 9619
0203 1827 3536 4379 5735 8170 9687
0688 1989 3550 4386 5832 8271 9867
0739 2099 3560 4544 5858 8282 9911
0884 2110 3563 4687 5907 8342 9927
1124 2394 3656 4788 5940 8434 9994
1178 2488 3667 4931 6457 8483
1275 2616 3794 4942 6625 8541
1403 2748 3888 4954 6656 8768
1430 2751 4009 4978 6938 9057
1472 2758 4065 5039 6990 9113

THANGAM NALLANERAM FORTUNE WEDNESDAY
Draw No:135 DrawDate on:10/01/18

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 476425
2nd Prize Rs.7,000/- 25146
3rd Prize Rs.3,500/-
00669 13209 18014 34355 56057
60353 69440 70169 95065 98004
4th Prize Rs.200/-
0942 1578 2091 4083 6028 6062 6573
9072 9844 9991
5th Prize Rs.100/-
2111 3684 4178 5212 6483 6742 7177
7504 9539 9667
6th Prize Rs.50/-
0051 1299 2429 3573 5915 6930 8749
0153 1304 2487 3618 5944 6955 8916
0255 1312 2513 3727 5947 7118 8992
0263 1413 2556 3870 5976 7206 9012
0336 1427 2560 4126 6070 7292 9027
0445 1473 2936 4272 6390 7356 9034
0453 1656 2974 4411 6429 7416 9157
0591 1668 3039 4566 6461 7427 9305
0701 1843 3052 4680 6600 7447 9485
0935 1915 3120 4795 6649 7844 9532
1112 1927 3344 4807 6702 8036
1138 2199 3362 4953 6705 8040
1169 2282 3370 5322 6784 8242
1183 2356 3552 5460 6824 8415
1253 2427 3556 5647 6834 8554

NALLANERAM SERIES
1st prize Rs.10,000/- N 945849
2nd Prize Rs.7,000/- 53353
3rd Prize Rs.3,500/-
00899 13039 17505 38943 47332
55955 58780 84447 89384 95895
4th Prize Rs.200/-
0150 2252 2508 2531 2661 3803 4729
5542 6976 7002
5th Prize Rs.100/-
1330 1760 2131 2210 3208 3610 7507
7932 8822 9810
6th Prize Rs.50/-
0017 1893 3418 4461 5851 7620 9099
0106 1981 3456 4512 6064 7688 9235
0393 2016 3538 4626 6126 8124 9240
0822 2097 3633 4696 6201 8191 9273
0864 2271 3681 4816 6217 8239 9302
1090 2362 3767 4817 6236 8311 9352
1186 2689 3861 4821 6272 8428 9408
1319 2700 3879 4842 6408 8561 9582
1332 2705 3920 5028 6447 8669 9692
1399 2831 3966 5035 6630 8684 9961
1506 2832 4077 5326 6663 8809
1621 2949 4082 5431 6817 8819
1747 3166 4324 5497 7270 8849
1773 3320 4352 5614 7298 8981
1891 3360 4446 5787 7533 9004

KUMARAN VISHNU STAR WEDNESDAY
Draw No:135 DrawDate on:10/01/18

KUMARAN SERIES
1st prize Rs.10,000/- K 320407
2nd Prize Rs.7,000/- 71204
3rd Prize Rs.3,500/-
01326 26757 40691 44015 54757
57406 60239 76414 78451 98133
4th Prize Rs.200/-
1914 2657 3758 4937 6866 6967 7334
8166 8194 9932
5th Prize Rs.100/-
0094 0371 1757 2594 4747 5989 6761
6878 9165 9514
6th Prize Rs.50/-
0075 1911 2905 4622 5707 7024 8734
0105 1928 3248 4758 6018 7266 8781
0253 1958 3348 4806 6032 7309 8813
0372 2036 3367 4934 6093 7377 8874
0463 2073 3424 4945 6122 7536 8966
0547 2119 3493 5092 6257 7548 9148
0621 2303 3505 5135 6285 7593 9251
0791 2446 3525 5216 6314 7717 9284
0956 2534 3568 5234 6529 7733 9412
0958 2638 3921 5303 6587 8015 9639
0992 2714 4062 5366 6595 8201
1091 2769 4265 5432 6693 8215
1108 2826 4300 5465 6758 8371
1701 2890 4327 5523 6946 8607
1764 2901 4527 5559 6991 8710

VISHNU SERIES
1st prize Rs.10,000/- V 822802
2nd Prize Rs.7,000/- 57134
3rd Prize Rs.3,500/-
01396 13375 35125 36374 41916
50916 55820 65165 71493 94935
4th Prize Rs.200/-
0485 0732 1619 2158 3201 7031 7423
7627 8564 9076
5th Prize Rs.100/-
0457 1479 2699 3677 4546 4575 7123
8189 8379 9778
6th Prize Rs.50/-
0015 1765 3465 4880 6498 8027 9063
0099 1801 3664 4979 6534 8138 9192
0221 2474 3726 5058 6613 8139 9498
0440 2478 3894 5069 6675 8171 9586
0712 2523 3898 5275 6689 8197 9610
0719 2642 3924 5417 7027 8244 9613
0969 2792 4014 5517 7063 8411 9666
0974 2810 4329 5661 7103 8524 9697
1028 2850 4350 5694 7115 8605 9828
1033 3203 4478 5833 7171 8675 9871
1256 3257 4625 5873 7632 8677
1267 3275 4753 6051 7783 8680
1274 3350 4780 6218 7821 8736
1279 3388 4824 6262 7871 9009
1417 3389 4878 6492 7891 9042

రైల్వే అభివృద్ధి, సేవలకు

ఎంపీల సలహాలు ఆవశ్యకం

- ఎంపీల ప్రతిపాదనలను నేరుగా బోర్డు అమోదానికే
ఎంపీలతో రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్
- నూతన ప్రతిపాదనలకోసం ఎంపీలతో సమావేశం
- నూతన రైళ్లు, మార్గాలు, పెండింగ్ సమస్యలపై చర్చ
- ప్రస్తుత పరిస్థితిని వివరించిన దక్షిణ మధ్య రైల్వే
- తమ డిమాండ్లను వివరించిన ఎంపీలు

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌కు సమావేశాలకు సమయాత్తమవుతోంది. ఈ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే ప్రతిపాదనలు సిద్ధం చేసేందుకు సన్నాహాలు చేస్తుంది. ఇందులో భాగంగానే జోన్ పరిధిలోని రాష్ట్రాలకు చెందిన ఎంపీలతో సమావేశాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగానే సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో తెలంగాణ ఎంపీలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన ఎంపీలతో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆయా రాష్ట్రాలకు చెందిన 20 మంది ఎంపీలు పాల్గొన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎంపీలతో సమావేశమైన రైల్వే జీఎం బుధవారం తెలంగాణతో పాటు మహారా ష్ట్ర, కర్ణాటక ఎంపీలతో సమావేశాన్ని నిర్వహించారు. రైల్వే అభివృద్ధితో పాటు సేవలపై చర్చించడానికి తమతో సమావేశం ఏర్పాటు చేసినందుకు జీఎంకు ఎంపీలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీలు తమ తమ నియోజకవర్గాల పరిధిలో అమలు కావాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, సేవల గురించి విస్తృతంగా చర్చించారు. ప్రధానంగా కొత్త రైలు మార్గాలు, కొత్త రైళ్లు, నడుస్తున్న రైళ్ల కొనసాగింపు, అదనపు స్టాపేజీలు, ఆర్ఓబీ, ఆర్‌యు బీల నిర్మాణాలతో పాటు ప్రయాణికుల సౌకర్యాల మెరుగు తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టాల్సిన అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా తమ మనోగతాలను వెల్లడించిన ఎంపీలు పలు డిమాండ్లను రైల్వే ముందుం చారు. ఉంచారు. అనంతరం జీఎం వినోద్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ రైల్వే అభివృద్ధి, ప్రణాళికలను ఖరారు చేయడానికి ఎంపీల ఆలోచనలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. రైల్వే అభివృద్ధి కార్యక్రమాల ప్రతిపాదనలు, సే వల రూపకల్పన కోసం ఎంపీలు చేసే సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఎంపీల సలహాలు, సూచనలు ఆధారంగా బడ్జెట్ ప్రణాళికలను సిద్ధం చేస్తామని చెప్పారు. ఇందులో ప్రధానంగా సరికొత్త ప్రా జెక్టులు, సేవలపై ఎంపీలు చేసే ప్రతిపాదనలన్నీ రైల్వే బోర్డు అమోదానికి పంపుతామన్నారు. జోన్‌లో ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదలకు తీసుకుంటున్న చర్యలను జీఎం వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొనసా గుతున్న మౌలిక వసతుల కల్పనను వివరించారు. ప్రధానంగా కరీంనగర్ - నిజామాబాద్, జగ్గయ్యపేట - మేళ్లచెరువు - జన్‌పహాడ్, దేవరకద్ర - జక్లేర్. బీదర్ - గుల్బర్గ స్టేషన్ల మధ్య కొత్త రైల్వే మార్గాల ప్రాజెక్టుల నిర్మాణా లు పూర్తయినట్లు చెప్పారు. కర్ణాటకలోని యాద్గిర్‌లో రైలు బోగీ కార్ఖానా ప్రారంభించినట్లు చెప్పారు. ఎంఎంటీఎస్ ఫైజ్ -2 ప్రాజెక్టు 2018 చివరికల్లా పూర్తవుతుందన్నారు. చర్లపల్లి, లింగంపల్లి, నాగులపల్లి రైల్వే స్టేషన్లను ట ర్మినల్ స్టేషన్లుగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. భద్రతా ప్రణాళికలో భాగంగా లెవెల్ క్రాసింగ్ గేట్ల స్థానంలో 100 రోడ్ ఓవర్, అండర్ బ్రిడ్జిలను రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి రాగానే నిర్మించడానికి జోన్ కృత నిశ్యయంతో ఉందన్నారు. అంతేకాకుండా ఖాజీపేట వద్ద వ్యాగన్ పీఓహెచ్ వర్క్‌షాప్ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని జీఎం వివరించారు. సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి, ఎంపీ బండారు దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యు లు కె.కేశవరావు, రాపోలు ఆనంద్‌బాస్కర్, గరికపాటి మోహన్‌రావు, ఎంపీలు గోదం నగేష్, బూర నర్సయ్యగౌడ్, కొండా విశ్వేశ్వరరెడ్డి, బి.వినోద్‌కుమార్, ప్రొఫెసర్ ఎ.సీతారాంనాయక్, ఏపీ.జితేందర్‌రెడ్డి, సీహెచ్.మల్లారెడ్డి, నంది ఎల్లయ్య, గుత్తా సుఖేందర్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, బాల్క సుమన్, పసునూరి దయాకర్, బీబీపాటిల్‌లతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ఎంపీలు భగవంత్ ఖుబా, సునీల్ బలికరాం గైక్వాడ్, బీవీ.నాయక్‌లు, రైల్వేలోని అ న్ని విభాగాల ఉన్నతాధికారులతో పాటు సికింద్రాబాద్, హైదరాబాద్, గుంతకల్లు, నాందేడ్ డివిజన్ల రైల్వే మేనేజర్లు, రైల్ వికాస్ నిగం లిమిటెడ్ చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ పాల్గొన్నారు.

రైల్వే పనులపై అసంతృప్తి: నంది ఎల్లయ్య

రైల్వే పనుల నిర్వహణపట్ల మహబూబ్‌నగర్ ఎంపీ నంది ఎల్లయ్య తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. పనులు చాలా నత్తనడకన కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి పనులు సాగుతూనే ఉన్నాయన్నా రు. వలసలకు కేంద్రంగా మారిన పాలమూరు కొత్త రైల్వే పనులకు శ్రీకారం చుట్టాలన్నారు. దీనివల్ల జిల్లాలో వలసలు తగ్గుతాయనే ఆశాభావాన్ని ఎంపీ నంది ఎల్లయ్య వ్యక్తం చేశారు. గద్వాల - వనపర్తి, నాగర్‌కర్నూలు - గ ద్వాల - అచ్చంపేట మధ్య కొత్త రైల్వే లైను ఏర్పాటు చేయాలంటూ గత ఏడాది నుంచి డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అయినా కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. మౌలాలిలో ప్యాసింజర్ రైళ్లను ఒక్క నిమిషం పా టు నిలపాలన్నారు. ఆలేరులో జైన మందిరం ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని భక్తుల సౌకర్యార్థం చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌ను అక్కడ నిలపాలని జీఎంకు విజ్ఞప్తి చేశారు.

ఆదాయంలోనే ముందు: గుత్తా సుఖేందర్‌రెడ్డి

దక్షిణ మధ్య రైల్వే ఆదాయంలో ఎంత ముందుందో... సమస్యలను పరిష్కరించడంలో అంత వెనుకబడి ఉందని నల్గొండ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆరోపించారు. ముందుందన్నారు. సమస్యల పరిష్కారంలో రైల్వే తీవ్రమైన అలక్ష్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. 1997లో నల్గొండ - మాచర్ల మధ్య లైన్ మంజూరైనా... ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదన్నారు. రైల్వే పనుల నిర్లక్ష్యానికిదే ప్రత్యక్ష నిదర్శమన్నారు. 20 ఏళ్లు పూర్తయినా పనులు ప్రారంభం కాకపోవడం విచారకరమన్నారు. కనీసం వాటిని ప్రారంభించేందుకు రైల్వే ఎలాంటి చొరవ చూపడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. పిగిడిపల్లి - నల్లపాడు డబ్లింగ్ పనుల గురించి కేంద్రానికి విజ్ఞప్తి చేస్తే పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. జగ్గయ్యపేట - మేళ్ళచెరువు గూడ్స్ మార్గాన్ని ప్యాసింజర్ లైన్‌గా మార్చాలని రైల్వే జీఎంకు విజ్ఞప్తి చేశామన్నారు.

ఖాజీపేట-కరీంనగర్‌కు కొత్త లైన్: వినోద్‌కుమార్

ఖాజీపేట నుంచి కరీంనగర్‌కు నేరుగా రైల్వేలైన్‌ను నిర్మించేందుకు దక్షిణ మధ్య రైల్వే ప్రతిపాదనలు సిద్ధం చేసిందని కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం ఖాజీపేట నుంచి కరీంనగర్ వెళ్ళేందుకు పెద్దపల్లి మార్గం లో రైల్వేలైన్ ఉంది. కానీ కొత్త ప్రతిపాదనల ప్రకారం ఖాజీపేట నుంచి హుజురాబాద్ మీదుగా కరీంనగర్‌కు రైల్వేలైన్ నిర్మి ంచేందుకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు అధ్యయనం చేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర బడ్జెట్ నేపథ్యంలో రాష్ట్రానికి రైల్వే కేటాయింపుల ప్రాధాన్యాలు, పెండింగ్ పనులపై చర్చించామని తెలిపారు. విభజన చట్టంలోని హామీలన్నీ నేరవేర్చాలకి కోరారు. విభజన చట్టంలోని షెడ్యూల్ 9 ప్రకారం రెండు రాష్ట్రాలకు జాతీయ రహదారులు, రైల్వే లైన్‌లు ఏర్పాటుచేయాలని వినోద్‌కుమార్ కోరారు. తెలంగాణలో మూడు రైల్వేలైన్లు మాత్రమే ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే కొత్తపల్లి - మనోహరబాద్ పనులు వేగంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. పెద్దపల్లి - నిజామాబాద్ రైల్వేలైన్‌కు ఎలక్ట్రిఫికేషన్ చేయాలని కోరినట్లు చెప్పారు. ఇందుకు టెండర్లను కూడా పిలిచినట్లు జీఎం లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారన్నారు. ఈ మార్గాన్ని ఎలక్ట్రిఫికేషన్ చేస్తే మె మో, లోకల్ రైళ్లు తిరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణ జాతీయ రహదారులు, రైల్వే లైన్లు తక్కువగా ఉన్నాయని తెలిపారు. దీంతో రైల్వేలైన్ల కిలోమీటర్లను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల చివరి వ రకు సిద్దిపేట, సిరిసిల్ల, వేములవాడ, కరీంనగర్ వరకు రైల్వేలైన్ కోసం భూ సేకరణ చేపట్టాలని కోరారు. ఆర్మూర్ నుంచి ఆదిలాబాద్‌కు రైల్వేలైన్ వేయాలని కోరినట్లు చెప్పారు. పెద్దపల్లి నుంచి జగిత్యాల వరకు ఎలక్ట్రిఫికేషన్ టెండర్లు పూర్తయ్యాయని... కరీంనగర్ నుంచి హుజురాబాద్ మీదుగా ఖాజీపేట వరకు సర్వే పూర్తయ్యిందని,. దీంతో షిర్డీ వెళ్లడానికి చాలా దూరం తగ్గుతుందన్నారు. భూ సేకరణలో రాష్ట్ర ప్రభుత్వాలు సాయం చేయాలని జీఎం కోరినట్లు చెప్పారు. తమ ప్రభుత్వం రైల్వే బోర్డును కొన్ని ప్రశ్నలు అడిగిందని వాటికి ఇప్పటి వరకు సమాధానం రాలేదన్నారు. చర్లపల్లి, నాగులపల్లి వద్ద పెద్ద స్టేషన్ల నిర్మాణానికి సాయం చేస్తామని చెప్పినట్లు తెలిపారు. రైల్వే సొంతంగా నిర్మిస్తేనే ఖాజీపేట వ్యాగన్ ఫ్యాక్టరీ సాధ్యమవుతుందని వినోద్ స్పష్టం చేశారు.

తెలుగు రాష్ట్రాల్లో భారీగా ప్లాట్‌ఫామ్ టిక్కెట్ల ధరలను పెంచిన రైల్వే

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: సంక్రాంతి పండుగలో జనం తాకిడి, రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే తెలుగు రాష్ట్రాల్లో ప్లాట్‌ఫామ్ టికెట్ల ధరలను విపరీతంగా పెంచారు. ప్రస్తుతం పది రూపాయలుగా ఉన్న ప్లాట్‌ఫామ్ టికెట్‌ను 20 రూపాయల కు పెంచారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తమ నిర్ణయాలను వెల్లడించారు. గత రెండు రోజులుగా తెలంగాణ రాష్ట్రంలోని సికింద్రాబాద్, కాచిగూడతో పాటు ఇతర నగరాల్లోని స్టేషన్లలో ప్లాట్‌పాం టికెట్ల ధరల ను పెంచిన అధికారులు తాజాగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు స్టేషన్లలో పెంచారు. ఇందులో ప్రధానంగా విజయవాడ, రాజమహేంద్రవరం, నెల్లూరు స్టేషన్లను ధరలను పెంచారు. ఈ విషయాన్ని రైల్వే సీపీఆర్ఓ బుధవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. వంద శాతం మేరక పుంచిన ఈ ధరలు ఈ నెల 11 నుంచి 17వ తేదీ వరకు అమలులో ఉంటాయని తెలిపారు. పండుగ వేళ ప్రయాణీకుల కంటే వారితో పాటు వచ్చే వారే అత్యధికంగా ఉంటున్నార ని... దీంతో రైల్వే స్టేషన్ పూర్తిగా జనంతో కిక్కిరిసిపోతుంది. ఈ నేపథ్యంలో ప్రయాణీకులు కానీ వారిని దృష్టిలో ఉంచుకొని ధరలను పెంచినట్లు చెప్పారు. ప్రయాణీకుల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ధరల ను పెంచినట్లు చెప్పారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో చార్జీలను పెంచిన రైల్వే అధికారులు మంగళవారం దీన్ని కాచిగూడ రైల్వే స్టేషన్‌లో బుధవారం ఏపీలోని పలు స్టేషన్లలో కొత్త ప్లాట్‌ఫామ్ టికెట్ల ధరలను అమ లు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.

అవినీతికి పాల్పడే వారికి చివరకు
మిగిలేది ఆవేదనా, అవమానాలే!

-సి.సిమ్మన్

కునుకులేకుండా చేస్తున్న అణుకుంపట్లు

అణ్వాయుధాలను అన్ని దేశాలు విడనాడాలని ప్రపంచ దేశాధినేతలందరూ పదే పదే వల్లిస్తూనేఉంటారు. ఎక్కడ ఏ అవకాశం దొరికినా దీనిపై పెద్దపెద్ద ఉపన్యాసాలు ఇస్తూనే ఉంటారు. అంతర్జాతీయ సమావేశాల్లో సుదీర్ఘంగా చర్చోపచర్చలు చేస్తున్నారు, తీరా మ్మానాలు కూడా చేస్తున్నారు. కానీ ఆచరణకు వచ్చేవరకు ఇవేమీ పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు ఇష్టానుసారంగా అణ్వాయుధాలను తయారు చేస్తున్నారు. చివరకు ఐక్యరాజ్యసమితి వేదికగా అణ్వాయుధ రహిత ప్రపంచాన్ని ఆకాంక్షిస్తూ చేస్తున్న విజ్ఞప్తులను ఖాతరు చేయడం లేదు. ఫలితంగా అనేక దేశాలు అణ్వాయుధాలను కుప్పలు తెప్పలుగా సమకూర్చుకొంటున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా ప్రపంచాన్నీ భస్మీపటలం చేయగల్గిన ఈ మారణాస్త్రాల గూర్చి సమగ్రమైన అవగాహన లేని దేశాధినేతలు కొందరు చేస్తున్న విన్యాసాలు ఒకరిపై ఒకరు చేసుకొంటున్న సవాళ్లు, భాద్యతలేని మాటలు మరింత భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ ట్రంప్ ఉత్తర కొరియా అధినేత కిమ్‌ను లక్ష్యంగాచేసుకొని చేస్తున్న హెచ్చరికలు, ప్రకటనలు, అలాగే అంతకు ఏమాత్రం తగ్గకుండా కిమ్ చేస్తున్న ప్రతిసవాళ్లు ఉద్రక్తతను పెంచుతున్నాయి. తన ముందున్న టేబుల్ పై ఉన్న బటన్ నొక్కితే నిమిషాల్లో అమెరికా భస్మం అయిపోతుందని అగ్రదేశాన్నే కిమ్ బెదిరించారు. అందుకు ట్రంప్ స్పందిస్తూ అంతకంటే పెద్ద బటనే తన టేబుల్ పై ఉందని కిమ్‌కు గుర్తుచేశారు. ఇద్దరూ కీలక పదవుల్లో ఉన్నా స్థిరత్వం లేని వ్యక్తులుగా గుర్తుంపు తెచ్చుకొన్నారు. ఏ సమయంలో ఏమాట్లాడుతారో? మళ్లీ ఎందుకు మాట మారుస్తారో? వారి ప్రవర్తన అంతా అంచనాలకు అందదు. వారు చెప్పి నట్లు వారి టేబుళ్ల పై అణ్వాయుధాలను ప్రయోగించే బటన్లు లేకపోయినా నిర్ణయాల్లో వారి పాత్ర ఎంతోకీలకమైనదే. ఈ ఇద్దరి నేతల మాటలతో ఒకదశలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకొన్నాయి. అయితే ఇటీవల తాజాగా కిమ్‌తో మాట్లాడానికి తనకు అభ్యంతరం లేదని ట్రంప్ ప్రకటించడంతో కొంతవరకు శాంతి ప్రియులు ఊపిరి పీల్చుకొన్నారు. అయితే మళ్లీ ఎప్పుడు పరిస్థితులు మారి మాటల యుద్ధం మొదలై ఎటుదారి తీస్తుందోననే భయాందోళనలు లేక పోలేదు. పరిస్థితులు చేయిదాటి యుద్ధమే సంభవిస్తే ఆ రెండు దేశాలకే పరిమితం కాదు. ఆ అణ్వాయుధాలు మానవజాతినే సర్వనాశనం చేస్తాయి. ఒకసారి చరిత్రను పరిశీలిస్తే హిరోషిమా, నాగసాకి, చెర్నోబిల్, ఖజకిస్థాన్ లాంటి దేశాల్లో జరిగిన సంఘటనలు ఇప్పటికీ మరిచిపోలేం. ఇక ఈ అణ్వస్త్రాల పరీక్షలు మానవ జీవితాలనే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించిన కేంద్రాల్లో వాయుకాలుష్యం అత్యంత దారుణంగా ఉన్నట్లువివిధ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఈ పేలుళ్ల ద్వారా వ్యాపిస్తున్న కాలుష్య గాలి అత్యంత వేగంగా వివిధ ప్రాంతాలకు విస్తరిస్తుంది. అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించిన పదకొండు కేంద్రాల్లో గాలివేగం గంటకు అరవైఐదు కిలోమీటర్లకు పైగా చేరుకుంటున్నట్లు దాన్నిబట్టి కాలుష్యరేణువులు ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు విస్తరిస్తున్నట్లు నిపుణులే హెచ్చరిస్తున్నారు. 1946 నుంచి 1956 మధ్యకాలంలో అరవైఏడు అతిపెద్ద అణ్వస్త్ర పరీక్షలకు మార్షల్ ఐర్లాండ్స్ కేంద్రస్థలి అయింది. సోవియెట్ యూనియన్ నిర్వహించిన ఎన్నో అణ్వస్త్రపరీక్షలకు ఖజికిస్థాన్ భారీమూల్యమే చెల్లించింది. అక్కడ ప్రజలఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపింది. చిన్నచిన్న దేశాలు అణ్వస్త్ర రహిత ప్రపంచాన్ని ఆకాంక్షిస్తుంటే పెద్ద దేశాలు మాత్రం అణుశక్తి సంపన్నంగా మారడానికి నిరంతరం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. రష్యాలో అత్యధికంగా ఏడువేల మూడు వందలకుపైగా అణ్వస్త్రాలు ఉండగా అందులో 1790 ఎప్పుడైనా ప్రయోగించడానికి సిద్ధంగా ఉన్నాయి. అమెరికాలో ఆరువేలతొమ్మిదివందల డెబ్బై అణ్వస్త్రాలు ఉండగా 1750 అణ్వస్త్రాలు ఏ క్షణాన్నయినా దాడులకు ఉపయోగించేందుకు సిద్ధం చేసిపెట్టారు. ప్రపంచవ్యాప్తంగా పరీక్షలు నిర్వహించిన దేశాల్లో అగ్రరాజ్యం అమెరికా మొదటిస్థానంలో ఉంది. దాదాపు వెయ్యికిపైగా అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించింది. ఇలా ఎవరికి వారు అణ్వస్త్రాలను సమకూర్చడంలో నిమగ్నమవుతున్నారు. అయితే తాజాగా ఉత్తరకొరియా, దక్షిణకొరియామధ్యచర్చలకు తెరలేపడం శుభపరిణామంగా చెప్పొచ్చు. ఉభయ కొరియాల మధ్య దాదాపు రెండేళ్ల తర్వాత మళ్లీ చర్చలు ప్రారంభమయ్యాయి. వచ్చే నెలలో దక్షిణ కొరియాలో జరిగే వింటర్ ఒలింపిక్స్‌కు తమ బృందాన్ని పంపడానికి ఉత్తరకొరియా అంగీకరించింది. అలాగే దక్షిణ కొరియాతో మిలటరీ హాట్‌లైన్ సర్వీస్‌ను పునఃప్రారంభించినట్లు ఇప్పటికే వెల్లడించారు. మొత్తం మీద ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య కొంతలో కొంతైనా శాంతి సుస్థిరతకు ఇది దోహదం పడుతుందనే సంకేతాలు వెలువడుతున్నాయి. మున్ముందు సైనిక విన్యాసాలు నిలిపివేసే దశలో కూడా అడుగులు వేయవచ్చునని నిపుణులు అంగీకరిస్తున్నారు. ఆ రెండు దేశాలే కాదు అణ్వస్త్రాల తయారీ, పరీక్షల విషయంలో ప్రపంచంలోని అన్నిదేశాల నేతలు విజ్ఞతతో ఆలోచించాల్సిన అవసరం ఉంది. కేవలం అణ్వస్త్ర పరీక్షల వల్ల కొన్ని ప్రాంతాలకు ప్రాంతాలే దశాబ్దాల పాటు వాటి రూపురేఖలే మారిపోయిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. ఇక యుద్ధమేగనుక వచ్చి దేశాలు ఒకదానిపై మరొకటి అణ్వస్త్రాలు ప్రయోగిస్తే ఎంతటి బీభత్సం జరుగుతుందో ఊహకే అందదు. ధరణీతలాన్ని భస్మీపటలం చేయగల దారుణాస్త్రాలు గూర్చి సమగ్రమైన అవగాహన, అధ్యయనం చేయని నేతల చేతిలో ఉండటం ప్రపంచానికి కంటి మీద కునుకులేకుండా చేస్తున్నది. అణ్వస్త్ర పరీక్షల్లో కూడా భారీనష్టమే జరుగుతున్నది. అణ్వస్త్రాల ప్రయోగాలకు, తయారీకి మంగళం పాడాల్సిన తరుణమిది.

ఎన్నారైలు భారతదేశ రాయబారులు. ఎన్నరైలే భారత్‌కు నిజమైన ప్రతినిధులు.




- రాహుల్ గాంధీ
కాంగ్రెస్ అధ్యక్షుడు

దేశ భవిష్యత్తు బాలలపై ఆధారపడి ఉంటుంది. బాల్యంలో వారి హక్కుల్ని కాపాడినప్పుడే జాతి ప్రగతి పథంలో ముందుకు సాగుతుంది.



- కైలాశ్ సత్యార్థి
నోబెల్ పురస్కార గ్రహీత

ప్రజావాక్కు



చెట్ల నరికివేత పర్యావరణానికి చేటు

ఈ మధ్యకాలంలో అనేక చోట్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రోడ్లను వెడల్పు చేసే కార్యక్రమాల్లో భాగంగా అడ్డంగా ఉన్న చెట్లను నరికివేస్తున్నారు. మిషన్ భగీరథ పైపు లైన్లు వేసే చోట్ల చెట్లు ఉంటే వాటిని కూడా పూర్తిగా తొలగిస్తున్నారు. గ్రామాల్లో ఇండ్లనిర్మాణం, గ్రామపంచాయితీల భవన నిర్మాణాలు కూడా జరుగుతున్నాయి. వీటికి అడ్డం వస్తున్నాయనే ఉద్దేశంతో ఎదిగిన చెట్లను నరికివేస్తున్నారు. ఇలాంటి చర్యలు పర్యావరణానికి చేటు తెస్తాయి. చెట్లను నరికివేయడం తప్పనిసరి అయిన పరిస్థితుల్లో సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం అందుకు పరిహారంగా ఆ పరిసర ప్రాంతాల్లోనే పెద్ద సంఖ్యలో మొక్కలను నాటాలి. హరితహారం కార్యక్రమం ఏడాదికొక్కసారి కాకుండా ఏడాదంతా నిరంతరం జరగాలి. నాటిన మొక్కలను నూటికి నూరు శాతం రక్షించాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

విజ్ఞప్తులు బేఖాతరు

విశాఖ వాసులకు మరింత సౌకర్యం, సౌలభ్యం కోసం అదనపు రైళ్లను ప్రవేశపెట్టాలని స్థానిక ఎంపిల విజ్ఞప్తులను రైల్వేశాఖ బేఖాతరుచేస్తోంది. ముఖ్యమైనమూడు ఆధ్యాత్మిక ప్రాంతాలను కలుపుతూ తిరుపతి-వారణాసి- విశాఖల మధ్య, ఉత్తర కోస్తా జిల్లాలను అనుసంధానం చేస్తూ గుంటూరు- ఆముదాల వలస మధ్య ఓవర్‌నైట్ ఎక్స్‌ప్రెస్, విశాఖ-యశ్వంత్‌పూర్ మధ్య డైలీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, విశాఖ-న్యూఢిల్లీల మధ్య ఎసి ఎక్స్‌ప్రెస్‌లో సామాన్యుల కోసం నాన్ ఎసి కోచ్‌లు ఇత్యాది కొత్త రైళ్ల విషయంలో విశాఖ ప్రాంత వాసుల ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా పార్టీలకతీతంగా ఎంపిలు కృషి చేస్తున్నా రైల్వే జోన్ విషయం లాగే అదనపు రైళ్ల డిమాండ్‌ను కూడా రైల్వే శాఖ బుట్టదాఖలు చేయడం బాధాకరం.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

మరుగుదొడ్ల నిర్మాణంలో జాప్యం

తెలంగాణ రాష్ట్రంలో ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి సౌకర్యం కల్పించాలన్న ప్రభుత్వం సదాశయం కాంట్రాక్టర్ల చేతివాటం, అధికారుల పర్యవేక్షణలోపంతో నీరుకారుతోంది. నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో గ్రామీణ ప్రాంతాలలో స్వచ్ఛ భారత్ పథకంలో భాగంగా 2016 సంవత్సరంలో 5వేల మరుగుదొడ్లను ప్రభుత్వం మంజూరు చే సింది. రెండేళ్లు కావస్తున్నా 50 శాతం నిర్మాణం కూడా పూర్తి కాలేదు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

కాలుష్యాన్ని నివారించాలి

హైదరాబాద్ మహానగరంలో కాలుష్యం ప్రమాదస్థాయిలో ఉంది. నానాటికీ పెరుగుతున్న జనాభా, తదనుగుణంగా రోడ్డెక్కుతున్న వాహనాలు వెదజల్లే కాలుష్యం, కాలం చెల్లిన వాహనాలను నడపడం, పేరుకుపోతున్న చెత్త, అక్కడక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలతో కూడిన చెత్తను తగలబెట్టడం, పరిశ్రమల నుంచి వచ్చేవ్యర్థాలు తదితర కారణాల వల్ల కాలుష్యం పెరుగుతుంది. ఇది మానవారోగ్యాన్ని దారుణంగా దెబ్బతీస్తున్నది.

-సరికొండశ్రీనివాసరాజు, వనస్థలిపురం

బిజెపికి బొటాబొటి మెజార్టీ

దళితులు, మైనార్టీలపై దాడులు చేస్తూ వారిని హతమారుస్తున్న సంఘటనలు రోజురోజుకు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. మహిళలు, యువతులు, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలు లైంగిక వేధింపుల గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. యువతకు ఉద్యోగాలు లేవు. ధరలు తగ్గడం లేదు. పెరగడమే ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే దేశంలో ఎన్నో సమస్యలు దినదినాభివృద్ధి చెందుతున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న సమస్యలుగుజరాత్ ఎన్నికలపై ప్రభావం చూపాయి. అందు వల్లనే ఆ రాష్ట్రంలో బిజెపికి మెజార్టీ స్థానాలు తగ్గాయి.

-మిథునం, హైదరాబాద్

నేపాల్-చైనా సన్నిహితం

నేపాల్‌లో కె.పి.జోలీ నేతృత్వంలోని వామపక్ష పార్టీల కూటమి ఇటీవలి ఎన్నికలలో విజయం సాధించడం భారత్‌కు ఒకింత ఆందోళన కలిగించే విషయం. ఈ ఎన్నికలలో నేపాలీ కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రజాస్వామ్య కూటమికి భారత్ మద్దతు పలుకగా ఈ కూటమి పరాజయం పాలైంది. చైనా మద్దతు నిస్తున్న వామపక్ష కూటమి విజయదుందుభి మోగించడం నేపాల్-భారత్‌తో సత్సం బంధాలు దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని స్వయంగా నేపాల్ రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

-ఎం.కనకదుర్గ, తెనాలి, గుంటూరుజిల్లా

కొరవడిన విద్యాధికారుల పర్యవేక్షణ

రాష్ట్రప్రభుత్వం సర్కారు పాఠశాలలను బలోపేతం చేస్తూ అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తుంది. చాలా మంది పేద విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునేందుకు మొగ్గుచూపుతున్నారు. ప్రభుత్వపాఠశాలల్లో పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. దీంతో విద్యార్థుల సంఖ్య తగ్గే అవకాశం ఉంది.

-గుండమల్ల సతీష్‌కుమార్, నారాయణపురం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

ఆచరణ లేని అభ్యాసం నిష్ప్రయోజనం



ఈదర శ్రీనివాసరెడ్డి
ప్రిన్సిపాల్

మనదేశంలో విద్యాభ్యాసానికి, పశ్చిమదేశాలలో విద్యాభ్యాసానికి చాలా తేడాఉంది. మనదేశంలో విద్యాభ్యాసం మొత్తం పేరుకు తగ్గట్టు కేవలం అభ్యసించడం, వల్లె వేయడం, బట్టీపట్టడంతోనే సరిపోతోంది. చదివిన దాన్ని విశ్లేషించడం, ఆచరణాత్మక విధానంలో పరిశీలించడం, పరిశోధించడం లోపిస్తున్నాయి. పశ్చిమ దేశాలలో అభ్యాసం కన్నా, ఆచరణకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. కాబట్టే ఎన్నో విలువైన పరిశోధనలు వెలుగు చూస్తున్నాయి. అటువంటి నూతన ఆవిష్కరణలు మనదేశంలో కూడా పురుడుపోసుకోవాలి అంటే చదివిన దాన్ని ఆచరణలో పెట్టడానికి విద్యావ్యవస్థలోని ప్రతి ఒక్క భాగస్వామి నడుంబిగించాలి. కేవలం విద్యారంగమేకాదు. ఏ రంగంలోనైనా అది వ్యవసాయమైనా, వ్యాపారమైనా కొత్త కొత్త వస్తువులు తయారు చేయడమే కాక, వాటిని సామాన్య ప్రజలకు అందుబాటులోకి తేగలిగితే ఆరంగం అభివృద్ధి చెందుతుంది. ముఖ్యంగా విద్యావేత్తలు వ్యవసాయం, సామాజిక సమస్యలపై తమ పరిశోధనా దృష్టిని సారించాల్సి ఉంది. ఒక్కసారి చరిత్రను తిరగేస్తే ఆర్యభట్టు, భాస్కరుడు (ఖగోళశాస్త్రం, చరకుడు, శుశ్రుతుడు (వైద్యశాస్త్రం) పింగళుడు, విరహాంకుడు (గణితశాస్త్రం) కనౌదుడు (భౌతికశాస్త్రం వంటి వారి దగ్గర నుంచి నిన్న మొన్నటి సుబ్రహ్మణ్య చంద్రశేఖర్ (భౌతిక శాస్త్రం) వంటి వారు తమ పరిశోధనా పాటవాలతో భారతదేశ కీర్తి పతాకాలను అంతర్జాతీయ యవనికపై ఎగురవేయటమేకాక ఆయా రంగాల్లో తమ ముద్రలు ఎవ్వరు చెరుపలేనంతగా చరిత్రలో నిలిచిపోయారు. ఒకనాడు తక్షశిల, నలంద వంటి విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయంగా ఎంతోమంది విద్యార్థులకు విద్యాదానం చేయడమేకాక అత్యున్నత పరిశోధనా కేంద్రాలుగా భాసిల్లాయి. కాని రాను రాను వారి వారసత్వాన్ని నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమయ్యాయి మన ముందుతరాలు. అమెరికా, జపాన్, జర్మనీ వంటి దేశాల్లో తారసపడే చలనాత్మక పర్యావరణ వ్యవస్థలకు మూలం విద్యావ్యవస్థను పరిశ్రమలతో అనుసంధానం చేయడమే. చైనా వంటి కమ్యూనిస్టు దేశం కూడా తన ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందడానికి విద్యావ్యవస్థ చేసిన పరిశోధనల పాత్ర కూడా మరిచిపోలేనిది అని గుర్తించింది. ప్రస్తుతం మనదేశం ముందున్న అతిపెద్ద సవాలు యువ విద్యావేత్తలను ఉత్తేజపరిచి, పరిశ్రమలు, వ్యవసాయానికి తగ్గట్టు నూతన ఆవిష్కరణలకు నాంది పలకటం. నడుస్తున్న నూతన యుగపు ఆర్థికవ్యవస్థలన్నీ కూడా డిజిటలైజేషన్ వంటి సాంకేతిక అంశాలతో కూడిన వేగవంతమైన పరివర్తన చెందుతున్నాయి. ఈ పరివర్తనకు పరిశ్రమలు - విద్యావ్యవస్థల అనుసంధానం అతి ముఖ్యమైన పునాది. పరిజ్ఞానంకల మేధావులకు ప్రాధాన్యత పెరగడంతో, ఇంక్యుబేటర్లకు, ఎక్సిలరేటర్లకు ఆదరణ పెరుగుతోంది. ప్రతి పరిశ్రమ తమస్వంత ఇంక్యుబేటర్లను స్థాపించి యువతకు శిక్షణనిస్తున్నాయి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం 'సిఐఇ' అనే సంస్థను (సెంటర్ ఫర్ ఇన్నోవేషన్, ఎంట్రప్రెన్యూర్షిప్) విద్యార్థులను నూతన ఆవిష్కర్తలుగా, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటానికి స్థాపించడం జరిగింది. కేంద్రప్రభుత్వం మొదలుపెట్టిన 'జాతీయ శిక్షణాభివృద్ధి ప్రణాళిక' ద్వారా కూడా ఎక్కువ మంది విద్యార్థులకు చదువు పూర్తికాక ముందే శిక్షణనిచ్చి వారిని ఉద్యోగాలకు ఎంపికయ్యేటట్లు చూసే లక్ష్యంతో సాగుతోంది. కాని మనదేశంలో ఉన్న యువజనాభాతో పోలిస్తే ఈ వేగం సరిపోదనే విషయం అవగతమవుతోంది. ఐఐఎస్‌సి, ఐఐటీలు, ఎన్ఐటీలు వంటి కొన్ని సంస్థలు మినహాయిస్తే మనదేశంలోని విద్యాసంస్థల్లో జరుగుతున్న పరిశోధనలకు ప్రభుత్వం నుంచి కాని పరిశ్రమల నుంచికాని ప్రోత్సాహం ఏమాత్రం లేదనే చెప్పాలి.

ఐఐటిలలో కూడా పరిశోధనలకు పరిశ్రమలందిస్తున్న ఆర్థిక సహాయం 10-15 శాతంకన్నా ఎక్కువలేదు. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే ఇది చాలాతక్కువ. విద్యాలయాల్లో ఎన్నో నూతన ఆలోచనలు, నూతన ఆవిష్కరణలు పురుడుపోసుకుంటూ వుంటాయి. ఇవి పురిటిలోనే మృత్యువాకిట పడకుండా పరిశ్రమలకు తగ్గట్టు మార్చుకోవాలంటే పరిశ్రమల అనుసంధానం తప్పనిసరి. అంతర్జాతీయ విజ్ఞాన ఆర్థికవ్యవస్థలో మనదేశం కూడా భాగస్వామ్యం కావాలన్నా, అంతర్జాతీయ సవాళ్లను దీటుగా ఎదుర్కోవాలన్నా పరిశ్రమలను విశ్వవిద్యాలయాల బాట పట్టించక తప్పదు. పరిశ్రమలు-విద్యాసంస్థల అనుసంధానం ఆ విద్యాసంస్థ పరిపాలనాధికారుల దూరదృష్టిపై కూడా ఆధారపడి ఉంటుంది. కాని నేడు విశ్వవిద్యాలయంలోని కీలక పదవులన్నీ రాజకీయ ప్రమేయంతో అనర్హులతో నింపటం వల్ల వారికి భవిష్యత్ దార్శనికత లేకపోవడం వల్ల ఇటువంటి వినూత్నమైన కార్యక్రమాలు వేగం పుంజుకోవట్లేదు. అందువల్ల విశ్వవిద్యాలయాల్లో పాలక మండళ్లను, కులపతులను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నియమకాలు జరిపినట్లయితే కొంతైనా ఇవి వేగం పుంజుకుంటాయి. విశ్వవిద్యాలయ కులపతులకు ఆర్థిక స్వేచ్ఛనిచ్చినట్లయితే క్రియాత్మకమైన వాతావరణం పరిశోధనా రంగంలో ఏర్పడుతుంది. విద్యార్థులలో చిరుప్రాయంలో అంకురించే ఔత్సాహిక శక్తిని సామాజిక ఆర్థిక సమస్యలకు పరిష్కారాలు కనుగొనే స్థాయికి పెంపొందించాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని మరిన్ని పరిశ్రమలతో ఒప్పందాలు చేసుకోవాల్సిన అవసరం ఉంది. కనీసం దేశంలోని వందపై చిలుకు విద్యాసంస్థలతో పరిశ్రమలు కలిసి పరిశోధనలు చేయడానికి సహకారం అందించడం, ఆర్థిక సహకారం అందించే నియమాన్ని పక్కన పెట్టి, ప్రతిభకల ప్రైవేట్ విద్యాసంస్థలకు కూడా సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉంది. ప్రతిభకు, పరిశోధనకు, ప్రభుత్వ, ప్రైవేట్ అనే తారతమ్యాలు ఉండవు. కేవలం కేంద్ర ప్రభుత్వ సంస్థల ఆర్థిక సహకారంపై ఆధారపడకుండా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ బడ్జెట్‌లో నిధులు కేటాయించాల్సిన అవసరంఉంది. రాష్ట్ర విశ్వవిద్యాలయాలు రాజకీయాలకు నెలవై పరిశోధనలు అడుగంటుతున్నాయి. వీటిలో పరిశోధనలను ప్రోత్సహించి, ఒక్కొక్క విశ్వవిద్యాలయాన్ని ఒక్కొక్క రంగంలో నైపుణ్య కేంద్రంగా తీర్చిదిద్దడానికి దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలి. తద్వారా ఆరంగంలో పరిశోధనలు ఊపందుకుంటాయి. వాటి అనుబంధ పరిశ్రమలు ఆ ప్రాంతంలో పెరిగి పారిశ్రామిక వాడలుగా రూపాంతరం చెందుతాయి. జర్మనీలో రెండు లక్షల పైచిలుకు సంస్థలు విద్యార్థులకు అప్రెంటిస్ అవకాశాలు కల్పిస్తుంటే మనదేశంలో కేవలం 30వేల సంస్థలు మాత్రమే అవకాశమిస్తున్నాయి. విద్యాపారిశ్రామిక అనుసంధానానికి అప్రెంటిస్ శిక్షణ ఒక వారధిలాగా ఉపయోగపడుతుంది. పాఠశాల స్థాయినుండే నూతన ఆవిష్కరణల అవసరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలి. అటల్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్ ద్వారా వెయ్యి పాఠశాలలో 'టింకరింగ్' ల్యాబ్‌లు ప్రారంభించబోతున్నారు. ప్రైవేట్‌పరంగా ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది విద్యార్థులు రేపటి పరిశోధకులుగా మారుతారనడంలోఎటువంటి సందేహంలేదు. ఇటువంటి కార్యక్రమాలు వందల సంఖ్యలో ప్రారంభిస్తే తప్ప మనదేశ జనాభాకు సరిపోవు. చైనాలో ప్రతి పాఠశాలలో 3డి ప్రింటర్లను స్థాపనచేసి వాటి ద్వారాపిల్లల్లో సృజనాత్మకతను పెంపొందిస్తోంది. మనదేశంలో 3డి ప్రింటర్లు తరువాత, అసలు విద్యుచ్ఛక్తి లేని పాఠశాలలు కోకొల్లలు. పాలకులు ఇకనైనా ఇటువైపు దృష్టిపెట్టి ప్రతి పాఠశాలలో కనీసం ఒక సైన్స్ ల్యాబ్‌ను పూర్తి మౌలిక సదుపాయాలతో ఆధునీకరించినట్లయితే ఎన్నో వైజ్ఞానిక విచిత్రాలను చూడవచ్చు. అమెరికా, జపాన్, చైనా, జర్మనీ దేశాలు తమ జిడిపిలో 2 నుంచి 3శాతం వరకు పరిశోధనలపై ఖర్చుపెడుతుంటే మన దేశంలో మాత్రం 0.8శాతం నిధులు వెచ్చిస్తున్నారు. ఈ మొత్తాన్ని పెంచాల్సిన అవసరం ఉంది.

ఇటీవల దేశంలోని అత్యున్నత 20 విద్యాసంస్థలకు రూ.1000 కోట్లను వెచ్చిస్తున్నట్లు ప్రధాని ప్రకటించడం చాలా హర్షణీయం. రానున్న ఐదు సంవత్సరాలలో ఈ విద్యాసంస్థలను పరిశోధనా రంగంలోఅత్యున్నత అంతర్జాతీయ ప్రమాణాలు నెలకొల్పేలా చూడటమే లక్ష్యంగా ఈ నిధులు కేటాయించారు. జర్మన్, అమెరికా, చైనా దేశాలలోని విద్యాసంస్థలతో పోల్చినప్పుడు మనదేశంలోని పరిశ్రమలు కనీసం నాలుగోవంతు కూడా ఆర్థికసహాయం అందించడం లేదు. విద్యాసంస్థలకు ఆర్థిక సహాయం అందించే పరిశ్రమలకు పన్ను మినహాయింపులు, ప్రోత్సాహకాలు అందించినట్లయితే కొంతైనా ఈ పరిస్థితి మెరుగుపడే అవకాశంఉంది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి విద్యా-పారిశ్రామిక బంధాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. వివిధ విద్యా, సామాజిక, ఆర్థికసమస్యలకు ఈ అనుబంధాల ద్వారా పరిష్కార మార్గాలు చూపొచ్చు. కొత్త ఆలోచనలు విద్యార్థులలో ఉద్భవించాలన్నా, సృజనాత్మకంగా ఈ తరం ఆలోచించాలన్నా, నూతన పరిశోధనలు విస్తృతంగా జరగాలన్నా పరిశ్రమలుపాఠశాల బాటపట్టక తప్పదు.

దూరవిద్యలో సెమిస్టర్ విధానం అవసరమా?



రావుల రాజేశం
లెక్చరర్

గడప ముందుకు డిగ్రీ విద్య అనే నినాదంతో దేశంలోనే మొట్టమొదటి విశ్వవిద్యాలయం అధికారుల నిర్ణయాలవల్ల దూరవిద్య దూరమయ్యే అవకాశాలున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రెగ్యులర్ డిగ్రీ కాలేజీల్లో రెండేళ్ల క్రితం ప్రవేశపెట్టిన సెమిస్టర్ విధానం ఇంకా కష్టాలు కన్నీళ్లతోనే గడుస్తుంది. రెగ్యులర్ డిగ్రీ కాలేజీలలోని మంచి ఫలితాలు ఇవ్వక డిగ్రీ చదువు మాకొద్దు అని డిగ్రీవిద్యార్థులు ఓ పక్క లబోదిబో మంటుండగా సందెట్లో సడేమియా వలే డా.బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2017-18 నుండి చాయిస్ బేస్‌డ్ క్రెడిట్ ఎడ్యుకేషన్ (సిబిసిఎస్) విధానానికి శ్రీకారం చుట్టడంతో విద్యార్థులు బెంబేలుఎత్తిపోతున్నారు. 1982 లో హైదరాబాద్ గడ్డ మీద దేశంలోనే మొదటి దూరవిద్య విశ్వవిద్యాలయం ప్రారంభమైంది. కాలేజీకి వెళ్లలేని, విశ్వవిద్యాలయానికి వెళ్లలేని లక్షలాదిమందికి ఉన్నత విద్య అవకాశాలు అందించి దేశంలోనే బెస్ట్ యూనివర్శిటీగా పేరుపొందింది. ప్రింట్ మెటీరియల్ ఇస్తూ చక్కని కౌన్సిలింగ్ కాంట్రాక్టు తరగతులను అందించడమేకాక, రేడియో, టెలివిజన్, ఆడియో, వీడియో క్యాసెట్ల ద్వారా విద్యాగంథాన్ని దూరవిద్యకు చేరవేస్తుంది. ఆదివారాల్లోకౌన్సిలింగ్ క్లాసులు నిర్వహించి రెగ్యులర్ డిగ్రీ, పీజీ చదువుకు సరిసమానమైన సర్టిఫికెట్లను సరిసమానమైన విజ్ఞానాన్ని అందిస్తుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 215 అధ్యయన కేంద్రాలు, 23 ప్రాంతీయ అధ్యయన కేంద్రాల ద్వారా సుశిక్షితులైన కౌన్సిలర్లద్వారా క్లాసులు నిర్వహిస్తుంది. జాతీయస్థాయిలో మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా సిబిసిఎస్ ప్రవేశపెట్టారు. ఉద్యోగ నైపుణ్యాలను కల్పించడానికి దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న సంస్కరణలు, విద్యారంగంలోని మార్పులు దూరవిద్యకి అవసరమా అని విద్యావేత్తలు ప్రశ్నిస్తున్నారు. సిబిసిఎస్ లేనప్పుడు సంవత్సరానికి 25 కాంట్రాక్టు క్లాసులద్వారా విద్యార్థికి తగిన విద్యాపరిజ్ఞానాన్ని కౌన్సిలర్లు అందించేవారు. ఇంటరాక్షన్ విధానం ద్వారా ప్రతి కౌన్సిలర్ 25 కాంట్రాక్టు క్లాసులలోనే సిలబస్ పూర్తిచేసేవారు. ఉద్యోగ బాధ్యతలు ఉన్నవారు. పదోన్నతులకోసమే డిగ్రీ, పీజీ కోర్సులు ఓపెన్ విశ్వవిద్యాలయాలలో చదివేవారు. క్లాసులకు 40 శాతం మంది మాత్రమే హాజరై 100 మార్కుల పేపర్‌ను రాసి పాస్ అయ్యేవారు. కొన్నిసార్లు కాంట్రాక్టు క్లాసుకి హాజరుకాని దూరవిద్య అభ్యర్థి వార్షికపరీక్షలు రాసి వంద మార్కులకు పేపర్‌కు 60 మార్కులు తెచ్చుకొని లబ్ధిపొందేవారు. ఓపెన్ విద్యలోహాజర్‌కు ప్రాధాన్యం లేనందువల్ల సెల్ఫ్‌స్టడీ ద్వారా కూడా మంచి ఫలితాలు పొందేవారు. ఇప్పుడున్న సబ్జెక్టులు విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించడం లేదని ఉద్యోగం వచ్చే చదువు చదవాలని చాయిస్ బేస్డ్‌క్రిడిట్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టారు. రెగ్యులర్ డిగ్రీ, పీజీ కాలేజీకైతే ఏమోకాని దూరవిద్యకు సిబిసిఎస్ విధానం అవసరమా అని విద్యావేత్తలు మేధావులు ప్రశ్నిస్తున్నారు. సిబిసిఎస్ సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తున్నారు. గతంలో మూడేళ్లలో మూడు పరీక్షలు రాస్తే అభ్యర్థికి డిగ్రీ పట్టభద్రుడు (గ్రాడ్యుయేట్) అయ్యేవాడు. ఇప్పుడు మూడేళ్ల చదువును ఆరు సెమిస్టర్ ద్వారా పాస్‌కావాలి. ప్రతి ఆరు నెలలకు ఒక సెమిస్టర్ ఉంటుంది. వ్యాపారం, వ్యవసాయం ఉద్యోగం చేసేవారు దూరవిద్య పరీక్షల కోసం ఏటా ఐదు లేదా ఎనిమిది రోజులు సెలవు పెట్టి వార్షిక పరీక్షలు రాసి పట్టాలు సులభంగా పొందేవారు. దేశంలో అన్ని యూనివర్శిటీలకన్నా అంబేద్కర్ ఓపెన్ విశ్వవిద్యాలయానికి విద్యార్థులు క్యూ కట్టేవారు. సిబిసిఎస్ విధానం అమలు చేస్తున్న విశ్వవిద్యాలయం ఆరు నెలల ముందే పాఠ్యపుస్తక రచయితలను ఎంపిక చేసి కొత్తకోర్సు పాఠ్యపుస్తకాలను ముద్రించవలసింది. డిగ్రీ మొదటి సెమిస్టర్ కాంట్రాక్టు క్లాసులు ముగిసినప్పటికీ, ఇప్పటికీ మారిన మొదటి సెమిస్టర్ పాఠ్యపుస్తకాలు అన్ని మార్కెట్లకు విడుదల కాలేదు. కనీసం ఎప్పుడు ముద్రిస్తారో తెలియదు. మొదటి సెమిస్టర్ పరీక్షలు డిసెంబర్ నెలలో పూర్తి కావాల్సి ఉంది. ఇంకా పరీక్షల ప్రస్తావనలేదు. మొదటి సెమిస్టర్ పరీక్షలు జరపకుండా జనవరి ఆరు నుండి సెకండ్ సెమిస్టర్ క్లాసులు నిర్వహించమని ఆదేశించినట్లు సమాచారం. మొదటి సంవత్సరంలో గతంలో 24 క్లాసులు ఉండగా, మొదటి, రెండవ సెమిస్టర్‌లతో కలిపితే 10 క్లాసులు కావడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిగ్రీ కోర్సు పూర్తికావాలంటే విద్యార్థి 160 క్రెడిట్ల కోర్సులను చదవాల్సి ఉంటుంది. మొదటినాలుగు సెమిస్టర్‌లలో ప్రతి సెమిస్టర్‌కు 25 క్రెడిట్ల చొప్పున చదవాల్సి ఉంటుంది. అసలే దూరవిద్య ఆదివారంచదువు. దీనికి సెమిస్టర్ అవసరమా? అని డిగ్రీ చదివే విద్యార్థులు ఆందోళనచెందుతున్నారు. తికమక పడుతున్నారు. మొదటి, నాల్గవ సెమిస్టర్‌లో ప్రతి ఐచ్ఛిక సబ్జెక్టుకు ఐదు క్రెడిట్లు, ఇతర భాషా, స్కిల్ కోర్సులకు మూడు, రెండు క్రెడిట్లు ఉంటాయి. విద్యార్థి మొదటి సెమిస్టర్ నుండి నాల్గవ సెమిస్టర్ దాకా ప్రతి సెమిస్టర్‌లో మూడు ఐచ్ఛిక సబ్జెక్టులు నాలుగు ఇతర చిన్న సబ్జెక్టులు చదవాల్సి ఉండటంతో దూరవిద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారు. ఐదు, ఆరవ సెమిస్టర్‌లో పూర్తిగా ఆరు ఐచ్ఛిక సబ్జెక్టులనే చదవాలని విశ్వవిద్యాలయం నిర్ణయించింది. గతంలో డిగ్రీచదివే విద్యార్థి మొదటి సంవత్సరం తెలుగు, ఆంగ్లం, సాంఘికశాస్త్రాలకు తప్పక పరీక్షరాసే అవకాశం ఉండేది. కాని ఇప్పుడు మొదటిసంవత్సరమే విద్యార్థి ఐచ్ఛికాలు (ఆప్షనల్స్) ఎంపిక చేసుకొని ఉంటున్నారు. ఇందులో మూడు రకాలైన కోర్సులు ఉంటాయి. అవి కోర్ సబ్జెక్టులు. ఎలక్టివ్ సబ్జెక్టులు, ఎబిలిటి ఎన్‌హాన్స్‌మెంట్ కంపల్సరి కోర్సులు. ప్రతి విద్యార్థి డిగ్రీ పూర్తి చేయడానికి 40రకాల కోర్సులను ఎంచుకోవాలని సూచించడంతో అసలుకే మోసంవచ్చింది. చాలా పాఠ్యపుస్తకాలు ముద్రణకాలేదు. మొదటి సెమిస్టర్ క్లాసులు పూర్తి అయినా ఎగ్జామ్ తేదీ ఇంకా రాలేదు. పద్ధతి ప్రకారం ఉన్న కోర్సులను సిబిసిఎస్ సెమిస్టర్లుగా మార్చడం వల్ల క్లాసులోనే 40 రకాల విద్యార్థులు ఉంటున్నారు. 20మంది కన్నా ఎక్కువవిద్యార్థులు ఉంటేనే కౌన్సిలర్‌ను క్లాసులు చెప్పడానికి అనుమతిస్తారు. ఎక్కువ సబ్జెక్టులను ఎంపిక చేసుకొనే అవకాశంఇవ్వడంతో ఏ సబ్జెక్టుకి 10 మంది విద్యార్థులు లేరు. దీనితో రెండు రాష్ట్రాల్లో ఉన్న కౌన్సిలర్లు బజారునపడ్డారు. కోర్సుల్లో విద్యార్థులు అడ్మిట్ అయితేనే క్లాసులు ఇస్తామని విశ్వవిద్యాలయం చెబుతోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రెగ్యులర్ డిగ్రీ కాలేజీలలోనే సెమిస్టర్ విధానం ఫలవంతం కాలేదు. రెగ్యులర్ డిగ్రీ అధ్యాపకులకే రెండు ఏళ్లు గడిచినా సిబిసిఎస్ విధానం అంటే తెలియడం లేదు. వారానికొక క్లాసు జరిగే ఓపెన్ చదువుకి ఇది అవసరమా అని విద్యార్థులు, విద్యావేత్తలు ప్రశ్నిస్తున్నారు. తెలుగురాష్ట్రాల్లో ఎన్నో విశ్వవిద్యాలయాలు దూరవిద్య విధానంలో ఎన్నో రకాలైన కోర్సులను నిర్వహిస్తున్నప్పటికీ అవి ఇంకా సిబిసిఎస్ పద్ధతి ప్రవేశపెట్టలేదు. పూర్తిగా సన్నద్ధం కాక ముందే హడావుడిగా సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టి ఓపెన్ విశ్వవిద్యాలయం తన విద్యార్థుల సంఖ్యను తగ్గించుకుంటోంది.

ప్రాణాంతక వ్యాధిపై తీరని అలక్ష్యం

డాక్టర్ బి.రామకృష్ణ

హైదరాబాద్‌నగర ప్రజలు ఎవరైనా తమకు క్యాన్సర్ వ్యాధి సోకినప్పుడు వ్యాధి నిర్మూలనకు తగిన చర్యలు తీసుకోలేకపోతున్నట్టు అధ్యయనంలో వెల్లడయింది. దీనికి కారణం ఆర్థిక బలహీనతే. హైదరాబాద్ క్యాన్సర్ చికిత్సకు సాధారణంగా సరాసరి ఖర్చు 4.7 లక్షల రూపాయల వరకు పెరిగింది. అంతేకాదు ఇంకా రూ.20లక్షల వరకు ఖర్చయ్యే పరిస్థితి కనిపిస్తోంది. చాలా మంది ఇంత ఖర్చవుతుందని కూడా అంచనా వేయలేకపోతున్నారు. సాధారణంగా నాలుగు లక్షల కన్నా ఎక్కువ కాదని చాలా మంది భావిస్తున్నా ఆంకాలజిస్టులు మాత్రం 4.7 లక్షల వరకు సరాసరి ఖర్చు పెరిగిందని వెల్లడిస్తున్నారు. ఈ వ్యాధి చికిత్సకు అయ్యే ఖర్చు విషయంలో అంచనాకు, వాస్తవానికి మధ్య చాలా తేడా కనిపిస్తోంది. అదనపు భారాన్ని భరించడం కష్టమన్న అభిప్రాయం కనిపిస్తోంది. 11 నగరాల్లో దాదాపు 1400 మందిని శాంపిల్‌సర్వే చేయగా హైదరాబాద్ ప్రజల్లో 88 శాతం మంది ఈ ప్రాణాంతక వ్యాధి నివారణ చికిత్స కోసం ఆర్థికంగా సిద్ధంగా లేనట్టు వెల్లడయింది. అసలు ఎంత ఖర్చవుతుందన్న విషయాన్నే చాలా మంది విస్మరిస్తున్నట్టు తెలుస్తోంది. రోగులు కానీ, వారి కుటుంబీకులు కానీ ఆదాయం నష్టపోవడాన్ని ఎదుర్కోవలసి వస్తోంది. కొందరికి సంపాదన తక్కువై, చికిత్స ఖర్చు ఎక్కువై కుటుంబాలు చితికిపోతున్నాయి. వైద్యానికి అయ్యే ఖర్చు విషయంలో రోగులు చాలా మంది డాక్టర్ల సలహాపైనే ఆధారపడుతున్నారు. అధికశాతం మంది తాము వ్యక్తిగతంగా పొదుపుచేసుకున్న సొమ్ము లేదా వ్యక్తిగతంగా రుణంచేసిన సొమ్మును వైద్యం కోసం ఖర్చుపెడుతున్నారు. వ్యాధిని గుర్తించడం, వ్యాధిరకాలు, స్థాయి, వైద్యఖర్చు విషయాల్లో అవగాహన లోపం బాగా కనిపిస్తోంది. సగం కన్నా ఎక్కువ మంది క్యాన్సర్ గురించి తెలుసుకోలేకపోతున్నారు. రోగి కుటుంబంలోని వారికి, స్నేహితులకు కూడా ఈ విషయం తెలియకుండాపోతోంది. ఇది చాలా ఆవేదన కలిగించే విషయం. 2020 నాటికి ప్రతి 10 మంది భారతీయుల్లో ముగ్గురు ఈ క్యాన్సర్ వ్యాధి గ్రస్తులవుతారని ఆంకాలజిస్టులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా జాతీయ స్థాయిలో 65.7శాతం మందిక్యాన్సర్ రోగులు ఆలస్యంగా రోగాన్ని గుర్తించిన వారుగా ఆంకాలజిస్టులు 50 మంది జరిపిన సర్వేలో బయటపడింది. క్యాన్సర్ బాగా ముదిరాక మూడు లేదా నాలుగో దశలో వీరిలో బయటపడింది. మొత్తం మీద 88 శాతం మంది క్యాన్సర్‌వ్యాధిని నయం చేసుకోడానికి తమవద్ద ఆర్థికస్తోమత లేదని చెప్పగా, వారిలో 27శాతం మంచి తాము రుణం తీసుకొని ఖర్చుపెట్టక తప్పదని చెప్పారు. మిగతా 19 శాతం మంది తమ కుటుంబీకుల నుంచి స్నేహితుల నుంచి ఆర్థికసాయం తీసుకుంటామని చెప్పారు. 42 శాతం మంది వ్యాధి చికిత్స కోసం ఆర్థికపరంగా ఏం చేయాలన్న విషయమై చర్చించడం లేదు.

నైట్‌డ్యూటీ మహిళల్లో క్యాన్సర్

నైట్‌షిఫ్టు ఉద్యోగాలు ఎక్కువగా చేస్తే మహిళలకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని అధ్యయనంలో బయటపడింది. సుదీర్ఘకాలం పాటు రాత్రిపూట ఉద్యోగాలు చేస్తుండే మహిళల్లో 19 శాతం వరకు క్యాన్సర్ సోకే ప్రమాదం ఉందని అధ్యయనంలో తేలింది. వివిధ ఉద్యోగాలు చేసే మహిళలందరికన్నా రాత్రిపూట డ్యూటీ చేసే నర్సుల్లో అత్యధిక శాతం మందికి రొమ్ముక్యాన్సర్ విస్తరించే ప్రమాదం కనిపిస్తుందని వెల్లడయింది. మహిళల్లో సాధారణ క్యాన్సర్ రోగులకు నైట్‌డ్యూటీ ప్రాణాంకతమవుతుందని అధ్యయన నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. ఉత్తరఅమెరికా, యూరప్, ఆస్ట్రేలియా, ఆసియా దేశాలకు చెందిన 39,09,152 మందిని ఈ అధ్యయనంలో తీసుకున్నారు. దీంతోపాటు 1,14,628 క్యాన్సర్ కేసులతో కూడిన 61 వ్యాసాల నుంచి సమాచారాన్ని సేకరించి అధ్యయనం చేశారు. నైట్ షిఫ్టు డ్యూటీ ఉద్యోగులకు వచ్చే రోగులపై ముఖ్యంగా 11 రకాల క్యాన్సర్‌పై అధ్యయనం కేంద్రీకృతమయింది. ఇందులో ప్రత్యేకించి ఎలాంటి క్యాన్సర్లు వస్తాయో విశ్లేషించగలిగారు. 41శాతం చర్మ క్యాన్సర్, 32శాతం రొమ్ముక్యాన్సర్, 18 శాతం గ్యాస్ట్రో ఇంటెస్టైనల్ క్యాన్సర్, నైట్‌డ్యూటీ మహిళల్లో వస్తుందని నిర్ధారించారు. ఎక్కువ కాలం నైట్ డ్యూటీ చేసే మహిళల్లో అందులో నర్సుల్లో ఏయేరకాల క్యాన్సర్ వ్యాధులు సంక్రమిస్తాయో అధ్యయనం చేశారు. అటువంటి నర్సుల్లో 58 శాతం రొమ్ముక్యాన్సర్, 35శాతం గ్యాస్ట్రో ఇంటెస్టైనల్ క్యాన్సర్, 28శాతం ఊపిరితిత్తుల క్యాన్సర్ వస్తుందని కనుగొన్నారు. ఈ పరిస్థితుల దృష్ట్యా నైట్‌డ్యూటీ సుదీర్ఘకాలం చేసే నర్సులువంటి ఉద్యోగులు స్క్రీనింగ్ టెస్ట్ చేయించు కోవలసి ఉంటుందని పరిశోధకులు సూచిస్తున్నారు. భారతదేశంలో మహిళల జీవన శైలిలో అనూహ్యామైన మార్పులు వస్తున్నాయి. ఆర్థికంగా ఒకవైపు స్వయంశక్తితో ఎదుగుతున్నా ఆరోగ్యపరంగా చాపకిందనీరులా అవలక్షణాలు కమ్ముకొస్తున్నాయి. ఆహారపు అలవాట్లలో మార్పులు, శారీరక శ్రమ ఉండడంలేదు. ఆఫీసుల్లో కానీ మరే కార్యాలయాల్లో కానీ కదలికలేని ఉద్యోగాల వల్ల కొంత, ఆలస్యంగా వైవాహిక జీవితం ప్రారంభం కావడం, ఆలస్యంగా సంతాన వంతులు అవడం, సంతానం సంప్రాప్తించినా పొత్తిళ్ల పురిటికందుకు స్తన్యపోషణ సరిగ్గా సమకూర్చకపోవడం ఇవన్నీ వారిని ఊబకాయానికి తరువాత మధుమేహం, క్యాన్సర్ వంటి రోగాలకు బలి చేస్తున్నాయి. కాల్ ఫర్ యాక్షన్‌ఎక్స్‌పాండింగ్ కేన్సర్ కేర్‌ఫర్ ఉమెన్ ఇన్ ఇండియా 2017 నివేదిక భారతదేశంలోని మహిళాకేన్సర్ రోగులసంఖ్య రానురాను విపరీతంగా పెరుగుతోందని, దానివెంటే మృత్యువు చేరువవుతోందని హెచ్చరించింది. ప్రపంచంమొత్తం మీద చైనా, అమెరికా దేశాల తర్వాత భారత్ మూడవస్థానం వహించడం రాగల ప్రమాదాన్ని సూచిస్తోంది.

రేపే పిఎస్ఎల్వి సి-40 ప్రయోగం

- నేటి ఉదయం నుంచే షార్‌లో కౌంట్‌డౌన్ - ఈ సారైనా హీట్‌షీల్డ్ క్షేమమేనా?
- ఇస్రోకు సవాల్‌గా మారిన ప్రయోగం - ఒకే రాకెట్‌తో 31 ఉపగ్రహాలు

శ్రీహరికోట (తడ), జనవరి 10 ప్రభాతవార్త: అంతరిక్షంలో ఒకే రాకెట్‌తో 31 ఉపగ్రహాలను ప్రవేశపెట్టేందుకు ఇస్రో సిద్ధమైంది. ఈ నెల 12న ఉదయం 9.29 గంటలకు శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్వి సి-40 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. గురువారం ఉదయం 5.29 గంటలకు రాకెట్ ప్రయోగానికి సంబంధించి కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. 28గంటల పాటు కౌంట్‌డౌన్ కొనసాగుతుందని శాస్త్రవేత్తలు బుధవారం పేర్కొన్నారు. శ్రీహరికోటలో సీనియర్ శాస్త్రవేత్త బిఎన్ సురేష్ ఆధ్వర్యంలో బుధవారం ఎంఆర్ఆర్ సమావేశం పూర్తి చేశారు. షార్ డైరెక్టర్ పి కున్హికృష్ణన్ ఆధ్వర్యంలో లాంచ్ ఆథరైజేషన్ బోర్డు సమావేశం నిర్వహించారు. ఈ రెండు సమావేశాల అనంతరం రాకెట్ ప్రయోగ సమయాన్ని ఖరారు చేశారు. శ్రీహరికోట నుంచి గత ఏడాది ఆగస్టు 31న జరిగిన పిఎస్ఎల్వి సి-39 రాకెట్ ప్రయోగం విఫలమైంది. ఆ రాకెట్ శిఖరాగాన హీట్ షీల్డ్ విడిపడకపోవడంతో అందులో ప్రవేశపెట్టిన ఉపగ్రహం పనికిరాకుండాపోయింది. ఈ వైఫల్యం తర్వాత మళ్లీ మరో రాకెట్ ప్రయోగానికి ఇస్రో కొంతసమయం తీసుకుంది. అయితే ఈ సారి ఏకంగా 31 ఉపగ్రహాలను పిఎస్ఎల్వి సి-40 రాకెట్‌లో అమర్చిపెట్టారు. వీటిలో 28 విదేశీ ఉపగ్రహాలు కావడం విశేషం. మన దేశానికి చెందిన 710 కిలోల బరువు ఉన్న కార్టోశాట్ 2 సిరీస్ ఉపగ్రహం ఇందులో అత్యంత కీలకమైంది. ఈ రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహం భూపరిశీలన కోసం రూపొందించారు. వచ్చే ఐదేళ్ల పాటు అంతరిక్షం నుంచి సేవలందించే కార్టోశాట్ 2సి ఉపగ్రహం శక్తివంతమైన, అత్యంత ఆధునికమైన పరికరాలతో రూపొందించారు. ఈ ఉపగ్రహం ద్వారా భూమిని, భూమిలోపలి ఖనిజాలను కూడా గుర్తించే అవకాశం ఉంది. వంద కిలోల బరువు ఉన్న ఇండియన్ మైక్రోశాట్ ఉపగ్రహం కూడా ఈ రాకెట్‌లో అమర్చారు. 11కిలోల బరువు ఉన్న సూక్ష్మ (నానో) శాటిలైట్ కూడా భారతీయ శాస్త్రవేత్తలు రూపొందించి ప్రయోగిస్తున్నారు. ఈ మూడు ఉపగ్రహాలు మన దేశానివి కాగా, మిగిలిన 28 ఉపగ్రహాలు విదేశీ ఉపగ్రహాలు. ఇందులో మూడు మైక్రో, మరో 25 నానో శాటిలైట్లు ఉన్నాయి. కెనడా, ఫిన్‌లాండ్, ఫ్రాన్స్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, యూకె, యుఎస్ఏలకు చెందిన ఈ విదేశీ ఉపగ్రహాలు ఒకేసారి ప్రయోగిస్తున్నారు. మొత్తం 31 ఉపగ్రహాలను రాకెట్ శిఖరాగాన అమర్చి ఉన్నారు. ఆ ప్రదేశాన్ని హీట్‌షీల్డ్ అంటారు. ఆ హీట్ షీల్డ్ అంతరిక్షంలోకి చేరిన తర్వాత సక్రమంగా విచ్చుకొని ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలో చేర్చాల్సి ఉంటుంది. గత ప్రయోగంలో అలా జరగకపోవడం వల్లనే విఫలమైంది. ఈసారి శాస్త్రవేత్తలు ఈ హీట్ షీల్డ్ నిర్మాణంలో అత్యంత జాగ్రత్తలు తీసుకున్నారు. దీని నిర్మాణం, పరిశీలనతో పాటు ఉపగ్రహాల అమరికను కూడా జాగ్రత్తగా నేర్పుగా పూర్తి చేశారు. రాకెట్ ప్రయోగించిన తర్వాత భూమికి 359 కిలోమీటర్ల సన్ సింక్రోనస్ ఆర్బిట్‌లో మొదట భారతీయ మైక్రో శాటిలైట్‌ను విడిచిపెట్టేలా శాస్త్రవేత్తలు పరిజ్ఞానం రూపొందించారు. అనంతరం భూమికి 505కిలోమీటర్ల దూరంలో మిగిలిన30ఉపగ్రహాలను రాకెట్ విడిచిపెట్టాల్సి ఉంది. ఈ ప్రయోగం కోసం షార్‌లో ఇప్పటికే దేశ, విదేశీ శాస్త్రవేత్తలు కొలువుతీరి ఉన్నారు. ఒక వైఫల్యం తర్వాత మళ్లీ ఘన విజయం సాధించే దీక్షతో ఇస్రో శాస్త్రవేత్తలు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రపంచానికి మరోసారి చాటాలని ఉవ్విళ్లూరుతున్నారు.



శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదికపై పిఎస్ఎల్వి సి-40 రాకెట్



బుధవారం హిందూపురంలో ఇళ్ల నిర్మాణాన్ని స్వయంగా ప్రారంభిస్తున్న బాలయ్య

సిఎం అండతో హిందూపురం అభివృద్ధి : బాలకృష్ణ

- రూ.160.51 కోట్లతో 2750 ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ
- 6 నెలల్లో ఇక్కడికి పరిశ్రమలు తెప్పించి చూపిస్తానని ప్రకటన

హిందూపురం, జనవరి 10 ప్రభాతవార్త: నాన్న ఎన్‌టి రామారావు చల్లని దీవెన.. ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు సహకారంతో హిందూపురం నియోజకవర్గాన్ని ఆంధ్రప్రదేశ్‌లోనే నెంబర్ వన్‌గా తీర్చిది ద్దడం జరుగుతోందని స్థానిక శాసనసభ్యులు, సినీ హీరో నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. అనంతపురం జిల్లా హిందూపురం - కొటిపి మార్గంలో ఎన్‌టిఆర్ నగర్ పేరుతో కొత్తగా నిర్మించనున్న 2750 ఇండ్ల నిర్మాణం పనులను బాలయ్య భూమిపూజ చేసి ప్రారం భించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అందరికి ఇల్లు పథకం కింద ఆంధ్రప్రదేశ్ పట్టణ నివాస, మొత్తం 13,531 ఇండ్లు మంజూరు కాగా తొలిదశలో 2750 నిర్మాణం ప్రారంభించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్(ఎపిటి ఐడికో) ఆధ్వర్యంలో రూ.160.51 కోట్ల వ్య యంతో ఈ ఇండ్లను నిర్మించనున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి తరువాత జ్యోతి ప్రజ్వలన చేశారు. బాలయ్య మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు.. నేను అందులో అర్చకున్ని అని ఆనాడే మహానేత ఎన్‌టిఆర్ చెప్పారని ఆయన లక్ష్యాల్లో భాగంగా గూడు అంశాన్ని ప్రాధాన్యత తీసుకుని 17 వేల ఇండ్లను నియోజకవర్గానికి మంజూరు చేయించడం జరిగిందన్నారు. అంతేకాకుండా రూ.194 కోట్లతో గొల్లపల్లి నుంచి పట్టణానికి త్రాగునీటి పనుల కల్పన జరుగుతోందని, ఇటీవల పట్టణ ఆధునీకరణకు రూ.66 కోట్లు మంజూరు చేయించినట్లు గుర్తు చేశారు. హంద్రీనీవాతో అన్ని చెరువులకు నీరు అందిస్తామన్నారు. హంద్రీనీవాపై ఇంజనీర్లతో సమీక్ష సమావేశాన్ని ఇక్కడ తన నివాసంలో మంత్రి దేవినేని ఉమాతో కలిసి నిర్వహిస్తున్నానని చెప్పారు. తనకు ఎన్నో బాధ్యతలు ఉన్నాయని అందులో హిందూపురం నియోజకవర్గం, సినీ రంగం, బసవతారకం కేన్సర్ హాస్పటల్ మొదలగునవి చెప్పారు. సర్వమత సౌభ్రాతృత్వానికి హిందూపురం ప్రజలు రాష్ట్రానికే ఆదర్శమని చెప్పుకున్నారు. అనంతరం కొందరు మహిళలు, అభిమానులు అడిగిన మేరకు కొత్త సినిమా జైసింహాలో పంచ్ డైలాగులను చెప్పగా వారు కేరింతలు కొట్టారు. అంతకు ముందు ఎంపి నిమ్మల క్రిష్టప్ప మాట్లాడుతూ బాలయ్య చేస్తున్న అభివృద్ధి పనులు రాష్ట్రంలో ఎక్కడా జరగడం లేదని పొగడ్తలతో ముంచెత్తారు. మునిసిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మి మాట్లాడుతూ నీటి సమస్య సాకుతో గత వేసవిలో వైసిపి పార్టీవారు దున్నపోతులపై తన పేరు, ఎంఎల్ఎ పేరు, ప్రభుత్వం పేర్లను రాసి అవమానించిందని వారికి ఇంగిత జ్ఞానం ఉంటే ఇలా చేయరన్నారు. రూ.194 కోట్లతో త్రాగునీటిని అందిస్తున్నామని ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని జనంలో తిరుగుతారని సూటిగా నిలదీశారు. సమావేశంలో ఎపిటిఐడికో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మాట్లాడుతూ హిందూపురానికి 13,531 ఇండ్లను జి ప్లస్ 3 మోడల్‌లో షియల్ వాల్ ఆధునీక టెక్నాలజితో ఇండ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. 300, 365, 430 చదరాల్లో ఇండ్ల నిర్మాణం ఉంటుందని లబ్ధిదారులు వీటిలో దేనినైనా ఎంచుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ రాము, మాజీ ఎంఎల్ఎలు రంగ నాయకులు, అబ్దుల్‌ఘని, ప్రభుత్వాస్పత్రి ఛైర్మన్ వెంకటస్వామి, నాయకులు నాగరాజు, అంబికా లక్ష్మినారాయణ, షఫీ, గౌస్, జెవి అనిల్‌కుమార్, మునిసిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మి, తహాశీల్దార్ విశ్వనాథ్, ఎన్‌బికె ఫ్యాన్స్ కన్వీనర్ సతీష్ పాల్గొన్నారు.

కృష్ణాజలాలతో రాయలసీమ సస్యశ్యామలం: మంత్రి దేవినేని

పుట్టపర్తిటౌన్,అనంతపురం జిల్లా జనవరి 10 ప్రభాతవార్త: కృష్ణాజలాలతో కరువు సీమ అయిన రాయలసీమను సస్యశ్యామలం చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దేవినేనిఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం జన్మభూమి-మావూరు కార్యక్రమంలో భాగంగా 17,18 వార్డులలో గల బీడుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు సీమరాయలసీమకు జలసీమగా చేయాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పమన్నారు. ఇచ్చిన మాటను నిలుపుకోవడంలో భాగంగా ఏడాది లోపు జిల్లాలోని అతిపెద్దదైన బుక్కపట్నం చెరువుకు కృష్ణా జలాలతో నీటిని నింపి మాటను నిలబెట్టుకున్నారన్నారు.గత ప్రభుత్వంలో డీలర్లు ప్రజలకు ఇవ్వాల్సిన సరుకులో కోతలు విధించి ప్రజల కడుపుకొట్టారని, చంద్రన్న ప్రభుత్వంలో కోతలు లేకుండా ఎలక్ట్రానిక్ పరికరాలు ఇచ్చామని.. ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా తుకాల ద్వారా 500 కోట్ల రూపాయలు ఆదా అవుతోందని.. ఆ డబ్బుతో సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కానుకల్లో ఏడు వస్తువులు ఉంటాయని.. వినియోగదారులకు ఏలాంటి ఆటంకం కలుగకుండా పంపిణీ చేయాలని డీలర్లుకు సూచించారు. హంద్రీనీవా ద్వారా బుక్కపట్నం చెరువుకు నీరు చేరడం ప్రజలకు ఆనందంగా ఉందని.. ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కళ నేరవేరిందన్నారు. మంచి కాలం వచ్చిందని రైతులు తమ భూములను అమ్ముకోరాదన్నారు. బుక్కపట్నం కట్టపై జలహారతికి విచ్చేస్తున్న సీయం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ప్రజలను కోరారు. అంతకు మునుపు మాట్లాడిన ఛీఫ్‌విఫ్ పల్లెరఘునాథ్ రెడ్డి నియోజకవర్గంలో వందశాతం రేషన్‌కార్డులు ఇచ్చామని.. పింఛన్ అందుకుంటున్న వారు ముఖ్యమంత్రిని, నన్ను గుర్తు పెట్టుకోవాలన్నారు. పుట్టపర్తి మునిసిపాలిటీలో అందరికి ఇల్లు పథకం కింద 3250 గృహాలు మంజూరు చేశామని.. చంద్రన్న బీమాను ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. గత ఆరుసంవత్సరాల నుండి నియోజకవర్గంలోని విద్యార్థులందరికి బాలల బీమా తానే చెల్లిస్తున్నానన్నారు. ఈసందర్భంగా గ్రామస్తులకు మంత్రి, ఛీఫ్‌విఫ్‌లు సంక్రాంతి కానుకలు అందజేశారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ బెస్తచలపతి, పుడా చైర్మన్ కడియాల సుధాకర్, కన్వీనర్ రామాంజినేయులు, కౌన్సిలర్ ఈశ్వరయ్య, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు చింతాదామోదర్, కమిషనర్ విజయభాస్కర్‌రెడ్డి, అధికారులు, దేశం నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



బుధవారం రైతులతో మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

నెలాఖరులో కాలువ పనులు పూర్తి

హంద్రీనీవా కాలువ నిర్మాణంలో భాగంగా పుట్టపర్తి వద్ద పెండింగ్‌లోనున్న కాలువ త్రవ్వకం పనులను వేగవంతం చేశామని,కాలువ నిర్మాణాన్ని నెలాఖరులోపు పూర్తీ చేస్తామని భారీ నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఉదయం పుట్టపర్తి వద్ద గత వారం రోజుల నుండి జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టపర్తి వద్ద జరుగుతున్న పనుల్లో వేగం పెంచి నెలాఖరిలోపు పనులు పూర్తి చేస్తామన్నారు. అదే విధంగా బుక్కపట్నం మండలంలోని చంద్రాయునిపల్లి గ్రామంలో జరుగుతున్న హంద్రీనీవా స్వరంగంపనులు చివరి దశలో ఉన్నాయని.. 15 రోజులోపు పనులు పూర్తి అవుతాయన్నారు. ఆ పనులు పూర్తి అయిన వెంటనే మారాలరిజర్వాయర్‌కు నీటిని విడుదల చేస్తామన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా నీరు బుక్కపట్నం చెరువుకు చేరడం వలన దాదాపు 2 టియంసీల నీరు భూగర్భంలో ఇంకిందని ఫలితంగా ఈ ప్రాంతంలో 1000 బోర్లలో భూగర్భ లాలు పెరిగాయన్నారు. పుట్టపర్తి సమీపంలోని కాలువ త్రవ్వకం ఏడాది క్రితటే పూర్తీ అయ్యేదని.. రైతుల సహకారం లేక దిగువ ప్రాంతానికి త్వరగా నీరు అందించలేకపోయ్యామన్నారు. అనంతరం బుక్కపట్నం చెరువు కట్టపై నిర్మాణంలోనున్న పైలాన్ పరిశీలించారు. టూరిజంశాఖచే ఏర్పాటు చేసిన బోట్లలో ఛీఫ్‌విప్ పల్లెరఘునాథ్‌రెడ్డి తో కలిసి చెరువులో కలియతిరిగారు.అనంతరం ఆయన టూరిజం శాఖతో మాట్లాడుతూ పర్యాట కులు పెద్ద సంఖ్యలో వచ్చి బోటుల ద్వారా చెరువుల్లో విహారం చేసే అవకాశం ఉన్నందున బోటులో సిబ్బంది లైప్ జాకెట్లను ఖచ్చితంగా యాత్రికులు ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని జాకెట్లను లేకుండా జలవిహారం చేయకూడదని సూచించారు. స్థానిక ఎంపీపీ చింతకాయల రవి, పుడా చైర్మన్ కడియాల సుధాకర్, దేశం పెద్దరాసు సుబ్రమణ్యం కలిసి జలవిహారం చేసిన మంత్రి అనంతరం కొత్తచెరువు పట్టణంలో కొత్తచెరువమ్మ ఆలయం వద్ద చెరువును పరిశీలించారు. కొత్తచెరువుకు ముఖ్యమంత్రి రాకపోవడం పట్ల తెలుగుతమ్ముళ్లు నిరసన వ్యక్తం చేయగా, భద్రతా కారణాల దృష్ట్యా ముఖ్యమంత్రి ఇక్కడికి రాలేరని, అర్థంచేసుకుని బుక్కపట్నంలో జరిగేసభను జయప్రదంచేయాలని ఆయన కోరారు.

పేదరికంలేని సమాజమే ముఖ్యమంత్రి ఆశయం:మంత్రి శిద్ధా



బుధవారం దర్శినియోజకవర్గం జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న మంత్రి శిద్ధా రాఘవరావు

దర్శి, జనవరి 10 ప్రభాతవార్త: పేదల సంక్షేమం కోసం ఎన్నో వినూత్నమైన పదకాలను ప్రవేశపెట్టి, ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్నారని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి, ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసు కుంటున్నాయని, రాష్ట్రం అభివృద్ధిపదంలో పయనిస్తుందని, దర్శి నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని ఇంకనూ మిగిలి ఉన్న అన్నీ రోడ్లను అభివృద్ధి చేయడం జరుగుతుందని, అభివృద్ధి చేసే వారికి ప్రజలు మద్దతునివ్వాలని, వైయస్ రాజశేఖరరెడ్డి పాలనలో ప్రాజెక్టుల్లో లక్షలకోట్లు రూపాయాలు అవినీతి జరిగిందని, జగన్‌మోహన్‌రెడ్డి అవినీతిలో కూరుకుపోయి, కోర్టులకు హాజరువుతున్నారని, రాష్ట్ర అటవీ, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక శాఖల మంత్రివర్యులు శిద్దా రాఘవరావు పేర్కొన్నారు. దర్శి మండలంలోని తూర్పు చౌటపాలెంలో మంగళవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరగ్గా, మంత్రివర్యులు శిద్దా రాఘవరావు ముఖ్య అతిధిగా పాల్గొని, పలు అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పలు రకాల స్టాల్స్‌ను మంత్రి సందర్శించారు. అదే విధంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అన్నప్రసన్న కార్యక్రమం, గర్భవతులకు సీమంతాలు కార్యక్రమం జరగ్గా మంత్రి తగిన రీతిలో వ్యవహరించారు. అలాగే ప్రభుత్వం ద్వారా పలు సంక్షేమ పదకాల లబ్ధిలు పొందిన లబ్ధిదారులకు వాటిని మంత్రి వేదిక మీద అందజేశారు. జన్మభూమి కార్యక్రమంలో మంత్రివర్యులు శిద్దా రాఘవరావు ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలోనే 5వ విడత జన్మభూమి కార్యక్రమం ఈ నెల 2న దర్శిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించగా 70వేల మంది వరకూ కార్యక్రమానికి ప్రజలు హాజరుకావడం ముఖ్యమంత్రికి ఎంతో సంతోషాన్ని కలిగించిందని, అందరూ సంఘీభావంతో సభకు వచ్చి, విజయవంతం చేసినందుకు అందరికి అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. రూ.1700కోట్లుతో దర్శి నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని, రానున్న ఏడాదిన్నరలో అన్నీ రోడ్లను అభివృద్ధి చేస్తామని తెలిపారు. చౌటపాలెం అభివృద్ధికి గ్రామాన్ని తాను దత్తత తీసుకోవడం జరిగిందని, ఎన్‌టిఆర్ విగ్రహ ఏర్పాటు రూపకర్త స్వర్గీయ పాపసాని వెంకట సుబ్బయ్య మన మధ్య లేకపోవడం ఎంతో లోటుగా ఉందని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని వేడుకుంటునాన్నరు. దర్శిలో రాబోయే 15ఏళ్ళకు సరిపడి నంతగా ఈ మూడున్నరేళ్ళ పాలనలో అభివృద్ధి పనులు తానుచేయడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి చేసే వారికి ప్రజలు ఎప్పుడూ మద్దతుగా నిలువాలని కోరారు.

సచివాలయంలో సంక్రాంతి సంబరాలు

-కోటి రూపాయలు కేటాయించిన ప్రభుత్వం -సాంప్రదాయ ఆటల పోటీల్లో పాల్గొన్న ఉద్యోగులు

అమరావతి, జనవరి10 ప్రభాతవార్త: నిత్యమూ ఒత్తిళ్ల మధ్య విధులు నిర్వహించే సచివాలయం ఉద్యోగులకు సంక్రాంతి సంబరాలు సందర్భంగా నిర్వహిస్తున్న ఆట విడుపు కార్యక్రమాలు ఎంతో ఉత్తేజనిస్తాయని రాష్ట్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శి అనురాధ అభిప్రాయపడ్డారు. సచివాలయం ఆవరణలో మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీలు, పురుషులకు కబడ్డీ పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి అనురాధ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచి ప్రతి ఏటా సచివాలయంలో సంక్రాంతి సంబరాలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ఈ సంబరాల్లో భాగంగా ఉద్యోగుల మధ్య సంప్రదాయ ఆటల పోటీలు నిర్వహిస్తూ వస్తున్నారన్నారు. సచివాలయం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు యు మురళీకష్ణ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల పేరిట మూడేళ్ల నుంచి ఉద్యోగులు మధ్య ఆటల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా జిల్లాల్లో సంక్రాంతి సంబరాల నిర్వహణకు ప్రభుత్వం కోటిరూపాయిల చొప్పున కేటాయించినందన్నారు. సచివాలయంలో ఆటల పోటీల నిర్వహణకు రూ.3లక్షల కేటాయించిందన్నారు. ముగ్గుల పోటీలకు 300ల పైబడి మహిళా ఉద్యోగులు పాల్గొన్నారని, వారిని మూడు విభాగాలుగా విభజించామని ఆయన తెలిపారు. 45ఏళ్లలోపు, పైబడినవారు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పోటీల్లో పాల్గొన్న వారందరికీ కన్సులేషన్ బహుమతులు అందజేయనున్నామన్నారు. పురుషులకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 15జట్లు పోటీల్లో పాల్గొంటున్నాయన్నారు. ఈ పోటీల్లో విజేతలకు కూడా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పోటీల్లో పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేయనున్నామన్నారు.

గురువారం మహిళా ఉద్యోగుల మధ్య కబడ్డీ పోటీలతో పాటు కోలాటం, గంగిరెద్దుల ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంబరాల్లో రాష్ట్ర యువ జన సర్వీసులు, క్రీడలశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎల్వీ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర మహిళా సంక్షేమశాఖ కార్యదర్శి కె.సునీత పాల్గొన్నారు.



బుధవారం సచివాలయంలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళా ఉద్యోగులు

18,19తేదీల్లో కలెక్టర్ల కాన్ఫరెన్స్

అమరావతి, జనవరి10 ప్రభాతవార్త: ఈ నెల 18,19 తేదీల్లో కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిం చనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

ఈ మేరకు ఓ ప్రకటనను బుధవారం విడుదల చేసింది. వెలగ పూడి సచివాలయంలో జరగాల్సిన ఈ కాన్ఫరెన్స్ ఉండవల్లిలోని సీఎం చంద్రబాబునాయుడు నివా సం సమీపంలో ఉన్న గ్రీవెన్స్ హాల్‌లో నిర్వ హిం చనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మన్మోహన్‌సింగ్ తెలిపారు.

కాపు కార్పొరేషన్‌కు కొత్త ఛైర్మన్ ఎవరు?

-రేసులో యర్రా నవీన్, కొత్తపల్లి సుబ్బారాయుడు

గజపతి ప్రసాద్/ఏలూరు

రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన కాపు కార్పొరేషన్‌కు కొత్త ఛైర్మన్ ఎవరనేది చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత పాలకవర్గం పదవీకాలం ఈ నెల 4వ తేదీతో ముగిసింది. దీంతో కాపు కార్పొరేషన్‌కు కొత్త పాలకవర్గాన్ని నియమించవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా కార్పొరేషన్‌లో ఇతర పదవుల కంటే ఛైర్మన్ పదవి ఎంతో కీలకమైనది. ఈ కారణంగా కాపు కార్పొరేషన్‌కు కొత్త ఛైర్మన్ ఎవరనే అంశం ఆసక్తిని రేపుతోంది. మొన్నటివరకు కృష్ణా జిల్లాకు చెందిన చలమలశెట్టి రామానుజయ కాపు కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. మరో ఏడుగురు డైరెక్టర్లు ఉన్నారు. తూర్పుగోదావరి జిల్లా నుంచి యర్రా వేణుగోపాల రాయుడు, పశ్చిమగోదావరి జిల్లా నుంచి యర్రా నవీన్, కృష్ణా జిల్లా నుంచి వడ్డెల్లి సాంబశివరావు, ప్రకాశం జిల్లా నుంచి దర్శి మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, కర్నూలు జిల్లా నుంచి వెదుర్ల రామచంద్రరావు, కడప జిల్లా నుంచి మోదుగుల పెంచలయ్య, అనంతపురం జిల్లా నుంచి గంటా మురళిలు కాపు కార్పొరేషన్‌లో ప్రస్తుతం డైరెక్టర్లుగా చేసారు. వీరందరి పదవీకాలం మూడు రోజులు క్రితం ముగిసింది. సామాజికంగాను, రాజకీయంగాను ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న కాపు కార్పొరేషన్‌ను ప్రభుత్వం కూడా చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ కారణంగానే ఈ కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా నియమించే అంశంపై తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆచితూచి వ్యవహరిస్తారనేది ప్రత్యేకించి చెప్పవలసిన అవసరంలేదు. ప్రధానంగా పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన కాపు కార్పొరేషన్ డైరెక్టరుగా చేసిన యర్రా నవీన్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. యర్రా నవీన్ రాజ్యసభ మాజీ సభ్యులు యర్రా నారాయణస్వామి కుమారుడు. నారాయణస్వామి తెలుగుదేశం పార్టీ ప్రారంభం నుంచి అత్యంత కీలకంగా వ్యవహరించి ఇటు పార్టీలోను, అటు ప్రభుత్వంలోను అనేక పదవులు నిర్వహించారు. కాపు సామాజికవర్గంలో యర్రా నారాయణస్వామికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. గతంలో యర్రా నవీన్‌కు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే టిక్కెట్ ఇస్తారని ప్రచారం జరిగింది. ఇక ఇదే జిల్లాకు చెందిన మాజీ మంత్రి, సీనియర్ నాయ కుడు కొత్తపల్లి సుబ్బారాయుడు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఈయన గతంలో నరసాపురం నుంచి ఎమ్మెల్యేగా, యంపిగా, మంత్రిగా అనేక పదవులు నిర్వహించారు. అలాగే చాలాకాలం పాటు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగాను పనిచేసారు. కొత్తపల్లి సుబ్బారాయుడుకు కూడా కాపు సామాజికవర్గంలో మంచి గుర్తింపు ఉంది. అలాగే ఆయనకు మంచి వాగ్దాటి, నాయకత్వ పటిమ కలిసొచ్చే అంశాలు. ఈ రీత్యా కొత్తపల్లి పేరు కూడా బలంగానే వినిపిస్తోంది.



యర్రా నవీన్



కొత్తపల్లి సుబ్బారాయుడు

ముద్రగడ ఉద్యమ ఫలితమే : రాష్ట్రంలో కాపు కార్పొరేషన్ ఏర్పాటు, బిసి కమిషన్, కాపులను బిసిల్లో చేర్చే అంశం ఇవన్నీ ముద్రగడ పద్మనాభం ఉద్యమం ఫలితాలేనని కాపు సామాజికవర్గంలో చాలా బలంగా ఉంది. ముద్రగడ ఉద్యమమే లేకపోతే ఇవన్నీ జరిగేవా? అనేవారు ఉన్నారు.

మూడేళ్లలో రూ.2100 కోట్లు : కాపు కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గడిచిన మూడేళ్లలో రూ.2,100 కోట్లు వెచ్చించి వివిధ కార్యక్రమాలు చేపట్టింది. కాపులకు ఏడాదికి రూ.వెయ్యి కోట్లు కేటాయిస్తామని చెప్పినప్పటికీ 2015-16లో కేవలం రూ.100 కోట్లు మాత్రమే ప్రభుత్వం ఇచ్చింది. ముద్రగడ ఉద్యమంతో ఆ మొత్తాన్ని రూ.వెయ్యి కోట్లకు పెంచారు.

ఇంతవరకు కాపు కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం రూ.2100 కోట్లు ఇచ్చింది. ఉభయ గోదావరి జిల్లాల్లో కాపు సామా జికవర్గం అత్యధికంగా ఉన్నందున కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఈ జిల్లాలనే వరించే అవకాశం ఉందని చెబుతు న్నారు. చంద్రబాబు నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి.

తమిళనాడు ఆర్టీసీ సమ్మెకు ఎపి సంఘాల మద్దతు

హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత ఆరు రోజులుగా తమిళనాడు ఆర్టీసీ కార్మికుల చేసున్న సమ్మెకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ ఆర్టీసీ) కార్మిక సంఘాలైన ఎంప్లాయిస్ యూనియన్, ఎస్‌డబ్ల్యుఎఫ్‌లు సంయుక్తంగా ప్రకటించాయి. దీనికి సంబంధించి బుధవారం ఒక ప్రకటనలో తమిళనాడు ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మె న్యాయమైనదని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వైవి రావు, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కె జిలానీభాషా చెప్పారు. సమ్మెపై తమిళనాడు ప్రభుత్వం సాచివేత ధోరణితో ఉందని ఆరోపించారు. కోర్టులో కేసు వేయించగా సమ్మెను నిషేధించినట్లు తీర్పు ఇచ్చిందని తెలిపారు. అయినప్పటికీ కార్మికులు పట్టుదలతో సమ్మెను కొనసాగిస్తున్నారన్నారు. ఆర్టీసీలో మొత్తం 95 శాతం మంది సమ్మె చేస్తు న్నట్లు వారు వెల్లడించారు. తమిళనాడు ఆర్టీసీ కార్మికులకు 2016 ఏప్రిల్ నుండి వేతన ఒప్పందం జరగాల్సి ఉందన్నారు. పెన్షన్, గ్రాడ్యుటీ, పిఎఫ్ చెల్లింపు లకు ప్రభుత్వం హామీ మేరకు ఆర్టీసీ కార్మికులకు చెల్లింపులు చేయలేదని తెలిపారు. 21 దఫాలుగా చర్చలు జరిగినా ప్రభుత్వం వాటిని పరిష్కరించలేదని ఆరోపించారు. ప్రభుత్వ విధానం కారణంగా ఆర్టీసీకి నష్టం వచ్చిందని, దాన్ని చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు సంఘీ భావంగా రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ రీజనల్ కేంద్రాల్లో 11, 12 తేదీల్లో గేట్ మీటింగ్‌లు, ధర్నాలను నిర్వహించాలని పిలుపు నిచ్చారు. కాగా మోటారు వాహనాల చట్టం సవ రణ బిల్లు 2017లో ఆర్టీసీలకు వ్యతిరేకంగా ఉన్న అంశాలను తొలగించాలని బిల్లుకు వ్యతిరేకంగా తమ సంఘాలు ఉమ్మడి నిరసన కార్యక్రమాలను చేపడతామని వారు వెల్లడించారు.

వ్యవసాయ కరెంట్‌పై బహిరంగ చర్చకు సిద్ధమా!



ఎవరివి కరెంటు దొంగలెక్కలో తేల్చుకుందాం!! తప్పయితే ముక్కు నేలకు రాస్తావా?

కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డికి..టిఆర్ఎస్ ఎంపి బాల్క సుమన్ సవాల్ !!

హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: వ్యవసాయానికి 24 గంటల కరెంటు సరఫరాపై గోబెల్స్ ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు రేవంత్‌రెడ్డికి దమ్ముంటే బహిరంగ చర్చకు రా..ఎవరివి దొంగ లెక్కలో తేల్చుకుందాం..అని టిఆర్ఎస్ ఎంపీ బాల్క సుమన్...కాంగ్రెస్ నాయకుడు ఎ.రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. విద్యుత్‌పై నువ్వు చెప్పే లెక్కలు నిజమైతే మేం ముక్కు నేలకు రాస్తాం.మీ లెక్కలు అబద్ధమైతే మీరు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని సుమన్ డిమాండ్ చేశారు. ఈబహిరంగ చర్చ సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లోనా? బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లోనా? లేక అమరవీరుల స్థూపం వద్దనా? స్థలం, సమయం నువ్వే చెప్పు..చర్చకు నువ్వొక్కడివే వస్తావో? ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జానారెడ్డి, మీహయాంలో విద్యుత్ మంత్రిగా పనిచేసిన షబ్బీర్‌అలీలను వెంట తీసుకొచ్చుకుంటావో నువ్వే నిర్ణయించుకో..మాపార్టీ నుండి తాను..మా అన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మా భానుప్రసాద్ (ఎమ్మెల్సీ) వస్తామని ఆయన ప్రకటించారు. టిఆర్ఎస్పీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో సుమన్, మండలిలో ప్రభుత్వ విప్ డా.పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ టి. భానుప్రసాద్‌లతో కలిసి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరికతో గాంధీభవన్ గోబెల్స్ భవన్‌గా మారిందన్నారు. నూతన ఏడాది కానుకగా ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా ప్రారంభించడంతో రైతుల్లో సంతోషం వెల్లివిరుస్తుందని..ఒక్క కాంగ్రెస్ నాయకుల కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారనీ, కడుపు మంటతో కుమిలిపోతున్నారని ఆయన ధ్వజమెత్తారు. విభజనకు ముందు కరెంటు కోతలు నిత్యం ఉండేవని..తెలంగాణ రాష్ట్రం వస్తే అంతా కటిక చీకటి అవుతుందని చివరి సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నమాటను కాంగ్రెస్ నాయకులు గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. 24 గంటల విద్యుత్‌పై 5,6 రోజులుగా రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలను పోగేసి ప్రభుత్వంపై విషయం కక్కుతున్నారని, ఆయన ఎంత అబద్ధాలకోరు ప్రజలముందు నిలబెట్టడానికి తాను నిజాలను గణాంకాలతో సహా వెల్లడించడానికే వచ్చామన్నారు. 2014 జూన్ 2 నాటికి తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తి 6574 మెగావాట్ల అని, ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి 14,913.36 మెగావాట్లు అని సుమన్ వెల్లడించారు. విద్యుత్ ఘనత తమదేనని కాంగ్రెస్ నాయకులు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు.

పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నేడు కరెంటు షాక్..రేపు నీళ్లలో ముంచుతామని కాంగ్రెస్ నాయకులకు హెచ్చరించారు. వ్యవసాయానికి 24 గంటల కరెంటిచ్చి నేడు కాంగ్రెస్ నాయకులకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చామని, తలపెట్టిన సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి రేపు నీళ్లలో ముంచుతామన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరాకు నాటి యూపిఏ ప్రభుత్వమే ముందస్తు ప్రణాళిక అమలోల్కి తెచ్చిందని దీనిలో కేసిఆర్ గొప్పతనం లేదని కాంగ్రెస్ నేత షబ్బీర్‌అలీ చేసిన వ్యాఖ్యలపై రాజేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. ఇదే వాస్తవమైత కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటకలో రోజు 6 గంటలు, పంజాబులో 7 గంటలు, బిజెపి అధికారంలో ఉన్న గుజరాత్‌లో 16 గంటలకు మించి ఎందుకు కరెంటు ఇవ్వలేకపోతున్నారని ఆయన నిలదీశారు. 196 కేసులు వేసినా 215 అనుమతులు సాధించి కాళేశ్వరం ప్రాజెక్టు పనులు శరవేగంతో ముందుకెళ్తున్నామని, కేంద్ర జలసంఘం ప్రతినిధులు ప్రభుత్వ నిబద్ధతను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారని, అద్భుత ప్రాజెక్టు అని అభినందించారని రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉదయ్‌పూర్‌ల ఇటీవల జరిగిన విప్‌ల సమావేశంలో 24 గంటల విద్యుత్ ఇస్తున్న తెలంగాణకు అభినందనలు వ్యక్తమయ్యాయయని ఆయన గుర్తుచేశారు. భాను ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు తెలంగాణలో ఉంటూ, తింటూ. పక్కరాష్ట్రం భజన చేస్తున్నారని మండిపడ్డారు.



బుధవారం సిద్దిపేటలో వివిధ శాఖల అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హారీశ్‌రావు

జులైలో 'కాళేశ్వరం' ద్వారా గోదావరి జలాలు

అధికారులు పనులు వేగంగా చేయాలి

భూ సేకరణలో నిర్లక్ష్యం చేయొద్దు: మంత్రి హారీష్‌రావు

ప్రభాతవార్త ప్రతినిధి / సిద్దిపేట

జూలైలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు తీసుకరావడమే లక్ష్యంగా పని చేయాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను రాష్ట్ర భారీనీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హారీష్‌రావు ఆదేశించారు. పట్టణంలోని సమీకృత కలెక్టరేట్‌లో మంగళం రాత్రి కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా 10,11,12,13,14 ప్యాకేజీ పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులోని ప్యాకేజీ 13 పనులు మరింత వేగవంతం చేయాలన్నారు. ప్యాకేజీ 13లోని మల్లన్నసాగర్ ద్వారా ఇతర రిజర్వాయర్లకు, అలాగే ఇతర జిల్లాలకు నీళ్లు చేరవేయడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలన్నారు. కాల్వల ద్వారా జిల్లాలోని ప్రతి చెరువు, కుంట, ఒర్రె, గొలుసు కట్టు చెరువులన్ని నింపడమే పనిగా అధికారులు ముందుకు సాగాలన్నారు. జిల్లాలోని రంగనాయక సాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ పనులను పూర్తి చేయాలన్నారు. ఎడమ కాల్వ మీదుగా చిన్న కాల్వల భూ సేకరణ పూర్తి చేయాలన్నారు. నారాయణరావుపేట గ్రామంలో కాల్వల భూ సేకరణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కుడి కాల్వ పైపులైన్ పనులు ప్రారంభించాలన్నారు. నర్సాపూర్, మిట్టపల్లి ప్రాంతాల్లో పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. కొండపాక, గజ్వేల్ మండలాల్లోని ఇరిగేషన్, రైల్వే లైన్ భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కాల్వల భూ సేకరణ సైతం వేగవంతం చేయాలన్నారు. ప్రధానంగా గజ్వేల్ మండంలోని రిమ్మనగూడ, కొడకండ్ల, బెజగామ, బూర్గుపల్లి గ్రామాల్లో కాల్వల భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కోమటిచెరువు సుందీరణ పనుల్లో భాగంగా భూ సేకరణపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. కోమటిచెరువు సుందరీకరణ పనులపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. రెండు నెలల్లో కోమటిచెరువు సుందరీకరణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వారంలోపు మిషన్ కాకతీయ ఫేజ్-4 పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలన్నారు. కొడయపల్లి చెక్ డ్యామ్ పనులు తొందరగ పూర్తి చేయాలన్నారు. అలాగే డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలపై సమీక్షించారు. డబుల్ బెడ్ రూం ఇండ్లల్లో నాణ్యతలోపించకుండ వెంటనే పూర్తి చేయాలన్నారు. డబుల్ బెడ్ రూం పనులు ప్రారంభించని గ్రామాల్లో వెంటనే పనులు చేపట్టాలన్నారు. సమీక్షాలో జెసి పద్మాకర్, డిఆర్వో చంద్రశేఖర్, ఆర్డీఓలు ముత్యంరెడ్డి, విజేయందర్‌రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ వేణు, ఈఈ అనంద్, జెఈలు, అర్‌అండ్‌బి అధికారులు బాల్‌నర్సు య్య, సురేష్, తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా బుల్స్ సంస్థ కోసం తెలంగాణ జెన్‌కోను బలిచ్చారు



గుజరాత్ సంస్థపై సిఎం కెసిఆర్‌కు ఎందుకంత ప్రేమ?

తక్కువ ధరకు విద్యుత్ లభిస్తున్నా

లక్షకోట్లతో చేపట్టే ప్రాజెక్టులు ప్రజలకు భారం

24గంటల విద్యుత్ వెలుగుల వెనుక చీకటికోణం

విద్యుత్‌పై చర్చకు టిఅర్ఎస్ సవాల్‌కు సిద్ధం

12న 2గంటలకు ప్రగతిభవన్‌కు రావాలో

ఎక్కడికి రావాలో మీరే చెప్పండి: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న 24గంటల విద్యుత్ వెలుగుల వెనక ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు చీకటి ఒప్పందాలు దాగి ఉన్నాయని కా ంగ్రెస్ పార్టీ నేత రేవంత్ రెడ్డి అరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో అయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రికి రైతులపై ప్రేమకంటే విద్యుత్ కొనుగోళ్లవల్ల వచ్చే కమీషన్‌పైనే ప్రేమ ఉందని విమర్శించారు.మూడేళ్లలో 21వేల మెగావాట్ల వ్యవస్థాపికత ఉత్పత్తి సామర్థ్యం కలిగిన విద్యుత్ ప్రాజెక్టులను అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి గత 2014నవంబరు 10న అసెంబ్లీలో ప్రకటన చేశారని, దాన్ని అదే రోజున తాను స్పందించి 21వేల మెగావాట్లు కాదు కదా అందులో కనీసం 15వేల మెగావాట్లు అందుబాటులోకి తెచ్చిన సిఎంకు పాలాభిషేకం చేస్తానని చెప్పానని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన భద్రాద్రి యాదాద్రి థర్మల్ పవర్ ప్రెజెక్టులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని విమర్శించారు. ఇండియా బుల్స్ అనే గుజరాత్‌కు చెందిన సంస్థ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ బిహెచ్‌ఇఎల్‌కు 1080మెగావాట్‌ల బాయిలర్స్ కోసం వెయ్యికోట్లు చెల్లించి అర్డర్ చేయగా బిహెచ్‌ఇఎల్ బాయిలర్స్‌ను సిద్ధం చేసిందని తెలిపారు. కేంద్ర 13వ ప్లానింగ్ కమీషన్ భారతదేశంలో 2017నాటికి సబ్ క్రిటికల్ టెక్నాలజీ నిషేధించిందని, దీంతో ఇండియా బుల్స్ కాలం చెల్లిన టెక్నాలజీని వద్దని వెనుకంజ వేసిందన్నారు. డబ్బులు తిరిగి చెల్లించాలని ఇండియా బుల్స్ బిహెచ్‌ఇఎల్‌ను కోరడంతో ఒప్పందం ప్రకారం చెల్లించేది లేదని స్పష్టం చేసిందని తెలిపారు.దీంతో ఇండియా బుల్స్ సంస్థ కాలంచెల్లిన బాయిలర్స్‌ను వదిలించుకునేందుకు ఎంతో మందిని సంప్రదించిందని గతంలో ఉమ్మడి ఎపి జెన్‌కోను కోరినా అప్పటి ప్రభుత్వం తిరస్కరించిందని తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డాక ఇండియాబుల్స్ సంస్థ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ప్రసన్నం చేసుకోవడంతో ఇండియాబుల్స్‌కు మేలు చేసేందుకు నిషేధిత టెక్నాలజీని కొనుగోలు చేసిందని ఆరోపించారు. అంతే కాకుండా భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను నామినేషన్‌పై బిహెచ్ఇఎల్‌కు ఇచ్చిందన్నారు. ఎలక్ట్రికల్ ఉపకరణాలు మాత్రమే రూపొందించే బిహెచ్‌ఇఎల్ మిగతా సివిల్ వర్క్‌లన్నీ దొడ్డిదారిన సిఎం కెసిఅర్ తనకు కావాల్సిన వారికి పనులు ఇప్పించుకున్నారని, దీనిలో వేలకోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. నిషేధించిన టెక్నాలజీని కొనాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. ఇండియా బుల్స్‌ను కాపాడడం కోసం జెన్‌కోను బలిచ్చి సిఎం కెసిఅర్ 7000కోట్ల భారం తెలంగాణ ప్రజలపై మోపారని అన్నారు. స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్ల పేరుతో టిఆర్ఎస్ సర్కార్ వేలకోట్ల అవినీతికి పాల్పడుతున్నారని అరోపించారు. రాజస్తాన్ క్యాడర్ ఐఎఎస్ అధికారి తెలంగాణ బిడ్డ రమేష్ సేవ చేయడానికి ఇక్కడికి వచ్చి జెన్‌కో జెఎండిగా చేరారని తెలిపారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తే సదరు అధికారిని మూడు నెలల్లో రాజస్తాన్‌కు పంపిచారని, చత్తీస్‌ఘడ్ విద్యుత్ ఒప్పందాన్ని ప్రశ్నిస్తూ లేఖ రాసిన ఇంధనశాఖ కార్యదర్శి అరవింద్‌కుమార్‌ను వెంటనే ఢిల్లీకి బదిలీ చేశారని అరోపించారు. ఐఎఎస్‌లను పక్కన పెట్టి తాను చెప్పినట్లు వినే రిటైర్డు అధికారులను విద్యుత్ సంస్థలకు సిఎండిలు పెట్టుకుని ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు.సరళీకృత విధానాల వల్లే దేశంలో కావాల్సిన దానికంటే ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి అవుతోందని, విదేశాలకు సరఫరా చేసే మిగులు విద్యుత్ ఉందన్నారు. నిరంతర విద్యుత్ సాధ్యమైందన్నారు. తక్కువ ధరకు రూ.2.20పైసలకు విద్యుత్ ఇస్తామని కేంద్ర మంత్రి పీయూష్ గోయాల్ ప్రకటించినా, 94వేలకోట్లు పెట్టి రాష్ట్రంలో థర్మల్ విద్యుత్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. పర్సంటేజీతో వచ్చే పదివేల కోట్ల ధన దాహంతో తెలంగాణపై లక్షకోట్ల భారం మోపుతున్నారని రేవంత్ అరోపించారు. తెలంగాణ విభజన చట్టం ప్రకారం ఎన్టీపిసి 4000 మెగావాట్లు విద్యుత్ ప్రాజెక్టులను కట్టి వందశాతం తెలంగాణకే విద్యుత్ ఇస్తామంటున్నా, కనీసం నీరు, భూకేటాయింపులు చేపట్టకపోవడంతో కేవలం 800 మెగావాట్ల ప్లాంట్ మాత్రమే నిర్మాణం చేస్తోందన్నారు. విద్యుత్ కొనుగోళ్లపై శ్వేతపత్రం విడుదల చేయాలని, బహిరంగ చర్చకు రావాలని రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.ఆ తర్వాత టిఆర్ఎస నేతలు ఈ సవాల్‌కు ప్రతిసవాల్‌గా బహిరంగ చర్చకు సిద్ధమని, తేదీ, సమయం, స్థలం ప్రకటించాలని డిమాండ్ చేశారు. దీంతో రేవంత్ స్పందించారు.

టిఆర్ఎస్ సవాల్‌కు సిద్ధం: రేవంత్

విద్యుత్‌పై టిఆర్ఎస్ నేతల సవాల్‌కు చర్చిందేందుకు తాము సిద్ధమని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈనెల 12న మధ్యాహ్నం 2గంటలకు ప్రగతిభవన్ అయినా ఎక్కడైనా చర్చించేందుకు వస్తామని తెలిగరు. తనతో పాటు అలంపూర్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, టిపిసిసి ప్రధానకార్యదర్శి దాసోజు శ్రవణ్ వస్తామని రేవంత్ ప్రకటించారు.

పెట్టుబడి సాయంపై సర్వే: వ్యవసాయ కార్యదర్శి పార్థసారథి



హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: వచ్చే ఖరీఫ్ సీజను నుండి రైతులకు సాగుకు పెట్టుబడిగా అందిచనున్న ఆర్థిక సహకారాన్ని ఏ రూపంలో అందించే ఎక్కువ ప్రయోజనం ఉంటుందనే విషయంలో సర్వే నిర్వహించినట్లు వ్యవసాయ శాఖ కార్యదర్శి పార్థసారథి వెల్లడించారు. క్షేత్ర స్థాయిలో రైతులతో మంగళవారం ఈ సర్వేను నిర్వహించారన్నారు. బుధవారం ఒక ప్రకటనలో ఈ సర్వేలో 30 జిల్లాలకు చెందిన 551 మండలాలకు చెందిన 62,677 మంది రైతుల అభిప్రాయాలను సేకరించారని ఆయన చెప్పారు. చెక్కుల రూపేణా సాగుకు పెట్టుబడి సహకారాన్ని అందిస్తే బాగుంటుందని 31.58 శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారన్నారు. జిల్లాల వారీగా చూస్తే సర్వేలో పాల్గొన్న రైతుల్లో మేడ్చల్ నుండి 63.8 శాతం మంది, నిజామాబాద్ నుండి 57.1 శాతం మంది, ఆదిలాబాద్ నుండి 50 శాతం మంది, 40 శాతం మందికి పైగా ఈ పద్ధతిని కోరిన జిల్లాల్లో కామారెడ్డి, కరీంనగర్, జగిత్యాల, సంగారెడ్డి, సిద్దిపేట్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన రైతులు ఉన్నారు. అదేవిధంగా తమకు ఉన్న బ్యాంకు ఖాతాల్లో పెట్టుబడి సహాయాన్ని జమ చేయాలని 27.55 శాతం మంది రైతులు విజ్ఞప్తి చేశారన్నారు. ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన వారిలో వరంగల్ అర్బన్ జిల్లా నుండి 81.55 శాతం మంది, రాజన్న సిరిసిల్ల నుండి 62.38 శాతం మంది, వరంగల్ రూరల్ నుండి 49 శాతం మంది, జనగాం నుండి 44.94 శాతం మంది ఉండగా 30 శాతంకు పైగా కోరిన జిల్లాల్లో నిర్మల్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, మెదక్, నల్లగొండ, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాకు చెందిన రైతులు ఉన్నారు. నగదు రూపంలో సాగుకు పెట్టుబడి సహకారాన్ని అందివ్వాలని 26.59 శాతం మంది రైతులు కోరారని, ఇందులో ఆసిఫాబాద్ జిల్లా నుండి 62.17 శాతం మంది, వికారాబాద్ నుండి 48 శాతం మంది, జోగులాంబ గద్వాల నుండి 46.08 శాతం మంది, రంగారెడ్డి నుండి 42 శాతం మంది కోరగా, 30 శాతానికి పైగా నగదు రూపంలో కోరిన జిల్లాల్లో మహబూబ్‌నగర్, వనపర్తి, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన రైతులు ఉన్నారు. ఇక పోస్టాఫీసుల ద్వారా ఆర్థిక సాయాన్ని అందించే బాగుంటుందని 6.81 శాతం మంది రైతులు, ప్రీ లోడెడ్ కార్డ్, సహకార విలువకు సమానమైన కార్డుల రూపంలో చెల్లించాలని 6.44 శాతం మంది, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించాలని 1.03 శాతం మంది రైతులు అభిప్రాయం వ్యక్తం చేసినట్లు ఆయన వివరించారు. ఈ ఆరు పద్ధతుల్లో దాదాపు 60 శాతం రైతులు సాగుకు ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపేణా లేదా, తమ బ్యాంకు ఖాతాల్లో జమ చేయడానికే మొగ్గు చూపారని పార్థసారధి చెప్పారు.

పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల రిజిస్ట్రేషన్స్‌కు మరో అవకాశం

11 నుండి ఫిబ్రవరి 10 వరకు అనుమతి

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్స్ 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వం మరో సారి అవకాశం కల్పించింది. కాలేజీ విద్యార్థులు, కళాశాలలు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్స్ కోసం జనవరి 11 నుంచి ఫిబ్రవరి 10వ తేదీవరకు వెబ్‌సైట్ తెరిచిఉంచనున్నట్లు ఎస్సి అభివృద్ధిశాఖ తెలిపింది. పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ఫ్రెష్, రిన్యువల్స్‌కు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్స్‌కు నవంబర్ 30, 2017తో గడువు ముగిసింది. చాలామంది విద్యార్థులు, కాలేజీలు ఇంకను ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోలేదని కావున మరో అవకాశం కల్పించాలని ప్రజాప్రతినిధులు, ఎస్సి అభివృద్ధి శిఖ విజ్ఞప్తి మేరకు ఈ పాస్ వెబ్‌సైట్ తిరిగి తెరువనున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని అధికారులు, విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలని, గడువు ముగిసిన తర్వాత మళ్ళీ పొడిగిం చడం ఉండదని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వులు అన్ని సంక్షేమ శాఖలకు వర్తిస్తాయని పేర్కొన్నారు.

డిజిపిని కలిసిన పోలీసు అధికారుల సంఘం నేతలు

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: పోలీసు శాఖలో సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతులు కల్పించే అంశంపై పోలీసు అ ధికారుల సంఘం నేతలు బుధవారం డిజిపి మహేందర్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి ఒక వినతి పత్రం అందిం చారు. కానిస్టేబుళ్లుగా ఉద్యోగంలో చేరిన వారు అదే హోదాలోనే పదవీ విరమణ చేస్తున్న ఉదం తాలు అనేకం వున్నాయని సంఘం అధ్యక్షుడు గోపిరెడ్డి ఇతర నాయకులు డిజిపికి తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప_ంగా నాలుగు వేల మంది కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతులు ఇవ్వాలన్న డిజిపి నిర్ణయాన్ని వారు స్వాగతించారు. ఈ విషయంలో కోర్టు వివాదాలు ఏమైనా వుంటే వాటికి లోబడి పదోన్నతులు ఇచ్చేందుకు నిర్ణయించడం కూడా సముచితంగా వుందని వారు తెలిపారు. ఈ నిర్ణయం పట్ల పోలీసు సిబ్బంది సంతోషం తో వున్నారని వారు డిజిపికి తెలిపారు. కానిస్టేబుళ్లకు పదోన్నతులు ఇచ్చిన తరువాతే శిక్షణకు పంపాలన్న నిర్ణయం కూడా భేషుగ్గా వుందని వారు తెలిపారు.

స్వచ్ఛ కార్యక్రమాల అమలుకు బల్దియా జోన్‌లకు ప్రత్యేకాధికారులు

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో పారిశుధ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రతి జోన్‌కు ప్రత్యేక అధికారిని నియమించాలని మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్‌కుమార్ ఆదేశించారు. మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన అరవింద్ కుమార్ బుధవారం జిహెచ్‌ఎంసి కమిషనర్ డా.బి.జనార్థన్‌రెడ్డి, చీఫ్ ఇంజనీర్లు, విభాగాధిపతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిహెచ్‌ఎంసిలో అమలువుతున్న పలు కార్యక్రమాలు, ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ పథకాల అమలుపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా హైదరబాద్ నగరాన్ని పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అందులో భాగంగానే జిహెచ్‌ఎంసిలో ఉన్న ఐఎఎస్ అధికారులను ఒక్కో జోన్‌కు స్వచ్ఛ హైదరాబాద్, స్వచ్ఛ భారత్ మిషన్, పారిశుధ్య కార్యక్రమాలు, రహదారుల నిర్వహణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలను పర్యవేక్షించడానికి అధికారులను నియమిస్తూ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. సెంట్రల్ జోన్: భారతి హోలికేరి, నార్త్‌జోన్: అద్వైత్‌కుమార్‌సింగ్, సౌత్‌జోన్: సిక్తా పట్నాయక్, ఈస్ట్‌జోన్ మహమ్మద్ ముషారఫ్ అలీ ఫరూకి

ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగులకు త్వరలో పెన్షన్

హోం మంత్రి నాయిని

హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 10, ప్రభాతవార్త: తెలంగాణ రోడ్డు రవాణాశాఖలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ఆసరా పథకం కింద త్వరలో పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని, అందుకు ముఖ్యమంత్రితో చర్చిస్తున్నామని, సఫలీకృతమవుతుందన్న ఆశాభావాన్ని తెలంగాణ రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాలశాఖ, కార్మికశాఖల మంత్రి నాయిని నర్సింహారెడ్డి హామీనిచ్చారు. ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు కోరిన కోర్కెలు గొంతెమ్మ కోర్కెలు కావని, వాస్తవమైనవేనని, వాటన్నింటిని ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్లి తప్పక పరిష్కరిస్తామని ఆయన అన్నారు. తెలంగాణ రోడ్డు రవాణా కార్పొరేషన్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉదయం రవీంద్రభారతిలో సంఘం 9వ వార్షిక సదస్సు, 2018 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ సభ జరిగింది. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎ.రహమాన్ సోఫి సభాధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్యఅతిథులుగా నాయిని నర్సింహారెడ్డి, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్, తెలంగాణ ప్రభుత్వ ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, గౌరవ అతిథులుగా టిఎస్‌ఆర్టీసీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ, అశ్వద్ధామరెడ్డి, థామస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముందుగా టిఎస్‌ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం 2018 నూతన సంవత్సర డైరీని నాయిని నర్సింహారెడ్డి, ఈటల రాజేందర్, తదితర అతిథులు ఆవిష్కరించారు. అనంతరం నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ మీరు బాగుంటేనే ప్రభుత్వమూ బాగుంటుందని, కష్టపడి పనిచేసేది కార్మికులేనని, వీరికి న్యాయం జరగాల్సి ఉంటుందని అన్నారు. మీ సంఘానికి అన్ని సౌకర్యాలతో బిల్డింగ్ ఏర్పాటు చేయాల్సి ఉందని, మీ సమస్యలన్నీ ఆర్టిసి మేనేజ్‌మెంటు/ప్రభుత్వం ద్వారా మాట్లాడుకొని పరిష్కరించుకొందామని, మీరు, మేము కలిసి బంగారు తెలంగాణ సాధించుకొందామని పిలుపునిచ్చారు. ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కార్మికులు, ముఖ్యంగా ఆర్టీసీ ఉద్యోగులంటే ప్రేమ ఎక్కువని, అందుకే పిఆర్‌సి 44శాతం అడిగిన దానికంటే ఎక్కువగా ఇచ్చారని గుర్తుచేశారు. అయితే ఆర్టిసి లాభనష్టాల పట్టికతో బేరీజు వేసుకొనేది కాదని, అది పేదప్రజల కోసం ఉన్న శాఖ అన్నారు. భావిభారత పౌరులైన విద్యార్థుల విజ్ఞానం కోసం వాళ్లను బడులకు తీసుకపోయేది ఈ డిపార్ట్‌మెంటేనని చెప్పారు. ప్రభుత్వాలకు ఉండే సామాజిక కోణాలను మాట్లాడడమేకాదు ఆచరించే డిపార్టుమెంటు ఏదైనా ఉంటే అది ఆర్టీసీ డిపార్టుమెంటు అన్నారు. ఈ శాఖ లాభనష్టాలను చూడకుండా ప్రజారవాణా సంస్థకు చేయూతనివ్వడానికి నెలకు 15 కోట్ల రూపాయలను జిహెచ్‌ఎంసి నుంచి డబ్బులిచ్చి ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు కొత్తబస్సులు, మంచిరోడ్లుతో డ్రైవర్లకు, కండక్టర్లకు ఎంతో ప్రయోజనకరంగా వారు ఆరోగ్యకరంగా జీవించే పరిస్థితులు, జీతాలపెంపు జరిగాయన్నారు. ఇక రిటైర్డ్ ఉద్యోగుల విషయానికొస్తే మీ డిమాండ్లు వాస్తవమేనని, మీరు బీదవారు మీకు పెన్షన్, తెల్లరేషన్ కార్డులు అందించాల్సి ఉందన్నారు. మీ డిమాండ్లను సిఎం దృష్టికి తీసుకువెళ్లి తప్పక పరిష్కరిస్తానని హామీనిచ్చారు.



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సభలో మాట్లాడుతున్న మంత్రి ఈటల. చిత్రంలో హోం మంత్రి నాయిని, నిరంజన్‌రెడ్డి తదితరులు

సంపత్‌కుమార్ వస్తానన్నా టిఆర్ఎస్‌లో చేర్చుకోం!

రేవంత్ తిట్ల పురాణం రేవంత్ వ్యక్తిగతమా?..కాంగ్రెస్ విధానమా?

ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: రేవంత్‌రెడ్డిలా ఏ ఎండకు ఆగొడుగు పట్టడంలో సిద్దహస్తుడిగా మారిన కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ కాంగ్రెస్‌లో ఇమడలేకపోతే వేరేమార్గం చూసుకోవాలని, టిఆర్ఎస్‌లోకి వస్తాన్న చేరు ్చకునే ప్రసక్తేలేదని, ఆయన అవసరం తమకు లేదని టిఆర్ఎష్ అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి నిత్యం సాగిస్తున్న తిట్ల పురాణం ఆయన వ్యక్తిగతమా? లేక అది కాంగ్రెస్ విధానామా? అన్ని విషయాన్ని పిసిసి స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు తప్పుడు మాటలతో ప్రజల్లో అభాసుపాలుకావద్దని హితవు పలికారు. రేవంత్, సంపత్‌ల తీరు మారకపోతే వారికి ప్రజలే గుణపాఠం నేర్పుతారని గువ్వల హెచ్చరించారు. టిఆర్ఎస్ఎల్పీలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం శరవేగంగా జరగడానికి నిద్రాహారాలు మాని పని చేస్తున్న ఇరిగేషన్ శాఖమంత్రి హారీష్‌రావుపై కాంగ్రెస్ నాయకులు పనికిమాలిన విమర్శలు చేస్తున్నారనీ బాలరాజు మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులకు ఆర్డీఎస్‌పై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలకుల మోసాల వల్ల మహబూబ్‌నగర్ జిల్లా దగాపడి కరువుకాటకాలకు తాళలేక లక్షలాది మంది పొట్ట చేతపట్టుకుని వేరే ప్రాంతాలకు వలసవెళ్లా రన్నారు. అన్ని ఒప్పందాలను తుంగలోతొక్కి ఆర్టీఎస్‌ను నర్వనాశనం చేసి రెండు జీవనదుల మధ్యనున్న నడిగడ్డ ప్రాంత ప్రజలను నీళ్లకు నోచుకోకుండా చేశారన్నారు. తాజాగా అలంపూర్ నియోజకవర్గంలో తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకానికి మంత్రి హరీష్‌రావు శంకుస్థాపన చేశారని, దీంతో అక్కడకొచ్చిన 30 వేల మంది ప్రజల కళ్లలో వెలుగులు కనిపించాయని, అది గమనించిన సంతప్‌కమార్ హారీష్‌రావును సత్కరించి రెండు చేతులు జోడించి సమస్కారం చేశారన్నారు. అయితే హారీష్‌రావును ఎందుకు అభినందించావని కాంగ్రెస్ నాయకులు అంతర్గత సమావేశంలో చివాట్లు పెట్టడంతో తెల్లారేసరికి మాటమార్చి హారీష్‌రావుపై అర్థంపర్థం లేని ఆరోపణలు చేశారని బాలరాజు దుయ్యబట్టారు.

తలకు రంగు తెస్తున్న ముప్పు

మీరు మీ సెల్‌ఫోన్ నుంచి ఫేస్‌బుక్ చూస్తుంటారు. అలా ఒక్కొక్క వీడియోలను, ఫోటోలను చూస్తూ స్క్రోలింగ్ చేస్తూ వెళ్తుంటారు. హఠాత్తుగా ఒక ఫొటో వద్ద మీ కళ్లు నిలబడిపోతాయి. ఆ ఫొటోలోని మహిళను తదేకంగా చూస్తుంటారు. ఆమె వెంట్రుకలు ఇంద్రధనస్సు రంగుల్లా మెరిసిపోతుంటాయి. రాయల్ పర్పుల్ కలర్, బ్లూ, గ్రీన్, రెడ్ ఇలా చూస్తున్నకొద్దీ రంగులతో జుట్టు మిమ్మల్ని ఆకట్టుకుంటాయి. ఇలాంటి రంగులు మీరు జుట్టుకు వేసుకోవాలనుకుంటున్నారా? ఎంత ఆకర్షణీయంగా జుట్టు ఉందని, మీరు ఆవిధంగా కనిపించాలనే తాపత్రయం



మొదలవుతుంది. ఒకప్పుడు తెల్లవెంట్రులను నల్లవెంట్రుకలుగా కనిపించేందుకు మాత్రమే హెయిర్‌డై వాడేవారు. రెండు దశాబ్దాలుగా జనరేషన్ మార్పు, కాలుష్యం, ఆహారపు అలవాట్లు వంటి కారణాలతో చిన్నవయసులోనే తెల్లవెంట్రులు వస్తున్నాయి. దీంతో యువత తప్పనిపరిస్థితుల్లో హెయిర్‌డై వాడుతున్నది. ఇది కాస్త మరిన్ని రంగులను మార్చుకునేందుకు యువతీయువకులు ఆసక్తి చూపుతున్నారు. బ్రౌన్ కలర్, రాయల్‌పర్పుల్ కలర్, బ్లూ కలర్ వంటి రంగులతో వెంట్రుకలను మార్చుకునేందుకు యువత పరుగులుతీస్తున్నది. దీనివల్ల చర్మరోగాలతో పాటు ఇతర అనారోగ్యభారిన పడుతున్నారు. ఇది ఎంతమాత్రం మంచిది కాదని ఒకవైపు వైద్యులు, శాస్త్రవేత్తలు, నిపుణులు హెచ్చరిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఆధునిక పోకడలతో, స్టైల్స్ కోసం వెంట్రుకలకు రంగులను వాడుతూ, లేనిపోని సమస్యలకు గురవుతున్నారు. వెంట్రుకలను రంగుల్లోకి మార్చాలంటే ముందుగా వీటికి ఉష్ణోగ్రతను పెంచి, కలర్‌ను డై చేస్తారు. ఈ హెయిర్‌డైలు కెమికల్స్‌తో తయారైవుంటాయి. ఈ కెమికల్ శరీరంలోకి వెళ్లి, రక్తం, శరీర భాగాలపై తీవ్రప్రభావాన్ని చూపుతాయి. ఎప్పుడైనా ఒకసారి హెయిర్‌డై వాడితే పర్వాలేదు కానీ, తరచూ జుట్టుకు రంగులను మార్చే అలవాటు వుంటేమాత్రం మీరు ప్రమాదంలో జీవిస్తున్నారని అర్థం. ఆధునిక ఫ్యాషన్‌వైపు పరుగులు తీసేముందు మీ ఆరోగ్యాన్ని కూడా ఒకసారి పరిశీలించుకోండి. తరచు హెయిర్‌డై వాడడం మంచిది కాదు, మెదడుతోపాటు, ఇతర శరీర అవయవాలపై తీవ్రదుష్ప్రభాన్ని చూపుతాయని మరవకండి. ❐

పండగ వస్తే ఇవి రుచి చూడాల్సిందే!



సక్కినాలు: సక్కినాలు, కయిమురుక్కు అని పిలిచే పిండి వంటకం లేకుండా సంక్రాంతికి నిండుదనం రాదు. మరి సక్కినాలు ఇలా తయారు చేసి మీరు సంక్రాంతిని మహాసంబరంగా జరుపుకోండి!

కావలసినవి

బియ్యం - ఒక కిలో, మినపప్పు - 200 గ్రా.
పుట్నాల పప్పు - రుచికి సరిపడినంత, వెన్న - 200 గ్రా., నూనె - కావలసినంత, ఉప్పు - తగినంత, పసుపు - కొంచెంగా
నువ్వులు-రెండు టేబుల్ స్పూన్లు

తయారుచేసే విధానం:

బియ్యాన్ని శుభ్రంగా కడిగి నీడలో ఆరబెట్టాలి. బియ్యం ఆరిన తరువాత అందులో పుట్నాల పప్పు, మినపప్పు వేసి మరపట్టించాలి. సక్కినాలు రుచిగా రావాలంటే పిండి మర పట్టించేప్పుడు వెనక, ముందు ఏ పిండి ఆడిస్తున్నారో జాగ్రత్తగా చూసుకుని పట్టించాలి. బియ్యప్పిండిలో తగినంత ఉప్పు(కావలసిన వాళ్లు కారప్పొడి వేసుకోవచ్చు) వెన్న వేసి బాగా కలియబెట్టాలి. మెత్తగా కలిపిన పిండిని కొంచెం కొంచెంగా బొటనవేలు, చూపుడు వేలు, మధ్య వేళ్లతో తీసుకుని, మధ్య మధ్యలో వేళ్లకు నూనె అద్దుకుంటూ సక్కినాలు అల్లాలి. ఈ విధంగా అల్లిన వాటిని నూనెలో దోరగా వేయించుకుంటే ఎన్ని రోజులయినా నిలువ ఉంటాయి. వెన్న వేయడం వల్ల సక్కినాలకు అదనపు రుచి చేకూరుతుంది. కయి(చేయి)తో చేస్తాం కనుక ఇవి కయిమురుక్కు అన్న పేరుతో పేరు గాంచాయి.

అరిసెలు: కావలసినవి

బియ్యం - కిలో, నువ్వులు- రెండు టేబుల్ స్పూన్లు
బెల్లం (తురిమినది) - ముప్పావు కిలో
నూనె-వేయించడానికి సరిపడినంత

తయారుచేసే విధానం

బియ్యం ముందురోజే నీటిలో వేసి నానబెట్టుకోవాలి. మర్నాడు నీటిని వంచి కాసేపు తడి పొడిగా ఆరేదాక పల్చటి చీరమీద నీడలోనే ఆరబెట్టుకుని దీనిని పిండిచేసి జల్లెడ పట్టించాలి. కప్పు నీళ్లలో తురిమిన బెల్లం వేసి పాకం పట్టాలి. పాకం పైన చెత్త వంటిదేదైనా తేలితే తీసివేయాలి. ముదురుపాకం వచ్చేవరకూ సన్నని సెగమీద కాగబెట్టాలి. బియ్యం పిండిని పాకంలో పోసి బాగా కలపాలి. స్టవ్ నుంచి మంట తీసేసి కొద్దిగా చల్లారిన తర్వాత చిన్నచిన్న ముద్దలుగా చేసి అరటి ఆకులమీద లేదా ప్లాస్టిక్ కాగితం మీద, కొద్దిగా నువ్వులు కలపాలి. రొట్టెల వలె ఒత్తుకుని బాణలిలో నూనెపోసి దోరగా వేయించాలి. బయటకు తీసాక గరిటతో ఒత్తితే నూనె పూర్తిగా పోతుంది. ఇలా చేసి చల్లారిన తర్వాత భద్రపరచుకోవాలి. ఇవి సుమారు పదిరోజులు నిల్వ ఉంటాయి.

సున్నుండలు: కావలసినవి: మినపప్పు-కిలో,
పంచదార- కేజిన్నర, నెయ్యి-అరకేజి,

తయారుచేసే విధానం: మినపప్పును ఒక గిన్నెలో వేసి బ్రౌన్ కలర్‌లోకి వచ్చేవరకూ సన్నని మంట మీద వేయించుకోవాలి. వేగాక వాటిని పళ్లెంలో పోసి కొద్దిగా వేడి తగ్గనివ్వాలి. మరీ చల్లబడకుండానే మెత్తగా పిండి పట్టించుకోవాలి. పిండి మిల్లు దగ్గర జాగ్రత్తగా ఆడించుకోవాలి. దీనికి ముందు బియ్యంపిండి ఆడితే ఫరవాలేదు గాని మరే ఏ పిండి ఆడినా వాటి రుచి మారిపోతుంది. అందుకని పిండి పట్టించేప్పుడు జాగ్రత్తగా చూసుకోవాలి. పంచదారను కూడా మెత్తగా ఇంట్లోనే మిక్సీ పట్టుకోవాలి. పిండి తెచ్చాక ఒక పళ్లెంలో వేసి అందులో పంచదార పొడిని కూడా వేసి బాగా కలపాలి. నెయ్యి సన్నని సెగమీద బాగా మరిగించి వేడివేడి నెయ్యి పోసి తిప్పాలి. కొద్దిగా నీటిని తడిచేసుకుంటూ పిండి చల్లారక ముందే వేడిమీద ఉండలు చుట్టుకోవాలి. చల్లారిన తరువాత డబ్బాలో పెట్టుకోవాలి. తీపి తినేవారిని బట్టి పంచదార ఎక్కువ తక్కువ వేసుకోవచ్చు. నెయ్యి సరిపడినంతే వేయాలి. ఎక్కువగా వేస్తే గట్టిగా తయారవుతాయి.

కాజా: కావలసినవి

మైదాపిండి-రెండున్నర కప్పులు,
కార్న్‌ఫ్లోర్-3టేబుల్‌స్పూన్లు
నెయ్యి-5 టేబుల్‌స్పూన్లు

లోపల నింపేందుకు: కోవా-100గ్రా, బాదం-100గ్రా, పిస్తా-50గ్రా
యాలకులపొడి-ఒక టీస్పూన్,
పంచదారపొడి-మూడు టేబుల్‌స్పూన్లు.

పాకం కోసం: పంచదార-రెండు కప్పులు, మంచినీళ్లు-ఒకటిన్నర కప్పులు
కుంకుమపువ్వు-ఒక టీస్పూన్

అలంకరణకోసం: బాదం, పిస్తా, కుంకుమపువ్వు

తయారుచేసే విధానం: మైదాలో రెండు టేబుల్‌స్పూన్ల నెయ్యి వేసి కలపాలి. తరువాత తగినన్ని నీళ్లు పోసి మృదువుగా కలిపి మూతపెట్టి ఇరవై నిమిషాలు పక్కన ఉంచాలి. మిగిలిన నెయ్యిలో కార్న్‌ఫ్లోర్ వేసి కలిపి పక్కన ఉంచాలి.

పూర్ణం తయారీ: బాదం, పిస్తా పప్పుల్ని సన్నగా తరగాలి. తరువాత వీటిల్లో కోవా, యాలకులపొడి, పంచదారపొడి వేసి కలిపి లడ్డూల్లా చుట్టాలి.

పాకం తయారీ: పంచదారలో తగినన్ని నీళ్లు పోసి బాగా ముదురుపాకం రానివ్వాలి. తరువాత కొంచెం వేడినీళ్లలో కుంకుమపువ్వును కలిపి పాకంలో వేసి మళ్లీ ఓ నిమిషం మరిగించి దించాలి. ❐



బతుకు ఎడారిలో ఉద్యోగమే దారి



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్ట్

నేను రెక్కలు తెగిన పక్షిని. మోడువారిన చెట్టును. కట్టుకున్న భర్త కడతేరగా తల్లికి భారమై బతకాల్సి వస్తున్నది. కోటీశ్వరునికి కూతురై పుట్టాను. మరో కోటీశ్వరుల ఇంటికి కోడలుగా వెళ్లాను. ఇప్పుడు కూటి కోసం తపించే దుస్థితికి చేరుకున్నాను. శాపగ్రస్తునైన నాకు మర్గోపదేశం కావాలి. నా వయసు 45 సంవత్సరాలు. ఇంటర్ వరకు చదువుకున్నాను. స్తోమత వున్నప్పటికి ఆడపిల్లకు చదువెందుకని డిగ్రీలో చేర్పించలేదు. 20 ఏళ్ల వయసులో పెళ్లి చేశారు. మావారు డిగ్రీ వరకు చదువుకున్నారు. డబ్బు, సంపద వున్నందు వల్ల ఉద్యోగం వద్దనుకుని వ్యాపారం చేస్తున్నారు. మా రెండు కుటుంబాలు సంపన్నులే కావడంతో అన్ని ఆర్భాటంగానే సాగాయి. అయితే నా భర్త శాడిస్టని తొలిరాత్రే తెలిసిపోయింది. అతని విపరీత ప్రవర్తన చూసి జడుసుకున్నాను. రెండు రోజుల తరువాత మా మేనత్త ఆరాతీయగా పడకగది రహస్యాలు వివరించాను. కొందరు మగవాళ్లకు యావ ఎక్కువని, ఆడవాళ్లు చూసుకుని చక్కదిద్దుకోవాలని హితోపదేశాలు చేసింది. ఆమె మాట విని ఆయన బూతులు తిట్టినా సహించడం నేర్చుకున్నాను. పెళ్లయి రెండేళ్లు గడచినప్పటికి పిల్లలు లేకపోవడంతో అందరూ నన్ను ఆడిపోసుకోవడం ప్రారంభించారు. ఆ దశలోను మా మేనత్త కలుగజేసుకుని డాక్టర్లకు చూపించే ఏర్పాటు చేసింది. డాక్టరు అన్ని పరీక్షలు చేసి ఆయనలోనే లోపముందని తేల్చారు. కొన్నాళ్లు మందులు వాడితే 'స్పర్మ్ కౌంట్' పెరిగి పిల్లలు పుడతారని చెప్పారు. అయితే ఆయన సరిగా మందులు వాడకపోవడం వల్ల ఫలితం కలుగలేదు. డాక్టర్లను, ఆసుపత్రులను మార్చినా ఆయనలో మాత్రం మార్పు రాలేదు. రానురాను ఇక పిల్లలు పుట్టరని తేలిపోయింది. ఎవరినైనా దత్తత తీసుకుని పెంచుకుందామంటే మా అత్తమామలు ఒప్పకోలేదు. ఇక చేసేదిలేక ఈ జన్మకు ఇంతేనని సరిపెట్టుకున్నాను. ఇలా జీవితాన్ని భారంగా నెట్టుకొస్తున్న దశలో నేనూ, అన్నయ్యలు గొడవలు పడడం వల్ల, ఆస్తులు పంచుకున్నారు. అమ్మ, నాన్నల్ని ఒంటరివాళ్లను చేశారు. వ్యాపారదక్షత లేక నష్టాలపాలయ్యారు. మా నాన్న పేరున వున్న ఆస్తులను బలవంతంగా అమ్మించి బజారుపాలు చేశారు. దీంతో మా నాన్న కుంగుబాటుకు గురై గుండెపోటుతో చనిపోయారు. అమ్మ ఒక్కతే బతకడం ప్రారంభించింది. ఇదిలా వుండగా నా భర్త వ్యాపారాలు చేస్తూ పదికోట్ల ఆస్తిని హారతి కర్పూరంలా మార్చారు. విపరీతంగా అప్పులు చేసి తీర్చలేక ఆరునెలల క్రితం ఆత్మహత్య చేసుకున్నారు. ఇప్పుడు నాకు నిలువనీడలేదు. అప్పుల వారు వేధింపులు తట్టుకోలేక నిద్రమాత్రలు మింగి చనిపోవాలని ప్రయత్నించాను. మళ్లీ మా మేనత్తే కనిపెట్టి నా ప్రాణాలు కాపాడింది. మా అమ్మ కూడ నిరాధారమైన స్థితిలో వుంది. మా మేనత్త ఏదో ఆర్థికసాయం చేయగలదు తప్ప ఇంట్లో పెట్టుకోలేదు. ఈ దశలో నాకు చక్కని దారి చూపండి.

-ఎం.కౌసల్య, కర్నూలు



వ్యథ

అమ్మా, మీది సంక్లిష్టమైన సమస్యే. మీ బాధలు వింటే ఎవరికైనా హృదయం భారమవుతుంది. అంతమాత్రాన ఇక జీవితం ఇంతే అనుకోవాల్సి న అవసరం లేదు. ఎంత సంక్లిష్టమైన సమస్య అయినా ఓ పరిష్కారమార్గం తప్పకుండా వుంటుంది. అన్నిదారులు మూసుకుపోయాయి అన్న ప్రతికూలభావం నుంచి బయటపడండి. మిగిలిన జీవితాన్ని సుఖమయం చేసుకునే అవకాశాలను గూర్చి ఆలోచించండి. ముందు మీ సమస్యలు ఒక్కొక్కటి పరిశీలించి పరిష్కారమార్గాలు ఆలోచిద్దాం. మీ భర్త ఆస్తులన్నీ పోగొట్టి అప్పులు మిగిల్చారు. ఆయన భార్యగా మిమ్మల్ని అప్పులు తీర్చమని కొందరు నిలదీస్తున్నారు. ఆస్తులు, డబ్బు, సంపాదన, ఆధారం లేని మీరు అప్పులు తీర్చలేరు. ఈ దశలో మిమ్మల్ని ఒత్తిడి చేయడం అప్పులు ఇచ్చిన వారికి కూడా తగదు. అలా అని వారు వేధించడం మానరు. ఇలాంటి దశలో కోర్టులో ఇన్‌సాల్వెంటు పిటిషన్ వేసి రక్షణ పొందవచ్చు. పూర్తిగా దివాళా తీసిన వ్యక్తులు అప్పులు కట్టనవసరం లేదని మన చట్టాలలో పొందుపరిచారు. లేదా మీ సమస్యను వివరిస్తూ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే, పోలీసులు వేధించేవారిని పిలిచి హెచ్చరిస్తారు. ఇక మీరు ఇంటర్ వరకు చదివారు కాబట్టి ఎక్కడైనా ప్రైవేటు ఉద్యోగం సంపాదించుకోవచ్చు. పాఠశాల హాస్టల్, వృద్ధ, అనాధాశ్రమాలలో చరి సేవ చేస్తూ బతుకు సాగించవచ్చు. అలాగే సార్వత్రిక విద్య ద్వారా నెమ్మదిగా డిగ్రీ, పి.జి చదివి మరింత మంచి స్థితికి ఎదగవచ్చు. 45 ఏళ్ల వయసులో ఉన్నత చదువులా అనుకోకండి. 60 ఏళ్ల వయసు దాటిన తరువాత పి.జిలు, డాక్టరేట్లు చేసి ప్రసిద్ధులైన వారు ఉన్నారని గుర్తించండి. ఇదిలా వుండగా మీరు మళ్లీ పెళ్లి చేసుకునేందుకు ప్రయత్నించడం కూడా మంచిదే. దురదృష్టవశాత్తు భార్యను కోల్పోయినవారు, విడాకులు పొందినవారు, వయసు మీరినా పెళ్లికాని వారు సమాజంలో చాలామంది ఉంటారు. మ్యారేజీబ్యూరోలు, పత్రికల్లో ప్రకటనల ద్వారా అలాంటి వారి వివరాలు తెలుసుకుని, మీ మేనత్త, అమ్మ సాయంతో పెళ్లి ప్రయత్నాలు చేయవచ్చు. అయితే ఈసారి తొందరపడకుండా అన్ని వివరాలు, విషయాలు తెలుసుకుని పెళ్లి చేసుకోండి. మళ్లీ పెళ్లి చేసుకున్నా మీకు పిల్లల పుట్టే అవకాశాలు చాలా తక్కువ అన్న విషయం గ్రహించం డి. అదృష్టవశాత్తు కలిగినా ఆశ్చర్యం లేదని భావిం చండి. కాబట్టి బతుకు భారమ నుకుని ఆత్మహ త్య చేసుకోవడం ఎప్పటికి, ఎవరికీ మంచిది కాదు. సాను కూల దృక్పథం, ఆశావాదంతో కొత్త జీవితం ప్రారంభించండి. ❐

క్షణంలో చమక్కు!

♦ నలుగురిలోకీ వెళ్లినప్పుడు అందరూ ముఖాన్నే చూస్తారనుకుంటాం. దాంతో కేవలం ముఖాన్ని వీలైనంత అందంగా కనిపించేలా చేసేందుకు ఎంతో శ్రద్ధ తీసుకుంటాం. ఆ క్రమంలో చేతి, కాలిగోళ్లను నిర్లక్ష్యం చేస్తాం. ఎవరు పట్టించుకుంటారను కుంటాం. కానీ చాలామంది వాటిని కూడా గమనిస్తారు. షేక్‌హ్యాండ్ ఇవ్వడానికి చేతులు కలపాల్సి రావచ్చు. పెన్నుతో ఏదయినా రాయాల్సి రావచ్చు. అలాంటప్పుడు గోళ్లల్లో మట్టి, సగం గోళ్ల రంగు మాత్రమే ఉండటం లేదా అవి విరిగిపోయి ఉండటంలాంటివన్నీ మీరు వ్యక్తిగత శుభ్రతను తేలిగ్గా తీసుకుంటారనే సంకేతాన్ని అందిస్తాయి. అందుకే వాటి విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి

♦ ముఖంపై అవాంఛిత రోమాలుండటం కూడా సహజ అందాన్ని తగ్గిస్తుంది. అయితే వాటిని తొలగించేందుకు లేజర్ లాంటి చికిత్స లు చేయించు కోలేకపోవచ్చు. అలాగని వదిలేయాలని లేదు. బ్లీచింగ్‌ని ఎంచుకోవచ్చు. ఈరోజుల్లో బ్లీచింగ్ కిట్లు అన్ని చోట్లా దొరుకుతున్నాయి. కాబట్టి ఎప్పటి కప్పుడు వాడితే అవాంఛిత రోమాలు ఎక్కువగా కనిపించనివ్వకుండా చేయవచ్చు.

♦ కొందరు ముందు గమనించుకోకుండా నచ్చిన రంగు ఫౌండేషన్‌ని ఎంచుకుంటారు. అయితే చర్మతత్వానికి నప్పే ఫౌండేషన్ ఎంచుకోకపోతే...ఆ తేడా ముఖంపై స్పష్టంగా కనిపిస్తుంది. అందుకే కొనేముందు అది మీకు నప్పుతుందా లేదా అన్నది పరీక్షించుకోవాలి. ❐



ముత్యాల ముగ్గు




ఎం.జ్ఞానప్రసూన
8వ తరగతి
బాపట్ల
గుంటూరు జిల్లా

15 చుక్కలు 15 వరుసలు సరిచుక్కలు



19 చుక్కలు 1 వచ్చేవరకు
19 చుక్కలు 6 వరుసలు
3 చుక్కలు 6 వరుసలు
(స్తంభాలు)





కట్టమూరి సుభాషిణి,
పిడుగురాళ్ల మండలం
బ్రాహ్మణపల్లి,
గుంటూరు జిల్లా





కాసరసింధూరెడ్డి
జంగారెడ్డిగూడెం

13 చుక్కలు 13 వరుసలు



టి.ఎం.దమయంతి
సనత్‌నగర్
హైదరాబాద్

23 చుక్కలు 13 వచ్చేవరకు, మధ్యచుక్క

27వ పాశురం

కూడారై వెల్లుమ్‌శీర్ గోవిన్దా! ఉందన్నై
ప్పాడి పఱైకొణ్డు యామ్ పెఱు శమ్మానమ్
నాడుపుకళుమ్ పరిశినాల్ నన్గాక,
శూడగమే యెన్జనైయ పల్ కలనుమ్ యామణివోమ్,
ఆడైయుడుప్పోమ్ అదన్ పిన్నే పాల్ శోఱు
మూడ నెయ్ పెయ్‌తు ముళంగై వళివార
కూడియిరున్దు కుళిర్న్దేలో రెమ్బావాయ్॥

ఇరవై ఏడవ పాట

క్రూరుడైనను నినుకూడి సేవింపకోరు
గోపాల నీ గొప్ప మహిమ చేత
గోవింద నిను కొలచి గొప్ప వరములపొంది
లోకమంతట ఖ్యాతిగాంచినాము
చేతగాజులు తొడిగి, చెవులకమ్మలు తొడిగి



తిరుప్పావై

అరవంకీలు తొడిగి, హారముల తొడిగి
కాలగజ్జెలు తొడిగి కడియముల తొడిగి
పట్టు వస్త్రము కట్టి ఆపైన పాల అన్నము వండి
నెయ్యి మోచేయి కారునట్లు ఆరగించి ఆడిపాడి
కలసి ఉండాలి ఇకపైన కృష్ణ మనము
లోకులందరు మా గొప్పతనము మెచ్చుచుండ
మేము నోచిన మా నోము పండుచుండ !

భావం: శత్రువులను జయించు వాడా, కళ్యాణ గుణ సంపదలు కలవాడా, గోవిందాయను నామము గలవాడా, 'పర'యను సాధనము పొందుతాము. లోకమంతయు ప్రశంసించు మాదిరిగా మాకు ఈ వస్తువులిమ్ము. చెవులకు దిద్దులు, చేతికి కంకణములు, దండకడియములు అనేక రకములైన ఆభరణములు మాకుండాలి. అందమైన వస్త్రములుండాలి. రుచికరమైన పరమాన్నము, పాలతో నెయ్యి బాగా వేసి మోచేతిదాకా కారునట్లుండవలెను. నీతో కలిసి ఆరగించాలి. అదే మాకు సుఖము. సంతోషము అంటూ గోపికలు తమ ప్రతిఫలమును తెలుపుతున్నారు.

ఫలం: జనన, మరణ ఝంఝూటం తప్పటం కొరకు ❐



పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్



యువ హీరోలకు తల్లిగా, అత్తగా నటిస్తున్న రమ్యకృష్ణ బాహుబలి సినిమాలో శివగామిగా నటించి మంచి పేరుతో పాటు గుర్తింపు తెచ్చుకున్నారు.. రమ్యకృష్ణ కోలీవుడ్ సినిమా గ్యాంగ్‌లో ఒక స్పెషల్ క్యారెక్టం ట్‌లో నటించిన సంగతి తెలిసిందే.. ఈసినిమా ట్రైలర్‌లో రమ్యకృష్ణ లుక్స్ బాగున్నా యని అంటున్నారు.. తాజా సమాచారం ప్రకారం రమ్యకృష్ణ ఈసినిమాలో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీ సర్ పాత్రలో కన్పించబోతున్నారని తెలిసింది.. సూర్య, కీర్తిసురేష్ హీరో హీరోయిన్లుగా నటించిన ఈసినిమాను వేగ్నేష్ శివన్ దర్శకత్వం వహించనున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.. ఈ సినిమా ఈనెల 12న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. గతంలో విగ్నేష్ శివన్ తమిళ్‌లో దర్శకత్వం వహించిన మద్రాస్, నాన్ రౌడీ డాన్.. సినిమాలు మంచి విజయం సాధించాయి..

మల్టీస్టారర్ మూవీలో

తక్కువ కాలంలో మంచి చిత్రాల్లో నటించి తన ప్రతిభతో గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్లలో రకుల్‌ప్రీత్‌సింగ్ ఒకరు.. తాజాగా అమ్మడు ఖాకీ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయం సాధించింది.. ఈసినిమా తర్వాత రకుల్ తెలుగులో చేయబోయే సినిమాకు సంబంధించి అప్‌డేట్ ఒకటి వచ్చింది.. నాగా ర్జున, నాని కలిసి నటిస్తున్న మల్టీస్టారర్ సినిమాలో నానికి జోడీగా రకుల్‌ప్రీత్‌సింగ్ నటించబోతున్నారని తెలిసింది.. ఇప్పటికే ఈచిత్రం యూనిట్ రకుల్‌తో సంప్రదింపులు జరుపుతోందట.. కాగా అ విషయాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.. నాగార్జున డాన్ పాత్రలో కన్పించ బోతుంటే నాని డాక్టర్ పాత్రలో అలరించ నున్నారు.

మనసుకు నచ్చింది!



నటిగా, నిర్మాతగా తనకంటూ ప్రత్యేకమైన పంథాను ఏర్పరచుకుని ఇపుడు దర్శకురాలిగా పరిచయం అవుతున్న మల్టీ టాలెంటెడ్ పర్సన్ మంజుల ఘట్టమనేని . సూపర్‌స్టార్ కృష్ణ కుమార్తె. సూపర్‌స్టార్ స్టార్ మహేష్‌బాబు అక్క అయినప్పటికీ తండ్రి, తమ్ముడి స్టార్‌డమ్‌ను ఆసరాగా తీసుకుని కాక స్వయం కృషితో ఎదిగిన మహిళ.. నటిగా షో సినిమాతో ఆశ్చర్యపరిచిన మంజుల నిర్మాత పోకిరి చిత్రంతో సరికొత్త రికార్డులు సృష్టించారు.. ఇపుడు దర్శకురాలిగా మనసుకు నచ్చింది అనే చిత్రంతో ప్రేక్షకులను పలకరించ బోతున్నారు.. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, ఇందిరా ప్రొడక్షన్స్ పతాకాలపై సంయ్ స్వరూపు్, పి.కిరణ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సందీప్‌కిషన్, అమైరా దస్తూర్ జంటగా నటించిన ఈచిత్రం ట్రైలర్‌ను సూపర్‌స్టార్ మహేష్‌బాబు ఫేస్‌బుక్ ట్విట్టర్ ద్వారా విడుదల చేశారు.. అన్నివర్గాల ప్రేక్షకుల నుంచి మంచి స్పందన సంపాదించుకున్న మనసుకు నచ్చింది చిత్రం ఈనెల 26న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.



న్యూఫొటో షూట్
-తమన్నా

నిజంగా కల్లోకొచ్చేలా




పెళ్లయిన తర్వాత అసలు అనుష్క శర్మ ఎలాంటి సినిమా చేస్తుందా.. అని చాలా మంది ఫ్యాన్స్ అనుకూం టూ ఉంటే ఒక పక్కన షారూఖ్ ఖాన్ జీరో వంటి కమర్షియల్ సినిమా, మరో పక్క సల్మాన్‌తో ఒక సినిమా అన్నట్టుంది ఆమె యవ్వారం.. అయితే ఈ మధ్యలో ఈమె ప్రొడ్యూస్ చేసినసినిమా ఒకటి కూడ రాబోతోంది.. ఆ సినిమాతో మాత్రం , ఖచ్చితంగా అందరికీ కల్లోకి వస్తుందని అంటు న్నారు.. అసలు అనుష్క రేంజ్ గ్లామర్ అంటే. ఎవరికైనా కల్లోకి వస్తుందిలే.. నిజానికి అనుష్క ఇపుడు పరి అనే సినిమాలో చేస్తోంది.. తానే ఆ సినిమాను ప్రొడ్యూస్ కూడ చేసింది.. బెంగాలి డైరెక్టర్ ప్రొసిత్ రాయ్.. ఈసినిమా తాలూకు మోషన్ పోస్టర్ వంటి టీజర్ ఒకటి రిలీజ్ చేసి ఇపుడు షాకిచ్చారు. క్యూట్‌గా కన్పించే అనుష్క ముఖంపై దెబ్బలు .. తర్వాత గాయాలు , రక్తవం, కళ్లు కూడ ఎరెపెక్కి నెత్తురు కక్కటం వామ్మో.. ఈ సింగిల్ షాటు చూస్తే చాలు.. అనుష్క కలలోకి వచ్చేంత రేంజ్‌లో భయపెట్టే స్తోంది.. ఫిబ్రవరి 9న రిలీజ్ అవ్వాల్సిన ఈసినిమా మార్చి2న హోలీ పండుగరోజు రిలీజ్ అవుతున్నట్టు ప్రకటించారు.



న్యూ మూవీ ఫొటోలుక్
-టిక్‌టిక్‌టిక్ చిత్రంలో సన్నివేశం

గోపీచంద్ పంతం



ఆక్సి జన్ తర్వాత గోపీచంద్ హీరోగా నటించనున్న కొత్త చిత్రం షూటింగ్ ప్రారంభమైంది.. తాజా సమాచారం ప్రకారం ఈసినిమాకు 'పంతం' అనే టైటిల్ ఖరారు చేసినట్టు తెలుస్తోంది.. నూతన దర్శకుడు చక్రి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతు న్నారు.. బెంగాల్ టైగర్ సినిమా నిర్మించిన కె.రాధామోహన్ ఈసినిమాను నిర్మిస్తున్నారు. మెహరిన్ హీరోయిన్‌గా నటి స్తోంది.. ఈసినిమాకు గోపీ సుందర్ సంగీతం అందిస్తు న్నారు. యాక్షన్ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కబో తున్న ఈసినిమాలో డైనమిక్‌గా ఆయన కన్పించ నున్నారు.. డిఫరెంట్ స్క్రీన్‌ప్లేతో ప్రేక్షకుల ముందుకురాబోతున్న ఈసినిమాతో గోపీచంద్ విజయం సాధిస్తారని అనుకుంటున్నారు.

మరో మిస్ఇండియా ఎంట్రీ

నార్త్‌లో సినిమా పరంగా హీరోయిన్లరేంజ్‌పెరుగుతూ ఉంటుంది.. కానీ నార్త్‌లో హిట్ సంగతి తర్వాత ముందు హీరోయిన్ తన పాత్రను ఎంతవరకు న్యాయం చేసింది.. అనేది ఎక్కువగా గుర్తిస్తారు.. అలా ఇక్కడ గుర్తింపు పొంది నార్త్ వెళ్లిన హీరోయిన్లు చాలా మంది ఉన్నారనే విషయం తెలిసిందే.. ముఖ్యంగా మిస్ ఇండియా లెవల్‌లో పార్టీసిపేట్ చేసిన మోడల్స్ ఎక్కువగా సౌత్‌లోనే అవకాశాలు దక్కించుకునే విధంగా అడుగులు వేస్తున్నారు.. ఇక లేటెస్టుగా



మరో తార ప్రేక్షకుల ముందుకు రావటానికి సిద్ధమైంది.. 2015 మిస్ ఎకో ఇంటర్నేషనల్ బ్యూటిఫుల్ కిరీటాన్ని గెలుచుకున్న 22 ఏళ్ల మోడల్ సోఫియా సింగ్ ఒక తెలుగు సినిమా ద్వారా ఎంట్రీ ఇవ్వనుంది..రవి చవళి అనే దర్శకుడు తెరకెక్కించబోయే సినిమాలో అమ్మడు సరికొత్తగా కన్పించనుందట.. ఆసినిమాకి స్కెచ్ అని టైటిల్‌ను కూడ సెట్ చేసినట్టు తెలుస్తోంది. ఒక సామాజికి కార్యకర్త అయిన విదేశీయురాలిగా కన్పిస్తానని సోఫియా చెప్పారు.. హత్య మిస్టరీ దరా ్యప్తు ఆధారంగాఈచిత్రం ఒక థ్రిల్లర్ తరహాలో ఉంటుందని అంటున్నారు.. అంతే కాకుండా ఇది ప్రాథమికంగా తెలివైననేరస్తులు , నిజాయితీ గలపోలీసుల మధ్య పోరాటం అని సోఫియా ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అలాగే మరికొన్ని టాలీవుడ్ ఆఫర్లు కూడ ఈ భామ లిస్టులో ఉన్నట్టు తెలుస్తోంది.

సినిమాలకున్న పవర్ అలాంటిది

జర్నలిస్టుగా, రచయిత్రిగా పేరుగడించిన జయ.బి. సినిమాలపై మక్కువతో చంటిగాడు చిత్రంతో దర్శకురాలిగా మారి. గుండమ్మగారి మనవడు, లవ్‌లీ, వైశాఖం, వంటి ఫీల్‌గుడ్ మూవీస్‌ని ప్రేక్షకులకు అందించారు.. డైనమిక్ లేడీ డైరెక్టర్ జయ.బి. .. వైశాఖంతో ప్రేక్షకుల ప్రశంసలతోపాటు సిల్వర్ క్రౌన్ అవార్డుపొందిన ఆమె పుట్టినరోజు జనవరి 11..(నేడు) ఈసందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు.



లక్కీఫెలో జూన్‌లో ప్రారంభం: వైశాఖం చిత్రం పూర్తిగా సంతృప్తి నిచ్చింది.. ప్రేక్షకులు మా చిత్రాన్ని బాగా ఆదరించి పెద్ద హిట్ చేశారు.. తదుపరి మా ఆర్‌జె సినిమాస్ బేనర్‌లో లక్కీఫెలో చిత్రాన్ని రూపొందిస్తు న్నాం.. జూన్‌లో సినిమా స్టార్ట్ చేసి 3,4 నెలల్లో షూటింగ్ కంప్లీట్ చేస్తాం.. ప్రస్తుతం స్క్రిప్టు వర్క్ జరుగుతోంది.. ఓ యంగ్‌హీరో నటిస్తున్నారు.. ఆ హీరో ఎవరనేది త్వరలో తెలియజేస్తాం.. హ్యూమన్ సైకాలజీని బేస్ చేసుకుని కథ రెడీ చేస్తున్నాం. హీరోయిన్‌ది చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్ ఉంటుంది.. మన సమాజంలో ఆడవాళ్లకు చిన్నచిన్న ఇబ్బందులు ఎదురవుతుంటాయి.. చదివే అమ్మాయిలు బస్సుల్లో ప్రయాణించేటపుడు మగవాళ్ల కావాలని కొంతమంది , అనుకోకుండా కొంతమంది అమ్మాయిల్ని టచ్ చేస్తారు.. ఆ టైమ్‌లో అమ్మాయిలు చాలా ఎలర్జీకి గురవుతారు.. ఇలాంటి కొన్ని సెన్సిటివ్ అంశాలను హీరోయిన్ డీల్ చేస్తుంది.. పాటకు , రొమాన్స్‌కే కాకుండా హీరోయిన్ క్యారెరక్టర్‌కి ఓ పర్సన్ ఉండాలని ట్రై చేస్తున్నాం.. ఫుల్‌ఎంటర్‌టైన్‌మెంట్‌గా ఉంటూ అండర్ కంటెంట్‌లో కొంత మెసేజ్ కూడ ఉంటుంది..

ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేయాలి: లక్కీఫెలో సినిమా లవ్‌లీ కంటేచాలా పెద్ద హిట్ అవుతుంది. కమర్షియల్ ఎలిమెంట్స్ అన్నీ ఈచిత్రంలో ఉంటాయి.. టైటిల్ చాలా బాగుందని చాలా మంది అంటున్నారు.. వైవిధ్యభరితమైన మంచి సినిమాలు ఇంకా ఎన్నో తీసి ప్రేక్షకులను మెస్మరైజ్ చేయాలని ఉంది.. అలాగే జయ మార్క్ ఫిలిం చేయాలని ఉంది.. దాని తర్వాత జనంలోకి వెళ్లి జనంతో మమేకమై సేవచేయాలని ఉంది.

మహిళా దర్శకుల సంఖ్య పెరగాలి

ఇండస్ట్రీలో కూడ మహిళా దర్శకులు ఇద్దరు, ముగ్గురే ఉన్నారు. ఇంకా ఎంతోమంది ఇన్‌స్పైర్ అయి మంచి సినిమాలు తీయాలి.. మహిళా దర్శకుల సంఖ్య మరింత పెరగాలి.. వారందరికీ నా స్వాగతం.. వెబ్‌సిరీస్ టచ్ చేసే ఆలోచన లేదు. నా ఫోకస్ అంతా సినిమాలపైనే.. సినిమాలకు ఉన్నంత క్రేజ్ వెబ్‌సిరీస్‌కు ఉండదు.. ఇప్పటికీ మా చంటిగాడు, లవ్‌లీ, వైశాఖం, చిత్రాల గురించి మాట్లాడుకుంటారు అంటే సినిమాలకు ఉన్న పవర్ అలాంటిది.

సింగిల్‌బ్రాండ్ రిటైల్‌రంగంలో 100% పెట్టుబడులు

ఎయిర్ ఇండియాలో 49% విదేశీ పెట్టుబడులు కేంద్రమంత్రి వర్గం తాజా నిర్ణయాలు



న్యూఢిల్లీ, జనవరి 10: కేంద్రప్రభుత్వం సింగిల్‌బ్రాండ్‌రిటైల్ రంగంతోపాటు ఎయిర్‌లైన్స్‌లో కూడా విదేశీ సంస్థల పెట్టుబడులను సరళీకరిస్తూ నిర్ణయాలు తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన ఉన్న కేబినెట్ సమావేశంలో ఈమేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విదేశీ ఎయిర్‌లైన్స్‌సంస్థలు ఎయిర్ ఇండియాలో 49శాతం వరకూ పెట్టుబడులు పెట్టే అవకాశం లభిస్తోంది. అలాగే నూరుశాతం ప్రత్యక్షపెట్టుబడులను సింగిల్ బ్రాండ్ రిటైల్ రంగంలోను, నిర్మాణరంగంలోను పెట్టుబడులు పెట్టే అవకాశం కలుగుతోంది. ఎలాంటిప్రభుత్వ అనుమతులు అవసరం లేకుండా ఈపెట్టుబడులకు అవకాశం కల్పించింది. సింగిల్‌బ్రాండ్‌రిటైల్ అంటే స్విస్‌బ్రాండ్ ఐకియా వంటి సంస్థలు ఇకపై భారత్‌లో నూరుశాతం పెట్టుబడులతో వస్తాయి. ప్రభుత్వంచేపట్టిన ఈ చర్యలకారణంగా ఇప్పటికే ఉన్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మరింత పెరుగుతాయని అంచనా. 2016-17 ఆర్థికసంవత్సరంలో 60.08 బిలియన్ డాలర్ల పెట్టుబడులు అందాయి ఇప్పటివరకూ భారత్‌లో ఇదే రికార్డు అని పెట్టుబడుల విభాగం కూడా అంగీకరించింది. తాజాప్రతిపాదనలతో పెట్టుబడులు మరింతగాపెరిగే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటివరకూ 49శాతం పెట్టుబడులుప్రభుత్వ అనుమతులతో వచ్చేవి. ఇకపై అలాగేఅవసరం ఉండదు. నేరుగా పెట్టుబడులు పెట్టుకునే అవకాశం ఉంటుంది. విదేశీ ఎయిర్ లైన్స్ కూడా ఎయిర్ ఇండియాలో 49శాతం పెట్టుబడులు పెట్టే అవకాశాలను సడలింపులు ఇచ్చింది. ప్రభుత్వ అనుమతుల రూటులో విదేశీ ఎయిర్‌లైన్స్ భారతీయ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉంది. షెడ్యూల్డు, నాన్‌షెడ్యూల్డు ఎయిర్ ట్రాన్స్‌పోర్టు సేవల్లో ఈపెట్టుబడులు 49శాతం వరకూ పెట్టుకునే అవకాశం ఉంది. భారతీయసంస్థల మూలధనంలో 49 శాతం వరకూ పెట్టుబడికి అవకాశం కల్పించడంతో ప్రస్తుతం రుణభారంతో మూలుగుతున్న ఎయిర్ ఇండియాకు జవసత్వాలు అందించినట్లయింది. అయితే ఈ కేటాయింపులు ఎయిర్ ఇండియాకు వర్తించవని కూడా నిపుణులు చెపుతున్నారు. అయితే ఈ ఆంక్షలన్నింటినీ పక్కనపెట్టి విదేశీ ఎయిర్‌లైన్స్ సంస్థలకు 49శాతం వరకూ అనుమతుల మార్గంలో ఎయిర్ ఇండియాలో పెట్టుబడులు పెట్టే అవకాశం కల్పించింది. కొన్ని షరతులకు లోబడి ఈ నిబంధనలను సడలించింది. కొత్త నిబంధనల ప్రకారం ఏ విదేశీ ఎయిర్‌లైన్స్‌సంస్థ అయినా 49శాతానికి మించకుండాపెట్టుబడులు పెట్టే అవకాశం ఉంది. ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ తగినంత యాజమాన్యం ఎయిర్ ఇండియా అధీనంలోనే ఈ పెట్టుబడులు ఉంటాయి. ఎయిర్ ఇండియా ప్రభుత్వరంగంలోనిదికావడంతో యాజమాన్య బాధ్యతలు భారతీయులకే ఉంటుంది. పెట్టుబడుల్లోను, ఆదాయవనరుల్లోను ఉపాధిపరంగాను వృద్ధికోసం ఈచర్యలు తీసుకున్నట్లు కేబినెట్ సమావేశంలో ప్రధాని వెల్లడించారు. ఇక రియల్‌ఎస్టేట్ బ్రోకింగ్ సేవలు రియల్ ఎస్టేట్ రంగంలోనికిరావు. అందువల్ల నూరుశాతం విదేశీప్రత్యక్ష పెట్టుబడులను ఈ రంగంలో పెట్టే అవకాశం కల్పించింది. అలాగే విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు, విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు కూడా విద్యుత్ ఎక్ఛేంజిల్లో ప్రాథమిక మార్కెట్లలోనే పెట్టుబడులు పెట్టే అవకాశం ఉంది. ఇప్పటివరకూ పవర్ ఎక్ఛేంజిల్లో 49శాతంమాత్రమే విదేశీపెట్టుబడులకు ఆస్కారం ఉండేది. కేంద్ర విద్యుత్ క్రమబద్ధీకరణ సంస్థ (పవర్ మార్కెట్) రెగ్యులేషన్స్ 2010 ప్రకారం ఈ విధానం కొనసాగుతోంది. ఇపుడు నూరుశాతం పెట్టుబడులకు అవకాశం కల్పిస్తోంది. అయితే విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు, విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు మాత్రం సెకండరీ మార్కెట్ కు మాత్రమే పరిమితం అయింది.ప్రత్యేకించి గత ఏడాది ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఎయిర్‌ఇండియాలో పెట్టుబడుల ఉపసంహరణకు ఆమోదం తెలిపింది. ఎయిర్ ఇండియాకు మొత్తం రుణభారం రూ.48,877కోట్లుగాఉంది. ఎయిర్‌క్రాఫ్ట్‌రుణాలు 17,360 కోట్లు, మూలధనరుణాలుగారూ.31,517కోట్లుఉన్నాయి. ప్రస్తుతం కేబినెట్‌మంత్రులబృందం ఎయిర్‌ఇండియాపైఅధ్యయనం చేస్తోంది.

హుండై నుంచి నెక్ట్స్‌జెన్ వెర్నా

న్యూఢిల్లీ, జనవరి 10: హుండై మోటార్స్ నుంచి భావితరం వెర్నాను విడుదలచేసింది. సూపర్‌సెడాన్‌గా భావిస్తున్న 1.4 లీటర్ల పెట్రోల్ ఇంజన్‌తో కొత్త హుండై వెర్నామార్కెట్‌కు వచ్చింది. కొత్త కప్పా డ్యూయల్ విటివిటి పెట్రోల్ ఇంజన్‌ను నెక్ట్స్‌జెన్ వెర్నాకు అమర్చారు. దేశంలోరెండో అతిపెద్ద కార్ల ఎగుమతి సంస్థగా నిలిచిన హుండై మోటార్స్ వెర్నాను గత ఏడాది ఆగస్టులో విడుదలచేసింది. 30వేల బుకింగ్స్‌తోపాటు రెండులక్షలకుపైగా ఆరాతీసిన కాల్స్ అందాయని



కంపెనీ వెల్లడించింది. ఎగుమతి మార్కెట్‌లకుసైతం మొత్తం 10,500 యూనిట్లు ఎగుమతి చేసామని వెల్లడించింది. కంపెనీ డైరెక్టర్ రాకేష్ శ్రీఇవాస్తవ మాట్లాడుతూ నెక్ట్స్‌జెన్ వెర్నా సూపర్‌సెడాన్ వంటిదని, మంచి పనితీరు చూపిస్తుందని ఇంధనం ఆదాచేస్తుందన్నారు. ప్రామాణిక కండిషన్ల లో లీటరుకు 19.1కిలో మీటర్లు మైలేజి ఇస్తుంది. రెండు వెర్షన్లు ఇ, ఇఎక్స్ ఆరుస్పీడ్ మాన్యువల్‌ట్రాన్స్‌మిషన్‌లో లభిస్తున్నాయి. మొత్తం ఐదు వెర్షన్లలో లభిస్తున్న హుండై వెర్నా పెట్రోల్ వెర్షన్ ఇ కేటగిరీ 7,79,900కాగా ఇఎక్స్‌ధర రూ.9,09,990లు అని కంపెనీ ప్రకటించింది. ఇక ఢిల్లీ ఎక్స్‌షోరూంధరలు 1.6లీటర్ 9,68,990కాగా ఎస్‌ఎక్స్‌ధరలు11,34,990లుగా వెల్లడించింది.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
జిందాల్‌స్టీల్	262.35	5.59
కోల్‌ఇండియా	308.10	1.33
బ్రిటానియా	4684.15	1.05
టిసిఎస్	2807.10	3.64
ఇన్ఫోసిస్	1051.60	0.99
ఇండిగో	1238.80	0.96
బాటాఇండియా	754.05	0.94
విప్రో	326.05	2.66
భెల్	103.65	2.47
హెచ్‌సిఎల్	912.60	1.88
జెట్‌ఎయిర్‌వేస్	841.45	0.51

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

అపోలోటైర్స్	278.05	-2.64
టైటాన్	918.00	-1.59
డాక్టర్‌రెడ్డీస్	2422.80	-1.45
డిసిబిబ్యాంకు	200.15	-2.10
అశోక్‌లేలాండ్	127.95	-1.95
ఎన్‌టిపిసి	173.95	-1.25
ఐఒబి	23.65	-1.25
ఏసియన్‌పెయింట్స్	1177.40	-1.22
ఐడిబిఐ	62.00	-1.82
యుబిఎల్	1131.60	-1.51
అవంతి	2578.30	-3.19

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	88
డ్రెస్సిడ్	(Dressed)	110
విత్ స్కిన్	(with skin)	160
స్కిన్‌లెస్	(Skinless)	182

గుడ్ల ధరలు

Ph:040-23234068


నెక్ రేట్లు (11 - 1 - 2018) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	402	Hyderabad
(రిటైల్ ధర రూ.4.60	(Retail Price Rs.4.60)	
విజయవాడ	400	Vijayawada
గోదావరి	400	Godavari
విశాఖపట్నం	400	Visakha
వరంగల్	404	Warangal
చిత్తూరు	398	Chittoor
చెన్నై	405	Chennai
ముంబయి	444	Mumbai
న్యూఢిల్లీ	443	New Delhi
కోల్‌కతా	440	Kolkata
బెంగళూరు	405	Bangalore
నమక్కల్	395	Namakkal

బులియన్ ధరలు

	10 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30090	30010
22 క్యారెట్లు (10గ్రా)99.5	28210	28130
వెండి .999 (కేజి)	42051	42029
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30070	30000
22 క్యారెట్లు (10గ్రా)99.5	28190	28120
వెండి .999 (కేజి)	42045	42022
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	30090	30020
22 క్యారెట్లు	28210	28140
వెండి బార్ (కేజి)	42066	42031
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30010	30050
22 క్యారెట్లు (10గ్రా)	28220	28170
వెండి (కేజి)	42074	42056
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30090	30020
22 క్యారెట్లు (10గ్రా)99.5	28210	28140
వెండి .999 (కేజి)	42051	42029
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	30090	30020
22 క్యారెట్లు	28210	28140
వెండి బార్ (కేజి)	42059	42029

బజాజ్ డిస్కవర్ కొత్త బైక్స్!



న్యూఢిల్లీ, జనవరి 10: దేశీయ రెండవ ద్విచక్ర వాహన సంస్థ బజాజ్‌ఆటో రెండుకొత్త బైక్‌లను లాంచ్ చేసింది. అంతర్జాతీయంగానూ దేశీయ మార్కెట్‌లో అమ్మకాలను పెంచుకునే లక్ష్యంతో తన పాపులర్ మోడల్ బజాజ్ డిస్కవర్ 2018 మోడల్స్‌ను విడుదల చేసింది. ఇందులో డిస్కవర్ 110డిస్కవర్ 125పేరుతో కొత్త మొడల్స్‌ను అందించనున్నట్లు కంపెనీ పేర్కొంది. కొత్తఇంజిన్, కొత్త ఫీచర్లు, కొత్త స్టయిల్‌గా సరికొత్తగా వీటిని రూపొందించింది. బజాజ్‌డిస్కవర్ 125ధరలను రూ.50,176 (ఎక్స్-ఫోరూమ్, ఢిల్లీ) రూ.53,171(ఎక్స్-షోరూమ్, ఢిల్లీ)గా నిర్ణయించింది. బజాజ్ డిస్కవర్ 110ఒక వేరియంట్‌లోనూ, బజాజ్‌డిస్కవర్ 125(డ్రమ్ బ్రేక్, డిస్క్ బ్రేక్) రెండు వేరియంట్స్‌లోనూ అందుబాటులో ఉంది. వీటి ధరలువరుసగా రూ.53,171, రూ.55,994 (ఎక్స్-షోరూమ్,ఢిల్లీ)గా ఉండనున్నాయి. ట్విన్ ఎల్ఇడి డే టైమ్ రన్నింగ్ లాంప్స్, పార్ట్ డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ ఫస్ట్ ఇన్‌క్లాస్ ఫీచర్లను 2018 మోడల్ బైక్స్‌లో జోడించింది. బజాజ్ డిస్కవర్ 110 సిసి సింగిల్ సిలిండర్, ఎయిర్‌కూల్డ్ మోటార్, 8.5బిహెచ్‌పి పవర్, 9 ఎన్ఎం గరిష్టటార్క్ బజాజ్ డిస్కవర్ 125 సిసి సింగిల్ సిలిండర్, ఎయిర్‌కూల్డ్ మోటార్, 11 బిహెచ్‌పి పవర్, 10.8ఎంఎం గరిష్ట టార్క్ 5 స్పీడ్ ట్రాన్స్‌మిషన్ ప్రధాన ఫీచర్లు.

ప్రొటినెక్స్ ప్రచారకర్తగా పృథ్విషా



న్యూఢిల్లీ, జనవరి 10: ఆరోగ్యపౌష్టికాహార ఉత్పత్తులు సంస్థ ప్రొటినెక్స్ బ్రాండ్‌కు క్రికెట్ అండర్19కెప్టెన్ పృధ్వీషాతో ప్రచార ఒప్పందంచేసుకుంది.ఐదేళ్లపాటు కంపెనీకి చెందిన ప్రొటినెక్స్ ఉత్పత్తికి పృథ్వి ప్రచారం చేస్తారు. దనోన్ కంపెనీ ఈ ఉత్పత్తిని ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్ చేస్తోంది. కంపెనీ డైరెక్టర్ హిమాంశు బక్షి మాట్లాడుతూ ప్రొటినెక్స్ బ్రాండ్ ఎల్లవేళలా మంచి మార్కెట్ ఉంటుందని, భారత్‌లో తన మార్కెట్ స్థాయి పెంచేందుకు యువ క్రీడాకారులకు మరింత ప్రోత్సాహకరంగా ఉండేందుకు వీలుగా పృథ్విని బ్రాండ్ అంబాసిడర్‌గానియమించి యువకుల్లో క్రీడాస్ఫూర్తిని పెంచామన్నారు. చిన్న పిల్లల నుంచి పెద్దలవరకూ ప్రొటినెక్స్ పటిష్టమైన బ్రాండ్‌గా నిలిచిందని ఈ సంస్థకుప్రచారకర్తగా పనిచేయడం తనకు గర్వంగాఉందని పృథ్విషా వెల్లడించారు. అంతర్జాతీయఉత్పత్తిగా నిలిచిన దనోన్‌ప్రొటినెక్స్ భారత్ మార్కెట్‌విస్తరణకు ఈనియామకంచేసిందని అంచనా.

మూడేళ్ల గరిష్టానికి 'ముడిచమురు'!

న్యూఢిల్లీ, జనవరి 10: ప్రపంచ మార్కెట్లలో ముడిచమురు ధరలు మరోసారి మంట పుట్టించాయి. లైట్‌స్వీట్ క్రూడ్‌గా పిలిచే నైమెక్స్ చమురు బ్యారల్ 2014 డిసెంబరు తరువాత మళ్లీ 63 డాలర్లను అధిగమించగా, సోర్ క్రూడ్ బ్రెంట్ 69 డాలర్లను దాటేసింది. నిజానికి మంగళవారం ఇంట్రాడేలో బ్రెంట్ 69.30డాలర్ల వద్ద గరిష్టాన్ని తాకింది. ప్రస్తుతం న్యూయార్క్ మార్కెట్లో నైమెక్స్ బ్యారల్ 0.9శాతం పెరిగి 63.51డాలర్లకు చేరగా, లండన్ మార్కెట్లో బ్రెంట్ 0.54శాతం పెరిగి 69.20 డాలర్లవద్ద ట్రేడవుతోంది. 2017ద్వితీయర్థం నుంచీ ఊపందుకున్న ఆయిల్ ధరలు గత ఆరునెలల్లో 40 శాతం పెరిగాయి. విదేశీ మార్కెట్లో ముడిచమురు ధరలు మండితే దేశీయంగా ఇబ్బందికర పరిణామాలు తలెత్తే అవకాశముంది. దేశీయ అవసరాలలో 75శాతం చమురు కోసం దిగుమతులపై ఆధారపడే సంగతి తెలిసిందే. దీంతో దిగుమతుల బిల్లు పెరిగి ప్రభుత్వంపై భారం పడుతుంది. డాలర్లలో చెల్లింపులు చేపట్టాల్సి ఉండటంతో ఇది రూపాయినీ బలహీనపరుస్తుంది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల దేశీయంగా ధరలు పెరిగి ద్రవ్యోల్బణానికీ దారితీస్తుంది. పెట్రో ఉత్పత్తులపై పన్ను ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరడం సానుకూల అంశం కాగా, ఒఎన్‌జిసి, ఆయిల్ ఇండియాకు లబ్ధి చేకూరగలదు. అంతర్జాతీయ మార్కెట్లలో ముడిచమురు ధరలు మండుతుండటంతో ఆయిల్ అన్వేషణ సంబంధిత కౌంటర్లకు డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం బిఎస్ఇలో అబాన్ ఆఫ్‌షోర్ 14.5శాతం దూసుకొళ్లి రూ.251కు చేరింది. ఈబాటలో జిందాల్ డ్రిల్లింగ్ 6శాతం పెరిగి రూ.227ను తాకింది. మొదట రూ.231వద్ద 52వారాల గరిష్టానికి చేరింది. ఇక హిందుస్థాన్ ఆయిల్ ఎక్స్‌ప్లోరేషన్ 5 శాతం పెరిగి రూ.146వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.148 వద్ద సరికొత్త గరిష్టాన్ని అందుకుంది.



ఇదేవిధంగా ఆయిల్ ఇండియా 2 శాతం బలపడి రూ.384వద్ద, ఒఎన్‌జిసి 0.,25శాతం పుంజుకుని రూ.198 వద్ద ట్రేడవుతున్నాయి. మొదట ఆయిల్ ఇండియా రూ.388వద్ద, ఒఎన్‌జిసి రూ.200 వద్ద ఇంట్రాడే గరిష్టాలకు చేరడం గమనించదగ్గ అంశం. మరోపక్క ప్రభుత్వరంగ ఆయిల్ మార్కెటింగ్ సంస్థలు ఐఒసి, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్ మార్జిన్లు క్షీణించే అవకాశముంది. ఇటీవల ఈ కౌంటర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. గత కొన్నేళ్లుగా పతన బాటలో సాగుతున్న ధరలకు నిలకడ తీసుకువచ్చే బాటలో ఒపెక్ దేశాలు 2017 జనవరి నుంచీ చమురు ఉత్పత్తిలో కోతలను అమలు చేస్తున్న విషయం తెలిసిందే. దీనికి రష్యా వంటి నాన్‌ఒపెక్ దేశాలుసైతం మద్దతు పలకడంతో ఇటీవల కొంతకాలంగా చమురు ధరలు బలపడుతూ వస్తున్నాయి. గతవారం ఇరాన్‌లో ఏర్పడిన రాజకీయ అనిశ్చితి చమురు ధరల మంటకు ఆజ్యం పోసింది. ఒపెక్ దేశాలలో ప్రాధాన్యమున్న ఇరాన్ రోజుకి 38లక్షల బ్యారళ్ల చమురును ఉత్పత్తి చేస్తోంది. దీనికి తోడు ఇటీవల లిబియాలో పైప్‌లైన్ పేలడంతో ధరలకు రెక్కలొచ్చినట్లు నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు 2008 ఆర్థిక మాంద్యం తరువాత అమెరికాసహా జపాన్, యూరప్ దేశాల ఆర్థిక వ్యవస్థలు పురోగమిస్తున్న సంకేతాలు ముడిచమురుకు డిమాండ్‌ను పెంచగలవన్న అంచనాలు ఇటీవల పెరిగినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ప్రపంచంలోనే అత్యధికంగా చమురును దిగుమతి చేసుకునే చైనా 2017లో రోజుకి 8.5మిలియన్ల బ్యారళ్లను కొనుగోలు చేసింది. ఇక 2018లో కొత్త రిఫైనింగ్ సామర్థ్యాలు అందుబాటులోకి రానుండటంతో మరింత అధికంగా చమురును దిగుమతి చేసుకునే అవకాశమున్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. ఇలాంటి పలు అంశాలు చమురు ధరలను మండిస్తున్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

కేంద్ర బడ్జెట్‌పై ఇన్వెస్టర్ల గురి

ముంబై,జనవరి 10: కార్పొరేట్ ఆర్థికఫలితాలు, బడ్జెట్ మొదటివారంలో మొదటితేదీనే ప్రకటించనున్న దృష్ట్యా స్టాక్ మార్కెట్లు స్వల్పంగా దిగువస్థాయిలోనే ట్రేడింగ్ నిలిపివేసాయి. దేశీయ సెంటిమెంట్ కూడా కొంత దెబ్బతీసింది. కంపెనీల షేర్లు 2007నాటి గరిష్టస్థాయి నుంచి తిరోగమించాయి. ఎంఎస్‌సిఐ సూచి ఆసియా పసిఫిక్‌షేర్లు జపాన్ బయట ప్రాంతంలో 0.47శాతం దిగజారాయి. గడచిన ఆరురోజులుగా ర్యాలీతీసిన షేర్లు తాజాగా క్షీణించాయి. ఇక దేశీయంగాచూస్తే 30షేర్ బిఎస్ఇ సూచి సెన్సెక్స్ 10.12 పాయింట్ల దిగువన 34,433.07 పాయింట్లవద్ద స్థిరపడితే 50షేర్ ఎన్ఎస్ఇ సూచి నిఫ్టీ 4.8పాయింట్ల దిగువన 10,632.20 పాయింట్లవద్ద స్థిరపడింది. బిఎస్ఇ విభాగసూచీల్లో ఐటిసూచి 1.84శాతం, టెక్ 1.46శాతం, రియాల్టీ 1.16శాతం, మెటల్ 0.1 శాతం, పెరిగాయి. ఇక ఆటోసూచి 0.68శాతం, వినియోగరంగ ఉత్పత్తులసూచి 0.65శాతం, కేపిటల్‌గూడ్స్ 0.37శాతం, పిఎస్‌యుసూచి 0.33శాతం దిగజారాయి. సెన్సెక్స్‌లో టాప్ కంపెనీల్లో టిసిఎస్ 3.64శాతం, విప్రో 2.66 శాతం, కోల్ ఇండియా 1.33శాతం, అదాని పోర్టులు 1.05శాతం, ఇన్ఫోసిస్ 0.99శాతం, పెరిగాయి. ఇక నష్టాల జాబితాలో డాక్టర్ రెడ్డీస్ 1.45 శాతం, ఎన్‌టిపిసి 1.25శాతం, ఏసియన్ పెయింట్స్ 1.22శాతం, బజాజ్‌ఆటో 1.1శాతం, భారతీయ స్టేట్‌బ్యాంకు 1.05శాతం చొప్పున దిగజారాయి. ఆర్థికరంగంలోని హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ దిగజారింది. ఐటిరంగషేర్లు పెరిగాయి. టిసిఎస్ మొత్తం సూచీల్లోని నష్టాలను



కొంతమేర రికవరీచేసింది. నిఫ్టీ ఐటిసూచి 2.2 శాతం పెరిగింది. టిసిఎస్ 3.6శాతం పెరిగింది. గురువారం కంపెనీ ఫలితాలను వెల్లడించనున్నది. హెచ్‌డిఎఫ్‌సి 0.5శాతం దిగజారింది. టెలికాం కమిషన్ సిఫారసులతో టెలికాం రంగ స్టాక్స్ కొంతమేర పెరిగాయి. వెల్‌స్పన్ ఇండియా 12.4శాతం పెరిగి 82.50కి చేరింది. కీలక కంపెనీల కార్పొరేట్ ఫలితాలు ఈ వారంలోనే వెలువడనున్నాయి. టిసిఎస్, ఇన్ఫోసిస్‌ల ఫలితాలతో ప్రారంభం అయ్యాయి. టిసిఎస్ షేర్లుపెరిగితే ఇన్ఫోసిస్ 0.5శాతం దిగజారింది. వాల్‌స్ట్రీట్‌లోని ఇతర కీలక సూచీలు కొత్తసంవత్సరంలో ర్యాలీని కొనసాగించాయి. వరుసగా ఆరోరోజు కూడా పెరిగాయి. కార్పొరేట్ నికర లాభాలు పెరగడమే ఇందుకుకీలకం. ఇక ఆసియా పసిఫిక్‌షేర్లు జపాన్ బైట ప్రాంతంలో స్వల్పంగా మారాయి. 0.4శాతం దిగువనఉన్న స్టాక్స్ అంతకుముందు 2007నవంబరునాటి స్థాయిని నమోదుచేసాయి. జపాన్ నిక్కి ప్రారంభంలో నిలకడగా కొనసాగింది. మొత్తంగాచూస్తే ఆసియా మార్కెట్లు 2007 నాటి రికార్డుకు చేరువలో ఉన్నాయి. ఇక 30షేర్ బిఎస్ఇసూచి ప్రారంభంలో 122.44 పాయింట్లుపెరిగి34,565.63పాయింట్లకు చేరింది. గడచిన నాలుగు ట్రేడింగ్‌లలో 650 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్ బుధవారం మాత్రం దిగువస్థాయిలోనే ముగిసింది. అలాగే 50షేర్ ఎన్ఎస్‌సి సూచి నిఫ్టీ 18.50 పాయింట్లు లాభపడింది. 10,655.50 పాయింట్లవద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 10,659.15 పాయింట్ల వద్ద స్థిరపడింది.

ఇమ్మార్ డీమెర్జర్‌కు ఎన్‌సిఎల్‌టి ఒకె



న్యూఢిల్లీ, జనవరి 10: ఎమార్ ఎంజిఎఫ్ ల్యాండ్ కంపెనీ విభజనకు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) ఆమోదం తెలిపింది. దీంతో ఇమ్మార్ ఎంజిఎఫ్ ల్యాండ్ జాయింట్ వెంచర్ ఇక ఎమార్ ప్రాపర్టీస్, ఎమార్ డెవలప్‌మెంట్‌లుగా విడిపోతుంది. ఈ జేవీకి చెందిన అన్ని రుణాలు, హక్కులు,అధికారాలు ఎంజిఎఫ్ డెవలప్‌మెంట్‌కు బదిలీ అవుతాయని ట్రిబ్యునల్ పేర్కొంది. ఈ జేవీకి సంబంధించి విచారణలో ఉన్న అన్ని అంశాల బాధ్యత కూడా ఎంజీఎఫ్ డెవలప్‌మెంట్ కంపెనీకే ఉంటుంది. ఎమార్ ఎంజీఎఫ్ ల్యాండ్‌కు చెందిన ప్రతి 416షేర్లకు ఎంజీఎఫ్ డెవలప్‌మెంట్స్ కంపెనీ ఒక్కోటి రూ.10విలువైన 9 ఈక్విటీ షేర్లను జారీ చేస్తుందని పేర్కొంది. ఇమ్మార్ ఎంజీఎఫ్ ల్యాండ్‌కు చెందిన రూ.713కోట్ల డిబెంచర్లతో సహా ప్రస్తుత, భవిష్యత్తు రుణాలు కూడా ఎమ్‌జిఎఫ్ డెవలప్‌మెంట్‌కు బదిలీ అవుతాయని ఎన్‌సిఎల్‌టి తెలిపింది.

డిపాజిట్ చేస్తారా..జైలుకెళ్తారా?

న్యూఢిల్లీ, జనవరి 10: నోయిడాకు చెందిన ప్రముఖ కన్‌స్ట్రక్షన్ సంస్థ జెపి గ్రూప్‌ను సుప్రీంకోర్టు ఈ రోజు మరోసారి తీవ్రంగా హెచ్చరించింది. డబ్బులు తీసుకుని ఇళ్లు అప్పగించలేదని ఈ సంస్థపై ఆరోపణలు ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొనుగోలుదారులకురీఫండ్ చేసేందుకు రూ.2000 కోట్లను రిజిస్ట్రీలో జమచేయాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇందులో ఇప్పటి వరకు ఆ సంస్థ రూ.425కోట్లు మాత్రమే డిపాజిట్ చేసింది. మరో రూ.125కోట్లు జనవవరి 25లోగా జమచేయాలని డిసెంబరులో న్యాయస్థానం ఆదేశించింది. దీనిపై నేడు విచారణ జరగ్గా, డిపాజిట్ విషయాన్ని కోర్టు గుర్తుచేసింది. నగదు జమ చేస్తారా లేదా తిహార్ జైలుకు వెళ్తారా? అంటూ హెచ్చరించింది. అంతేకాకుండా ప్రస్తుతం ఆ సంస్థ చేపడుతున్న హౌసింగ్ ప్రాజెక్టుల వివరాలను న్యాయస్థానానికి సమర్పించాలని సూచించింది. దేశవ్యాప్తంగా ఎక్కడెక్కడ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నాకో వివరాలు అందచేయాలని స్పష్టంచేసింది. ఇప్పటికే జెపిగ్రూప్ డైరెక్టర్లుతమ వ్యక్తిగత, కుటుం



బ సభ్యులఆస్తులను విక్రయించకూడదంటూ గతంలో ఆదేశించిన విషయం తెలిసిందే. ఒకవేళ అలా చేస్తేవారి ఆస్తులను జప్తుచేస్తామని హెచ్చరించింది.

12 మెగా మొండిబకాయిలపై ఎస్‌బిఐ బిడ్డింగ్

న్యూఢిల్లీ, జనవరి 10: ఎస్‌బిఐ పరిధిలోని 12 పెద్ద మొండిబకాయిల కేసులపై ఈనెలాఖరునాటికి ఫైనాన్షియల్ బిడ్డింగ్ దాఖలుచేస్తామని బ్యాంకు ఎండి రజనీష్ కుమార్ వెల్లడించారు. మొత్తం 12 పెద్ద నిరర్థక ఆస్తుల్లో 6వరకూ కీలకంగాఉన్నాయి. వీటినుంచిమొత్తంగా 1.75 లక్షలకోట్ల బాకీలను వసూలుచేయాల్సి ఉందని వెల్లడించారు. ఎలక్ట్రోస్టీల్, మన్నెత్ ఇస్పాట్ ఇప్పటికే వచ్చాయని అన్నారు. ఇతర కేసులనుంచికూడా బిడ్డింగ్ వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. గత జూన్‌లోనే 12 భారీ ఎకౌంట్లు ఒక్కొక్కటి ఐదువేల కోట్ల బకాయిలకుపైబడి ఉన్న ఖాతాలను ఎన్‌సిఎల్‌టికి నివేదించాలని ఆర్‌బిఐ సూచించింది. ఆర్‌బిఐ సూచనల మేరకు 28 భారీ సమస్యాత్మక ఖాతాలను రెండో జాబితాగా ఎస్‌బిఐ ఆగస్టులో ప్రకటించింది. ఆర్‌బిఐకూడా బ్యాంకులను వీటిని సత్వరమే పరిష్కరించాలని లేనిపక్షంలో డిసెంబరు చివరికల్లా ఎన్‌సిఎల్‌టికి నివేదించాలని ఆదేశించింది. రెండోజాబితా ప్రకారంచూస్తే అన్‌రాక్ అల్యూమినియం, జైస్వాల్ నికో ఇండస్ట్రీస్, సోమాఎంటర్‌ప్రైజెస్, జైప్రకాష్‌అసోసియేట్స్ వంటి వాటిని ఎన్‌సిఎల్‌టికి పంపించాలని తీర్మానించింది. బుధవారం సుప్రీంకోర్టు జైప్రకాష్ అసోసియేట్స్‌పై ఆర్‌బిఐకోరినవిధంగా ఎన్‌సిఎల్‌టికి దాఖలుచేసే విషయమై సత్వరమే పరిష్కరిస్తామని స్పష్టంచేసింది. ఎన్‌సిఎల్‌టిలో ఇప్పటికే దివాలాకేసులకింద ఎస్సార్ స్టీల్, భూషణ్ స్టీల్, భూషణ్ పవర్ అండ్ స్టీల్, ల్యాంకో ఇన్‌ఫ్రా, అలోక్‌ఇండస్ట్రీస్, ఆమ్‌టెక్‌ఆటో, ఎరాఇన్‌ఫ్రా, జైపీ ఇన్‌ఫ్రాటెక్, ఎబిజి షిప్‌యార్డు జ్యోతిస్ట్రక్చర్స్ ఉన్నాయి.

డ్యూయల్ ఫ్రంట్ కెమెరాతో గెలాక్సీఎ8(2018)



హైదరాబాద్, జనవరి 10: ప్రముఖ మొబైల్ తయారీదారు శాంసంగ్ మరో కొత్త స్మార్ట్‌ఫోన్‌ను భారత మార్కెట్లోకి విడుదలచేసింది.గెలాక్సీ ఏ8+2018 పేరిట సెల్ఫీ ప్రియులను అలరించేందుకు డ్యూయల్ ఫ్రంట్ కెమెరాతో ఈ ఫోన్‌ను తీసుకొచ్చింది. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఈ ఫోన్‌ను శాంసంగ్ విడుదల చేసింది. ఇందులో శాంసంగ్ పే సదుపాయాన్ని కూడా కంపెనీ అందిస్తోంది. డస్ట్, వాటర్ ప్రూఫ్ సదుపాయంతో ఈ ఫోన్ వస్తోంది. అమెజాన్ వెబ్‌సైట్‌లో ఎక్స్‌క్లూజివ్‌గా ఈ నెల 20వ తేదీ నుంచి ఈ ఫోన్ లభ్యం కానుంది. దీని ధరను రూ.32,900గా కంపెనీ నిర్ణయించింది. 6అంగుళాల 18:5:9రేషియో సూపర్ అమోల్డ్ ఫుల్ హెచ్‌డి డిస్‌ప్లే, ఆండ్రాయిడ్ 7.1.1నౌగట్ ఓఎస్, 1.6 ఆక్టాకోర్ ప్రాసెసర్, 6 జిబి ర్యామ్, 16,8ఎంపీ డ్యూయల్ ఫ్రంట్ కెమెరాలు, 16 ఎంపీ వెనుక కెమెరా, 64 జిబి అంతర్గత స్టోరేజీ 256జిబి వరకు పెంచుకునే వీలు, 3,500ఎంఎహెచ్ బ్యాటరీ కలిగి ఉంది.

బ్రిటన్ మంత్రివర్గంలో నారాయణ మూర్తి అల్లుడు

లండన్, జనవరి 10: ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి అల్లుడు రిషి సునక్‌కు బ్రిటన్‌లో ఉన్నత పదవి లభించింది. ఆయన్ని బ్రిటన్ ప్రధాని థెరిసా మే తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. 36ఏళ్ల రిషి గత బ్రిటన్ ఎన్నికల్లో ఎంపీగా విజయం సాధించారు. రిషికి హౌసింగ్, కమ్యూనిటీస్, లోకల్ గవర్నమెంట్ మంత్రిత్వ శాఖ బాధ్యతలుఅప్పగించారు. ఈ మేరకు బ్రిటన్ ప్రధాని కార్యాలయం మంగళవారం రాత్రి ట్వీట్ చేసింది. ఈసారి మంత్రివర్గ విస్తరణలో ఎక్కువ



గా మహిళలకు మైనార్టీ చట్టసభ సభ్యులకు అవకాశం కల్పించారు. 2015లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లోనార్త్ యార్క్‌షైర్‌లోని రిచ్‌మండ్ నియోజకవర్గం నుంచి రిషి సునక్ విజయం సాధించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో డిగ్రీ పూర్తి చేసిన సునక్ లండన్‌లో ఓ పెట్టుబడి సంస్థను స్థాపించారు. అనంతరం 2014లో రాజకీయా ల్లోకివచ్చారు. స్టాన్‌ఫోర్డ్ బిజినెస్ స్కూల్‌లో సహ విద్యార్థి అయిన నారాయణ మూర్తి కుమార్తె అక్షతా మూర్తిని సునక్ పెళ్లిచేసుకున్నారు. వీరికిఇద్దరుకుమార్తెలు ఉన్నారు.

డాట్సన్ రెడీగో ముందస్తు బుకింగ్స్

న్యూఢిల్లీ, జనవరి 10: డాట్సన్ ఇండియా తన ప్రీలాంచ్‌బుకింగ్స్ ప్రారంభించింది. డాట్సన్ రెడిగో 1.0లీటర్ల ఆటోమేటెడ్ మాన్యువల్‌ట్రాన్స్‌మిషన్ (ఎఎంటి) వాహన బుకింగ్స్ బుధవారం నుంచి ప్రారంభించింది. కస్టమర్లు రూ.10వేల ధరావత్తు తో నిస్సాన్ డాట్సన్ డీలర్‌షిప్‌లవద్ద ముందస్తు బుకింగ్ చేసుకోవచ్చు. ఈనెల 23వ తేదీ నుంచి డాట్సన్ రెడిగో పంపిణీని ప్రారంభిస్తామని నిస్సాన్ ఎండి జెరోమ్ సైగాట్ పేర్కొన్నారు. గడచిన 20 నెలల్లో నాలుగు వేరింట్ల డాట్సన్ రెడిగో విడుదల చేసామని, కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా వీటిని తీర్చిదిద్దినట్లు వెల్లడించారు. ఇంటిలిజెంట్ స్పార్క్ ఆటోమేటెడ్ టెక్నాలజీ ఐశాట్‌తో వస్తోంది. 1.0లీటర్ల మూడు సిలిండర్ల ఇంధన ఆదా ఇంజన్ ఐదుస్పీడ్ ఆటోమేటెడ్ ట్రాన్స్‌మిషన్‌తో వస్తున్నట్లు ఎండి సైగోట్ వెల్లడించారు. 2016 జూన్‌లో డాట్సన్ రెడీగోను ప్రారంభించారు. రెడిగోస్పోర్ట్‌తో పాటు మరిన్ని వెర్షన్లు మార్కెట్‌లో కస్టమర్ల ఆదరణ పొందినట్లు కంపెనీ ప్రకటించింది.

ఏపిస్ ఇండియా కొత్త ప్రొడక్టులు

హైదరాబాద్, జనవరి 10: ప్రముఖ ఆహార ఉత్పత్తుల సంస్థ ఎపిస్ ఇండియాతాజాగా ఫ్రైటీలిషియూస్ పేరుతో ఫ్రూట్‌జామ్, ఫైవ్ సెన్సెస్ పేరుతో గ్రీన్‌టీ, స్పైసియస్ మిక్స్‌డ్ వెజ్జిస్ పేరుతో పికిల్స్‌ను మార్కెట్లోకి విడుదల చేసినట్లు తెలిపింది. తేనే ఉత్పత్తుల విభాగంలో పేర్కొందిన ఏపిస్ ఇండియా నూతన ఉత్పత్తుల ఆవిష్కరణను సంస్థాగతంగా మరో మైలురాయిగా పేర్కొంది. అత్యుత్తమ పండ్లను సేకరించి, వాటిని చక్కగా మిశ్రమం చూసి తగినఫ్లేవర్ జోడించిఫ్రూట్‌జామ్‌ను రూపొందించినట్లు సంస్థ తెలిపింది. 500గ్రాముల ఫ్రూట్ జామ్‌ధర రూ.120అని పేర్కొంది. ఎంతో ఆరోగ్యాన్ని అందించే గ్రీన్ టీని, రుచికరమైన పచ్చళ్లను మార్కెట్లో విడుదల చేసినట్లు సంస్థ వివరించింది.

ఆధార్ గోప్యతకోసం వర్చువల్ ఐడి

మార్చి నుంచి అమలులోకి తెస్తున్న యుఐడిఎఐ



న్యూఢిల్లీ, జనవరి 10: ఆధార్ గోప్యతను మరింతగా పరిరక్షించేందుకు విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యుఐడిఎఐ) కొత్తగా 16 అంకెల బయోమెట్రిక్ వర్చువల్ ఐడిని జారీచేస్తోంది. దీనివల్ల కార్డుదారులకు ఆధార్ నెంబరు వారిస్తే తప్ప మరెవ్వరూ షేరింగ్ చేసుకునే అవకాశమే ఉండదని ఆధార్‌సంస్థవెల్లడించింది. ఆధార్‌కార్డుదారుడు తన వెబ్‌సైట్ నుంచి ఇచ్చే వివిధ ప్రయోజనాలకోసం జారీచేసే ఆధార్‌ను మరింత గోప్యంగా చేసుకునే వీలుంటుంది. సిమ్ తనిఖీలు, ఇతర అన్ని సంక్షేమ పథకాలకు ఇచ్చే ఆధార్‌కోసం 12 అంకెల విశిష్ట సంఖ్యస్థానంలో కొత్త వర్చువల్ ఐడిని ఇస్తోంది. ఈ ఐడిలో 16 అంకెల నంబరు వస్తుంది. మొబైల్ కంపెనీ వంటి వాటికి ఈ గుర్తింపు సంఖ్యను ఇస్తే పేరు, చిరునామా, ఫోటోగ్రాఫ్ వంటివి తనిఖీ కోసం ఉపయోగపడతాయి. వినియోగదారులు ఎన్నిసార్లైనా తమ వర్చువల్ ఐడిని ఇచ్చే వీలుంటుంది. పాత గుర్తింపుసంఖ్య ఆటోమేటిక్‌గా రద్దవుతుంది. అలాగే పరిమిత కెవైసిని కూడా ఆధార్ సంస్థ ప్రవేశపెట్టింది. అవసరాన్నిబట్టి మాత్రమే వినియోగదారుల ఆధార్‌ను పొందేందుకు వీలుగా ఆ ప్రత్యేక సేవకు మాత్రమే ఉపకరించేవిధంగా పరిమిత కెవైసిని తెచ్చింది. ఈ ఏడాది మార్చి ఒకటవ తేదీ నుంచి ఈ వర్చువల్ ఐడిని అమలులోకి తీసుకురావాలని ఆధార్ నిర్ణయించింది. జూన్ ఒకటవ తేదీ నుంచి అన్ని ఏజెన్సీలు కూడా విధిగా ఈ వర్చువల్ ఐడిని ఆమోదించాల్సి ఉంటుంది. ఏ సంస్థ లేక ఏజెన్సీ అయినా ఈ కొత్తవిధానం ఆమోదించని పక్షంలో ప్రభుత్వ పరంగా ఎదురయ్యే ఆర్థిక క్రమశిక్షణ చర్యలకు గురవుతారని యుఐడిఐ వెల్లడించింది. కెవైసి అవసరాలకు ఆధార్ నెంబరుకు బదులుగా వర్చువల్ ఐడిని ఇచ్చే అవకాశం ఉంది. ఆధార్ నెంబరును వినియోగించిన విధంగానే వర్చువల్ ఐడి ఇచ్చి తనిఖీ చేసుకునే అవకాశం ఉంది. ఈ చర్యవల్ల ఆధార్‌గోప్యత, సెక్యూరిటీని మరింతగా పరిరక్షించినట్లవుతుంది. ఇటీవలే ఆధార్ గోప్యతపై పెద్దఎత్తున దుమారం లేచిన సంగతి తెలిసిందే. యుఐడిఎఐ వెబ్‌సైట్‌కు వెళ్లి వర్చువల్ ఐడిని తెచ్చుకునే అవకాశం ఉంది. ఈ ఐడి కొంత వ్యవధికి మాత్రమే ఉపకరిస్తుంది. ఈ వర్చువల్ ఐడి, చేతి వేలిముద్రలను ధృవీకరణ సమయంలో ఇచ్చుకునే అవకాశం ఉంటుంది. వెనుకవైపు చివరిలో ఆ వ్యక్తి ఆధార్‌నెంబరును కూడా సూచిస్తుంది. ఇకపై వర్చువల్ ఐడి ఉంటే చాలు ఆధార్ నెంబరు అవసరం ఉండదని ఎవరైనా చిరునామా ధృవీకరణకు వినియోగించుకోవచ్చని అంచనా వేసారు. మొత్తం దేశవ్యాప్తంగా 119 కోట్ల బయోమెట్రిక్ నంబర్లను ఆధార్ కార్డులు జారీచేసారు. ఆధార్ ఒక చిరునామా ధృవీకరణకు ఆధార్‌నే ఎక్కువ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు వినియోగిస్తున్నాయి. ప్రభుత్వం బ్యాంకు ఖాతాలు, పాన్ నంబర్లను నల్లధనం కట్టడికోసం ఆధార్ గుర్తింపుసాయంతో తనిఖీలు చేపట్టింది. అందువల్లనే అన్ని ఖాతాలకు ఆధార్‌ను లింక్ చేయడం తప్పనిసరని తేల్చింది. అదే విధానం మొబైల్ సిమ్ తనిఖీలకుసైతం వినియోగించింది.

సాధికారత ద్వారానే బిసిల అభ్యున్నతి

కెసిఆర్‌ను బిసిలు ఎప్పటికీ నమ్మరు: దత్తాత్రేయ



బిసిల ఐక్యత సభలో మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ

ఎల్‌బినగర్, జనవరి 10, ప్రభాతవార్త: బిసిల ఓట్లతో గద్దెనెక్కిన టిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం తెలంగాణ సెంటిమెంట్‌ను పక్కన పెట్టి బిసి సెంటిమెంట్‌తో లబ్ధిపొందాలని చూస్తుందని కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. బిసిలను ఐక్యం చేస్తూ బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని బుధవారం నాగోల్ పిఎంఆర్‌గార్డెన్‌లో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాటం నర్సింగ్ యాదవ్ అధ్యక్షతన బిజెపి రాష్ట్ర కార్యదర్శి కటకం నర్సింగరావు ఆధ్వరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికలలో ఓట్ల లబ్ధికోసమే కులాలవారీగా నిధులు ఇస్తున్నరని బడ్జెట్‌లోమాత్రం బిసిల వాటా ఎంతో ప్రకటించలేదని విమర్శించారు. కెసిఆర్ బిసి కులాలకు కోట్ల రూపాయల నిధులు ఇస్తున్నమని ప్రకటనలు మాత్రమే చేస్తూ పిట్ట కథలు చెబుతున్నారన్నారు. సాధికారితద్వారానే బిసిలు అభ్యున్నతి సాధించగలుగుతారని పేర్కొన్నారు. ఓబిసి కమిషన్‌ను ఏర్పాటుచేసి రాజ్యాంగ చట్టబద్ధత కల్పించేందుకు ప్రదాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో త్వరలోనే పార్లమెంట్‌లో బిల్లుప్రవేశపెట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. త్వరలోనే ఓబిసి బిల్లు ఆమోదం పొందనుందని ఓబిసిలు ఎంపిలు, ఎమ్మెల్యేలు కావాలని ఆయన పేర్కొన్నారు. శాంతియుతంగా ఉద్యమం చేస్తున్న మంద కృష్ణ మాదిగను టిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు ఆరెస్టు చేసిందని, తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఉద్యమించిన రైతులకు బెడిలు, యువత, విద్యార్థులను జైల్లోపెడుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌ను బిసిలు ఎప్పటికి నమ్మరని పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ మాట్లాడుతూ దేశంలో ఉన్న కులవృత్తులను బిసి కులాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రోత్సహిస్తున్నారని అందుకు బిసి కమిషన్‌కు చట్టబద్ధత తేవడమే నిదర్శనమన్నారు. తెలంగాణలో 62 శాతం బిసి జనాభా ఉండగా, వారిని ప్రభుత్వం గుర్తించడం లేదని, ఎన్నికల ముందు అనేక హామీలు ఇస్తూ ఓట్లకోసం వల వేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికే సమ్మేళన కార్యక్రమం ద్వారా శంఖారావం పురిస్తున్నామన్నారు. చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు ఇవ్వకుండా గొల్ల కురుమలకు గొర్రెలు, బర్రెలు, గౌడ్స్‌కు తాటిచెట్లు ఇవ్వడంపట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ఇన్‌ఛార్జి కాసం వెంకటేశ్వర్లు బిజెపి రాష్ట్ర కార్యదర్శి నర్సింగరావు, రంగారెడ్డి జిల్లా బిజెపి ఓబిసి మోర్చా ఇన్‌ఛార్జి వై.శ్రీధర్, జిల్లా కార్యదర్శి బి.రఘుగౌడ్, ఉపాధ్యక్షుడు మల్లేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి కన్నాగౌడ్, మల్లేష్, అకుల రమేష్‌గౌడ్, స్వామి గౌడ్, కొత్త రవీందర్‌గౌడ్, వంగ మధసూదన్‌రెడ్డి, నాగోల్ డివిజన్ అధ్యక్షుడు కోసూరి కిషోర్‌చారి, బద్దం బాలకృష్ణగౌడ్, వర్కాల బాలరాజు, లింగాచారి దేవరకొండ తదితరులు పాల్గొన్నారు.

రైతు ఉద్యమంలో పాల్గొన్న రాజ్‌బబ్బర్ అరెస్టు



రాజ్‌బబ్బర్

ఘజియాబాద్, జనవరి 10: రాష్ట్రంలోని ఘజియాబాద్‌లో రైతులు నిర్వహిస్తున్న నిరసన ఉద్యమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు రాజ్‌బబ్బర్‌ను ఘజియాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాజ్‌బబ్బర్ జిల్లాలోని మండోలా గ్రామంలో భూములు నష్టపోయిన రైతులు తమ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజ్‌బబ్బర్ మండోలాను చేరుకుని రైతులతోపాటే నిరసన కొనసాగించారు. అయితే పోలీసులు రాజ్‌బబ్బర్‌ను ఆ గ్రామానికి వెళ్లవద్దని సూచించారు. అయినప్పటికీ రాజ్‌బబ్బర్ ఆ గ్రామానికి వెళ్లి రైతుల నిరసనకు మద్దతు తెలపడంతో ఆయనతోపాటే 100 మందికి పైగా కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఘజయాబాద్‌లోని వసుంధరలో ఒక అతిథి గృహంలో ఆయన్ను ఉంచామని సీనియర్ పోలీస్ సూపరింటెండెంట్ అరవింద్ మౌర్య వెల్లడించారు. ఆయన ర్యాలీని కొనసాగించినపక్షంలో పాలనాపరమైన సమస్యలు పెరుగుతాయని అందువల్లనే ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌పి వెల్లడించారు. రైతులు తాము ఇచ్చిన భూములకు ఇప్పటికీ తమకు పరిహారం ఇవ్వలేదని, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ సేకరించిన తమ పొలాలకు పరిహారం తక్షణమే ఇవ్వాలని పట్టుబట్టారు. ట్రోనికా సిటీ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ నిర్మాణంకోసం రైతుల నుంచి యుపిఐపిసి ఈ భూములను ఏకరించింది.

హిందూ ప్రార్థనలు మాత్రమే అనుమతిస్తున్న కేంద్రీయ విద్యాలయాలు కేంద్రానికి సుప్రీం నోటీస్



న్యూఢిల్లీ, జనవరి 10: కేంద్రీయ విద్యాలయాల్లో కేవలం హిందూ ప్రార్థనలే ఎందుకు అనుమతిస్తున్నారని వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి నోటీస్ జారీచేసింది. ఇందుకు సంబంధించిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం విచారణకు స్వీకరించిన సుప్రీం కేంద్రానికి నోటీసులు జారీచేస్తూ కేంద్రీ విద్యాలయాల్లో ఎందుకు హిందూ ప్రార్థనలు మాత్రమే జరుగుతున్నాయని వివరణ ఇవ్వాలని కోరింది. అంతేకాకుండా కేంద్రీయ విద్యాలయాల్లో ప్రార్థనలను ఎందుకు అనుమతించాలో తెలియజేయాలని ఆదేశించింది. 2015 నివేదిక ప్రకారం దేశంలో 1125 కేంద్రీయ విద్యాలయాలు పనిచేస్తున్నాయి. భారత్‌లోను, విదేశాల్లో కూడా ఇవి పనిచేస్తున్నాయి. సుమారు 11 లక్షల మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు వీటిలో ఎన్‌రోలై ఉన్నారు. కేంద్రీయ విద్యాలయాల్లో హిందూతత్వాన్ని ఎక్కువగా ప్రేరేపిస్తున్నారని, హిందూమత ప్రార్థనలే ఎక్కువ జరుగుతున్నాయని సుప్రీంలో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం మేరకు ఈ నోటీసులను సుప్రీం జారీచేసింది.

కర్ణాటకలో విధానసభ ఎన్నికల పర్వానికి తెరలేపిన ఎన్నికల సంఘం: ఉమేష్ సిన్హా



బెంగళూరు విధానసౌధలో రాష్ట్ర ఎన్నికల ఏర్పాట్ల గురించి విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటి కమిషనర్ ఉమేష్ సిన్హా

బెంగళూరు, జనవరి 10, ప్రభాతవార్త: త్వరలో జరగనున్న కర్ణాటక విధానసభ ఎన్నికల గురించి ఓటర్ల జాబితాల తయారీ గురించి కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు బుధవారం బెంగళూరులో రాష్ట్ర ఉన్నతాధికారులతో సమావేశం అయ్యారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు గురించి వీరు ఉన్నతాధికారులతో చర్చించారు. తరువాత జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటి కమిషనర్ ఉమేష్ సిన్హా మాట్లాడారు. ఈసారి కర్ణాటకలో 224 సీట్లకు జరిగే ఎన్నికల్లో 4.90 కోట్ల మంది ఓటర్లు తమ ఓటుహక్కు చలాయించనున్నారని వివరించారు. పోలింగ్ కేంద్రానికి ఏ ఒక్క ఓటరు దూరంగా ఉండరాదన్న నినాదంతో ఈసారి కర్ణాటక శాసనసభ ఎన్నికలను నిర్వహిస్తాము. ఓటరు జాబితాలో కొత్త ఓటర్ల చేర్పింపు కోసం దరఖాస్తులు పెట్టుకునేందుకు ఈనెల 12 గడువు ముగియనుంది. ఆ తరువాత కూడా ఓటరు జాబితాలో కొత్త పేర్లు చేర్చటానికి మరో సారి అవకాశం కల్పించటం పట్ల ఒక నిర్ణయం తీసుకునే వీలుందన్నారు. వివిధ రాజకీయ పార్టీలు, సంఘ సంస్థలు ఈమేరకు మనవి చేసినట్లు అధికారి చెప్పారు. ఓటు వేసే ప్రతిఒక్కరు తాము ఉన్నచోట పరిధిలో ఏయే పోలింగ్ కేంద్రాలు, ఎవరెవరిని సంప్రతించాలి అనే వివరాలు తెలియజేసుందుకు ఎన్నికల సంఘం ఒక యాప్‌ను ఈసందర్భంగా విడుదల చేసింది. కెవ ఎపిక్ టైపుచేసి స్పేస్‌ని ఇచ్చి తమ ఓటరు ఐడెంటీ కార్డు సంఖ్యను నమోదుచేసి 9731979899 నెంబర్‌కి ఎస్ఎంఎస్ పంపిన వెంటనే సదరు మొబైల్‌ఫోనులో అక్కడి ఎన్నికల కేంద్రాలు వివరాలు క్షణాల్లో లభిస్తాయని చెప్పారు. తమ నియోజకవర్గం పరిధిలో ఓటర్లు స్వేచ్ఛగా ఇబ్బందులు పడకుండా ఓటు వేసేందుకు ఈ సమాచారం ఉపయోగపడుతుంది. ఓటర్లు దీనిని వినియోగించుకోవాలని మనవి చేశారు. మీ నియోజకవర్గం గురించి తెలుసుకోండని ఓటర్లను కోరారు. 6నెలల ముందునుంచి ఎన్నికల ఏర్పాట్లు పకబ్బందిగా చేసుకునేందుకు ఎన్నికల సంఘం సిద్ధమైందని చెప్పారు. కర్ణాటక ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల చేర్పింపు కార్యక్రమం ముగించి ఫిబ్రవరి 20నాటికి తుది ఓటర్ల లిస్టులను ముద్రిస్తామని చెప్పారు. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు వీలైన వాతావరణాన్ని నిర్మించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేయనుంది. ఎపిక్ కార్డు ఉన్న ప్రతీ ఓటరు పోలింగ్ కేంద్రానికి రప్పించేలా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. రాష్ట్రంలో ఈసారి 33ఎన్నికల జిల్లాల్లో 56694 పోలింగ్ కేంద్రాలనుఏర్పాటుచేస్తాము. అందుబాటులో ఉన్న ఐటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ఓటింగ్ కేంద్రాల డిజిటల్ మ్యాపింగ్ అందుబాటులోకి తెస్తాము. దీనిద్వారా ఆయాఓటర్లు తమ ప్రాంతం గురించి సమగ్ర సమాచారం తెలుసుకుంటారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల పనితీరు గురించి ఏర్పడిన అపోహలను నివారించేందుకు ఎన్నికల సంఘం ఒక నియోజకవర్గాన్ని మాదిరిగా తీసుకుని ఓట్ల లెక్కింపుని సశాస్త్రీయంగా చూపుతామన్నారు. అన్ని రాజకీయపార్టీల సమక్షంలో మీడియా సమక్షంలోను దీనిని నిర్వహిస్తారు.

ఎన్నికలకోడ్ అమలుకోసం 3పర్యవేక్షక బృందాలు

ఎన్నికల తేదీలు ప్రకటించిన తరువాత వివిధ నియోజకవర్గాల్లో మద్యం, డబ్బు పంపిణి ఇతర వస్తువుల పంపిణి గురించి ఆరా తీసేందుకు వీటిని సమగ్రంగా నివారించేలా 3 ఉన్నతాధికార పర్యవేక్షక బృందాలు రాష్ట్ర మంతటా సంచరిస్తాయి. వీరు ఓటర్లును లోబరుచుకునే శక్తుల కదలికలపై నిఘా పెంచేలా పోలీసుశాఖను అప్రమత్తం చేస్తారు. సరిహద్దుల గుండా కర్ణాటకలోనికి అక్రమంగా మద్యం తరలింపు డబ్బు రవాణా, ఓటర్ల తంలింపుపట్ల వీరు నిఘా వహిస్తారు. ఏదేని అవాంఛనీయ సంఘటన జరిగిన వెంటనే ఆయా స్థలానికి భద్రతాదళాల తరలింపు నివారణచర్యలు వెంటనే లభించేలా సంచార నిఘా దళాలు అందుబాటులోకి తెస్తామన్నారు. ఎన్నికల్లో ప్రచారం సంబంధించిన విషయాల్లో త్వరగా అనుమతులు ఇచ్చేందుకు ఏకగవాక్ష విధానాన్ని జారీలోనికి తెస్తాము. పొరుగు ప్రాంతాల్లో ఇతరచోట్ల విదేశాల్లో ఉండే ఓటర్లు కూడా తమ ఓటుహక్కు వినియోగించుకునేలా ఎలక్ట్రానిక్ ఓటర్ సిస్టం అమల్లోకి తెస్తామన్నారు. ప్రతీ అభ్యర్థి ఎన్నికల వ్యయాన్ని 28లక్షలు రూపాయలుగా నిర్బంధం విధించామని చెప్పారు. సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు దీపక్ శర్మ, ధీరేంద్ర ఓఝా, నిఖిల్ కుమార్, బి.సి.పాత్రా, కర్ణాటక ఎన్నికల ముఖ్య అధికారి సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

జాయ్ అలుకాస్‌పై ఐటి దాడులు



జాయ్ అలుకాస్ షాపు

న్యూఢిల్లీ, జనవరి 10: ఆదాయపు పన్నుశాఖ అధికారులు దక్షిణ భారత్ దేశంలోని రెండు ప్రముఖ జ్యూయెలరీ చైన్ షాపులపై దాడులు జరిపారు. సుమారు 100 స్టోర్లకు పైగా దాడులుచేసి రికార్డులను తనిఖీలు చేసారు. పన్నుల ఎగవేస్తున్నట్లు ఐటిశాఖకు అందిన సమాచారంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కేరళకేంద్రంగా ఉన్న జ్యూయెలరీ గ్రూప్ జాయ్‌అలుకాస్ మరో అనుబంధ సంస్థలపై ఈ దాడులు జరిగాయి. చెన్నై, హైదరాబాద్, త్రిచూర్ ఇతర ప్రాంతాల్లోని 130 శాఖల్లో ఏకకాలంలో ఈ దాడులు నిర్వహించారు. కేరళ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, మహారాష్ట్ర, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని జాయ్ అలుకాస్ మరికొన్ని సంస్థల స్టోర్లపై ఆదాయపు పన్నుశాఖ ఈ సోదాలు నిర్వహించింది. ఈ రెండు సంస్థలుకూడా పెద్దనోట్ల రద్దు తర్వాత పన్నుల ఎగవేతకు పాల్పడినట్లు ఐటిశాఖ అధికారులు ఆరోపిస్తున్నారు. పన్నులశాఖ అధికారులు కూడా భారీ మొత్తంలో డిపాజిట్లు, బంగారం, వజ్రాభరణాలు భారీస్థాయిలో అమ్మినట్లు ఉన్న రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. చెన్నై ఐటి విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడులు దేశవ్యాప్తంగా జరిగాయి. మొత్తం 100 మందికి పైగా పన్నులశాఖ అధికారులు ఈ సోదాల్లో పాల్గొన్నారు. అలాగే స్థానిక పోలీసులను కూడా భారీ సంఖ్యలో ఈ తనిఖీల్లో భాగస్వాములను చేశారు.

గణతంత్ర వేడుకలకు పది దేశాల నుంచి గౌరవ అతిథులు



ఏసియాన్ ప్రతినిధులు

న్యూఢిల్లీ, జనవరి 10: భారత గణతంత్ర దినోత్సవాలకు పది మంది ఆగ్నేయాసియా దేశాల అధిపతులు హాజరవుతున్నట్లు ఆయా దేశాల నుంచి సమాచారం అందింది. ఆగ్నేయాసియా దేశాలతో భారత్ సంబంధాలు పెంపొందించుకుని 25 ఏళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా కూడా ప్రధాని మోడీ ఈ దేశాల అధిపతులందరినీ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించారు. విదేశాంగశాఖలోని తూర్పు విభాగం కార్యదర్శి ప్రీతి సారన్ మాట్లాడుతూ భారత చరిత్రలోనే మొదటిసారిగా పది మంది విదేశీ గౌరవ అతిథులు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొంటున్నారని అన్నారు. అంతేకాకుండా భారత్ మిలిటరీ సామర్థ్యం, సంస్కృతి తీరుతెన్నులను కూడా ఆయా దేశాలకు చాటిచెప్పినట్లవుతుందని అంచనా. ఈసారి పది మంది ఆగ్నేయాసియా దేశాల నాయకులను సత్కరించుకోవడం గర్వంగా ఉందని సారన్ అన్నారు. పది మంది నేతలు కూడా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొంటామని తమ అభిమతం తెలియజేశారన్నారు. ఆగ్నేయాసియా దేశాలపరంగా స్నేహబంధం ఏర్పడి 25 ఏళ్లు పూర్తవుతోందని, 15 ఏళ్ల సదస్సు భాగస్వామ్యం ఐదేళ్లపాటు వ్యూహాత్మక భాగస్వామ్యం నడిచిందని అన్నారు. జనవరి 25వ తేదీ ఆగ్నేయాసియా దేశాలతో సదస్సు జరుగుతుందని, ప్రభుత్వం మరో 16 కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఇండోనేసియా, సింగపూర్, ఫిలిప్పైన్స్, మలేసియా, బ్రూనై, థాయిలాండ్, కాంబోడియా, లావోస్, మైన్మార్, వియత్నాం దేశాల నుంచి 24కల్లా ఢిల్లీకి చేరుకుంటారు. ఈ దేశాలతో భారత్ నిర్వహించే సదస్సు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ విందుతో ప్రారంభం అవుతుంది. తొలుత ప్లీనరీతో ప్రారంభమై అనంతరం ప్రధాన మంత్రి ఈ దేశాధిపతులు, అధికారులకు భారీ విందును ఏర్పాటుచేస్తారు. అంతేకాకుండా ఈ సదస్సుకు హాజరయ్యే పది దేశాల అధిపతుల సతీమణులకుసైతం ప్రత్యేక ఏర్పాట్లు చేసామని వీరిలో ఆరుగురు సతీసమేతంగా హాజరవుతున్నట్లు ప్రనీతి సారన్ వెల్లడించారు.

ఎంపి లాడ్స్ పథకం మరో రెండేళ్లు పొడిగింపు



న్యూఢిల్లీ, జనవరి 10: పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధి పథకాన్ని 2020 మార్చి 31వ తేదీ వరకూ కొనసాగించేందుకు ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదించింది. ఎంపి ల్యాడ్స్ స్కీం వాస్తవానికి 12వ ప్రణాళికతో ముగుస్తుంది. అంటే 2012-17 సంవత్సరాలకు మాత్రమే అమలవుతుండగా ఈపథకాన్ని 2020వరకూ కొనసాగించేందుకు కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన ఉన్న కేబినెట్ కమిటీ 14 ఆర్థిక సంఘం కాలపరిమితి ముగిసేంతవరకూ కొనసాగించాలని నిర్ణయించింది. ఈస్కీం కింద పార్లమెంటుసభ్యులు ఆయా నియోజకవర్గాల్లో స్థిరాస్తులు ఏర్పాటయ్యేందుకు ప్రజోపయోగ పనులకుగాను నిధులు కేటాయించే అధికారం ఉంది. తాగునీరు, విద్య, ప్రజారోగ్యం, పారిశుధ్యం, రోడ్ల నిర్మాణం వంటివి ఎంపిల్యాడ్స్ కింద సిఫారసుచేయవచ్చు. వీటిని మరింత పారదర్శకంగా అమలుచేసేందుకుగాను సవరించిన మార్గదర్శకాలను 2016 జూన్‌లో విడుదల చేసారు. సామాజిక సాంస్కృతిక ఆర్థికరంగాల్లో స్థానిక ప్రజానీకం సర్వతోముఖాభివృద్ధికి కాను ఈ నిధులపథకాన్ని ఏర్పాటుచేసింది. దేశ మొత్తంప్రజానీకం ఈ పథకంనుంచి విస్తృత లబ్ధిపొందాలని ఆకాంక్షించింది. ఈ నివేదికప్రకారం ఈస్కీం రూ.3950 కోట్లు వార్షిక కేటాయింపులు జరుగుతాయి.

మొత్తంవచ్చేమూడేళ్లకుగాను రూ.11,850 కోట్లు కేటాయించాల్సి ఉంటుంది. అదనపు కేటాయింపులుగా ఏడాదికి ఐదు కోట్లు కేటాయించాలి. సామర్థ్యంపెంపు, రాష్ట్ర, జిల్లా అధికారులకు శిక్షణ వంటివి కూడా ఉంటాయి. ఎంపిలాడ్స్ నిధులు నోడల్‌జిల్లా అధికారులకు అందుతాయి. పథకం మార్గదర్శకాలను అనుసరించి సంబంధిత పథకాలకు దస్త్రాలు అందించాల్సి ఉంటుంది. 1993-94లో ఈస్కీంను ప్రారంభించిన కేంద్రం 2017 ఆగస్టువరకూ 18,82,180 పనులకుగాను 44,929.17 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించింది.

నాంపల్లి కోర్టుకు హాజరైన యాంకర్ రవి

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: యాంకర్ రవి బుధవారం నాంపల్లి కోర్టుకు హాజరయ్యాడు. ఓ సినిమా కార్యక్రమంలో మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ కొందరు ఫిర్యాదు చేయడంతో అతనిపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసు విచారణ నిమిత్తం యాంకర్ రవి బుధవారం కోర్టుకు వచ్చాడు. కేసు తదుపరి విచారణ ఫిబ్రవరి 7కి వాయిదా పడింది. మీడియా అడిగిన ప్రశ్నలకు అయన స్పందిస్తూ, అసలు ఆరోజు ఏం జరిగిందనేది సోషల్ మీడియాలో వెల్లడిస్తానని తెలిపారు. 'రారండోయ్ వేడుక చూద్దాం' ఆడియో వేడుకలో సీనియర్ నటుడు చలపతిరావు మహిళలపట్ల అనుచిత వ్యాఖ్యలను సమర్థించడంతో అతనిపై జూబ్లీహిల్స్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది.

కోయ గిరిజన సంస్కృతిని ప్రదర్శించే కొత్త మ్యూజియం

కోయ జాతి గిరిజన సంస్కృతిని ప్రదర్శించే మ్యూజియం జయశంకర్ భూపాల పల్లి జిల్లా మేడారంలో ప్రారంభోత్సవానికి సిద్ధమయింది. 2 కోట్ల రూపాయలతో రూపొందించిన ఈ మ్యూజియంగా అభివర్ణిస్తున్నారు. దాదాపు 2 వేల కళాఖండాలను ఇందులో పొందుపరిచారు. మ్యూజియం క్యురేటర్, సహాయ సిబ్బంది ఇప్పటికే వెయ్యి కళాఖండాలను సేకరించారు. మ్యూజియంలో ఇదే ప్రధాన ఆకర్షణ. గిరిజన సంక్షేమ విభాగం దీన్ని నిర్వహిస్తుంది. జనవరి 31న దీన్ని ప్రారంభించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. కళాఖండాలు కాక ఇంకా నాలుగు రకాల ప్రదర్శనలను రూపొందిస్తున్నారు. కోయ గిరిజన జీవన విధానాన్ని ప్రతిబింబించే 30 పెద్ద ఫోటోలను సేకరించారు. కోయ జాతి గిరిజనులు అడవుల్లోనే ఉంటారు. దట్టమైన అడవులైనా సరే తమకు అనుకూలంగా మలుచుకుని నివాసాలు ఏర్పర్చుకుంటారు. కోయ తైలవర్ణచిత్రాలు, రాతప్రతులు, కుడా ఈ మ్యూజియంలో ఉన్నాయి. కోయ సంప్రదాయ రంగోలి, గోడ చిత్రాలు కూడా ఇందులో ప్రదర్శిస్తారు. కోయ తెగ గిరిజనులు తమ ఇళ్లకు గోడలను తయారు చేయడం, గోడలను అలకడం, వాటిపై చిత్రాలు చిత్రించడం ఇవన్నీ ప్రత్యేక పద్ధతిలోఉంటాయి. కోయ స్వయంగా రూపొందించిన ఈ చిత్రాలను కళాఖండాలను మ్యూజియంలో ప్రదర్శిస్తామని మేడారం ట్రైబల్ మ్యూజియం క్యూరేటర్ డి. సత్యనారాయణ చెప్పారు. కోయలు పూజించే దేవతల ఆలయాలను సంప్రదాయల లోపం లేకుండా ప్రదర్శిస్తారు. ఉదాహరణకు ముసలమ్మ దేవతకోసం నిర్మించే ఇల్లారం లేదా గుడి ఎలాగైతే ఉంటుందో అచ్చం అలాంటి గుడిని కొలతల ప్రకారం నిర్మిస్తారు. మ్యూజియానికి వచ్చే పర్యాటకులు కోయ తెగ గిరిజన సంస్కృతికి సంబంధించిన చిన్న సినిమాలను చూడవచ్చు. దీని కోసం ప్రత్యేకంగా ప్రాజెక్టులు ఏర్పాటు చేశారు. ఈ గదిలో ఒకసారి 200 మంది ప్రేక్షకులు కూర్చుని. నిరంతరం కోయ సినిమాలను సందర్శించవచ్చు. కోయల నివాసాల జీవన విధానాన్ని చిత్రించే వీడియో కథనాలు కూడా ప్రదర్శితమవుతాయి. ప్రతి చిన్న సినిమా కోయల నివాసాల జీవన విధానాన్ని ప్రతిబింబిస్తుంది. వేటాడడం నుంచి వంట వండుకోవడం వరకు సాగే జీవన విధాన మంతా ఈ చిత్రాల ద్వారా ప్రదర్శిస్తారు. విద్యా వంతులైన, నగరంలో ఉండే కోయ యువ కులు చాలా సినిమాలు రూపొందించారు. సమ్మక్క సారక్క జాతరతోపాటు మ్యూజియం ఆవిష్కరణ జరుగుతుంది. ఇదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదిలాబాద్ జిల్లా లోని కొమురం భీమ్ మ్యూజియం యంకు కావలసిన అన్ని వసతులు మెరుగు పర్చ డానికి సిద్ధమవుతోంది.



మ్యూజియం మూడేళ్లక్రితమే నిర్మాణమైనా దీనికి కావలసిన కళాఖం డాలు ఇంకా సమకూర్చుకోవలసి ఉంది.

ఈ ఏడాది ఈ మ్యూజియం పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూరు స్తుంది. చెంచు జాతి గిరిజ నులకు సంబంధించి మన్ననూర్‌లో మ్యూజియం ఇది వరకే ఏర్పాటైంది. ఇక్కడే పులుల సంరక్షణ కేంద్రం ఉంది. మ్యూజియం పునరుద్ధరణ ప్రాజెక్టు సందర్శకులను విశేషంగా ఆకట్టుకోడానికి ప్రయ త్నిస్తోంది. హైదరాబాద్ లోని సెంటినరీ ట్రైబల్ మ్యూజియం రోజూ 300 మంది సందర్శకులకు ఆహ్వానం పలుకుతోంది. ఇదే విధంగా మిగతా మ్యూజియంలకు కూడా సందర్శకుల సంఖ్య పెరగాల్సి ఉంది. ఇక రెండేళ్లకోసారి జరిగే సమ్మక్క-సారలమ్మ జాతర గిరిజన సంస్కృతికి అచ్చమైన ప్రతిబింబం. ఇక్కడ దేవుళ్ల విగ్రహాలు. గుడి గోపురాలు ఉండవు. గిరిపుత్రుల్లోని భక్తిభావమే ఇక్కడ సాక్షాత్కరిస్తుంది. సుమారు కోటి మందికి పైగా హాజరయ్యే ఈ జాతర ఆసియాలోని పెద్దది. స్వేచ్ఛా యుత పాలన కోసం పోరాటం సాగించి వీర మరణం పొందిన గిరిజన బిడ్డల సాహసం, త్యాగం ఈ జాతర వెనుక గల చరిత్ర. భరిణె రూపంలో ఉన్న సమ్మక్కను గద్దెపై ప్రతిష్ఠించడంతో ఈ జాతర ప్రారంభమవుతుంది. అమ్మవార్ల వనప్రవేశంతో ముగుస్తుంది. భక్తులు బెల్లాన్ని బంగారంగా భావించి నైవేద్యం సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. వంశ పారంపర్యంగా వస్తున్న గిరిజనులే ఇక్కడ పూజార్లు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక మొదటి సారిగా ఫిబ్రవరి 17 నుంచి 20 వరకు జరగనున్న ఈ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించడానికి రాష్ట్రప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. దీని కోసం 100 కోట్ల రూపాయలు కేటాయించారు. మొదట్లో కేవలం గిరిజనులకే పరిమితమైన ఈ జాతరకు నేడు అన్ని వర్గాల ప్రజలు తరలి రావడం సంప్రదాయంగా మారింది. మరో కుంభమేళాగా ఈ జాతర తలపిస్తోంది. జాతర ప్రధానంగా కోయ జాతి గిరిజనులకు చెందినప్పటికీ రాష్ట్రం లోని ప్రజలే కాకుండా చత్తీస్‌గఢ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తరితర రాష్ట్రాలనుంచి కూడా భక్తులు వస్తుంటారు. 1996 లో ఈ జాతర రాష్ట్రస్థాయి పండగగా ప్రత్యేక హోదా పొందింది. -(వార్త రీసెర్చ్ డెస్క్)

జడలు విప్పిన ఇసుక దోపిడీ

కాగ్నాను దోచేస్తున్న ఇసుకాసురులు
కొత్త కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్
అండగా నిలిచిన పోలీసులు?

తాండూరు, జనవరి 10, ప్రభాతవార్త: సబ్‌కలెక్టర్ సందీప్‌కుమార్‌జా ఖమ్మం జిల్లాకు బదిలీ కావడంతో తాండూరు ఇసుకాసురులు ఒక్కసారిగా జడలు విప్పింది. ఒకటా, రెండా.. ఏకంగా 9 మాసాల పాటు ఇసుకాసురులపై ఉక్కుపాదం మోపిన జా రెండు నెలల క్రితం బదిలీపై వెళ్లిపోయారు. ఇన్నాళ్ల పాటు అజ్ఞాతంలో గడిపిన ఇసుకాసురులు మళ్లీ పాత విధానాన్నే అనుసరిస్తున్నారు. నెల రోజుల నుంచి ఇసుక దందా పునావృతం చేశారు. ఈ వారం రోజులుగా లారీలు, ట్రాక్టర్ల ద్వారా ఏకంగా కాగ్నా నదిలో చొచ్చుకుపోయి ఇసుక తోడేస్తున్నారు. వారికి కొంతమంది పోలీసుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని ఆరోపణలు వస్తున్నాయి. మీడియా కంట పడకుండా ఇసుక తోడేసుకోవాలని ఓ పోలీసాయన ఇసుకాసురులకు కనుసైగ చేశారని విశ్వసనీయవర్గాల సమాచారం. కానీ ఇసుక దొంగలతో పడని కొంతమంది మాజీ ఇసుకాసురులు మంగళవారం రాత్రి పోలీసు ఉన్న తాధికారులకు ఉప్పందించారు. పనిలో పనిగా మీడియా ప్రతినిధులకూ సమాచారం చేరవేశారు. స్పందించిన తాండూరు రూరల్ సిఐ చింతల సైదిరెడ్డి సీరియస్‌గా తీసుకుని ఎలాగైనా ఇసు కాసురులను పట్టుకుని కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ దందా వెనక చోటా రాజకీయ నాయకులే ఉన్నారని విశ్వసనీయవర్గాల సమాచారం. పగటి పూట ఖద్దరు బట్టలు ధరించి జనజీవనంలో కలిసిపోయే ఈ నేతలు రాత్రిపూట ముగుసు ధరించి ఇసుక దందా చేస్తున్నారని సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి. వారికి కొంతమంది అధికారులు అండగా నిలిచారని తెలుస్తున్నది. తాండూరు అసెంబ్లీ నియోజకవర్గంలో మన్ సాన్ పల్లి, ఖాంజాపూర్, యాలాల, బెన్నూరు, సంగెంఖుర్దు, అగ్గనూరు, పాత తాండూరు, బషీరాబాద్, గొటుగ తదితర ప్రాంతాల నుంచి జోరుగా ఇసుక రవాణా జరుగుతున్నది. ట్రాక్టర్ ఇసుక ధర రూ.4 వేలకు పెంచిన ఇసుకాసురులు నిత్యం వందల సంఖ్యలో వాహనాల ద్వారా తరలిస్తున్నారు. కోకట్ నుంచి జీవన్గి మీదుగా సాగే కాగ్నా నదిలో నిత్యం వందలాది ట్రాక్టర్లు ఇసుక రవాణా చేస్తున్నట్లు సమాచారం. సబ్‌కలెక్టర్ సందీప్‌కుమార్ జా పనిచేసిన కాలంలో సాయుధ బలగాల చేత పహారా కాయించారు. కనిపించిన ఇసుక వాహనాలను సీజ్ చేయ డమే కాకుండా సదరు వ్యక్తులపైనా కేసులు పెట్టించారు. ఆరు నెలల వరకు ఇసుక వాహనం విడుదల కాకుండా చర్యలు తీసుకున్నారు. పలు నిబంధనలను అమలు చేయడంతో ఇసుకాసురులు పలాయం చిత్తగించాల్సి వచ్చింది. గతంలో రెవెన్యూ అధికారులపై బెదిరింపులకు పాల్పడిన వ్యకులు కొంతకాలంగా స్తబ్దుగా ఉన్నారు. ఆయన బదిలీ కాగానే ఊరిపి పీల్చుకున్నారు. కలెక్టర్ దివ్య దేవరాజ్ కూడా బదిలీ కావడంతో వారికి అడ్డూ అదుపూ లేకుండా పోయింది. పాత తాండూరు మీదుగా పట్టణంలో నిత్యం రాత్రిపూట ఇసుక వాహనాలు వస్తున్నాయి. రాత్రిపూట మితిమీరిన వేగంతో నడుపుతున్నారు. అడ్డువచ్చిన వారిపై వాహనాలను ఎక్కించేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తున్నది. మద్యం మత్తులో ఉంటున్న ట్రాక్టర్ డ్రైవర్లు ఎవరికీ భయపడద్దని ఇసు కాసు రులు ఆదేశాలు ఇస్తున్నారని సమాచారం. పట్ట ణంలో నిఘా కెమెరాలు ఉన్నందున ఎక్కడి నుంచి ఇసుక రవాణా జరుగుతుందో తెలుసుకునే వీలవుతుంది.

స్పందించిన డిఎస్పీ..తాండూరు సబ్‌డివిజన్‌లో మళ్లీ జడలు విప్పిన ఇసుక దందాపై డిఎస్పీ రామచంద్రుడు స్పందించారు. ఇసుక అక్రమ రవాణా జరుగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇద్దరు సిఐలు, ఎస్‌ఐల పర్యవేక్షణలో కట్టుదిట్టంగా వ్యవహరిస్తామని చెప్పారు. పోలీసుల ప్రమేయం ఉన్నా చర్యలు తప్పవని హెచ్చరించారు.



పరివాహక ప్రాంతంలో ఇసుక డంపులు

మందకృష్ణ అరెస్టు అక్రమం: ఆర్.కృష్ణయ్య



మందకృష్ణను కలవడానికి వెళ్తున్న ఆర్.కృష్ణయ్య

సైదాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను అక్రమంగా అరెస్టు చేసి జైలులో నిర్బంధించడం సరికాదని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎల్‌బినగర్ ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య అన్నారు. చంచల్‌గూడ జైలులో ఉన్న మందకృష్ణను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మందకృష్ణ గత 25 సంవత్సరాలుగా ఉద్యమం చేస్తున్నారని అన్నారు. ఉద్యమ నాయకుడైన ముఖ్యమంత్రి కెసిఆర్ మరో సామాజిక ఉద్యమ నాయకుడైన మంద కృష్ణను అరెస్టు చేయించడం సరికాదన్నారు. మంద కృష్ణను భేషరతుగా విడుదల చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. ప్రజల కోసం ఉద్యమం చేస్తున్న మందకృష్ణను జైలులో పెట్టడాన్ని ప్రజలు జీర్ణించు కోలేక పోతున్నారని, ఇది కక్షపూరితమైనదని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఎంఆర్‌పిఎస్ నాయకులతో మాట్లాడి వారి డిమాండ్స్ పై అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయాలన్నారు. నిజాం సర్కారులో కూడా ఉద్య మాలపై నిర్బంధం పెట్టలేదన్నారు. ఇందిరా పార్కు వద్ద అనుమతి ఇస్తే ఎవరైనా అక్కడే ఉద్యమాలు చేస్తారని అన్నారు. అనుమతి ఇవ్వకపోవడం వల్లే మంద కృష్ణ తన కార్యాలయంలో దీక్ష చేపట్టాల్సి వచ్చిందన్నారు. ఉద్య మాల వల్లనే తెలంగాణా వచ్చిందని, కెసిఆర్ ఉద్యమాల వల్లే ముఖ్యమంత్రి అయ్యారని, ఉద్య మాలను ప్రోత్సహించాల్సిన నైతిక బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఉద్యమాలను, ఉద్యమకారులను గౌరవించాలని, మందకృష్ణపై పెట్టిన కేసులను ఉప సంహరించుకుని ఆయనను భేషరతుగా విడుదల చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.

నాయీ బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరిస్తాం: ఈటల

సైఫాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: రాష్ట్రంలోని లక్షలాది మంది నాయీ బ్రాహ్మణుల సమస్యలు పరిష్కారం కోసం పది రోజుల్లో వేలాది మందితో భారీ సభ నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్ తెలిపారు. రాష్ట్రంలో నివసిస్తున్న వారికి గౌరవం, స్వేచ్ఛ, ఆత్మగౌరవం ఉందని, ఆత్మగౌరవంతో జీవించే వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ, క్షౌర వృత్తిదారులకు రుణాలు మంత్రి పంపిణి చేసి ప్రసంగించారు. వృత్తులు మానవ కళ్యాణం కోసం రూపొందించబడ్డాయని, మనిషి జీవించి ఉన్నంత వరకు నాయీ బ్రాహ్మణ వృత్తి బతికి ఉంటుందని, నాయీ బ్రాహ్మణ వృత్తిపై బహుళ జాతి సంస్థల కన్ను పడిందని, ఆ సంస్థల్లో నాయీ బ్రాహ్మణులు కార్మికులుగా పనిచేస్తున్నారని మంత్రి విచారం వ్యక్తం చేశారు. నాయీ బ్రాహ్మణులకు సహాయం చేయడమంటే ప్రజలకు సహాయం చేయడమేనని చెప్పారు. నాయీ బ్రాహ్మణులు ఆత్మగౌరవంతో జీవించడానికి తెలంగాణ ప్రభుత్వం గ్రామ, మండల స్థాయిలోని వృత్తిదారులకు ప్రభుత్వ పరంగా, నగరస్థాయిలోని వారికి పూచి కకత్తుగా ఉండి బ్యాంకు ద్వారా రుణాలు అందిస్తామని, బ్యాంకులు పేదలకు రుణాలు అందించడం ద్వారా నష్టపోవని, కాగితాలపై ఆస్తులు చూపించే సంపన్నలకే రుణాలు ఇవ్వడం వల్ల నష్ట పోతున్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ జనరల్ మేనేజర్ మణకంఠన్, డిజి ఎం ఎంవి మణ మారన్, సంఘం అధ్యక్షుడు నాగ రాజు తది తరు లు పాల్గొన్నారు

బిజెపి,ఆర్‌ఎస్‌ఎస్,బజరంగ్‌దళ్‌లోనే మతతత్వ ఉగ్రవాదులు

కర్ణాటక సిఎం సిద్ధరామయ్య

బెంగళూరు, జనవరి 10: బిజెపి,ఆర్‌ఎస్‌ఎస్, భజరంగ్‌దళ్ విభాగాల్లోనే మతపరమైన ఉగ్రవాదులున్నారని, అంతర్గతంగానే సంస్థాపరంగా ఈ మతతత్వపార్టీలు ఉగ్రవాద తత్వాన్నిప్రోత్సహిస్తున్నాయని కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించారు. వాస్తవానికి వారే పెద్ద ఉగ్రవాదులని బిజెపి ఆర్‌ఎస్‌ఎస్, భజరంగ్‌దళ్ సంస్థల్లోనే అసలైన ఉగ్రవాదులున్నారని కర్నాటక సీఎం విమర్శించారు. ఈ ఏడాదిలో జరగనున్న కర్నాటక అసెంబ్లీ ఎన్నికల నిమిత్తం ఇరుపార్టీలు ఇప్పటికే ఒకరిపై ఒకరు విమర్శలతో దుమ్మెత్తిపోసుకుంటున్నారు. సిద్ధరామయ్య వ్యా ఖ్యలపై రాష్ట్ర బిజెపి కూడా అదేస్థాయిలో స్పందించింది. మతతత్వాన్ని ప్రేరేపిస్తూ తమ సంస్థలను ఉగ్రవాద సంస్థలుగా పేర్కొంటూ ఎన్నికల్లో లబ్దిపొందాలని కాంగ్రెస్ భావిస్తోందని అన్నారు. చామరాజనగర్ జిల్లాలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఉగ్రవాద కార్యకలాపాల్లో ఎవరు పాల్గొన్నా ప్రభుత్వం ఉపేక్షించబోదని హెచ్చరించారు. పాపులర్‌ఫ్రంట్ ఆఫ్ ఇండియా అయినా, సోషల్ డెమొక్రటిక్‌పార్టీ ఆఫ్ ఇండియా అయినా, భజరంగ్‌దళ్, విశ్వ హిందూ పరిషత్ ఏ సంస్థల అయినా సరే మత సామరస్యం, సోదరభావానికి అంతరాయం కలిగిస్తే ఊరుకునేది లేదన్నారు. అలాగే మతత త్వాన్ని ప్రేరేపిస్తే అసలే ఉపేక్షించబోమని సిద్ధ రామయ్య అన్నారు. ఇలాంటి సంఘాలు, సంస్థలను నిషేధించాలని కేంద్రానికి లేఖను రాస్తామని అన్నారు. ఈసంస్థలు సంఘాలు ఉగ్ర కార్య కలాపాల్లో పాల్గొంటున్నట్లు తమకు సమాచారం సేకరించాల్సి ఉందన్నారు.

రాష్ట్రబిజెపి సిఎం వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించింది. ఎన్నికలను మత పర మైన ప్రచారంతోముడిపెట్టి లబ్దిపొందా లనిచూస్తోందని ఆరోపించింది. అంతేకాకుండ భారత్‌దేశం ఇపుడు 1975నాటి భారత్ కాదని, ఆసమయంలో ప్రధానిగా పనిచేసిన ఇంది రాగాంధీ వంటి ప్రధాన మంత్రి ఇపుడు కాదని పేర్కొంది. ఎంఎల్‌సి వి సోమన్న మాట్లాడుతూ సిద్ధరామ య్య మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఆరోపించారు. దేశానికి ఆర్‌ఎస్‌ఎస్ ఎంతో సేవ చేసిం దని, సిద్ధ రామయ్య వెంటనే క్షమాపణచెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం ఒక్క పిఎఫ్‌ఐ సంస్థపైనే కాదని, మతపరమైన కార్యకలాపాలు సాగిస్తున్న అన్ని సంస్థలపైనా చర్యలు తీసుకుంటామని సీఎం ప్రకటించారు. ప్రమోద్ ముథాలిక్ ఆధ్వర్యంలోని శ్రీరామసేన, భజరంగ్‌దళ్ వంటి సంస్థలనను సీఎం మరోసారి ప్రస్తావించారు.



కర్ణాటక సిఎం సిద్ధరామయ్య

బాబు అబద్ధాలకు హద్దే లేదు
అంకెలతో గారడి చేస్తున్నారు
వైఎస్సార్సీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ


హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అబద్ధాలకు హద్దే లేకుండా పోతుందని, అంకెల గారడి చేస్తున్నారని వైఎస్సార్సీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ ధ్వజమెత్తారు. బుధవారం వైఎస్సార్సీ పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. అపోలో టైర్స్ కు సంబంధించి ముఖ్యమంత్రి చేసిన ప్రకటనతో పాటు రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులు ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వ చెబుతున్న జిడిపి లెక్కలు, వీటితో పాటు చంద్రబాబు నాయుడు కుటుంబ ఆస్తుల ప్రకటనల్లో ఎక్కడా వాస్తవం కనిపించడం లేదన్నారు. చంద్రబాబు నాయుడు మాటలు వింటుంటే గ్రామ సర్పంచ్‌లు ఎవరైనా 2022 నాటికి రోడ్డు వేస్తాం, 2029 నాటికి వాటర్ ట్యాంక్‌లు కడతానం, 2050 నాటికి రాష్ట్రంలోనే నెంబర్ పంచాయితీ చేస్తానంటే ఎలా ఉంటుంతో చంద్రబాబు మాటలు అలా ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనుల అవకతవకలపై సిబిఐ విచారణకు ముఖ్యమంత్రి సిద్దమా అంటూ ప్రశ్నించారు. ప్రాజెక్టుకు సంబంధించిన కాంక్రీటు పనులతో పాటు ఇతర పనులపై జరిగిన మొత్తం వ్యయం వాస్తవంగా జరిగిన పనులు, కాంట్రాక్టరు అక్ర మాలపై సిబిఐ ఆరా తీయాలన్నారు. ఏపి అభివృద్ధి రంగంలో దూసుకుపోతుందని ఉప న్యా సాలు ఇస్తున్నాన్నారు. అపోలో టైర్ల శంకు స్థాపన గుర్తు చేస్తూ ఆయన తెలిపిన లెక్కలకు పొంతన లేదన్నారు. రూ.1800కోట్ల అంచనా అంటూ పేర్కొనగా రూ.1200కోట్లని తెలిపారన్నారు. వెబ్‌సైట్ మా త్రం ప్రాజెక్టు వ్యయం రూ.525కోట్లని పేర్కొందన్నారు. పెట్టుబడులపై అవే తప్పుడు లెక్కలే అన్నారు. వృద్ధి రేటులతో తప్పులు లెక్కలు చెప్పున్నారన్నారు. కాగా ఏపి వృద్ధి రేటులో 12.33శాతంగా ఉందని చెబుతున్నారని విమర్శించారు.

కళ్లు మూసుకుని వృద్ధి రేటును రెండింతలు చేసి తప్పుగా చూపిస్తున్నారరన్నారు. మరో వైపు విజన్ పేరుతో ప్రజలకు తప్పుడు సమా చారాన్ని అందిస్తున్నారని, ప్రజలకు టోపి పెడుతున్నారని వాసిరెడ్డి పద్మ ధ్వజమెత్తారు.

మూత్ర పిండాల వ్యాధుల బారిన యువత!

జీవన విధానం, ఆహారపు అలవాట్లే కారణమంటున్న వైద్యులు

హైదరాబాద్, జనవరి10, ప్రభాతవార్త యువత మూత్ర పిండ వ్యాధుల బారిన పడుతోంది. ఆస్పత్రికి వచ్చే వారిలో 40 శాతం మంది వరకు యువత ఉండటం భవిష్యత్తు తరాలకు భయం కల్గించే విషయం. బాధితుల్లో దాదాపు 40 శాతం మంది 30-40 ఏళ్ల మధ్య వారే ఉంటున్నారు. మొత్తం భాధితుల్లో 60 శాతం మంది పురుషులు కాగా 40 శాతం మహిళలు ఉంటున్నట్లు కొన్ని సర్వేలు చెప్తున్నాయి. నగర జీవనం ఒత్తిడిమయంగా మారడటం వల్ల యువత మూత్రపిండాల వ్యాధుల బారిన పడటానికి ప్రధానకారణంగా కనబడుతోంది. పొద్దు పొడుచే నుంచి..పొద్దూకే దాక ఉరుకులు పరుగులే. దీనికి తోడు ఆహారపు అలవాట్లు మారిపోవడంతో చిన్న వయస్సుల్లోనే వివిధ రకాల వ్యాధులబారిన పడుతున్నారు. మసాల ఫుడ్స్, జంక్ ఫుడ్స్‌కు అలవాటు పడుతున్నారు. చిన్న వయస్సుల్లోనే మద్యపానం, ధూమపానం, పొగాకు, ఖైనీ, గుట్కా లాంటి మత్తు పదార్థాలకు బానిసలౌతున్నారు. ప్రతీ మనిషి రోజుకు కనీసం 30 నిమిషాలు వ్యాయామం తప్పనిసరిగా చేయాలి. కానీ ఈ ఉరుకుల పరుగుల జీవన ప్రయాణంలో వ్యాయామాన్ని పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీని ప్రభావం ఆరోగ్యంపై పడుతోంది. దీంతో ఉబకాయం, మధుమేహం, అల్సర్, అధిక రక్తపోటు వ్యాధులకు గురవుతున్నారు. ధీర్ఘకాలంపాటు ఈ వ్యాధులను నిర్లక్ష్యం చేయడం వల్ల వీటి ప్రభావం మూత్ర పిండాలపై పడుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. 28-30 ఏళ్లకే అధిక రక్తపోటు వస్తే దానిని నిర్లక్ష్యం చేయడం వల్ల 35-37వయస్సు వచ్చేసరికి మూత్ర పిండాలు దెబ్బతింటాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. 30 ఏళ్లు నిండిన వారు కనీసం మూడు నెలలకు నెలలకు ఒకసారైనా ఖచ్చితంగా రక్తపోటును పరీక్షించుకోవడం తప్పనిసరి. తల్లిదండ్రుల్లో ఎవరికైనా మధుమేహం, రక్తపోటు ఉంటే వారి పిల్లల విషయంలో జాగ్రత్త వహించడం చాలా అవసరమని వైద్యులు సూచిస్తున్నారు. సాధ్యమైనంత వరకూ రోజులో కనీసం 30 నిమిషాలు వ్యాయామం తప్పనిసరిగా చేయాలి. బరువు పెరగకుండా చూసుకోవాలి. ఒత్తిడికి దూరంగా ఉండాలి. చాలా మంది అధిక రక్తపోటు ఉన్నా నిర్లక్ష్యం వహిస్తుండటంతో పక్షవాతం, మూత్రపిండాల వ్యాధుల బారిన పడుతున్నారు. అధిక రక్తపోటు గుర్తిస్తే వెంటనే వైద్యున్ని సంప్రదించి నియంత్రణలో పెట్టుకోవాలి. ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి. మత్తుపానీయాలకు దూరంగా ఉండాలి. చక్కెర పదార్థాలు తగ్గించడం మంచిది. రోజుకు 4 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పును తీసుకోకూడదు. మనం తీసుకునే ఆహారంలో 400 గ్రాముల పండ్లు, కాయగూరలు ఉండేల జాగ్రత్తపడటం మంచిది. జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలి. సమతుల్య ఆహారం తీసు కోవడం మంచిది. ఆరునెలలకోసారి మూత్రపిండాల పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.



ఆరెకటికలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి

హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: తెలంగాణ అరెకటికలకు రాజకీయ అవకాశం కల్పించాలని ,ప్రత్యేక పెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని అరెకటిక సేవాసమితి వ్యవస్దాపక అధ్యక్షులు కళ్యాణ్‌కార్ ఈశ్వరీ చౌదరి డిమాండ్ చేశారు. బుధవారం తన కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాలతో సమానంగా చూడాలని, పక్క రాష్ట్రాల్లో ఎసీలు ఉన్నారని, ఇక్కడ కూడా ఎసీలు గుర్తించి సంక్షేమం కోసం పాటు పడాలన్నారు. ఫెడరేషన్ కార్య వర్గం ఏర్పాటు చేసి రూ.వెయ్యికోట్లు విడుదల చేయాలని, అదే విధంగా డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించాలని పేర్కొన్నారు. బంగారు తెలంగాణలో భాగస్వాములు చేసి చట్టసభలకు పంపాలని, రాజధాని నగరంలో అరెకటికలను భవన్‌కు స్దలం కేటాయించి నిర్మాణానికి నిధులు ఇవ్వా లన్నా రు. అన్ని రకాలుగా వెనకబడిన తమకులాన్ని ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగిందేకు ప్రభుత్వం పథకాలు ప్రవేశపెట్టాలని సూచించారు.

సమానపనికి సమాన వేతనమివ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును ప్రభుత్వాలు ఐచ్ఛికంగా అమలు చేయాలి: టిజెఎసి చైర్మన్ కోదండరాం

చిక్కడపల్లి, జనవరి 10 ప్రభాతవార్త: పాలకులు వివిధ అంశాలపై కోర్టు తీర్పుల అమలుకు ఉన్న ప్రాథమిక బాధ్యతలను విస్మరించడమే కాక రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతోందని తెలంగాణ రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ ఆందోళన వ్యక్తం చేశారు. సమా నపనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఐచ్ఛికంగా అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనని అన్నారు. బుధవారం బాగలింగంపల్లి సుందరయ్య కళా నిలయంలో భారత కార్మిక సంఘాల సమా ఖ్య(ఐఎఫ్‌టియు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆరెల్లి కృష్ణ అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు కోదండరామ్ హాజరై ప్రసంగించారు. కోర్టు తీర్పులు వెలుబడి 14 నెలలు గడిచినప్పటికీ పాలకులు ఏ విధమైన నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టడం లేదని, నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను ప్రకటించలేదన్నారు. ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజల ద్వారా అధికారం పొంది రాజ్యాంగాన్ని అనుసరించే వ్యవహరించాలని అన్నారు. రాజ్యాంగం ప్రకారం మనుషులంతా సమానమని అందులో కుల, మత, లింగ భేధాలు ఉండకూడదని అన్నారు. అందులో భాగంగానే ఒకేపనిని చేస్తున్న వారిని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, టెంపరరీ ఇతరత్రా పేర్లతో విభజించి వేతనాలను విడగొట్టడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. సదస్సునను ఐఎఫ్‌టియు జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు ప్రారంభించి ప్రసంగించారు. సదస్సులో మహారాష్ట్ర ఐఎఫ్‌టియు నాయకులు దిగంబర్ ఆయల్, దిగంబర్ కూదికారే, ఎపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామారావు, ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్రప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఎ.న



ప్రసంగిస్తున్న జెఎసి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్

ఆర్థికరంగ నిపుణులతో మోడీ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 10: పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈనెల 29వ తేదీనుంచి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోడీ ఆర్థిక రంగనిపుణులు, ఆర్థికవేత్తలు, మేధావులతో సమావేశం అయ్యారు. ప్రభుత్వ ఆర్థికవ్యవస్థ, ఆర్థిక వృద్ధికి ప్రభుత్వం చేపట్టాల్సిన,చేపట్టిన కార్యాచరణలపై విస్తృతంగా చర్చలుజరిపారు. నాలుగేళ్ల కనిష్టంలో ఉన్న ఆర్థికవృద్ధిని మరింతగా పెంచాలని కేంద్రం యోచిస్తున్న సంగతి తెలిసిందే. 40 మంది ఆర్థికవేత్తలు, వివిధ విభాగాల నిపుణులు బడ్జెట ప్రతిపాదనలకు ముందుగానే ప్రధానిని కలిసి తమ తమ సూచనలుఅందచేసారు. ఎన్‌డిఎప్రభుత్వం తన ఐదో పూర్తిస్థాయి బడ్జెట్‌ను వచ్చేనెల ఒకటవ తేదీనప్రవేశపెడుతోంది. రానున్న రోజుల్లో భారత్ ఆర్థికవృద్ధి 7-8శాతంగా ఉంటుందని ప్రభుత్వ పరంగా ధీమాగా ఉంది. నీతి ఆయోగ్ నిర్వహించిన ఈ ముఖాముఖి కార్యక్రమం ఆర్థిక విధి విధానాలు,భవిష్యత్తు నిర్దేశిని అన్న అంశంపైనే సమావేశం సాగింది. స్థూల ఆర్థికవ్యవస్థ,వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఉపాధి, ఆరోగ్యం, విద్య, ఉత్పత్తిరంగం, ఎగుమతులు, పట్టణ భివృద్ధి, మౌలికవనరులు, విభిన్న ప్రాంతాలకు కనెక్టివిటీ అన్న అంశాలపై మేధావులు, ఆర్థిక రంగనిపుణులు ఎక్కువ సూచనలు చేసారు. వివిధ రంగాల నిపుణుల నుంచి వచ్చిన సూచనలు, సలహాలపై ప్రధాని మోడీ స్పందించి వారికి ధన్యవాదాలు తెలిపారు.



ప్రధానిమోడీ

అయితే ఈచర్చల సారాంశాన్ని మాత్రం ప్రధాని కార్యాలయం వివరించలేదు. కేంద్ర మంత్రులు, ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌రాజీవ్‌కుమార్, సీనియర్ అధికారులు పలువురు పాల్గొన్నారు. కేంద్ర అర్థగణాంకశాఖ భారత్ ఆర్థిక వృద్ధిని నాలుగేళ్ల కనిష్టస్థాయికి చూపించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిడిపి అమలు కారణంగా ఆర్థికవృద్ధి 6.5శాతం మాత్రమే ఉంటుందని తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌పైనే అన్నివర్గాలు ఆశతో ఎదురుచూస్తున్నాయి.

ఇస్రో ఛైర్మన్‌గా రాకెట్ నిపుణుడు కె.శివన్

న్యూఢిల్లీ, జనవరి 10: రాకెట్ నిపుణుడు కె.శివన్ భారత అంతరిక్షపరిశోధనా సంస్థ ఇస్రోకు ఛైర్మన్‌గా నియమితులయ్యారు. మూడేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. ప్రస్తుత ఇస్రోఛైర్మన్ ఎఎస్ కిరణ్‌కుమార్‌స్థానంలో ఆయన నియ మితులయ్యారు. క్రపస్తుత ఛ్మైన్ పదవీకాలం ఈనెల 14వ తేదీతోముగుస్తున్నది. శివన్‌ప్రస్తుతం విక్రమ్ సారాభాయ్ స్పేస్‌సెంటర్‌లో త్రివేండ్రమ్ కేంద్రానికి ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్నారు. క్రయోజెనిక్ ఇంజన్ల రూపకల్పనలో శివన్ ఆద్యునిగా నిలిచారు. ఇంధనంగా ద్రవరూప గ్యాస్‌ను క్రయోజెనిక్ ఇంజన్ ఎంతో సమర్థవంతంగా వినియోగించుకునే విధానంలో ఆయన రూపకల్పనచేసి ప్రశంసలు పొందారు. ఒకే మిషన్‌లో 104వరకూ ఉపగ్రహాలను ప్రయోగించడంలో శివన్ కీలకపాత్ర పోషించారు. గత ఏడాది ఫిబ్రవరిలో ప్రపంచ రికార్డును సాధించిన ఇస్రో ఘనత వెనుక శివన్‌కృషి ఎంతో కీలకంగా నిలిచింది. ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలోనికి ప్రవేశించేలా పంపించడంలో శివన్ సాంకేతికపరిజ్ఞానంలో నిపుణునిగా పేరుపొందారు. గతంలో మేధావులు నిర్వహించిన ఈ ఉన్నతస్థాయి పద వికి తనను ఎంపికచేయడం పట్ల శివన్ ధన్యవాదాలు తెలిపారు. ఇస్రోను కొత్త కక్ష్యలోనికి తీసుకెళ్లేందుకు తనవంతుగా కృషిచేస్తానని అన్నారు. ఆధునీకరించిన పిఎస్‌ఎల్‌వి ప్రయోగం పనితీరును ఆయన పర్యవేక్షిస్తున్నారు. శుక్రవారం ఈ పిఎస్‌ఎల్‌విని ప్రయోగించనున్నారు.



ఇస్రోకు ఛైర్మన్ కె.శివన్

కొత్త ఇస్రో ఛైర్మన్ దేశీయంగా జియోసింకార్నస్ సెటి లైట్‌లాంచ్ వెహికల్ ఎంకె 2ను రూపొందించడంలోకూడా కీలకపాత్రపోషించారు. స్వదేశీ అంతరిక్ష ఉపగ్రహ నిర్మాణంలో ఆయనదే కీలక పాత్ర పోషించారు. ఐఐటి బాంబేనుంచి శివన్ పట్టభద్రుడుగా ఉత్తీర్ణులయ్యారు. ఇస్రో రేసుగుర్రం పిఎస్‌ఎల్‌విని శుక్రవారం ప్రయోగించనున్నారు. గత ఆగస్టు 31వ తేదీప్రయోగించి విఫలం కావడంతో తిరిగి ఆధునీకరించి వచ్చేశుక్రవారం ప్రయోగిస్తున్నారు. ప్రైవేటురంగంలో రూ పొందించిన పిఎస్‌ఎల్‌విగా నమోదయింది. ఇస్రో పిఎస్‌ఎల్‌వి వైఫల్యాలపై జాగ్రత్తలు తీసుకుంది. అమెరికా, ఫిన్‌ల్యాండ్ ఇతర దేశాలనుంచి వచ్చిన ఉపగ్రహాలను సైతం పిఎస్‌ఎల్‌వి ఈసారి ప్రయోగిస్తోంది.

ఎంపిలు, ఎమ్మెల్యేలు న్యాయవాదులుగా కొనసాగవచ్చా..?

కొందరు ప్రతినిధులకు బార్‌కౌన్సిల్ నోటీసులు

న్యూఢిల్లీ, జనవరి 10: ఎన్నికైనప్రజాప్రతినిధులు, ఇతరప్రభుత్వప్రతినిధులు అధికారంలో ఉండగానే న్యాయవాదులుగాప్రాక్టీస్ చేయడంపై దాఖలైన ప్రజాప్రయోజనవ్యాజ్యంపై బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా కొందరు ఎంపిలు, ఎమ్మెల్యేలకు నోటీస్‌లు జారీచేసింది. ఇప్పటికే దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని హైకోర్టులు, సుప్రీంకోర్టుల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు కొందరు న్యాయవాదులుగాప్రాక్టీస్ చేస్తున్నారు. బిసిఐ ఛైర్మన్ మనన్‌కుమార్‌మిశ్రామాట్లాడుతూ న్యాయవాదుల అత్యున్నతస్థాయి పర్యవేక్షణ సంస్థ బిసిఐ వీరందరికీ నోటీసులు జారీచేసిందని, వారం రోజులలోపు వివరణ ఇవ్వాలని కోరింది. నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు న్యాయ వాదులుగా ప్రాక్టీస్ చేసేందుకువీలులేదు. బిసిఐ వద్ద దాఖలైన పిటిషన్‌కు అనుగుణంగా ఈ నోటీస్‌లు జారీచేసామని అన్నారు. బిజెపి అధికారప్రతినిధి అశ్వినికుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన



సుప్రీంకోర్టు వద్ద లాయర్లు

ప్రజాప్రయోజన వ్యాజ్యం చట్టసభల్లో చర్చనీయాంశం అయింది. ఎమ్మెల్యేలు, ఎంపిలను న్యాయ వాదులుగా ప్రాక్టీస్ చేయడాన్ని నిషేధించాలని అశ్వినికుమార్ తన వ్యాజ్యంలో పేర్కొన్నారు. బార్ కౌన్సిల్‌నిబంధనల ప్రకారం వీరు ప్రాక్టీసుచేసే వీలులేదని అన్నారు. పార్లమెంటు సభ్యులు కపిల్‌సిబాల్, పి.చిదంబరం, కెటిఎస్ తుల్సి, అభిషేక్ మనుసింఘ్వి, కల్యాణ్ బెనర్జీ, మీనాక్షి లేఖి వంటి వారు ఇప్పటికీ న్యాయ వాదులుగాప్రాక్టీసు చేస్తున్నారు.

అశ్వినికుమార్ అభ్యర్థన మేరకు వీరంతాప్రస్తుతం బిసిఐ నోటీస్‌కు స్పందించాల్సి ఉంది. పార్లమెంటు, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయాల్లో కూడా వీరంతా న్యాయ వాదులుగా హాజరవుతున్నారని దేశ ఆర్థిక ప్రయోజనాలు ఇమిడి ఉన్న అంశాల్లో వీరు పాల్గొంటున్నారని, వారి భార్యలు, పిల్లలు, రక్త సంబంధీకులు, భాగస్వాములు, సంస్థల్లో పని చేసినందుకుగాను వీరంతా న్యాయవాదులుగా హాజరవుతున్నారని కుమార్ ఆరోపించారు.

కార్య నిర్వాహక, జ్యుడిషియరీవ్యవస్థల్లో ఉన్నవారిని న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేసేందుకు వీలులేదు. ఎన్నికైన ప్రతి నిధులు కూడా ప్రజాసేవకులేనని అందువల్ల అనుమతించవచ్చని వాదిస్తున్నారు. అయితే అశ్వినికుమార్ మాత్రం రాజ్యాంగం స్ఫూర్తిని ఉల్లంఘించిన ట్లవుతున్నదని వెంటనే వీరిని నిషేధించాలని కోరడంతో బిసిఐ వీరందరికీ నోటీసులు జారీచేసింది.

దళితుల ఆత్మగౌరవానికి ప్రతిబింబం భీమాకోరెగావ్ యుద్ధం : ప్రొఫెసర్ కంచె ఐలయ్య

నాంపల్లి, జనవరి 10 ప్రభాతవార్త : దళితుల ఆత్మ గౌరవానికి ప్రతిబింబం భీమాకోరేగావ్ యుద్ధం అని ప్రముఖ రచయిత ప్రొఫెసర్ కంచె ఐలయ్య అభివర్ణించారు. సమాంతర మీడియా నెట్‌వర్క్ ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో బుధవారం రాత్రి జరిగిన రెండువందల ఏళ్ల భీమా కోరేగావ్ విజయోత్సవ మహాసభ ఎ.ఎన్. నాగేశ్వరరావు రచించిన 'భీమాకోరేగావ్ యుద్ధం-మూల భారతీయుల చరిత్ర' (మహర్ సైనికుల వీరగాథ) పుస్తకావిష్కరణ అనంతరం సభలో కంచె ఐలయ్య కేంద్రంలో బిజెపి అధికారంలోకి 2014లో వచ్చిన తర్వాత నుండి జాతీయవాదానికి సింబల్స్ సైనికులని విశ్వ విద్యాలయాల్లో సైనికులతో వారు కవాతులు చేయించారని, కోరేగావ్‌లో ఉన్న సైనికులున్న సింబల్స్ దగ్గర దళితులేకాక భారతీయులు వేడుకలు జరుపుకోవడానికి పోయినప్పుడు బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రంలో దాడి జరిపారని దుయ్యబట్టారు. ఈ దేశంలో ఉనికి ఉండడానికి సాధారణంగా ఉత్పత్తిరంగం-ప్రవాళ్ళ, ప్రజలు తమనుతాము ఉత్పత్తిచేసుకోవడం, దేశానికి రక్షణ అనే మూడురంగాలు అవసరమన్నారు. ఈ రక్షణ సైన్యమే చేస్తుందని, ఈ మూడిట్లో ఎవ్వరు ఎంతమంది ఉన్నారో లెక్కలు తీయాలన్నారు. ఈ మధ్య ఆర్యవైశ్యులు నా పుస్తకం మీద పెద్ద ఇష్యూ చేసినప్పుడు వారిని ప్రశ్న అడిగా- చైనా బార్డర్‌మీద యుద్ధం పరిస్థితులుండడం వల్ల సైన్యం అక్కడుంది, పాకిస్తాన్ బార్డర్‌వద్ద దేశాన్ని రక్షించడానికి సైన్యం నిరంతరం ఉంటుంది, దాంట్లో ఆర్యవైశ్యులున్నారా? ఎట్లా వారులేరు అన్నారు. ఇక బ్రాహ్మణ కులస్థులున్నారా అని లెక్కలడిగా, నేరుగా సమాధానం చెప్పినవారు లేరుగానీ ఇంటర్నెట్ నిండా లేదు బ్రిటిష్ సైన్యంలో ఉండవారు తర్వాత సైన్యంలో బేసిక్ సోల్జర్స్ లేరని చెప్పారు.



భీమాకోరేగావ్ యుద్ధం-మూల భారతీయుల చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఐలయ్య తదితర అతిథులు

ఈ క్రమంలో మీడియాలో చర్చ నేనే ప్రారంభించా. భారతదేశాన్ని విముక్తి చేయడానికి చాలా గొప్పనాయకులు స్వాతంత్ర్య పోరాటం చేశారు కదా, దాంట్లో గోఖలే దగ్గర నుండి నెహ్రూ వరకు ఆ తర్వాత లోహియా వరకు మీరు పేర్లు ఇస్తున్నారు కదా, దాంట్లో ఎవరి తండ్రి అయినా సైనికుడున్నారా చెప్పండి అని అడిగాను. ఎవ్వరూ చెప్పలే, కేవలం ఒక్క అంబేద్కర్ తండ్రి ఒక్కరు మాత్రమే సైనికుడున్నారన్నారు.

దేశవ్యాప్తంగా ఎన్నడున్నారు, సైనికుడు కాకుండా ఎట్ల ఉంటరు. ఈ ప్రశ్న వేసిన తర్వాత వాళ్ల మీరు జాతీ యవాదులెట్లా అవుతారని ప్రశ్న అడిగా. మీరు ఎక్కడా లేరు. మీరు వ్రాసుకున్న పుస్తకాల్లో కూడా ఉన్నట్లు వ్రాసుకునే ధైర్యంలేదు. ఉత్పత్తిలో లేరు, రక్షణలో లేరు, మరెక్కడున్నారు? అయితే కేవలం తమనుతాము ఉత్పత్తి చేసుకొనే రంగంలో ఉన్నా రంటూ మరెన్నో విషయాలు మాట్లాడారు. మహా రాష్ట్రలోని మతతత్వశక్తులు, ఆధిపత్య శక్తులు, రాజ్యాధికార శక్తులు దాడులు చేయడాన్ని ఆయన ఖండించారు. దళితుల ఆత్మగౌరవ పోరాటాలు వివిధ రూపాల్లో జరిగాయన్నారు. సర్వమానవ సమానత్వాన్ని కోరుకునే సమాజం నిర్మాణం అయ్యేంతవరకు ఈ సంఘర్షణలు జరుగుతూనే ఉంటాయన్నారు. వాటిని గౌరవప్రదంగా అర్థం చేసుకోవాలని, లేకపోతే దేశ అస్తిత్వానికే పెను ముప్పు వాటిల్లుతుందన్నారు. వేముల రోహిత్ తల్లి రాధిక మాట్లాడుతూ అంబేద్కర్ మనవరాలిగా ఉండి మతతత్వ శక్తులకు మద్దతుగా ప్రకటనలు చేయడం అత్యంత ధారుణమన్నారు. మీరిలా మాట్లాడడానికి హిందూ మతతత్వవాదులు ఎంత ఇచ్చారని ప్రశ్నిస్తూ దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ చింతల, ఎం.ప్రేమ్‌కుమార్, అతీక్ అహ్మద్, అరుణ గోగులమంద, నిర్వాహకులు ఎస్.వరుణ్‌కుమార్, బి.అమృతరావు, కె.విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఆచూకీ దొరికితే..450కోట్లు!

2014లో అదృశ్యమైన మలేసియా ఫ్లైట్ కోసం వేట
రంగంలోకి దిగిన అమెరికా కంపెనీ
20వేల అడుగుల లోతులో శోధన



బ్యాంకాక్,జనవరి10,ప్రభాతవర్త: సుమారు 250 మంది ప్రయాణీకులతో మార్చి8,2014న అదృశ్యమైన మలేషియా ఎయిర్‌లైన్స్ బోయింగ్777 విమానం, ఫ్లైట్370ను వెతికేందుకు మలేషయా ప్రభుత్వం మళ్లీ సమాయత్తమవుతోంది. సుమారు నాలుగు యేళ్లుగా ఆస్ట్రేలియా నౌకాదళం 46వేల చదరపు కిలోమీటర్లమేర హిందూ మహా సముద్రంలో నిశితంగా వెతికినా జాడ తెలియలేదు. కనీసం ఒక్క క్లూకూడా దొరకలేదు. అయినా పట్టు వదలని మలేషయా ప్రభుత్వం అమెరికాలోని హూస్టన్‌ను చెందిని ఓషన్ ఇన్ఫినిటీ కంపెనీతో బుధవారం 70మిలియన్ల డాలర్ల ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇది మన కరెన్సీలో సుమారు 450 కోట్లు. ఈ ఒప్పందం ప్రకారం విమానం జాడకానీ, సమాచారం కానీ, కనీసం కూలిన ప్రదేశం క్లూలు దొరికితేనే మలేషియా ఈ మొత్తాన్ని చెల్లిస్తుంది. మొదటి దశలో ఏదైనా సమాచారం కానీ శకలాలు కానీ దొరికితే 20మిలియలన్లను చెల్లిస్తుంది. ఆ తర్వాత కంపెనీ వెతికే తీరు, దొరికే సాక్ష్యాలను బట్టి మిగిలిన మొత్తాన్ని చెల్లిస్తుంది. ఫలితం లేకపోతే ఒక్క డాలరు కూడా చెల్లించదు. ఈ వింతైన ఒప్పందం విమానయాన చరిత్రలో ఓ సంచలనం అంటున్నారు నిపుణులు. ఇప్పటికే ఈ విమానం జాడకోసం చైనా, మలేసియా, ఆస్ట్రేలియాలు కలసి సుమారుగా157మిలియన్ల డాలర్లను ధారపోసాయి. అయినా ఫలితం శూన్యం. ఇప్పుడు అమెరికా కంపెనీ రంగంలోకి దిగి హిందూ మహాసముద్రంలో 20వేల అడుగుల లోతువరకూ క్షుణ్ణంగా వెతుకుతుందట. 8చిన్న సబ్‌మెరైన్లు కలిగిన ఈ కంపెనీ నౌక ఒకటి దక్షిణాఫ్రికా సముద్ర జలాలకు పయనమైంది. అత్యాధునిక పరిజ్ఞానం కలిగిని దీని సబ్‌మెరైన్లు స్వేచ్ఛగా సముద్ర గర్భ జాలాలలో జల్లెడ పట్టి ఎప్పటికప్పుడు సమాచారాన్ని నౌకలోని అధి కారులకు అందచేస్తుంది. 2014లో మార్చి8న కౌలాలంపూర్ నుండి బీజింగ్‌కు బయలుదేరిన విమానం గాలిలోకి ఎగిరిన ఐదు గంటల తర్వాత రాడార్ స్క్రీన్‌నుండి అదృశ్యమయింది. చిరిసారిగా కొద్దినిమిషాలపాటు మలేషియా రాడార్ స్క్రీన్‌లో కనిపించిన ఫ్లైట్370 అదృశ్యమైంది. ఇప్పటివరకూ సరైన క్లూ దొరకలేదు. పైలెట్ సొంతంగా నిర్ణయం తీసుకొని హిందూమహా సముద్రంలో తెలియని రూటులోకి విమానాన్ని నడిపాడని, ఉద్దేశ్య పూర్వకంగా విమానిన్ని కూల్చాడని, ఏలియన్లు ఎత్తుకుపోయారని..ఇలా చాలా ఊహాగానాలు వచ్చాయి. వీటన్నిటికీ సరైన ఆధారాలు దొరకక ఇప్పటివరకు అదృశ్యం మిస్టరీగానే ఉంది.

బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి : ఆర్ కృష్ణయ్య

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పిచాలని, ఈ మేరకు రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. నగరంలో కోటిలోని కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్యా ఆరోగ్యశాఖ బి.సి ఉద్యోగులతో బుధవారం మహాసభ జరిగింది. ఈ సభకు సంఘం అధ్యక్షులు బి. శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ బి.సి ఉద్యోగులంత ఐక్యమత్యంతో పోరాడి రాజ్యంగ బద్ధమైన హక్కులు సాధించాలని పిలుపు నిచ్చారు. ప్రమోషన్లలో రిజర్వేషన్ల కోసం త్వరలో పార్లమెంటు వద్ద భారీ ప్రదర్శన జరుపుతామన్నారు. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యాంగపరమైన, న్యాయపరమైన అవరోదాలు, అడ్డంకులు ఏమి లేవన్నారు. గతంలో పాలించిన కేంద్ర ప్రభుత్వాలకు చిత్త శుద్ధి లేకపోవడం, బి.సి వ్యతిరేఖ వైఖరి అవలంభించడం మూలంగానే పెట్ట లేదన్నారు. రాజ్యంగ బద్ధమైన మండల కమిషన్ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. చట్టబద్ధమైన పార్లమెంటరి కమిటి ఛైర్మన్ నాచియప్పన్ కమిటి బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసిందని అన్నారు.



క్యాలెండర్ విడుదల చేసిన బి.సి సంక్షేమ సం ఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

ఇక ఇటీవలే సుప్రీం కోర్టు ఉత్తర ప్రదేశ్ కేసు సందర్భంగా జనాభా ప్రకా రం ఉద్యోగుల సంఖ్య లేకపోతే ఎస్టీ, ఎస్సీ, బి.సి లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫా ర్సులు, తీర్పులు ఉంటే కూడా ప్రభుత్వం పెట్ట కుండా అన్యయం చేస్తున్నారని విమర్శించారు. 70 సంవత్సరాల స్వాతంత్రం తర్వాత కూడా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బి.సి ఉద్యోగులకు 9 శాతం ప్రాతినిధ్యం లేదన్నారు. ఈ దేశంలో బి.సిలకు న్యాయం ఎప్పుడు జరుగుతుందని, అందుకే బి.సి ఉద్యోగాలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లలో పెట్టాలని, కేంద్రంలో ఖాళీగా 14 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని లేదంటే, తప్పకుండా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో గుజ్జు కృష్ణ, డాక్టర్ ప్రవీణ్, వెంకటేశ్వర్ రెడ్డి, ప్రకాశ్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే శాసనసభ ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ పోటీ: వడ్లమూరి

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: రానున్న శాసనసభ ఎన్నికల్లో తెలంగాణలో పోటీ చేయాలని దళిత బహుజన పార్టీ నిర్ణయించింది. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో ఈ పోటీకు చర్యలు తీసుకుంటున్నట్లు పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్ల మూరి కృష్ణస్వరూప్ తెలి పారు. ఈ మేరకు ఆ యన బుధవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. రాష్ట్రంలో కేబినేట్ మంత్రుల నియో జకవర్గాలే లక్ష్యంగా పార్టీ అభ్యర్థుల ఎంపిక కసరత్తు చేస్తుందన్నారు. రాష్ట్రంలో అధికార టీఆ ర్‌ఎస్ పాలన దొంగల ముఠాగా మారిందన్నారు. జిల్లాల్లో నేతలు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని లూఠి చేస్తున్నారని మండిపడ్డారు. రాజ్యంగ హక్కులు పూర్తిగా హరిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యం అపహాస్యమయ్యేలా టీఆర్‌ఎస్ పాలన చే స్తుందని ఆగ్రహించారు. రాష్ట్రంలో దొరలు, బ్రాహ్మణులు, పటేళ్ల రాజ్యం సాగుతుందన్నారు. గవర్నర్, రాష్ట్ర ముఖ్యమంత్రి కుమ్మకై ప్రజాస్వామ్య పాలనకు పాతరేస్తున్నారని ఆరోపించారు. నియంతృత్వ, ఫిసిస్టు, రాజ్య నిర్మా ణానికి తెరతీస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ఉన్న దళిత బహుజనులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు సకల సామాజిక రంగాల్లో నిజాం మించిపో యారని ఆగ్రహించారు. బర్రెలు, గొర్రెలు, మేకల పేర్లతో అణగారిన కులాలను 'బకరా'గా మిగిల్చారని ఎద్దేవా చేశారు. భీంకోరేగావ్ పోరాట స్ఫూర్తితో పోరాడుతామన్నారు. రాజకీయ దండయాత్రకు సిద్ధం కావాలని పిలుపుని చ్చారు. ఈ నేపథ్యంలో ఓటును అయుధంగా చేసుకుని ప్రభుత్వ వ్యతిరేక వర్గంతో సీఎం కేసిఆర్ కుటుంబపాలనపై తిరగబడాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో 119 అసెంబ్లీ, 17 పార్లమెంట్ స్థానాల్లో తమ అభ్యర్థులను బరిలో నిలుపుతామన్నారు. టీఆర్‌ఎస్ పథనంతోనే దళిత బహుజనులందరూ బాగుపడతారని తెలిపారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్ పార్టీ దొరలతో కుమ్మకై అణగారిన కులాలకు సామాజిక, ద్రోహాన్ని తలపెడుతుందన్నా రు. 2019 ఎన్నికల నాటికి దళితబహుజనులను ఏకతాటిపైకి తీసుకువచ్చి అగ్రకుల దొరల పాలనకు అంతం పలకాలని ఆయన పిలుపునిచ్చారు.

సహారా ఎడారిలో...మంచు!!

అల్జీరియా ఎడారిలో ఈ వింత -గత 40 యేళ్లలో రికార్డుస్థాయిలో భారీ మంచు
40సెంటీమీటర్ల మేర కురిసిన మంచు-ఆనంద డోలికల్లో స్థానికులు

అయిన్ సెఫ్‌రా(అల్జీరియా), జనవరి10,ప్రభాతవార్త ఉత్తర ఆఫ్రికా ఖండ దేశమైన అల్జీరియాలోని అయిన్ సెఫ్‌రా పట్టణ సమీపంలోని సహారా ఎడారిలో గత ఆదివారం ఓ వింత చోటు చేసుకుంది. ఎడారిలో మంచు కురిసింది. 40 సెంటీమీటర్ల మేర మందంతో ఇసుకమీద పై పొరలాగా చూడటానికి మంచురోడ్డు వేసినట్లు కురిసిన మంచుతో స్థానికులు సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం కనిష్ట ఉష్ణోగ్రత ఒక డిగ్రీ సెల్సియస్‌కు పడిపోయాయని.. గత 40ఏళ్లలో ఇలా మంచు కురవటం ఇది మూడవ సారని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

ప్రతీ చలికాలంలో సహారా ఎడారిలో కనిష్ట ఉష్ణోగ్రతలు -10.2 డిగ్రీల వరకు పడిపోతాయి. 35డిగ్రీల సెల్సియస్ సరాసరి గరిష్ట ఉష్ణోగ్రతగా నమోదవుతుంది. 1979లో కురిసిన మంచు అరగంటపాటు సమీప పట్టణాలలోని ప్రజలను ఇబ్బందుల పాలు చేసింది. మళ్లీ ఆ స్థాయిలో మంచు కురవటం ఇదే మొదటిసారి అని అల్జీరియా అధికారులు తెలిసారు.



అల్జీరియాలోని అయిన్ సెఫ్‌రా పట్టణ సమీపంలోని సహారా ఎడారిలో గత ఆదివారం కురిసిన మంచు

మయన్మార్‌లో మళ్లీ నరమేధం

10మంది రోహింగ్యాలను చంపిన సైన్యం

యంగూన్(మయన్మార్),జనవరి10,ప్రభాతవార్త మయన్మార్‌లో రోహింగ్యాలపై మళ్లీ దాడులు మొదలయ్యాయి. బౌద్ధమతం ఎక్కవగా ఉన్న రాఖినె రాష్ట్రంలోని గ్రామాలలో సైనుకులు గ్రామంలోని బౌద్ధులు కలసి 10మంది రోహింగ్యాలను ఊచకోత కోసినట్లు మయన్మార్ ఆర్మీ ఛీఫ్ బుధవారం ఫేస్‌బుక్‌లో స్వయంగా వెల్లడించారు. మయన్మార్‌లో మళ్లీ నరమేధం ప్రారంభమవటంపై ఐక్యరాజ్యసమితి మయన్మార్ ప్రభుత్వాన్ని తప్పుపట్టింది.

బంగ్లాదేశ్‌కు వలస వెళ్లిన లక్షలాది రోహింగ్యాలను వెనక్కి రప్పించేం దుకు ఇటీవల బంగ్లాదేశ్-మయన్మార్‌ల మధ్య ఓ ఒప్పందం కుదిరింది. అయితే సైన్యం మళ్లీ తమపై దాడులు చేస్తుందని.. మయాన్మార్‌కు వెనక్కి వె ళ్లేందుకు బంగ్లాదేశ్‌లోని సైనిక గుడారాలలోని రో హింగ్యాల సంశయం వ్యక్తంచేసారు. వారి అను మానాలను నిజం చేస్తూ బుధవారం మయ న్మార్‌లో రోహింగ్యాలపై దాడి చేసి చంపటంతో సమస్య సరిష్కారం మరింత కష్టతరం అవు తుందని ఐరాస మయన్మార్‌పై అసహనం వ్యక్తం చేసింది.

ఈ రుద్రుడు అవినీతి ఇంజినీర్

ఎస్వీయులో ఏసిబికి చిక్కిన తిమింగళం

తిరుపతి,జనవరి 10 ప్రభాతవార్త: తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న రుద్రకుమార్ రెండుచేతులా అవినీతిసొమ్ము కూడగట్టారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఆదాయానికి మించి ఆస్తులు కలిగివున్నాడనే ఆరోపణలపై తిరుపతి అవినీతినిరోధక శాఖ అధికారులు బుధవారం ఉదయంనుంచి సాయంత్రం వరకు తిరుపతిలో ఐదుచోట్ల, నెలూరులో మరోచోట ఏకకాలంలో సోదాలు చేశారు. ఈ సోదాల్లో భారీగా అక్రమాస్తులు కూడగట్టినట్లు గుర్తించారు. విజయవాడలోని ఏసిబి హెడ్ క్వార్టర్స్‌కు రుద్రకుమార్ ఆదాయానికి మించి ఆస్తులు కలిగివున్నట్లు ఆరోపణల ఫిర్యాదులు వెల్లువెత్తాయి.



ఆస్తులను లెక్కిస్తున్న ఎసిబి అధికారులు

తెలుగుజాతి గర్వించదగ్గ గాయకుడు బాలు

డా. టి.సుబ్బరామిరెడ్డి

రవీంద్రభారతి, జనవరి 10 ప్రభాతవార్త : తెలుగు జాతితోపాటు యావత్ ప్రపంచం గర్వించదగ్గ గంధర్వ గాయకుడు ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం అని రాజ్యసభ సభ్యుడు కళాబంధు డా. టి.సుబ్బరామిరెడ్డి అన్నారు. డా. టి.సుబ్బరామిరెడ్డి కాకతీయ లలితకళాపరిషత్ సహకారంతో, శ్రీకృష్ణ స్వర రాగ స్రవంతి ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం నుండి రాత్రి వరకు రవీంద్రభారతి ప్రధాన మందిరంలో గానగంధర్వుడు పద్మభూషణ్ డా. కె.జె.ఏసుదాస్ 78వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ గాయకుడు డా. శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యంకు ప్రతిష్టాత్మక శ్రీకృష్ణ-ఏసుదాస్ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా జరిగింది. లయన్ డా. ఎ.విసయకుమార్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపి రాజ్యసభ సభ్యుడు కళాబంధు డా. టి.సుబ్బరామిరెడ్డి ముఖ్య అతిథి-పురస్కారప్రదానకర్తగా, ప్రముఖ సినీగేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి జాపిక బహూకరణ, విశిష్ట అతిథులుగా కళాబ్రహ్మ, శిరోమణి డా. వంశీరామరాజు, నవీన్, వి.సత్యనారాయణ, కాచం సత్యనారాయణగుప్త, ఎం.వి.రాఘవాచార్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 50 సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా పాటలు పాడుతూ తెలుగుజాతి శక్తిని నిరూపించిన సరస్వతీ పుత్రుడన్నారు. శాస్త్రీయ, ఆధ్యాతిక్మక గానం మనని పరవశం చేస్తాయన్నారు. బాలు నిండునూరేళ్ల ఆయుః ఆరోగ్యాలతో తన గానామృతాన్ని పంచేలా ఆ ఈశ్వరుడు కరుణించాలని ప్రార్ధన చేస్తున్నానని అన్నారు. పద్మవిభూషణ్ డా. కె.జె.ఏసుదాసు మంచి మనీషి, గొప్పగాయకుడు అని సుబ్బరామిరెడ్డి కొనియాడారు. ముందుగా సభకు శిరోమణి డా. వంశీరామరాజు స్వాగతం పలికారు. సభాధ్యక్షుడు లయన్ ఆ. ఎ.విజయకుమార్ గాయని స్వర్ణకు, విజయనగరంకు చెందిన అంధ గాయకుడు మాధవ్‌లకు బాలసుబ్రహ్మణ్యం, సుబ్బరామిరెడ్డి చేతులమీదుగా 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సభాముఖంగా అందజేశారు. ఈ సందర్భంగా డా. టి.సుబ్బరామిరెడ్డి, వంశీరామరాజు తదితర అతిథుల చేతులమీదుగా గంధర్వ గాయకుడు శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యంను ప్రతిష్టాత్మక శ్రీకృష్ణ-ఏసుదాస్ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బాలసుబ్రహ్మణ్యం డా. కె.జె.ఏసుదాస్‌కు స్వరపుష్పంగా 'ఆదిదంపతుని అభిమానించే అచ్చ తెలుగు మిథునం' పాటను పాడి వినిపించారు. సభకు ముందు ప్రముఖ గాయకుడు వై.ఎస్.రామకృష్ణ స్వరసారధ్యంలో 'ఓ నిండు చందమామ ...' శీర్షికన ఏసుదాసు, బాలసుబ్రహ్మణ్యంలు ఆలపించిన ఆణిముత్యాల్లాంటి తెలుగు, హిందీ సినీగీతాలతో 30కిపైగా గాయనీగాయకులచే సుమారు 50 సుమధుర గీతాలతో సంగీత విభావరి వీనులవిందుగా జరిగి రసజ్ఞులైన ప్రేక్షకులను ఎంతగానో రంజింపజేశాయి.



శ్రీకృష్ణ-ఏసుదాస్ పురస్కారంతో బాలసుబ్రహ్మణ్యంను సత్కరిస్తున్న సుబ్బరామిరెడ్డి,తదితర అతిథులు

సిటీ పోలీసు కమిషనర్ నియామకం విషయంలో సర్కారు తాత్సారం

రెండు నెలలుగా ఇంఛార్జి పాలన

కొత్వాల్ రేసులో హేమాహేమీలు...ప్రభుత్వం ఎవరిని ఎంపిక చేసేనో...?

ఉత్తర, దక్షిణాది అధికారుల్లో ఎవరిని నియమించాలనే దానిపై మల్లగుల్లాలు

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: నగర పోలీసు కమిషనర్ నియామకం విషయంలో సర్కారు అనుసరిస్తున్న తాత్సార వైఖరిపై భిన్న వాదనలు వినివస్తున్నాయి. సిటీ కొత్వాల్‌గా వున్న మహేందర్ రెడ్డి గత నవంబర్ 12వ తేదీన డిజిపిగా బాధ్యతలు చేబట్టిన తరువాత నగర శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్‌గా వున్న వి.వి శ్రీనివాసరావును ఇంఛార్జి కమిషనర్‌గా సర్కారు నియమించడం తెలిసిందే. అప్పటి నుంచి సిటీ కొత్వాల్ నియామకంపై అదిగో...ఇదిగో...అంటు సచివాలయంతో పాటు పోలీసు శాఖలో వార్తలు వచ్చినా దీనిపై సర్కారు ఇంత వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. మరోవైపు ఈ పోస్టు కోసం ఉత్తర, దక్షిణాదికి చెందిన హేమాహేమీ లైన సీనియర్ పోలీసు అధికారులు పోటీపడుతుండడంతో ఈ వ్యవహారం సర్కారుకు కొంత సంక్లిష్టంగా మారిందనే వార్తలు రాసాయి. ఇప్పటి వరకు వున్న సమాచారం ప్రకారం సిటీ కొత్వాల్ రేసులో 1990 బ్యాచ్ అధికారి అంజనీ కుమార్, తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమి డైరక్టర్‌గా వున్న 1992 బ్యాచ్‌కు చెందిన జితేందర్‌తో పాటు ఎసిబి చీఫ్‌గా వున్న 1988 బ్యాచ్ అధికారి డాక్టర్ పూర్ణచంద్రరావుల పేర్లు ముందు వరుసలో వున్నా గడచిన వారం రోజులుగా అనూహ్యంగా మరో ముగ్గురు అధికారుల పేర్లు తెరమీదకు వచ్చాయి. మరోవైపు సిటీ కొత్వాల్ నియామం తేలాకే ఐపిఎస్‌ల బదిలీ జరిగే అవకాశాలున్నాయని తెలుస్తోంది.

హైదరాబాద్ పోలీసు కమిషనర్ నియామకం విషయంలో ప్రభుత్వాలకు చాలాసార్లు సంక్లిష్ట పరిస్థితులు ఎదురయ్యాయి. సిటీ కొత్వాల్‌గా పనిచేసిన వారు డిజిపిగా లేదా ఎసిబి డిజిగా లేదా మరో కీలక విభాగానికి అధిపతిగా నియమితులైన సమయంలో ఈ పోస్టులో ఎవరిని నియమించాలనే దానిపై కొన్నిసార్లు ప్రభుత్వాలు వెంట నే నిర్ణయం తీసుకున్నా ఇంకొన్నిసార్లు ఆలస్యం చేస్తూ వచ్చాయి. ఇప్పుడు కూడా దాదాపు అలాంటి పరిస్థితులే నెలకొన్నాయనడంలో ఎలాంటి అతిశయోక్తి కాదు. హైదరాబాద్ కమిషనరేట్ దేశంలోనే ఐదవ అతిపెద్ద పోలీసు కమిషనరేట్ కావడం ఇందుకు ఒక కారణమైతే డిజిపిగా వున్న అధికారి దక్షిణాదికి చెందిన వారు అయితే సిటీ కొత్వాల్‌గా ఉత్తరాది అధికారి నియమితులైన ఉదంతాలు వుండడం మరో కారణంగా చెప్పాలి. తాజా పరిస్థితులను పరిశీలిస్తే డిజిపిగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహేందర్ రెడ్డి నియమితులవడంతో కొత్వాల్ పోస్టు కోసం ఉత్తరాదికి చెందిన అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని వార్తలు వస్తున్నాయి, ఇందుకోసం ఎవరికి వారు ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేయసాగారని కూడా ప్రచారం జరుగుతోంది. ఇక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కీలక పోస్టింగుల విషయంలో ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల ఐపిఎస్ అధికారుల మధ్య పోటీ నెలకొంది. ఒక దశలో ఉత్తరాది అధికారులు కొందరు సర్కారుపై అలిగి కేంద్ర సర్వీసులకు కూడా వెళ్లారు. దీని తరువాత సర్కారు కొంత దిగివచ్చి ఉత్తరాది అధికారులను కీలక పోస్టింగుల్లో నియమించింది. ఈ క్రమంలో సిటీ పోలీసు కమిషనర్‌గా ఎవరిని నియమించాలనే దానిపై సర్కారు మల్లగుల్లాలు పడుతుందని తెలుస్తోంది. రాష్ట్రంలో కీలకమైన పోస్టింగుల్లో కొన్నిచోట్ల ఉత్తరాది అధికారులుంటే ఇంకొన్ని చోట్ల దక్షిణాది అధికారులున్నారు. ఉత్తరాది అధి కారిని నియమించాలుకుంటే సమర్ధుడు, చట్టాన్ని అమలు చేసే విషయంలో రాజీపడని అధికారిగా పేరొందిన జితేందర్‌ను సర్కారు ఎంపిక చేసే అవకాశం వుంది. ఆ యన కాకుండా ఉత్తరాది అధికారుల్లో మరో సమర్ధుడైన అధికారిని నియమించాలనుకుంటే 1990 బ్యాచ్ అధికారులుగా వున్న సిఐడి చీఫ్ గోవింద్ సింగ్, అదే బ్యాచ్ కు చెందిన టెక్నికల్ విభాగం చీఫ్ రవిగుప్తా, శాంతి భద్రతల విభాగం అధిపతి అంజనీ కుమార్, అగ్నిమాపక విభాగం అధిపతి 1991 బ్యాచ్ అధికారి రాజీవ్ రతన్, లలో ఒకరిని ఎంపిక చేసే వీలుంది. ఒకవేళ దక్షిణాది అధికారిని నియమించాలనుకుంటే ఎసిబి చీఫ్ డాక్టర్ జె.పూర్ణచంద్రరావు, 1991 బ్యాచ్‌కు చెందిన పౌర సరఫరాల విభాగం కమిషనర్ సి.వి ఆనంద్‌లలో ఒకరిని ఎంపిక చేసే వీలుంది. ఇందులో పూర్ణచంద్రరావు మినహా మిగతా అధికారులకు సిటీ పోలీసు విభాగంలో పనిచేసిన అనుభవం వుంది. అయితే వీరందరికన్నా సీనియర్లయిన 1987 బ్యాచ్ అధికారులైన జైళ్ల శాఖ డిజి వినయ్ కుమార్ సింగ్, పోలీసు ఆర్గనైజేషన్ అదనపు డిజి గోపీకృష్ణల పేర్లు కూడా కొత్తగా తెరపైకి వస్తున్నాయి. సిటీ కమిషనర్‌గా ఎవరిని నియమించాలనే దానిపై సిఎం కెసిఆర్ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రాజీవ్ శర్మ, పూర్వపు డిజిపి, హోం శాఖ సలహాదారు కూడా అయిన అనురాగ్ శర్మ, డిజిపి మహేందర్ రెడ్డిలతో మాట్లాడినట్లు సమాచారం. మొత్తం మీద సిటీ పోలీసు కమిషనర్ ఎంపిక సర్కారుకు కత్తి మీద సాములా వుందని చెప్పాలి. ఈ విషయంలో నెలకొన్న ఉత్కంఠకు రెండు నెలలుగా తెరపడక పోవడంతో ఈ ఉత్కంఠ మరింత పెరిగింది. సిటీ పోలీసు కమిషనర్ నియామకం జరిగిన తరువాత కానీ రాష్ట్రంలో ఐపిఎస్‌ల బదిలీ జరిగే వీలుందని తెలిసింది. పోలీసు శాఖలో అనేక పోస్టుల్లో వున్న వారు మూడేళ్లకు పైగా పనిచేస్తున్న వారు కావడంతో వీరందరిని మరో చోటుకు బదిలీ చేయాల్సి వుంది. ఈ విషయంలో సర్కారు ఎప్పుడు నిర్ణయం తీసుకుంటుందో ...? చూడాల్సి వుంది.

అధికారంలో ఉన్నప్పుడే బాధ్యతతో మెలగాలి: సిఎం చంద్రబాబు

కాకినాడ, జనవరి 10, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడే, పార్టీలో వున్న మంత్రులు, శాసనసభ్యులు, సభ్యులు క్రమశిక్షణ, భాధ్యతతో మెలిగితే పార్టీ పేరు ప్రఖ్యాతలు మరింత పెరుగుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు సూచించారు. తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా కాకినాడ నగరం పాతబస్టాండ్ వద్ద నూతనంగా నిర్మించిన జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సంధర్బంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నూతన పార్టీ కార్యాలయం అత్యధ్బుతంగా నిర్మించారని జిల్లా పార్టీ మంత్రులు, నాయకులు, శాసన సభ్యులను ప్రశంసించారు. గడిచిన 35ఏళ్ళుగా తెలుగుదేశం పార్టీ కోసం జిల్లా పార్టీ శ్రేణులు ఎంతగానో కృషి చేసి పార్టీ అధికారంలోకి తీసుకు వచ్చేందుకు చాలా కష్టపడ్డారని ముఖ్య మంత్రి అన్నారు. నూతన కార్యాలయంలో మారు తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ప్రజల కు మెరుగైన సేవలందించాలని సూచిం చారు. జిల్లాలో అత్యద్బుతమైన సంపద, వనరులు, సుముద్రం వున్నాయన్నారు. కాకినాడ సముద్ర తీరాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చాలా కృషి చేస్తున్నామన్నారు. రానున్న అతికొద్ది రోజుల్లోనే కాకినాడ నగరాన్ని దేశంలోనే సుందరమైన నగరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. గతంలో జన్మభూమి కార్యక్రమాలు గ్రామ సభలకే పరిమితమయ్యేవని, ప్రస్తుతం జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజలకు నేరుగా సేవ చేసుకునే అవకాశం అధికారులకు, శాసనసభ్యులకు లభించిందన్నారు. రాష్ట్ర ప్రజలకు గతం కంటే ఎక్కువగా సేవ చేసుకునేందుకు జన్మభూమి కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. రాబోయే కాలంలో అభివృద్దిలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా అంధ్రప్రదేశ్ రాష్ట్రం వుంటుందని ధీమాను వ్యక్తం చేసారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ పేదలకు అండగా వుంటూ వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని సరికొత్త హంగులతో నిర్మించిన కాంట్రాక్టర్ దాయనం శ్రీనివాస్, దాయనం రామ్‌ప్రసాద్‌లను దుశ్శాలువాతో సత్కరించారు. ప్రాంగణంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని అత్యధ్బుతంగా రూపకల్పన చేసిన వడియార్‌ను సన్మానించడంతో పాటు మంత్రులు నిమ్మకాయల చినరాజప్ప, యనమల రామకృష్ణుడు, కళా వెంకట్రావు, శాసనసభ్యులు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి, వనమాడి వెంకటేశ్వరరావు, ఎస్‌విఎస్ వర్మ, నగర మేయర్ సుంకర పావని, ఎంపిలు, ఎంఎల్‌సిలను ముఖ్యమంత్రి ప్రశంసించి సన్మానించారు.



బుధవారం కాకినాడలో నూతనంగా నిర్మించిన జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

ముగిసిన సిపిఐ జాతీయ సమావేశాలు

ప్రధాని మోడీని వ్యతిరేకిస్తే చంద్రులిద్దరూ జైల్లోకే



బుధవారం సమావేశంలో మాట్లాడుతున్న సురవరం సుధాకర్‌రెడ్డి

విజయవాడ సిటీ, జనవరి 10 ప్రభాతవార్త: గత మూడు రోజులుగా కొనసాగుతున్న సిపిఐ జాతీయ సమావేశాలు బుధవారంతో ముగిసాయి. బుధవారం సాయంత్రం విజయవాడ జింఖానా మైదానంలో భారీ బహిరంగ సభను నిర్వహించారు. మూడోరోజు పార్టీ కార్యాలయంలో కేంద్ర ప్రతిపాదించిన ఆర్థిక తీర్మానం, డిపాజిట్ల పొదుపు బిల్లు (ఎఫ్‌డిఆర్‌ఐ) లు అత్యంత ప్రమాదకరమైనందున వాటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ జాతీయ సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు తీర్మానం ప్రవేశపెట్టారు. ఏకగ్రీవంగా ఆమోదించారు. సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి ప్రసంగిస్తూ మొత్తం తీర్మానాలను ఆమోదించామని పేర్కొన్నారు. బ్యాంకుల్లో ప్రజలు దాచుకున్న డబ్బును పరిరక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌డిఆర్‌ఐ బిల్లు పేరుతో ప్రైవేటీకరణకు పాల్పడడం అభ్యంతరకరమని సమావేశం తీర్మానించిందన్నారు. బ్యాంకులిచ్చిన రుణాలను వసూలు చేయాలన్నారు. బెయిల్ అవుట్ రూపంలో సమకూర్చుకునే విధంగా బిల్లును రూపొందించడం అత్యంత ప్రమాదకర నిబంధనగా ఆయన పేర్కొన్నారు. ఈ బిల్లు అమలు చేస్తే బ్యాంకులన్నీ ప్రైవేటు ఆధిపత్యంలోకి వెళ్ళిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆధార్ డేటా బేస్ కుంభకోణాన్ని వెలికి తీసిన ట్రిబ్యూన్ జర్నలిస్టు రచన కైరాపై కేసు నమోదు చేయడాన్ని సమావేశంలో ఖండించామన్నారు. **మరిన్ని పోరాటాలకు సమాయత్తం కావాలి:** మరిన్ని పోరాటాలకు సమాయాత్తం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాల్పడుతున్న పలు ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాల్సిన అవసరముందన్నారు.

బిజెపి పాలన అవినీతిమయం: సురవరం: బిజెపి పాలన మొత్తం అవినీతిమయంగా వుందని, ప్రజావ్యతిరేక విధానాలతోనే నరేంద్రమోడీ పాలన సాగిస్తున్నాడని సురవరం సుధాకరరెడ్డి దుయ్యబట్టారు. అదానీ, విజయమాల్యా వంటి కార్పొరేట్లకు లాభం చేకూరేలా నరేంద్రమోడీ పాలన వుందని, ఇది కార్పొరేట్ల ప్రభుత్వమన్నారు. **జాతీయ మహాసభల్లో ఆమోదిస్తాం:** కేరళ రాష్ట్రం కొల్లాంలో ఏప్రిల్ 25నుండి 29 వరకు జాతీయ మహాసభల్లో తీర్మానాలపై చర్చించి ఏకగ్రీవంగా ఆమోదిస్తామన్నారు. ఈలోపు దేశవ్యాప్తంగా వీటిపై చర్చలు జరుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి అతుల్ కుమార్ అంజాన్, రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, పార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు హాషీమ్, ఫైజీ, డి రాజా, కె.నారాయణ, రామేంద్రకు మార్, అతుల్ కుమార్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా అలిపిరి పాదాలమండపంవద్ద మెట్లోత్సవం

తిరుమల,జనవరి 10 ప్రభాతవార్తప్రతినిధి: పవిత్రమైన ధనుర్మాసంలో బుధవారం తెల్లవారుజామున బ్రహ్మముహూర్తంలో తిరుపతి అలిపిరిపాదాలమండపం వద్ద త్రైమాసిక మెట్లోత్సవం వైభవంగా జరిగింది.ప్రాచీన కాలంనుంచి ఎందరో మహర్షులు, రాజులు కాలినడకన తిరుమలగిరులను అధిరోహించి స్వామివారిని దర్శించుకున్నారని, అలాంటివారి అడుగుజాడల్లో నడిచి ఆధ్యాత్మిక చైతన్యం పొందడమే మెట్లోత్సవం అంతరార్ధమని దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి పిఆర్ ఆనందతీర్థాచార్య అన్నారు. టిటిడి దాససాహిత్యప్రాజెక్టు ఆధ్వర్యంలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం బుధవారం తెల్లవారు జామున తిరుపతిలోని అలిపిరి పాదాలమండపం వద్దనుంచి వైభవంగా ప్రారంభమైంది. శ్రీపురందరదాసులు, శ్రీవ్యాసనాజయ తీశ్వరులు,శ్రీమాన్ అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు వంటి మహనీయులు భక్తిప్రపత్తులతో తిరుమల కొండలను అధిరోహించి స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తిచేశారని ఆయన వివరించారు.

హిమాచల్ స్పీకర్‌గా రాజీవ్ బిందాల్

ధర్మశాల, జనవరి 10: సీనియర్ బిజెపి నాయకుడు ఎమ్మెల్యే రాజీవ్ బిందాల్ 13వ హిమాచల్ అసెంబ్లీకి స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రొటెం స్పీకర్ రొమేష్ ధావాలా ఈ తీర్మానాన్ని ప్రతిపాదించగా ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్, విద్యామంత్రి సురేష్ భరద్వాజ్ లు వీటిని బలపరిచారు. నాలుగు తీర్మానాలు బిందాల్‌ను స్పీకర్‌గా నియమించాలన్న ప్రతిపాదనలతో వచ్చాయి. ఇక ప్రతిపక్షనేతగా ముఖేష్ అగ్నిహోత్రి, నీటిపారుదలశాఖ మంత్రి మోహిందర్‌సింగ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విపిన్ సింగ్ పర్మార్‌లు తీర్మానాలు ప్రతిపాదించే అవకాశమే లేకపోయింది. ఠాకూర్, అగ్నిహోత్రిలు బిందాల్‌ను పోడియం వద్దకు తోడ్కొని వచ్చారు. ఆయన్ను అభినందించి సభలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఐదుసార్లు ఎమ్మెల్యే అయిన బిందాల్ అసెంబ్లీకి మొదటిసారిగా 2000వ సంవత్సరంలో ఒక ఉప ఎన్నికద్వారా అడుగుపెట్టారు. సోలన్ నియోజకవర్గం అయిన ఆయన స్థానంనుంచి 2003, 2007ల్లో కూడా పోటీచేసారు. పునర్విభజన తర్వాత ఆయన సోలన్‌నుంచి నహాన్‌కు 2012లో మారారు. అక్కడకూడా గెలిచారు. 2017 అసెంబ్లీ ఎన్నికల్లోసైతం ఆయన స్థానం పదిలం చేసుకున్నారు. బిజెపి ప్రభుత్వం ప్రేమ్‌కుమార్ ధుమాల్ ఆధ్వర్యంలో జరిగిన పాలనలో బిందాల్ కేబినెట్ మంత్రిగా కూడా పనిచేసారు. 2007 నుంచి 2012 వరకూ ఆయన కేబినెట్ మంత్రిగా పనిచేసారు.

రేయాన్స్ కార్మికులకు 12లోపు నెల జీతం ఇవ్వాలి

కంపెనీ మూసివేస్తే.. బకాయిలు పూర్తిగా చెల్లించాలి

కంపెనీ సిఇఒకు స్పష్టం చేసిన ప్రభుత్వం

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: భూపాలపల్లి జిల్లా కమలాపూర్ రేయాన్స్ ఫ్యాక్టరీ (బిల్ట్ - బల్లాపూర్ ఇండస్ట్రీ లిమిటెడ్) కార్మికులకు 12వ తేదీలోపు ఒక నెల వేతనాన్ని చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరితో పాటు మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, చందులాల్, ఎంపీ సీతారాంనాయక్ ఫ్యాక్టరీ సీఈవో నిహార అగర్వాల్‌ను ఆదేశించారు. 14, 15వ తేదీలలో సంక్రాంతి పండుగ ఉండడంతో 12వ తేదీలోను ఖచ్చితంగా ఒక నెల వేతనాన్ని కార్మికులకు ఇవ్వాలన్నారు. ఫిబ్రవరి నెలాఖరు వరకు ఫ్యాక్టరీ భవితవ్యాన్ని తేల్చాలని చెప్పారు. ఫ్యాక్టరీ మూతపడడంతో గత 32 నెలలుగా కార్మికులు జీతాలు లేవన్నారు. దీంతో కార్మికు లంతా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో కంపెనీ తమ గోడును పట్టించుకోవడం లేదని కార్మికులు ప్రభుత్వానికి వివరించారు. దీంతో ఈ నెల 2వ తేదీన ఫ్యాక్టరీ ప్రతినిధులు, కార్మికశాఖ అధి కారులు, కార్మిక నేతలతో మంత్రులు సంయుక్తంగా సమావేశాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ నెల 10వ తేదీన నిర్వహించే సమావేశాన్ని సీఈవో హాజరు కావాలని మంత్రులు చేసిన ఆదేశాల మేరకు ఆయన హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి కడియం మాట్లాడుతూ పేపర్ పల్స్‌కు ధర పెరగడంతో రేయాన్స్ ఫ్యాక్టరీ పేపర్ పల్స్ ఫ్యాక్టరీగా మార్చి నడిపించే ప్రతిపాదనలను కంపెనీ ప్రతినిధులు ఆలోచించాలన్నారు. ఫ్యాక్టరీని మూసివేయాలనుకుంటే కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించాలన్నారు. దీనికి సంబంధించి ఫిబ్రవరి 14న నిర్వహించే ఫ్యాక్టరీ బోర్డు సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఈవో ఈ సందర్భంగా మంత్రులకు తెలిపారు. కంపెనీ యాజమాన్యం తుది నిర్ణయం తీసుకోవాలని... వాయిదా వేయడం కుదరదని స్పష్టం చేశారు. యాజమాన్యం తమ నిర్ణయాన్ని ప్రకటించకపోతే ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవాలో ని ర్ణయించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఫిబ్రవరిలో కంపెనీ బోర్డు మీటింగ్ జరిగిన తర్వాత అక్కడ తీసుకున్న నిర్ణయాలపై చర్చించేందుకు ఫిబ్రవరి మూడో వారంలో మరోసారి సచివాలయంలో సమావేశం కావాలని నిర్ణయిం చారు. వీలైనంత వరకు ఫ్యాక్టరీ నడపడానికి యాజమా న్యాన్ని ఒప్పించి రావాలని కంపెనీ సీఈవోకు సూచించారు. సమావేశంలో కార్మికశాఖ కమిషనర్ అహ్మద్ నదీమ్, జాయింట్ కమిషనర్ భాగ్యనాయక్, బిల్ట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ వై.కేశవ రెడ్డి, బిల్ట్ వర్కర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు తెలంగాణ హాజ్ యాత్రికుల ఎంపిక

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రం నుంచి ఈ యేడు పవిత్ర హజ్ యాత్రకు వెళ్ళడానికి అర్హులైన అభ్యర్థులను జనవరి 11న తేదీన డ్రా ద్వారా ఎంపిక చేయనున్నారు. గురువారం ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ తెలంగాణ రాష్ట్ర హజ్ హౌస్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని రాష్ట్ర హజ్‌కమిటి స్పెషల్ ఆఫీసర్ ఎస్ఎ షుకూర్ తెలిపారు తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర హజ్ కమిటి 4,066 హజ్ కోటాను కేటాయించిందని, ఇందులో 508 సీట్లు 70 ఏళ్ల పై బడిన వారికి రిజర్వు చేయడం జరిగిందని తెలిపారు. వీరు పోగా 3,558 సీట్లకు డ్రా ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. గత సంవత్సరం కేంద్ర హజ్ కమిటి ఖరారు చేసిన కోటా ప్రకారం 3,697 మంది ఎంపికైయ్యారు. ప్రస్తుత సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 17,146 మంది హజ్ యాత్రకు వెళ్ళడానికి దరఖాస్తు చేసుకున్నట్లు వెల్లడించారు. ఇందులో 70 ఏళ్ళ పైబడిన వారికి వారి కోటా కింద నిబంధనల మేరకు డ్రా లేకుండానే ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. మిగితా 16 వేలకు పై దరఖాస్తుల్లో డ్రా ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు బండారు దత్తాత్రేయ, ప్రభుత్వ సలహాదారు ఎకె ఖాన్, తెలంగాణ వక్ఫ్‌బోర్డు చైర్మన్ మొహమ్మద్ సలీం, ఎమ్మెల్సి ఎంఎస్ ప్రభాకర్; ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి దానకిషోర్, తదితరులు పాల్గొంటారని షుకూర్ తెలిపారు.



బుధవారం తిరుమలకు చేరుకున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడుకు స్వాగతం పలుకుతున్న అధికారులు

తిరుమలలో ఉపరాష్ట్రపతి వెంకయ్య : నేటి ఉదయం దర్శనం

తిరుమల,జనవరి 10 ప్రభాతవార్త: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆశీస్సులకోసం ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు బుధవారం రాత్రి ఇక్కడకు చేరుకున్నారు. తిరుమలలో పద్మావతిఅతిథిగృహం ప్రాంతంలో టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్,తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు, జిల్లా కలెక్టర్ పిఎస్ ప్రద్యుమ్న ,టిటిడి సివిఎస్‌వో ఆకేరవికృష్ణ పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. రాత్రికి తిరు మ లలోనే బసచేస్తున్న వెంకయ్యానాయుడు గురువారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి శ్రీవారిని దర్శిం చుకుంటారు.

24న రథసప్తమి.. భక్తులకు సంతృప్తికరసేవలు

తిరుమల,జనవరి 10 ప్రభాతవార్తప్రతినిధి: మాఘ మాసం శుద్ధసప్తమి సూర్యజయంతి పురస్కరించుకునిఈనెల 24వ తేదీ బుధవారం తిరుమలలో నిర్వహించే సూర్యజయంతి రథసప్తమికి విచ్చేసే భక్తజనసందోహానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేపట్టాలని అధికారులనుతిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు ఆదేశించారు. ఒకేరోజు స్వామివారు ఏడువాహనాల్లో ఊరేగనుండటంతో భక్తులు వాహనాలను తిలకించడానికి వీలుగా ఆలయ తిరుమాఢవీధుల్లో గ్యాలరీల వద్ద బారీకేడ్లు ఏర్పాటుచేసి భక్తులకు సంతృప్తికరంగా వాహనసేవలు వీక్షించేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆరోజు అన్ని ఆర్జితసేవలు రద్దుచేయడంతో బాటు ఎటువంటి ప్రత్యేక ప్రవేశదర్శనాలు వుండవని తెలిపారు.దివ్యదర్శనం టోకెన్లు, 300 రూపా యలు ప్రత్యేకదర్శన టోకెన్లు అలాగే కొనసాగు తాయన్నారు. జనవరి 25వతేదీ నుంచి 28వతేదీ వరకు ప్రొటోకాల్‌విఐపిలకే దర్శనం వుంటుందన్నారు. రథసప్తమిపర్వదినం పురస్కరించుకుని సూర్యోదయం నుంచి చంద్రోదయం వరకు స్వామివారు ఏడువాహనాలపై ఊరేగుతారన్నారు. భక్తుల దాహార్తిని తీర్చడానికి 8లక్షల మంచినీటిప్యాకెట్లు, 1.5లక్షల మజ్జిగ ప్యాకెట్లు సిద్ధంచేశామన్నారు.

శ్రీవారి సేవలో నటి అర్చన

తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని బుధవారం ఉదయం అందాలనటి అర్చన దర్శించుకున్నారు. స్వామి వారిఆశీస్సులతో తెలుగుప్రజలు సుఖసంతోషాల తో వర్ధిల్లాలని ప్రార్ధించినట్లు తెలిపారు. బుధ వారం ఉదయం సినీనటి అర్చన తిరుమలకు చేరుకున్నారు.ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని మూలవిరాట్టు ను దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధి కారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



స్వామిని దర్శించుకుని మాట్లాడుతున్న నటి అర్చన

స్వచ్ఛభారత్ విరాళాల సేకరణలో పారదర్శకత లోపం

స్వచ్ఛభారత్ ఉద్యమం ప్రారంభమై నాలుగేళ్ళు కావస్తోంది. 2019 నాటికి మహాత్మగాంధీ 150 జయంతి కానున్నందున అప్పటికి దేశం అంతా పూర్తిగా స్వచ్ఛభారత్‌గా అంటే సంపూర్ణ పరిశుభ్రత గల దేశం గా రూపొందాలన్న సంకల్పంతో ఈ ఉద్యమాన్ని 2014లో ప్రారంభించారు. సామాజిక బాధ్యతగా ఇందులో ప్రతి ఒక్కరూ పాలు పంచు కోవాల్సి ఉంది. కార్పొరేట్ దిగ్గజాల నుంచి అతి సామాన్య కుటుంబాల వరకు దీనికి తమ వంతు ఆర్థిక చేయూత అందించాలని ప్రధాని మోడి పదే పదే విజ్ఞప్తి చేశారు. దానిపై వివిధ వర్గాల నుంచి విశేష స్పందన లభించింది. మొదట్లో దాతల నుంచి విరాళాలు భారీగా వచ్చాయి. కాని ఆ తరువాత రాను రానూ స్పందన కరువైంది. మొదటి మూడేళ్లు క్రమంగా కేంద్రానికి ఈ స్వచ్ఛభారత్ కోష్ పథకం కింద రూ.159 కోట్లు, రూ. 253 కోట్లు, రూ 254కోట్లు అందాయి. 2017-18 నాటికి కేవలం రూ.4 కోట్లు మాత్రమే అందడం విస్మయం కలిగిస్తోంది. ఇలా ఎందుకు దాతల నుంచి విరాళాలు తగ్గుముఖం పట్టాయని విశ్లేషించగా దాతల వారీగా వివరాలు పొందుపరచడంలో పారదర్శకత లోపించడం, పథకం పై సరైన అవగాహన ప్రజల్లో కల్పించడంలో వైఫల్యం. తదితర లోపాలు బయట పడ్డాయి. విరాళాలు ఏ విధంగా ఎలా పంపాలో ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు రూపొందించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చే దాతల కోసం అకౌంట్ ప్రారంభింప చేసింది. ఎవరైనా ఆన్‌లైన్ ద్వారా కానీ, డెబిట్, క్రెడిట్‌కార్డులు లేదా చెక్కులు రూపం లో కానీ విరాళాలు పంపించవచ్చు. ఎప్పుడైతే దాత విరాళం అందిస్తాడో డిజిటల్ సంతకంతో కూడిన రశీదు. అకనాలెడ్జిమెంట్, ఇవన్నీ దాతల మొబైల్ నెంబర్ లేదా ఇ-మెయిల్ ఐడికి మెసేజ్‌గా వస్తాయి. బి.రాకేష్‌రెడ్డి సమాచార హక్కుద్వారా స్వచ్ఛ భారత్, ఉద్యమ విరాళాలపై ఆరాతీయగలిగారు. ఎందుకు విరాళాలు తగ్గుముఖం పట్టాయి?దానికి కారణాలేమిటి తెలుసుకున్నారు. డిపార్టుమెంట్ ఆఫ్ ఎక్స్‌పెండేచర్ (ప్లాన్ ఫైనాన్స్, సెంట్రల్ 2) న్యూఢిల్లీ నుంచి వివరాలు రాబట్టారు. దీన్ని బట్టి దా తల వారీగా వివరాలు నమోదు కాలేదని బయటపడింది. సేకరించిన దాతల విరాళాల నుంచి స్వచ్ఛభారత్ ప్రచారానికి ఏ మాత్రం ఖర్చుకాలేదని వెల్లడయింది. పారదర్శకత లోపించడం, అవగాహన కల్పనలో వైఫల్యం ఈ రెండు ప్రధాన అంశాలు దాతల విరాళాలు దారుణంగా తగ్గిపోవడానికి దారితీశాయి. నగరం నుంచి కూడా



కొందరు దాతలు స్వచ్ఛభారత్‌కు విరాళాలు అందించారు. వీరిలో ఒక దాత తన అనుభవాన్ని ఈ సందర్భంగా పేర్కొన్నారు. 2015లో ఆన్‌లైన్ ద్వారా 7500 రూపాయలు స్వచ్ఛభారత్‌కు విరాళాన్ని పంపించారు. అకనాలెడ్జ్‌మెంట్ తప్ప ఇంకేమి వివరాలు తనకందలేదు. ఈ విరాళం ఎక్కడ దేనికి ఉపయోగపడిందో తెలియలేదు. ఎస్ బి కె వెబ్‌సైట్ విరాళాల వినియోగ వివరాలను పొందు పర్చడం లేదు. అందుతున్న విరాళాల స్థాయిని పరిగణించకుండా ప్రతి దాతకు తాను వెచ్చించిన విరాళం ఎక్కడ దేనికి ఉపయోగ పడుతుందో కచ్చితంగా తెలియజేసే విధానాన్ని అమలు చేయాలి. ఇది లోపించడం వల్లనే చాలా మంది దాతలు విరాళాలు అందించడానికి వెనుకాడే పరిస్థితి ఏర్పడింది. అలాగే దాతల విరాళాల వివరాల్లో కూడా తేడా కన్పిస్తోంది. ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు రెండు ఈ స్వచ్ఛభారత్ విరాళాల వివరాలు వెల్లడించిన తీరు చూస్తే ఒకదాని కొకటి పొంతన ఉండడం లేదు. 2015-16లోస్వచ్ఛభారత్‌కు అందిన విరాళాల మొత్తం 253 కోట్లుగా ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించగా, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ 2015-16లో సి ఎస్ ఆర్ వ్యయంలో భాగంగా ఎస్‌బికె కు అందిన విరాళాల మొత్తం రూ. 321.03 కోట్లుగా వివరించారు. ఇది కూడా ఆర్థిక మంత్రిత్వశాఖ చెప్పిన వివరాలకు భిన్నంగా ఉండడం విశేషం. 2014, అక్టోబర్ 2 న జాతీయ స్థాయిలో ప్రారభమైన స్వచ్ఛభారత్ ఉద్యమం ఆశయంలో ప్రధాన అంశాలు పరిశుభ్రత, పారిశుద్ధ్యం. గ్రామీణ, నగరప్రాంతాల్లో, ముఖ్యంగా పాఠశాల ఆవరణల్లో పారిశుద్ధ్య సౌకర్యాలు మెరుగుపర్చాలని లక్ష్యంగా నిర్ణయించారు. 2015-16 న స్వచ్ఛ భారత్‌కు అందిన విరాళాలు కు సంబంధించి సి ఎస్ ఆర్‌కు ఖర్చు చేసిన మొత్తాలు కాకుండా ఇతర మొత్తాలకు నూటికి నూరు శాతం ఆదాయం పన్ను వరి_ంచదని స్పష్టం చేశారు. అయితే 2017 నవంబర్ 14 నాటికి అందిన విరాళాలను పరిశీలిస్తే 2014-15 లో 159. 61 కోట్లు ,2015-16 లో 253.24 కోట్లు 2016-17లో 245.04 కోట్లు 2017-18 లో మాత్రం కేవలం 4.11కోట్లు అందాయి. ఈ మొత్తంల్లో 162.67 కోట్లు ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లు మరమ్మతులకు, పునర్నిర్మాణానికి 471.31 కోట్లు ఖర్చు పెట్టారు. అంటే మొత్తం 662 కోట్లులో 633.98 కోట్లు వరకు వినియోగమయ్యాయి. ఇంకా మిగిలిన 28 కోట్లు వినియోగం కాలేదు.

-వార్త రీసెర్చ్ డెస్క్

> మొదట్లో దాతల నుంచి విరాళాలు భారీగా వచ్చాయి. కాని ఆ తరువాత రాను రానూ స్పందన కరువైంది. మొదటి మూడేళ్లు క్రమంగా కేంద్రానికి ఈ స్వచ్ఛభారత్ కోష్ పథకం కింద రూ.159 కోట్లు,రూ. 253 కోట్లు, రూ 254కోట్లు అందాయి. 2017-18 నాటికి కేవలం రూ.4 కోట్లు మాత్రమే అందడం విస్మయం కలిగిస్తోంది.

పాత నోట్లు మార్పిడి చేస్తున్న ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

రూ.74లక్షల పాత నోట్లు స్వాధీనం : రాజస్థాన్ నుంచి తరలింపు

ఉప్పల్, జనవరి 10 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన పాత నోట్లు మార్పిడి చేసేందుకు ప్రయత్నించిన ముగ్గురు సభ్యుల ముఠాను రాచకొండ ఎస్ఓటి పోలీసులు పట్టుకుని ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. బుధవారం ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచకొండ ఎస్ఓటి అడిషనల్ డిసిపి సయ్యద్ రఫిక్, ఎసిపి గోనె సందీప్, ఇన్‌స్పెక్టర్లు జి.నవీన్‌కుమార్, పి. వెంకటేశర్లు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాజస్థాన్‌లోని నావల్‌ఘడ్ ప్రాంతానికి చెందిన మహ్మద్ హాఫీజ్(34) హుస్సేనీఆలంలో గాజుల దుకాణం వ్యాపారం చేస్తుంటాడు. అయితే ప్రభుత్వం రద్దు చేసిన పాత నోట్లు తన స్వగ్రామంలోని పలువురు వ్యాపారుల వద్ద ఉన్నట్లు తెలియడంతో రాజస్థాన్‌కు వెళ్లి అక్కడి నుంచి పాత నోట్లు తెచ్చి మార్పిడి చేసేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. అతనికి నగరంలోని తలాబ్‌కట్ట ప్రాంతానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి మహ్మద్ అదిల్(44) సహకారం అందించినట్లు తెలిపారు. వీరితోపాటు గాజీబజార్‌లో నివసించే ప్రధాన నిందితుడు బాజుబాయి, మరో



పాత నోట్లు మార్పిడి చేస్తున్న ముఠా వివరాలు వెల్లడిస్తున్నఅడిషనల్ డిసిపి సయ్యద్ రఫిక్, ఎసిపి గోనె సందీప్

మైనర్ బాలుడి సహాయంతో రూ.74లక్షల 71వేల పాత నోట్లు నగరానికి తెచ్చినట్లు తెలిపారు. దీంతో వీరు నగరంలోని పలు ప్రాంతాల్లో బ్యాంక్ సిబ్బంది సహాయంతో 20శాతం కమీషన్‌పై మార్పిడి చేసేందుకు ప్రయత్నాలు చేస్తుండగా తమకు సమాచారం అందినట్లు తెలిపారు. దీంతో పదకం ప్రకారం వీరిని ఉప్పల్‌లోని ప్రశాంతినగర్‌కాలనీకి రప్పించి అక్కడ మాటువేసి పట్టుకున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి రద్దు చేసిన 74లక్షల 71 వేల పాత నోట్లు, రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్‌పోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులు కమీషన్ వస్తుందనే అత్యాశతో రాజస్థాన్‌కు వెళ్లి రద్దు అయిన నోట్లు తెచ్చినట్లు అడిషనల్ డిసిపి తెలిపారు. వీరిలో మహ్మద్ హాపీజ్‌తోపాటు, మహ్మద్ అదిల్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా మరో వ్యక్తి బాబుబాయి పరారీలో ఉన్నారని తెలిపారు. మైనర్ బాలుడిని జువైనల్ హోంకు తరలించినట్లు తెలిపారు. పాత నోట్లు నేపాల్ వంటి రాష్ట్రాలో చెల్లుతున్నాయని వస్తున్న పుకార్లు నమ్మవద్దని ఎసిపి గోనె సందీప్ తెలిపారు. పాత నోట్లు ఇంట్లో పెట్టుకున్నా, వాటిని ఇతర ప్రాంతాలకు రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పంచ్ పడితేనే రేషన్ సరుకులు!

-ఈపాస్ యంత్రాలతో కార్డుదారుల తిప్పలు
-గంటల కొద్ది దుకాణం వద్ద నిరీక్షణ
-అయినా మిషన్ ఇబ్బందులకు గురిచేస్తుంది

హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: నగరంలో పేదలకు సర్కార్ సరఫరా చేసే రేషన్ సరుకుల సక్రమంగా అందకపోవడవంతో కార్డుదారులు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం ఏలాంటి అ క్రమాలు చోటుచేసుకుండా ఉండేందుకు ఈ-పాస్ యంత్రాలను ప్రవేశపెట్టి పక్కదారి పట్టకుండా గట్టి చర్యలు తీసుకుంది. ఈపద్ధతి మంచిగా ఇందులో వేలిముద్రలు సేకరణ పెట్టడంతో అవి రేషన్‌కు వెళ్లినప్పుడు మ్యాచ్‌కాకపోవడంతో గంటల తరబడి దుకాణాల వద్ద నిలబడే దుస్థితి నెలకొంది. పంచ్ పడితేనే రేషన్ సరుకులు చేతికి అందుతాయనే వాతావరణం నెలకొంది. రేషన్ పంపిణీలో అవినీతి దొంగల భరతం పట్టేందుకు చౌకధరల దుకాణాలలో బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేసింది. గత రెండు నెలల నుంచి అన్ని దుకాణాలలో వేలిముద్రలను వేసిన కార్డుదారులకే సరుకులను అందజేస్తున్నారు. అయితే వేలిముద్రను స్వీకరించే ఈ-పాస్ యంత్రాలు సరిగ్గా పనిచేయడం లేక కార్డుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రేషన్ దుకాణాల్లో ఏర్పాటు చేసిన ఈయం త్రాలకు సర్వర్ డౌన్ అవుతుంది. యంత్రాలలో సమాచారం రాకపోవడంతో సరుకులను రేషన్ డీలర్లు పంపిణీ లేదు. దీంతో కార్డుదారులు రేషన్ దుకాణాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. కొన్నిసార్లు సిగ్నల్స్ సరిగా లేకపోవడంతో నెట్ పనిచేయడంలేదని డీలర్లు పేర్కొంటున్నారు. దీంతో సిగ్నల్ వచ్చే వరకు కార్డుదారులు రేషన్ దుకాణం వద్ద నిరీక్షణ చేయాల్సిందే.

మ్యాచ్‌కానీ ఫింగర్ ప్రింట్స్: బయోమెట్రిక్ యంత్రాల్లో కొందరి కార్డుదారులు వేలిముద్రలు మ్యాచ్ కావడంలేదు. దీంతో సరుకులను సదరు కార్డుదారునికి పంపిణీ చేయలేకపోతున్నారు. ఒకరి వేలిముద్ర మ్యాచ్ కాకపోవడంతో కుటుంబ సభ్యులందరి వేలిము ద్రలను పరిశీలించాల్సి వసో_ంది. దీంతో ఒకొ ్కక్క కుటుంబానికి గంటల సమయం పడుతోంది. దీంతో సరుకులను సరిగ్గా అందించలేకపోతున్నారు. ఈ-పాస్ యంత్రాలతో వృద్దులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.



తక్కువమందికి రేషన్ : గతంలో ఒక్కో రేషన్ దుకాణంలో రోజుకు 30నుంచి 50మంది వరకు సరుకులు పంపిణీ చేసేవారు. ఈ-పాస్ యంత్రాలు వచ్చిన తరువాత రోజుకు 12మందికంటే ఎక్కువ మందికి సరుకులు ఇవ్వలేకపోతున్నారు. వేలిముద్రలు పరిశీలించడం,ఆదార్ నంబర్‌తో సహా పోల్చిడం వంటివి చేయడంతో ఎక్కువ సమయం తీసుకుంటుందని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ-పాస్ యంత్రాలు త్వరగా పనిచేసే విధంగా చేయాలి : కార్డుదారుడుప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బయోమెట్రిక్ సిస్టిమ్‌తో అవినీతి చెక్ పెట్టే చాన్స్ ఉంది. కానీ అదే స్థాయిలో కార్డుల దారులకు కూడా సమయానికి సరుకులు అందేలా యంత్రాలను అమర్చాలి సైదాబాద్‌కు చెందిన సైదులు సూచించారు. అసలే రోజువారీ కూలి పని చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాం. రేషన్ సరుకు కోసం దుకాణం వద్ద ఒక్కోరోజు పనికి సెల వుపెట్టి ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి డీలర్లు రెండు గంటల పాటు అంద జేసి యంత్రాలు సరిగ్గా పనిచేయడం లేదని ఇంటిదారి పడుతున్నారు. దీంతో మరికొంతమంది మరు సటి రోజుకూడా రావాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

తెలంగాణ గురుకుల పాఠశాలలు దేశానికే ఆదర్శం



విద్యార్థులకు నగదు బహుమతిని అందజేస్తున్న దృశ్యం

గురుకుల పాఠశాలను అభినందించిన డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి
గచ్చిబౌలిలో ఘనంగా ప్రారంభమైన 3వ ఇంటర్ సొసైటీ స్పోర్ట్స్ లీగ్
త్వరలో 8వేల ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ

గచ్చిబౌలి, జనవరి 10 ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్ర స్థాయి గురుకుల పాఠశాలల 3వ ఇంటర్ స్టేట్ స్పోర్ట్ ్స లీగ్ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. గచ్చిబౌలిలోని జీఎంసి బాలయోగి స్టేడియంలో మూడు రోజుల పాటు జరుగనున ్న ఈ పోటీలను తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. రాష్ట్రంలోని రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ, సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ట్రైబల్ వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, బిసి వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, మైనారిటీ వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ సొసైటీలకు చెందిన దాదాపు 840 పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ క్రీడల్లో పోటీపడుతున్నారు. ఈ పాఠశాలకు చెందిన మొత్తం మూడు వేలమంది విద్యార్థులు వివిధ క్రీడాంశాల్లో పోటీపడుతున్నారు. లీగ్ ప్రారంభోత్సవం సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గురుకుల పాఠశాలలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం 546గురుకుల పాఠశాలలను కొత్తగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో 840 గురుకుల పాఠశాలలు, 470 కెజిబి పాఠశాలలు, 190 మోడల్ స్కూళ్లు నడుస్తున్నాయని, ఇందులో దాదాపు 8లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. ఈ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యాభోదన అందించడంతో పాటు విద్యార్థులకు మెరుగైన న్యూట్రిషియన్ ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. నెలకు 6రోజులు మాంసాహారం, వారంలో 4రోజులు గుడ్లతో పాటు పాలు,పండ్లు వంటి అత్యుత్తమ ఆహారాన్ని అందజేస్తున్నామని, ప్రతి విద్యార్థి మీద సాలినా రాష్ట్ర ప్రభుత్వం 1.02లక్షల రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని 8వేల ఉపాధ్యాయ ఖాళీలను టిఎస్‌పి ఎస్‌సి ద్వారా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక శ్రద్ద తీసుకుంటూ పేదలకు నాణ్యమైన, ఉచిత విద్యను అందిస్తున్నారని, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. నేడు గురుకుల పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు కార్పొరేట్ స్కూళ్లకు తీసిపోని విధంగా రాణిస్తున్నారని, కేవలం 6నెలలు సరైన శిక్షణ ఇస్తే ఒలంపిక్స్‌లో పతకాలు సాధిస్తారని పేర్కొన్నారు. సొసైటీ లీగ్ పోటీలను సైతం జాతీయ స్థాయి క్రీడల మాదిరిగా నిర్వహిస్తున్నారని, విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా మార్చ్‌ఫాస్ట్ సందర్భంగా అద్భుతంగా బ్యాండ్ చేసిన విద్యార్థులకు 10వేల రూపాయల నగదు బహుమతిని ప్రకటించారు.

ఈ కార్యక్రమం లో సాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, సాంఘీ క,సంక్షేమ పాఠశాలల కార్యదర్శి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, రెసిడెన్షియల్ పాఠశాలల కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, మైనారిటీ పాఠశాలల కార్యదర్శి షఫీయుల్లా, బిసి సంక్షేమ పాఠశాల కార్య దర్శి మల్లయ్య భట్టు తదితరులు పాల్గొన్నారు.

వీడుతున్న టక్కీ ఆలీ హత్య కేసు మిస్టరీ ?

నిందితులను గుర్తించే పనిలో రాంగోపాల్‌పేట పోలీసులు

బేగంపేట, జనవరి 10 ప్రభాతవార్త : రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగిన హత్య కేసులో మిస్టరీ వీడుతున్నట్లు తెలుస్తుంది. పాత కక్షలతోనే నిందితులు ఆలీని నిందితులు హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు సమాచారం. ఈ కోణంలోనే వారు దర్యాప్తును కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది .మంగళవారం రాత్రి గం 8ల సమయంలో పాతబస్తీ యాకుత్‌పురాకు చెందిన టక్కీఆలీ(25) అనే యువకుడు నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్‌ప్లాజా ప్రాంతంలోని పార్కింగ్ ప్రదేశంలో హత్యకు గురైన విషయం విదితమే. అయితే ఈ కేసును సవాల్‌గా స్వీకరించిన రాంగోపాల్‌పేట పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించిన అనంతరం నిందితుల కోసం వేటను ముమ్మరం చేసారు. హత్య జరిగిన తీరును గమనించిన పోలీసులు పాత కక్ష్యలతోనే టక్కీ ఆలీ హత్యకు గురైనట్లుగా భావిస్తున్నారు. మృతుడు పాతనేరస్తుడుగా గుర్తింపు..?. టక్కీ ఆలీ (25) చెరెలపై ఎంబ్రాయిడింగ్ చేస్తూ జీవనం సాగిస్తుంటాడని, మృతునికి భార్య, మూడేళ్ల కుమార్తె ఉన్నట్లు తెలుస్తుంది. గతంలో ఇతడు దొంగత నంతో పాటు హత్య కేసు లోనూ నిందితునిగా గుర్తిం చినట్లు సమాచారం. 2013లో రెయిన్ బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో టక్కీ ఆలీ మజర్ అనే వ్యక్తిని హత్య చేసినట్లు సమాచారం. దొంగ తనం చేసిన సొత్తు వాటా పంపకాలలో తేడా రావడంతో పాటు మజర్ పోలీసులకు ఇన్ఫార్మర్‌గా ప నిచే స్తున్నాడనే ఉద్దేశ్యంతోనే మృతుడు ఆ లీ మజర్ ను హత్యగావించినట్లు తెలుస్తుంది. అలాగే ఆలీపైపం జాగుట్ట ,షాహినాయత్‌గంజ్ పోలీస్‌స్టేషన్లలో రెండు దొంగతనాల కేసులో నిందితునిగా ఉన్నట్లు తెలుస్తుంది. ఆలీని రెయిన్‌బజార్ పోలీసులు పీడీ యాక్ట్ పై జైలుకు పంపించగా గడచిన 6నెలల క్రితం రంజాన్ సమయంలో జైలు నుంచి బయట కు వచ్చినట్లు తెలుస్తుంది. గతంలో హత్యకు గురైన మజర్ సోదరుడిని కూడా గత కొద్ది రోజుల నుంచి ఆలీ చంపేస్తానని బెదిరిస్తున్నట్లు తెల్సింది. ఈ క్రమంలో తన సోదరుని లాగే తనను కూడా చంపుతానని బెదిరిస్తుండటంతో అతను మరో వ్యక్తితో కల్సి పథకం ప్రకారమే ఈ హత్యచేసి ఉండవచ్చన్న అనుమానాలు పోలీసుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఏదీ ఏమైనప్పటికీ ఈ కేసులో పోలీసులు నిందితులను అరెస్ట్ చేస్తే పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది.

నగర శివార్లలో చెడ్డీ గ్యాంగ్ హల్‌చల్

అగ్రికల్చర్ కాలనీ అపార్ట్‌మెంట్‌లో చోరీ
సీరియస్‌గా తీసుకున్న పోలీసు అధికారులు
రంగంలో ప్రత్యేక బృందాలు

సరూర్‌నగర్,జనవరి 10 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం తెల్లవారు జామున దాదాపు 250 మందికి పైగా పోలీసులతో ఉన ్నతాధికారులు ఓ వైపు కార్డన్ సెర్చ్ నిర్వహిస్తుండగా మరో వైపు గంటకు ముందు అదే పోలీస్‌సే షన్ పరిధిలో కొద్ది దూరంలో ఉన్న ఓ కాలనీలో చెడ్డీ గ్యాంగ్ ఒక అపార్ట్‌మెంట్‌లో దోపిడీకి పాల్పడి హల్‌చల్ సృష్టించింది. నేరాల అదుపునకు ప్రయత్నిస్తున్న పోలీసులకు సవాలుగా మారిన ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జడ్పీ రోడ్ సమీపంలో హస్తినాపురం కిందకు వచ్చే అగ్రికల్చర్ కాలనీలోకి బుధవారం తెల్లవారు జామున కంటే ముందు దాదాపు 8, 10 మంది సభ్యులు గల దోపిడీ దొంగల ముఠా ప్రవేశించింది. కాలనీలోని బ్లూమింగ్ డేల్ అపార్ట్‌మెంట్‌లో దొంగతనం చేయాలని నిర్ణయించుకున్న దొంగలు ముందుగా అక్కడి వాచ్‌మెన్ గదికి గడియ పెట్టారు. అనంతరం అపార్ ్టమెంట్‌లోని ఫ్లాట్లన్నింటికీ బయట నుండి గడియలు పెట్టి తాళం వేసి ఉన్న వాటిల్లో చోరీ ప్రయత్నాలు చేశారు. ఈ నేపథ్యంలో అమెరికాలో ఉంటున్న సాఫ్ట్ వేర్ ఇంజనీర్ మణికంఠ ఫ్లాట్‌లోకి జొరబడిన దొంగలు ఇంట్లోని సుమారు 11 తులాల బంగారు ఆభరణాలను దొంగిలించారు. అయితే అలికిడి కావడంతో ఓ ఫ్లాట్‌లోని వారు బయటకు రావాలని ప్రయత్నిస్తే బయల గడియ ఉండడంతో సాధ్యం కాలేదు. అపార్ట్‌మెంట్ రెసిడెంట్ మెంబర్ చంద్రమోహన్‌రెడ్డి వాచ్‌మెన్‌కు ఫోన్ చేయడంతో అప్పటికే అప్రమత్తమైన దొంగలు అక్కడి నుండి ఉడాయించారు. వాచ్‌మెన్ గడియలు తీయడంతో బయటకు వచ్చిన అపార్ట్‌మెంట్‌వాసుల్లో కొందరు చెడ్డీలు, బనీయన్లు ధరించి నల్లని మాస్కులు ధరించిన దొంగలను వెంబడించినా ఫలితం లేకుండా పోఉయింది. సంఘటనా స్థలాన్ని సంద ర్శించిన పోలీసు ఉన్నతాధికారులు ఇదిలా ఉం డగా బుధవారం తెల్లవారు జామున నందన వనం కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసు అధికారులకు అగ్రికల్చర్ కాలనీలో చోరీ జరిగిందనే సమాచారం అందడంతో వారు అక్కడికి హుటాహుటిన



సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎల్‌బినగర్ డిసిపి వెంకటేశ్వర్‌రావు

తరలివెళ్ళారు. రాచకొండ జాయం ట్ కమీషనర్ తరుణ్‌జోషి, ఎల్.బినగర్ డిసిపి వెంకటేశ్వరరావు, క్రైం డిసిపి నాగరాజు, వనస్థ లిపురం ఎసిపి రవీందర్‌రెడ్డి, మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ మన్‌మోహన్ తదితరులు బ్లూమింగ్ డేల్ అపార్ట్‌మెంట్‌లో చోరీ జరిగిన ఫ్లాట్‌ను సందర్శించారు. ఈ మేరకు వారు క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను రప్పించి ప్రాథమిక ఆధారాలు సేకరించారు. దొంగతనం జరిగిన ఫ్లాట్ యజమాని అమెరికాలో ఉంటుండడంతో అదే ఆపార్ట్‌మెంట్‌లోని చంద్రమో హన్‌రెడ్డి లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. ఫ్లాట్‌లో ఉంటూ ఇటీవల ఊరెళ్ళిన మణికంఠ మామ వీరభద్రం, అత్తలు దొంగతన జరిగిన విషయాన్ని తెలుసుకొని వచ్చి ఇచ్చిన సమాచారం ప్రకారం 11 తులాల బంగారు ఆభరణాలను చోరీ అయినట్లు నిర్ధారించారు. కాగా దొంగలు పారిపోవడాన్ని గమనించిన స్థానికులు వచ్చిన వారు చెడ్డీలు, బనీయన్లు ధరించి ఉన్నారని ఇచ్చిన సమాచారం మేరకు చెడ్డీ గ్యాంగ్‌గా పోలీసులు అనుమానిస్తున్నారు.

అయితేకార్డన్ సెర్చ్ జరుగుతున్న ప్రాంతానికి దగ్గరలోనే చోరీ జరగడాన్ని పోలీసు అధికారులు చాలా సీరియస్‌గా తీసుకున్నారు. ఈ మేరకు కేసును అన్ని కోణాల నుండి దర్యాప్తు చేస్తున్నారు. ఈ మేరకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపినట్లు సమాచారం. అయితే మీర్‌పేట్ పిఎస్‌కు కొత్తగా వచ్చిన ఇన్‌స్పె క్టర్ మన్మోహన్ బాధ్యతలు తీసుకున్న మూడు రోజు లకే కార్డన్ సెర్చ్ జరగడం అదే రోజు చెడ్డీ గ్యాంగ్‌గా భావిస్తున్న ముఠా చోరీ చేయడం చర్చనీయాంశమైంది.

సంక్రాంతి సందర్భంగా జన్ సాధారణ్ ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:సంక్రాంతి సందర్భంగా పెరుగుతున్న రద్దీని దృష్టిలో వుంచుకొని దక్షిణ మద య ఈ నెల 11, 12వ తేదీలలో గుంటూరు, విజయవాడ మీదుగా కాకినాడకు నడుపుతుంది.

ప్రత్యేక రైళ్ల వివరాలు.... సికింద్రాబాద్ - కాకినాడ టౌన్ (07050) జన్ సాధారణ్ ప్రత్యేక రైలు ఈ నెల 11, 12వ తేదీలలో సికింద్రాబాద్‌లో రాత్రి 11ః10 గంటలకు బయలుదేరి తర్వాత రోజు ఉదయం 11 గంటలకు కాకినాడకు చేరుకుంటుంది. ఈ రైలు మార్గంలో నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో ఆగుతుంది. ఈ జన్ సాధారణ్ ప్రత్యేక రైళ్లన్నీ 16 జనరల్ రెండవ తరగతి బోగీలు, రెండు లగేజీ కంబ్రేక్ వ్యాన్ కోచ్‌లను కలిగి ఉంటాయి. సికింద్రాబాద్ - గూడూరు ప్రత్యేక రైలుసికింద్రాబాద్ - గూడూరు (02710) ప్రత్యేక రైలు ఈ నెల 12వ తేదీన సికింద్రాబాద్‌లో రాత్రి పది గంటలకు బయలుదేరి తర్వాత రోజు ఉదయం 6గంటల 20 నిమిషాలకు గూడూరుకు చురుకుంటుంది. ఈ రైలు వరంగల్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు స్టేషన్లలో ఆగుతుంది.

పరోక్ష ఎన్నికల ద్వారా స్థానిక సంస్థల్లో టిఆర్ఎస్ తిష్ఠ!

2019 ఎన్నికల్లో టిఆర్ఎస్‌ను కూకటివేళ్లతో పెకలించి వేద్దాం!!

3వ బ్యాచ్ శిక్షణ తరగతుల ప్రారంభంలో టిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ



హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: పరోక్ష ఎన్నికల ద్వారా స్థానిక సంస్థల్లో కూడా టిఆర్ఎస్ పార్టీ తిష్టవేయాలని కేసిఆర్ కుట్ర చేస్తున్నా రనీ..మహిళలకు ప్రత్యేక బడ్జెట్ పేరిట కొత్తనాటకం ఆడి మహిళలను మోసం చేయాలని ఆయన చూస్తున్నారనీ టిడిపి-టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రమణ విమర్శించారు. మహిళలపై కేసిఆర్‌కు గౌరవముంటే వారి సమర్థతపై టి ఆర్ఎస్ పార్టీకి నమ్మకముంటే ముగ్గురు మహిళలను రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే మహిళలకు ఉన్న అప్పులను మాఫీ చేయాలనీ డిమాండ్ చేస్తున్నామన్నారు. బుధవారం ఎన్టీఆర్‌భవన్‌లో 3వ బ్యాచ్ శిక్షణా తరగతులు ప్రారంభమై మయ్యాయి. వీటిల్లో మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

ఈసందర్భంగా రమణ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు గొంతెత్తే ప్రయత్నం చేస్తే ఆగొంతులను నులిమేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. మందకృష్ణ మాదిగ వర్గీకరణపై ఆఅలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని అడిగినదానికి రెండుసార్లు జైల్లో పెట్టా రని, మురళీ అనే నిరుద్యోగి ఓయూలో ఆత్మహత్య చేసుకుంటే పరామర్శించడానికి ఒంటేరు ప్రతాప్‌రెడ్డి వెళితే ఆయనపై అక్రమంగా కేసులు పెట్టి జైల్లోపెట్టారని దుయ్యబట్టారు. ఈ విషయాలపై చర్చించడానికి గవర్నర్ అపాయింట్‌మెంట్ అడుగుతున్నా ఆయన ఇవ్వడం లేదన్నారు. అయినా మొక్కవోని ధైర్యంతో ముందుకెళ్లి 2019 ఎన్నికల్లో టిఆర్ఎస్‌ను కూకటివేళ్లతో పెకలించి వేద్దామన్నారు. ఈశిక్షణా తరగతుల ద్వారా రాబోయే స్థానిక, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు తయారు కావాలని రమణ పిలుపునిచ్చారు. పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ టిడిపి లేదంటున్న వారికి గుణపాఠం చెప్పడానికే ఈ శిక్షణ తరగతులన్నారు. ఆంధ్రావాళ్లు వెళ్లిపోయారు కదా? ఇప్పుడు తెలంగాణ నిరుద్యోగులకు ఎందుకు ఉద్యోగాలు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. మందకృష్ణమాదిగకు, ఒంటేరు ప్రతాప్‌రెడ్డికి ఏ హాని జరిగినా దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. 3వ బ్యాచ్ శిక్షణ తరగతుల మొదటిరోజు తెలంగాణ పునర్ నిర్మాణంలో టిడిపి-35 ఏళ్ల సామాజిక ఉద్యమం అంశంపై పోలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, పెండింగ్ ప్రాజెక్టులు-ప్రాజెక్టుల రీడిజైనింగ్-మిషన్ కాకతీయ, భగీరథ అంశంపై పోలిట్‌బ్యూరో సభ్యుడు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, ఇంకా సీనియర్ నేతల బక్కని నర్సింహులు, లక్ష్మణ్‌నాయక్, నాయకురాలు పాల్వాయి రజనీకుమారి, నెల్లూరి దుర్గప్రసాద్‌లు ప్రసంగించార. ఈకార్యక్రమంలో జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్‌రావు, జాతీయ పార్టీ అధికార ప్రతినిధి కొత్తకోట దయాకర్‌రెడ్డి, రాష్ట్ర ఉపా ధ్యక్షులు ఎం. అమర్‌నాథ్‌బాబు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అజ్మీర రాజునాయక్ టిఎన్‌టియూసి అధ్యక్షులు బిఎన్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఒంటేరు ప్రతాప్‌రెడ్డిపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడం అన్యాయం'

టిడిపి రైతువిభాగం రాష్ట్ర అధ్యక్షులు , సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షులు గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఒంటేరు ప్రతాప్‌రెడ్డి అక్రమ కేసులు పెట్టి రెండోసారి అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పార్టీ నేతలు ఎల్. రమణ, మోత్కుపల్లి నర్సింహులు, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, ఇ, పెద్దిరెడ్డి, వీరేందర్‌గౌడ్ తెలిపారు. ఇదిలా ఉండగా టిఎన్ఎస్ఎఫ్-2018 క్యాలెండర్‌ను రమణ మరొక కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఇందులో పార్టీ ముఖ్యనేతలందరూ పాల్గొన్నారు.



బుధవారం తిరుమలకు వచ్చిన ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్న టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, జెఇఒ శ్రీనివాసరాజు

కాళేశ్వరం పనులను పరిశీలించిన అటవీ అధికారులు

అటవీ భూముల బదలాయింపుపై వివరాలు తెలుసుకున్న బృందం

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: రాష్ట్రంలోని 80 శాతం భూభాగానికి నీరందించే ప్రతిష్టాత్మక నీటిపారుదల ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం కావడం గర్వకారణంగా ఉందని అటవీశాఖ ఉన్నతాధికారులు తెలిపారు. పిసిసిఎఫ్ ప్రశాంత్ కుమార్ ఝా నేతృత్వంలో 50 మంది అటవీ అధికారుల బృందం భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల్లో జరుగుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను పరిశీలించింది. బుధవారం ఉదయం ప్రత్యేక బస్సులో హైదరాబాద్ నుంచి బయలుదేరిన అధికారులు ముందుగా వరంగల్ చేరుకుని కలెక్టర్ ఆమ్రపాలి, ఇతర అధికారులతో భేటీ అయ్యారు. అక్కడి నుండి భూపాలపల్లి చేరుకున్న అధికారులు అటవీశాఖ కార్యాలయం లోని వుడెన్ హౌజ్‌ను పరిశీలించారు. ఆ తర్వాత మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ప్రాజెక్టు కోసం అటవీ భూముల బదలాయింపు, ప్రత్యామ్నాయ భూముల్లో అడవుల పెంపకం తదితర అంశాలపై క్షేత్రస్థాయి పర్యటనలో వివరాలు తెలుసుకున్నారు. మేడిగడ్డ ఆనకట్ట, కన్నెపల్లి పంప్ హౌజ్ తో పాటు అన్నారం ఆనకట్ట పనులను అటవీశాఖ అధికారులు పరిశీలించారు. ప్రతి సైట్ వద్ద ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీల ప్రతినిధులు కాళే శ్వరం ప్రాజెక్టు విశిష్టతలు, నీరు లిఫ్ట్ చేసే విధానం, పంపులు, మోటార్లు తదితర అంశాలతో పాటు పనుల పురోగతిని అటవీశాఖ అధికారులకు వివరించారు. అటవీ అధికారులు ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఆసక్తిగా తెలుసుకున్నారు. ప్రాజెక్టు పనుల కోసం బదలాయిస్తున్న అటవీ భూములు, వాటి స్థానంలో ప్రత్యామ్నాయ అడవుల పెంపకానికి సంబంధించిన ప్రణాళికలు తదితర వివరాలను ఆరా తీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనులను పరిశీలించేందుకు అటవీ అధికారుల బృందం వచ్చిందని, ఈ ప్రాజెక్టు దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అతి పెద్ద ప్రాజెక్టు అని పిసిసిఎఫ్ పికె ఝా అన్నారు. తెలంగాణకే ప్రాజెక్టు తలమానికంగా నిలుస్తుందన్నారు. ఇందుకోసం ఇప్పటికే అటవీశాఖ తరఫున అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. కాళేశ్వరం, పాలమూరు, సీతారామ ప్రాజెక్టులు పూర్తైతే తెలంగాణలో 80 నుంచి 90 శాతం సాగులోకి వస్తుందని, ఈ ప్రాజెక్టుల్లో భాగం కావడం గర్వకారణంగా ఉందన్నారు. ప్రాజెక్టు పనుల కోసం వినియోగిస్తున్న అటవీ భూములు పోతున్నప్పటికీ వాటి స్థానంలో ప్రత్యామ్నాయంగా పెద్దఎత్తున అడవుల పెంపకం చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు. హరితహారం ద్వారా తగినంత పచ్చదనం పెంచుతామన్నారు. దేశంలోనే ప్రతిష్టాత్మక ప్రాజెక్టు అయిన కాళేశ్వరానికి రికార్డు సమయంలో అనుమతులు సాధించినట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లా ధర్మారంలో టన్నెల్ పనులను కూడా అటవీ అధికారులు పరిశీలించారు. పెద్దపల్లి కలెక్టర్ దేవసేనతో పాటు ఇరిగేషన్ అధికారులతో సమావేశమయ్యారు. టన్నెల్ పనుల వివరాలు తెలుసుకున్నారు.

నన్ను కట్ చేస్తే ఎపిని కట్ చేస్తా

జన్మభూమి గ్రామసభలో మంత్రి మాణిక్యాలరావు సంచలన వ్యాఖ్యలు

తాడేపల్లిగూడెం, జనవరి 10ప్రభాతవార్త: పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజక వర్గంలో తెలుగుదేశం,భారతీయ జనతా పార్టీల మధ్య నెలకొన్న విభేదాలు మరోసారి భగ్గుమ న్నాయి. ఈ సారి సాక్షాత్తు మంత్రి పైడికొండల మాణిక్యాలరావు తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో ఈ విభేదాలు తారా స్థాయికి చేరాయి. జన్మభూమి వేదికగా ఇది చోటు చేసుకోవడం విశేషం. తాడే పల్లిగూడెం మండలం వెంకట్రామన్న గూడెం గ్రామంలో బుధవారం జన్మభూమి గ్రామసభ జరిగింది. ఈసభలో మంత్రి మాణిక్యాలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీకి చెందిన తాడేపల్లి గూడెం నుంచి జడ్పిటిసిగా ప్రాతినిధ్యం వహి స్తున్న జిల్లా పరిషత్ ఛైర్మన్ ముళ్లపూడి బాపి రాజు చేసిన వ్యాఖ్యలను మంత్రి మాణిక్యాల రావు తీవ్రంగా స్పందించారు. చంద్ర బాబు క్యాబినెట్‌లో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మాత్యులుగా ఉన్న పైడికొండల మాణిక్యాలరావు తాడేపల్లిగూడెం నుంచి బిజెపి ఎంఎల్ఎగా ప్రాతినిధ్యం వహి స్తున్నారు.



బుధవారం వెంకట్రామన్నగూడెం జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఏపి మంత్రి మాణిక్యాలరావు

తెలంగాణ మైనారిటీస్ కేరీర్ కౌన్సెలింగ్ సెంటర్ ప్రారంభం

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: పదోతరగతి ఉత్తీర్ణత తర్వాత మైనారిటీ విద్యార్థులకు విద్య, అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలకు సంబంధించి గైడెన్స్ ఇవ్వడం, కౌన్సిలింగ్ నిర్వహించడానికి తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖ తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ కేరీర్ సెంటర్‌ను ప్రారంభించింది. గన్‌ఫౌండ్రిలోని జామియా, నిజామియా కాంప్లెక్సులో బుధవారం సెంటర్‌ను మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు ఎకె ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సెంటర్ మైనారిటీ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఎస్సెస్సి, పోస్ట్‌గ్రాడ్యుయేట్, ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులకు ఇది ఉపయుక్తంగా ఉంటుదన్నారు. ఇప్పటికే మైనారిటీ విద్యార్థులు ఉన్నత చదువులు, ఉద్యోగ, ఉపాధి కి సంబంధించిన పరీక్షలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మైనారిటీ విద్యాభివృద్ధి, ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ విప్లవాత్మక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. మైనారిటీ గురకుల పాఠశాలలను ప్రారంభించడం అందులో భంగాగానే జరిగిందన్నారు. మైనారిటీస్ కేరీర్ కౌన్సిలింగ్ సెంటర్ వెబ్‌సైట్‌ను, కేరీర్ గైడెన్స్ సెంటర్ వెబ్‌సేట్‌ను కూడా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీస్ కేరీర్ కౌన్సిలింగ్ సెంటర్ డైరెక్టర్ ఎస్ఎ షుకూర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

కంపోస్టు యూనిట్ల ఏర్పాటుకు

ముందుకు వస్తున్న కాలనీలు, మార్కెట్లు, రెస్టారెంట్లు

హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: తమ కాలనీలు, ఇళ్ల్లలో కంపోస్టు యూనిట్లను ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి చేపట్టిన కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. ఇప్పటికే పలు కాలనీలు, ఇళ్ల యజమానులు స్వచ్ఛందంగా కంపోస్టు యూనిట్లను ఏర్పాటు చేయగా తాజాగా బహుళజాతి కంపెనీ వాల్‌మార్ట్ స్వయంగా కంపోస్టు యాంత్రాన్ని ఏర్పాటు చేసింది. సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ నిబంధనలను అనుసరించి 50కిలోలకు పైగా చెత్తను ఉత్పత్తి చేసే సంస్థలు విధిగా కంపోస్టు యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని నిబంధనలు విధించింది. ఈ విషయంలో జిహెచ్ఎంసి అధికారులు గత కొంత కాలంగా జరుపుతున్న నిరంతర కృషితో ఇప్పటి వరకు 440 వరకు కాలనీలు, కాలనీ పార్కులు, రెస్టారెంట్లలో సంస్థలు కంపోస్టు యూనిట్ ఏర్పాటుకు ముందుకు వచ్చాయి. ప్రధానంగా ఆహార వ్యర్థాలు, అధిక మొత్తంలో వచ్చే హోటళ్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాల్స్, కంపోస్టు యూనిట్లను తప్పని సరిగా ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమాన్ని జిహెచ్ఎంసి చేపట్టారు. అందులో భాగంగానే ఇప్పటికే తమ పరిధిలో హోటళ్లు, ఫంక్షన్ హాళ్లు, రెస్టారెంట్లు తమ సామర్థ్యానికి అనుగుణంగా కంపోస్టు యూనిట్ల ఏర్పాటు చేయాలని ఆయా సంస్థల యజమానులను కలిసారు. కంపోస్టు గుంతలను ఏర్పాటు చేసేందుకు సాంకేతిక వివరాలు అందించడంతో పాటు కంపోస్టు యంత్రాలను కూడా అందజేశారు. దీంతో పలు రెస్టారెంట్లు, హోటళ్లు స్వచ్ఛందంగా కంపోస్టు యూనిట్లను ఏరా ్పట చేశారు. వివిధ కాలనీల్లో తడి, పొడి చెత్త ద్వారా ఎరువుల తయారీ గుంతలను ఏర్పాటు చేశారు. జిహెచ్ఎంసిలో కూడా తన పరిధిలో ఉన్న అన్ని ఉద్యానవనాల్లోనూ కంపోస్టు ఎరువుల తయారీ గుంతలను నిర్మించింది. హైదరాబాద్ నగరంలో ప్రతి రోజు 4600 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుంది. ఈచెత్త్తలో 60శాతానికిపైగా తడి చెత్త, 30శాతానికిపైగా పొడి చెత్త ఉంటుంది. ఈ చెత్తను స్థానికంగనే తడి, పొడి చెత్తగా విడదీసి తిరిగి ఉపయోగించుకోవడం, రీసైక్లింగ్ చేయడం ద్వారా జవహర్‌నగర్ డంప్‌యార్డు పంపడాన్ని తగ్గించాలని ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే చెత్తను ఇంట్లోనే తడి, పొడి చెత్తగా విడదీసి స్వచ్ఛ్ ఆటోలకు అందించాలని కోరుతూ పెద్ద ఎత్తున చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇటీవల ఏర్పాటు చేసిన స్వచ్ఛ్ దూత్‌ల ద్వారా ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. ప్రస్తుతం ఆటోల ద్వారా 80శాతం చెత్తను తడి, పొడి చెత్తగా విడదీసి పంపించడం జరుగుతుంది. దీనితో పాటు ప్రతి కాలనీ, రెస్టారెంట్లు, ఫంక్షన్‌హాళ్లు కంపోస్టు యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రచార ఫలితంగా స్వల్ప కాలంలోనే 440కి పైగా కంపోస్టు యూనిట్లు ఏర్పాటు అయ్యాయి. తమ ఆవరణలో కంపోస్టు యూనిట్‌ను ఏర్పాటు చేసుకున్న హోటళ్లు, ఫంక్షన్‌హాళ్లకు జిహెచ్ఎంసి ప్రత్యేక పురస్కారాలను అందిస్తుంది.

ఇప్పటి వరకు కంపోస్టు యూనిట్ల వివరాలు

కాలనీ పార్కులు	200
మేజర్ పార్కుల	17
రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్	144
హోటళ్లు, రెస్టారెంట్లు	93
వ్యవసాయ మార్కెట్లు	5

నాలుగు మార్కెట్ కమిటీల పదవీ కాలం పెంపు

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: రాష్ట్రంలోని నాలుగు వ్యవసాయ మార్కెట్ కమిటీల పదవీ కాలాన్ని ఆరు నెలల పాటు పొడిగిస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జజారీ చేసింది. రంగారెడ్డి జిల్లా సర్దార్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవీ కాలాన్ని 2017 డిసెంబర్ 13వ తేదీ నుండి ఆరు నెల పాటు పొడిగించింది. అలాగే ఆదిలాబాద్ జిల్లా బోత్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఈనెల 11వ తేదీ నుండి, రాజన్న సిరిసిల్లా జిల్లా రుద్రాంగి వ్యవసాయ మార్కెట్ కమిటీకి, జగిత్యాల జిల్లా కాతల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఈనెల 6వ తేదీ నుండి ఆరు నెలల పాటు పదవీ కాలాన్ని పొడిగించినట్లు వేర్వేరు ఉత్తర్వుల్లో పేర్కొంది.

గొర్రెల యూనిట్‌ను 20 నుంచి 50 వరకు పెంచాలి: గొర్రెల వృత్తిదారుల సంఘం

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న గొర్రెల యూనిట్‌ను 20 నుంచి 50 వరకు పెంచాలని తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల పెంపకం వృత్తిదారుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం బు ధవారం హిమాయత్‌నగర్‌లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు నర్సయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి తెలంగాణ వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రామయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరి ష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్విని యోగం చేస్తూ ప్రచార్భాటానికే పరిమితమవుతుందని ఆరోపించారు. చెప్పేది కొండంత చేసేది గోరంత అన్నట్లుందన్నారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న గొర్రెల పంపిణీ పథకంలో అనేక అవకతవకలు జరిగాయని ఆరోపించారు. దీంట్లో కోట్లాది రూపాయల అవినీతి జరిగిందన్నారు. దీనిపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి తమ హక్కు ల సాధన కో సం గొర్రెలు, మేకల పంపెకం దారులు చైతన్యంతో సంఘటితమై సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలువునిచ్చారు. ఈ సందర్భంగా నర్సయ్యయాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు నాలుగు ల క్షలకుపైగా గొర్రెలు చనిపోయిన ఇంతవరకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించలేదన్నారు. దీనివల్ల గొర్రెల కాపరులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. దీంతో తక్షణమే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గొర్రెలను మేపుకోవడానికి అన్ని గ్రామాలలో భూములు కేటాయించాలని, మొబైల్ వ్యాన్ల ద్వారా వైద్య సదుపాయం కల్పించాలన్నారు. అర్హులైన వారందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కో రారు. సమావేశంలో పలువురు సంఘం నేతలు పాల్గొన్నారు.

కావ్యహిత పథకం కింద బ్రాహ్మణ రచయితలకు ఆర్థిక సహాయం

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: కావ్యహిత పథకం కింద బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన రచయితలు, రచయిత్రులు, కవులు, కవయిత్రులు తమ రచనలను ముద్రించుకోడానికి వీలుగా తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు గరిష్టంగా రూ. 50 వేల వరకు ఆర్థిక సహాయం అందిస్తుంది. ఈ పథకం కింద దరఖాస్తు చేయువారు నివాస, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలతో కూడిన దరఖాస్తుతో పాటు రచనల రెండు ప్రతులను Admin-tbsp-gad@telangana.gov.in మెయిల్ ఐడికి కాని, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు కార్యాలయానికి గాని ఫిబ్రవరి 10వ తేదీలోగా పంపవచ్చని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు అడ్మిని స్ట్రేటర్ కె.చంద్రమోహన్ తెలిపారు. గడువు తేదీలోగా వచ్చిన రచనలను నిపుణుల కమిటి పరిశీలించి నియమ నిబంధనల మేరకు అర్హమైన వాటిని ఎంపిక చేసి, ఆర్థిక సహాయం కోసం సిఫార్సు చేస్తుందన్నారు. ఆధ్యాత్మిక, చారిత్రక, పౌరాణిక, సమాజిక అంశాలకు సంబంధించిన కవిత్వం, విమర్శ, వ్యాసం, వ్యాఖ్యానం, కత, నవల, పరిశీలనాత్మక వ్యాసాలు, సిద్ధాంత వ్యాసాలు మొదలగు రచనలను ఈ పథకం కింద పరిగణలోకి తీసుకుంటారు. పేద బ్రాహ్మణ రచయితలకు, రచయిత్రులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుం దన్నారు. గ్రంధ ముద్రణకు తగు అనుమతి ఇవ్వబడిన తర్వాత తగు నిధులు విడుదల కావడానికి ముద్రించబడిన గ్రంథం యొక్క 10 ప్రతులను అడ్వాన్స్ స్టాంప్ రిసిప్ట్‌తో పాటు పంపించాల్సి ఉంటుందన్నారు.

10 వేల మంది మండల నాయకులకు శిక్షణ

6 నెలల్లో పూర్తి-క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతే లక్ష్యం

దశల వారీగా క్షేత్రస్థాయిలో కేడర్‌కు కార్యక్రమాలు..

లక్షల సంఖ్యలో కార్యకర్తలతో మేలో మహానాడుకు యోచన?



బుధవారం హైదరాబాద్‌లో పోస్టర్‌ను విడుదల చేస్తున్న టిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ, ఆ పార్టీ నేతలు

హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: రాష్ట్రంలో టిడిపికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ఆపార్టీ రాష్ట్ర అగ్రనాయకత్వం వ్యూహం రూపొందించింది. ఇందులో మొదటగా 10 వేల మంది మండల స్థాయి అధ్యక్షుల, ప్రధాన కార్యదర్శులకు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆరు నెలల్లో రాష్ట్రంలో 500 వందలకు పైగా ఉన్న మండలాల్లోని పార్టీ ముఖ్య నేతలకు రెండు రోజుల పాటు ఈ శిక్షణ కార్యక్రమాలను ఇవ్వనున్నారు. ఇప్పటికే ప్రారంభమైన ఈ శిక్షణా తరగతులు మే వరకు విదతల వారీగా నిర్వహించేందుకు టిడిపి-టిఎస్ రాష్ట్ర అధ్యక్షుల ఎల్. రమణ నాయకత్వంలో కార్యాచరణ రూపొందించారు. గురువారం నాటికి మూడు బ్యాచ్‌ల శిక్షణను పూర్తి చేసుకోనున్నారు. రాష్ట్రంలో గత సంవత్సరం నిర్వహించిన సభ్యత్వ నమోదులో 8 లక్షల మంది పార్టీ సభ్యులుగా చేరారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ సభ్యత్వ నమోదు తిరిగి 2019లో నిర్వహించనున్నారు. అప్పటి వరకు గ్రామ స్థాయినుంచి పార్టీని పటిష్టం చేసి..పూర్వ వైభవానికి తీసుకెళ్లానే లక్ష్యంతో రాష్ట్ర అధ్యక్షులు ఎల్. రమణ నేతృత్వంలోని పోలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మోత్కుపల్లి నర్సింహులు, సీనియర్ నేతలు ఇ. పెద్దిరెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, ఎం. అమర్‌నాథ్‌బాబు, బక్కని నర్సింహులు, లక్ష్మణ్‌నాయక్, ఎం. మల్లయ్యయాదవ్, తాజుద్దీర్, రాజునాయక్, తదితర నాయకులు ఈ శిక్షణ శిబిరాలల్లో తరగతులను నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంగా కొందరు నాయకులు వెళ్లిపోవడంతో కొన్ని నియోజకవర్గాలు.. జిల్లాల్లో పార్టీ కొంత బలహీన పడిందనే అభిప్రాయం వ్యక్తం అవుతున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో నూతనోత్తేజం నింపాలని ఇక నుంచి వరుసగా కార్యక్రమాలను రాష్ట్ర నేతలు రూపొందించారు. ప్రధానంగా ఈనెల 18 నుంచి పల్లెపల్లెకు తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో నిస్తేజంగా ఉన్న పార్టీ క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపేందుకు కృషి చేస్తున్నారు. నెల రోజుల పాటు సాగే ఈకార్యక్రమంలో ప్రతి గ్రామంలో పార్టీ జెండాలను ఎగురవేయటం..కార్యకర్తలతో సమావేశాలు.. ప్రదర్శనలు నిర్వహించడం..అధికార టిఆర్ఎస్ పార్టీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన డబుల్ బెడ్‌రూం ఇల్లు నిర్మాణం చేపట్టకపోవడం..దళితులకు మూడు ఎకరాల భూమిని పంపిణీ చేయకపోవడం, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం..తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం తేవడానికి ఈకార్యక్రమాన్ని చేపడుతోన్నారు. ఈవిధంగా మే నాటికి దశల వారీగా క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ మహానాడును రాష్ట్ర స్థాయిలోనే లక్షల సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యేవిధంగా నిర్వహించేందుకు టిడిపి-టిఎస్ రాష్ట్ర నాయకత్వం యోచిస్తుంది.

ఖరీఫ్‌లో పంట నష్టపోతే రైతులను ఆదుకోవడం లేదు: సిఎల్‌పి ఉపనేత జీవన్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: ఖరీఫ్‌లో పంట నష్టపోతే రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోలేదని, పంట నష్టం అయితే కూడా బోనస్ ప్రకటించలేదని సిఎల్‌పి ఉపనేత జీవన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలోనైనా బోనస్ కల్పించాలన్నారు. పెట్టుబడి ఇస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నారని కానీ రైతులపై ఈప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదన్నారు. రబీ నుంచి రూ.4వేలు రైతులకు ఇచ్చి ఆదుకోవాలన్నారు. కౌలు రైతులు, పట్టేదారులు అనే బేదం లేకుండా పెట్టుబడి అందించాలన్నారు. కౌలు రైతులకు కూడా రూ.4000 పెట్టుబడి ఇవ్వాలన్నారు. ఎవరు భూమి సాగుచేస్తే వారికే పెట్టుబడి ఇవ్వాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కౌలు రైతులకు బ్యాంక్‌ల నుంచి పెట్టుబడులు కూడా ఇచ్చామన్నారు. పసుపులో మొక్కజొన్న వేస్తారన్నారు. మొక్కజొన్న పంట చేతికి వచ్చిన తరువాత పసుపు తీసుకుంటామని, ప్రజలపై అవగాహన లేకుండా మంత్రి పోచారం మాట్లాడుతున్నారన్నారు. సిఎం కెసిఆర్ స్క్రిప్ట్ రాసి పంపిస్తే మంత్రి పోచారం అది చదువుతున్నారన్నారు. పప్పుదినసులకు మద్దతు ధర కాకుండా రూ.500ల బోనస్ ఇవ్వాలన్నారు. కాగా పక్కరాష్ట్రాలు, బిజెపి పాలిత రాష్ట్రాల్లో బోనస్ ఇస్తున్నాన్నారు. వాణిజ్య పంటకు పెట్టుబడి అందించాలన్నారు. హరీష్‌రావు టిఆర్ఎస్ ప్రభుత్వానికి మార్కెట్ చేయడానికి బాగా పని చేస్తున్నాడంటూ ఎద్దేవా చేశారు.

జూనియర్ కాలేజీలకు 13 నుంచి 15 వరకు సంక్రాంతి సెలువులు

హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీలకు ఈనెల 13 నుంచి 15 వరకు సంక్రాంతి సెలవులను తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి డా.ఎ.అశోక్ ప్రక టించారు. సెలవుల్లో తరగతులు నిర్వహిం చవద్దనీ జూనియర్ కాలేజీలకు బోర్డు ఆదేశాలు జారీ చేసిం ది. ఇంటర్ బోర్డు ఆదేశాలకు విరుద్ధంగా ఎవరైనా తరగతులు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చ రించింది. అలాగే రాష్ట్రంలోని జూనియర్ జనరల్, ఒకేషనల్ కాలేజీలు తమ అప్లికే షన్లకు..అదనపు సెక్షన్ల మంజూరుకు ఎలాంటి అలస్య ఆపరాధ రుసుంలేకుండా ఈనెల 31వ వరకు గడువు పొడి గిస్తున్నట్లు అశోక్ తెలిపారు. ఫిబ్రవరి 7న వెయ్యి, 14న రూ.3 వేలు, 21న రూ.5 వేలు, 28న రూ.10 వేలు, మార్చి 3 వరకు రూ.15 వేలు, 14వ తేదీ వరకు రూ.20 వేలు అప రాధ రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అలాగే కాలేజీల షిఫ్టింగ్, సొసైటీల మార్పు, పేరు మార్పు, తదితర అంశాలపై దర ఖాస్తులను మార్చి 14 తర్వాత స్వీకరించమని స్పష్టం చేశారు.

చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్, చైర్ పర్సన్ ఎంపికకు సెలక్షన్ కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌సర్సన్, సభ్యుల ఎంపికకు సంబంధించి సెలక్షన్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి చైర్‌పర్సన్‌గా ఉండే ఈ సెలక్షన్ కమిటీలో హైకోర్టు చీఫ్ జస్టిస్, అసెంబ్లీ స్పీకర్ నామినేట్ చేసిన ఒక్కొక్కరి చొప్పున ఇద్దరు సభ్యులు ఉంటారు. సరైన అభ్యర్థుల ఎ ంపికకు గాను ఈ కమిటి ప్రభుత్వానికి సిఫార్సులు అందజేస్తుంది.

కొత్త సంవత్సరంలో లక్ష్యసాధనలో ముందుండాలి: టిఎస్ఐఐసి చైర్మన్ బాలమల్లు

హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: కొత్త సంవత్సరంలో టిఎస్ఐఐసి లక్ష్యసాధనలో ముందు ఉండాలని టిఎస్ఐఐసి చైర్మన్ గ్యాదరి బాలమల్లు అన్నారు. బుధవారం టిఎస్ఐఐసి ఉద్యోగుల 2018 క్యాలెండర్, డెరిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో లక్ష సాధనతో ముందుకు వెళ్లాల న్నారు. గత యేడాది వివిధ ప్రాజెక్టులకు ప్రారంభించిన భూసేకరణ త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ప్రతి ష్టాత్మకమైన హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు, జహీరాబాద్ నిమ్జ్, సులానాపూర్, మెడికల్ డివైజ్ పార్కు, ఫుడ్ పార్కులు నూతన సంవత్సరంలో ప్రారంభించడానికి చర్యలు వేగవంతం చేయాలని బాలమల్లు సూచించారు. ఈ యేడాది బుద్వేల్ ఐటి పార్కు, కరీంనగర్, ఖమ్మంతో పాటు తెలంగాణాలోని ప్రధాన నగరాల్లో ఐటి హబ్, టవర్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందన్నారు. అన్ని జిల్లాల్లో కొత్త పారిశ్రామిక వాడల ఏర్పాటుకు అనువైన భూములను ఎంపిక చేయాలని టిఎస్ఐఐసి అధికారులకు, ఉద్యోగులకు ఆదేశించారు. సిఎం కెసిఆర్, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ ఆలోచనలకు అనుగుణంగా వేగవంతమైన పారిశ్రామిక ప్రగతితో బంగారు తెలంగాణా నిర్మాణంలో పాలుపంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఐఐసి ఎంవి నర్సింహారెడ్డి, నిమ్ సిఇఓ మధుసూదన్, టిఎస్ఐఐసి సిఈ లక్ష్మికాంతరెడ్డి, టిఎస్ఐఐసి ఉద్యోగుల సంఘం నాయకులు విఠల్, టిఎస్ఐఐసి జోనల్, మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సివిల్స్-2017 మెయిన్స్ ఫలితాలు విడుదల

న్యూఢిల్లీ, జనవరి 10 ప్రభాతవార్త: సివిల్స్-2017 మెయిన్స్ ఫలితాలను యూనియన్ పబ్లిక్ కమిషన్ (యూపిఎస్సీ) ప్రకటించింది. ఎంపికైన అభ ్యర్థుల జాబితాను యూపిఎస్సీ వెబ్‌సైట్‌లో పొందు పరిచింది. ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్, తదితర కేంద్ర ప్రభుత్వ సర్వీసులకు (గ్రూపు-ఎ, గ్రూపు-బి) సంబంధించి ఉద్యోగుల ఎంపిక కోసం గత ఏడాది అక్టోబర్ 28 నుంచి నవంబర్ 3 వరకు ఈ పరీక్షలను యూపిఎస్సీ నిర్వహించింది. ఎంపికైన అభ్యర్థులు సంబంధిత పత్రాలతో ఇంట ర్వ్యూలకు హాజరు కావాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 19 నుంచి ఈ ఇంటరూ ్వలు ప్రారంభం కానున్నాయి.

టిఆర్టీ దరఖాస్తుల ఎడిట్‌లో గందరగోళం!

హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: ఉపాధ్యాయ నియామకప పరీక్ష (టిఆర్టీ) దరఖాస్తుల ఎడిట్ ఆప్షన్ ప్రక్రియలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఒక దరఖాస్తును మాత్రమే సవరించుకునేలా వెబ్‌సైట్‌లో అవకాశం కల్పించారు. దీంతో ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఎడిట్ చేసుకోవడంలో ఇబ్బందులు ఎదరవుతున్నాయి. అన్ని దరఖాస్తులను సవరించుకునేలా తమకు అవ కాశం ఇవ్వాలంటూ అభ్యర్థులు డిమాండ్ చేస్తు న్నారు. ఉపాధ్యాయ నియామక పరీక్ష కోసం దర ఖాస్తు చేసుకున్న వారు వాటిలో తమ వ్యక్తిగత వివ రాలు సరిగా నమోదు చేయకపోతే వాటిని సరిచేసు కునేందుకు ఈనెల 8 నుంచి 11 వరకు ఆన్‌లైన్‌లో అవకాశమిచ్చినట్లు టిఎస్‌పిఎస్సీ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే.

కీపర్‌ను మార్చే ప్రయత్నంలో టీమిండియా

పార్థీవ్ పటేల్‌ను తీసుకునే అవకాశం.?

న్యూఢిల్లీ: దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో ఘోర పరాజయాన్ని చవిచూసిన భారత్ జట్టులో మార్పులు చేర్పులపై యోచిస్తోన్నట్లు కనిపిస్తుంది. ఈ నేపథ్యంలోనే జట్టులో ప్రధాన స్థానమైన వికెట్ కీపర్‌ఋ మార్చాల్సిందేనా అనే విషయంపై సుదీర్ఘ ఆలోచనలో పడింది. సెంచూరియన్ వేదికగా జనవరి 13 శనివారం మధ్యాహ్నం 1.30గం.ల నుంచి మ్యాచ్ జరగనుంది. శనివారం నుంచి జరగనున్న రెండో టెస్టుకి జట్టులో ఈ మార్పులు కనిపించనున్నాయి. తొలి టెస్టులో బౌలర్లు చివరి వరకు పోరాడి తమ సత్తా చాటారు. కానీ, బ్యాట్స్‌మెన్‌ల ఆటతీరు మాత్రం సగటు అభిమానిని నిరుత్సాహ పరిచింది. ముఖ్యంగా208పరుగుల లక్ష్య ఛేదనలో ఏమాత్రం పోరాటపటిమ చూపలే కపోయారు. దీంతో 72 పరుగుల తేడాతో సఫారీ జట్టు తొలి టెస్టును అలవోకగా చేజిక్కించుకుంది. టెస్టుల నుంచి భారత మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత సుదీర్ఘకాలంగా టెస్టు జట్టులో వికెట్ కీపర్‌గా సాహా ఉంటున్నాడు. తొలి టెస్టులో ఘోరంగా సాహా క్యాచ్‌లు పట్టి ధోని రికార్డును దాటేసినా బ్యాటింగ్ చెప్పుకోదగ్గ స్థాయిలో చేయలేకపోయాడు. సాహా తొలి ఇన్నింగ్స్‌లో 8 బంతులు ఎదుర్కొని



దకౌటయ్యాడు. రెండో ఇన్నింగ్స్‌లోనూ కీలక సమయంలో 8 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద పెవిలియన్‌కు చేరుకున్నాడు. దీంతో అతని బ్యాటింగ్ ఫామ్‌ను పరిగణనలోకి తీసుకున్న మేనేజ్‌మెంట్ అతని స్థానంలో సీనియర్ వికెట్ కీపర్ పార్థీవ్ పటేల్‌కు అవకాశమివ్వాలని భావిస్తోంది. ఇందులో భాగంగా ప్రాక్టీస్ సెషన్‌లో పార్థీవ్ పటేల్ చాలా సేపు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. 2016లో చివరిసారిగా పార్థీవ్ పటేల్ భారత్ తరుపున మ్యాచ్‌లు ఆడాడు.

శతకంతో మెరిసిన ద్రవిడ్ కుమారుడు

న్యూఢిల్లీ: భారత మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్ కుమారుడు శతకంతో చెలరేగాడు. కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ (కెఎస్‌సిఏ) నిర్వహిస్తున్న బిటిఆర్ కప్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో సమిత్ ద్రవిడ్ 150 పరుగులతో తాను ప్రాతినిధ్యం వహించిన మాల్య అదితి ఇంటర్నేషనల్ స్కూల్‌కి భారీ స్కోరు అందించాడు. వివేకానంద స్కూల్‌తో బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన అదితి జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 550 పరుగులు చేసింది. సమిత్‌తోపాటు కర్ణాటక క్రికెటర్ సుశీల్ జోషి కుమారుడు ఆర్యన్ (146) కూడా శతకం బాదాడు. అనంతరం లక్ష్య ఛేదనలో 138 పరుగులకే వివేకానంద స్కూల్ కుప్పకూలపోయింది. 2016, ఏప్రిల్‌లో బెంగుళూరు యునైటెడ్ క్రికెట్ క్లబ్‌కి ప్రాతినిధ్యం వహించిన సమిత్ ద్రవిడ్ సెంచరీ బాది అందర్నీ ఆశ్చర్యపరిచాడు. 2015, సెప్టెంబర్‌లో జరిగిన అండర్ 12 గోపాలన్ క్రికెట్ ఛాలెంజ్ టోర్నమెంట్‌లోనూ వరుసగా 77 నాటౌట్, 93, 77 పరుగులు చేసి టోర్నీ బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా సమిత్ ఎంపికయ్యాడు. సమిత్‌కు కళ్లు, చేతులకి మధ్య సమన్వయం చాలా బాగుంటుందని....బంతి గమనాన్ని వేగంగా అంచనా వేసి స్మాష్ చేస్తాడంటూ అప్పట్లో ద్రవిడ్ చెప్పుకొచ్చాడు.


ద్రవిడ్ కుమారుడు సమిత్

పాండ్యా భారత్‌కి దొరికిన గొప్ప ఆస్తి

న్యూఢిల్లీ: టీమిండియా ఆల్ రౌండర్ హార్థిక్ పాండ్యాపై దక్షిణాఫ్రికా ఆటగాడు క్లూసెనర్ ప్రశంసల వర్షం కురిపించాడు. కేప్‌టౌన్ వేదికగా జరిగిన తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత టాపార్డర్ పూర్తిగా విఫలమైన వేళ పాండ్యా 93 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడిన సంగతి తెలిసిందే. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో సఫారీ ఓపెనర్లకి వరుస ఓవర్లలో పెవిలియన్‌కు చేర్చాడు. కానీ, 208 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా దక్షిణాఫ్రికా చేతిలో 72 పరుగుల తేడాతో ఓటమి పాలైంది.

ఇరు జట్ల మధ్య రెండో టెస్టు శనివారం సెంచూరియన్ వేదికగా జరగనుంది. ఈ సందర్భంగా క్లూసెనర్ మీడియాతో మాట్లాడుతూ తొలి టెస్టులో టీమిండియా ఓటమి పాలైనప్పటికీ హార్థిక్ పాండ్యా ఇన్నింగ్స్ మాత్రం తనను ఎంతగానో ఆకట్టుకుందని అన్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో పాండ్యా 93 పరుగుల ఇన్నింగ్ అద్భుతం. పాండ్యా బ్యాటింగ్ సూపర్. అతడి




బ్యాటింగ్ వల్ల దక్షిణాఫ్రికా ఒత్తిడిని ఎదుర్కొనేలా చేవాడు. అని అన్నాడు. భారత్ తరుపున అతడు ఎదుగుతున్న తీరు అద్భుతం. హార్థిక్ పాండ్యా దూకుడైన ఇన్నింగ్స్‌తో భారత్ మళ్లీ మ్యాచ్‌లోకి రాగలిగింది. అతని బ్యాటింగ్ అమోఘం. క్రీజులో పాతకుపోయిన దక్షిణాఫ్రికా బౌలర్లు వెనుకంజ వేసేలా చేశాడు. అతను భారత్ జట్టుకి దొరికిన ఆస్తి. బంతితోనూ మెరుస్తూ కెరీర్‌లో మరో అడుగు ముందుకేశాడని పేర్కొన్నాడు. అతను అత్యుత్తమ ఆల్‌రౌండర్‌గా రోజురోజుకి ఎదుగుతున్నాడు.

జట్టు అవసరాలకి అనుగుణంగా కొన్నిసార్లు దూకుడుగా ఆడుతున్నాడు. ఈ క్రమంలో ఒకవేళ ఔటైనా....హార్థిక్‌ని విమర్శించకండి...అలా ఆడమనే ప్రోత్సహించండి. ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు ఆడుతున్నా లేదా భారత జట్టులో ఆడుతున్నా అతడికి మంచి కంపెనీ ఉంది. అతడి చుట్టూ మంచి మనుషులున్నారని క్లూసెనర్ చెప్పుకొచ్చాడు.

రెండో టెస్టులో సఫారీల వ్యూహమిదే

న్యూఢిల్లీ: మూడు టెస్టు మ్యాచ్‌లసిరీస్‌లో భాగంగా భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య సెంచూరియన్ పార్కులో శనివారం (జనవరి 13) నుంచి రెండో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో దక్షిణాఫ్రికా జట్టు కోచ్ గిబ్బన్ రెండో టెస్టులో తమ జట్టు అనుసరించబోయే వ్యూహంపై సూచన ప్రాయంగా చెప్పుకొచ్చాడు. నేను ఫాస్ట్ బౌలింగ్ మైండ్ కలిగి ఉన్న కోచ్‌వి. జట్టులో నలుగురు బౌలర్లను తీసుకున్నప్పటికీ సమానత్వం కలిగేలా చూస్తా. కేప్‌టౌన్‌లో జరిగిన తొలి టెస్టులో నలుగురు సీమర్లతో బరిలోకి దిగిన మా వ్యూహం ఫలించింది. శనివారం ప్రారంభం కానున్న రెండో టెస్టులోనూ ఇదే వ్యూహంతో బరిలోకి దిగుతామని అన్నాడు. నిజానికి సెంచూరియన్ పిచ్ పేసర్ల స్వర్గధామం. తొలి టెస్టులో నలుగురు సీమర్లతో


దక్షిణాఫ్రికా జట్టు కోచ్ గిబ్బన్

ముగ్గురు 140కి పైగా వేగంతో బంతులేశారు. కేప్‌టౌన్ టెస్టు విజయం మాలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. నంబర్‌వన్ జట్టుపై ఆడేప్పుడు చాలా జాగ్రత్త వహించాలి. అన్ని విభాగాలను బ్యాలెన్స్ చేసుకోవాలని గిబ్బన్ తెలిపాడు. స్వదేశంలో మ్యాచ్‌లు ఆడేటప్పుడు మన బలాలను మనం తెలుసుకుని అందుకు తగ్గట్టుగా ఆడాలి. ప్రపంచంలోనే బెస్ట్ టీమ్ అయిన టీమిండియా ఎదుర్కోవాలంటే కొంచెం విభిన్నంగా తమ జట్టు ప్రదర్శన చేయాల్సి ఉంటుందని అన్నాడు. తొలి టెస్టులో గాయపడిన పేసర్ డేల్ స్టెయిన్ స్థానంలో యువ పేసర్ డ్యున్ ఒలివరన్‌ను సెలెక్టర్లు ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. పాదం గాయం కారణంగా స్టెయిన్ ఈ సిరీస్‌లో మిగతా రెండు టెస్టులకు దూరమయ్యాడు. ఒలివర్‌తో పాటు మరో పేసర్ లుంగి కూడా దక్షిణాఫ్రికా జట్టులో చోటు దక్కించుకున్నాడు. తొలి టెస్టులో ముగ్గురు బౌలర్లు 140కెపిహెచ్ వేగంతో బౌలింగ్ వేశారని, దానిని సద్వినియోగం చేసుకున్నామని చెప్పాడు.

స్కియింగ్‌లో చరిత్రను సృష్టించిన ఆంచల్


కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్న అంచల్

హిమాచల్ ప్రదేశ్: స్కియింగ్‌లో అంతర్జాతీయ పతకం సాదించిన తొలి ఇండియన్‌గా మనాలీకి చెందిన అంచల్ ఠాకూర్ చరిత్ర సృష్టించింది. టర్కీలో నిర్వహించిన ఆల్పైన్ ఎజర్డ్ 3200 కప్‌లో ఆంచల్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. నెలలపాటు తాను పడిన కష్టానికి ప్రతిఫలం దక్కిందని ఆంచల్ ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేసింది. ఆమె తండ్రి రోషన్ ఠాకూర్ వింటర్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ జనరల్‌గా పని చేస్తున్నారు. అంతర్జాతీయ స్కియింగ్ పోటీల్లో ఆంచల్ పాల్గొనడం కోసం అవసరమైన మొత్తాన్ని ఆమె తండ్రే భరించారు. స్కియింగ్‌ను క్రీడా మంత్రిత్వ శాఖలోని అధికారులు ఓ క్రీడగా గుర్తించలేదని రోషత్ తెలిపారు. అందువల్ల తమకు కేంద్రం నుంచి నిధులు రాలేదన్నారు. స్కియంగ్‌లో భారత్‌కు తొలి పతకం సాధించిపెట్టిన ఆంచల్‌కు ప్రధాని నరేంద్ర మోడీ, క్రీడల మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ అభినందనలు తెలిపారు.

జో రూట్ ఐపిఎల్ ఆడకపోతే నీకే మంచిది

న్యూఢిల్లీ: ఈ ఏడాది ఐపిఎల్ వేలానికి రూట్ అందుబాటులో ఉండాలని భావిస్తున్నట్లు సమాచారం. మరోపక్క స్టోక్స్ ఐపిఎల్ ఆడొచ్చని ఇంగ్లాండ్, వేల్స్ బోర్డు ఇటీవల ప్రకటన జారీ చేసిన సంగతి తెలిసిందే. యాషెస్ సిరీస్‌లో రూట్ చేతి వేలికి గాయమైంది. 2018లో ఇంగ్లాండ్‌కు బిజీ షెడ్యూల్ ఉంది. ఈ కారణంగానే అతడిని ఐపిఎల్ ఆడొద్దంటూ ఇంగ్లాండ్ జట్టు ప్రధాన కోచ్ ట్రేవర్ బేలిస్ సూచిస్తున్నాడట. కొద్దిరోజుల క్రితం మా ఇద్దరి మధ్య ఐపిఎల్ గురించి చర్చ జరిగింది. నేను ఆడొద్దనే సలహా ఇచ్చాను. తదుపరి టోర్నీల్లో రాణించాలంటే విశ్రాంతి అవసరమని చెప్పాను. రెండేళ్ల నుంచి ఎక్కువ క్రికెట్ ఆడుతున్నాను. వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ ఉంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకునే చెప్పాను. ఫిబ్రవరి, మార్చిలో ఇంగ్లాండ్...ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌తో పరిమిత ఓవర్ల క్రికెట్ ఆడనుంది. ఆ తర్వాత వేసవిలో పాకిస్తాన్, భారత్‌తో సిరీస్‌లు ఆడనుంది.

ఐర్లాండ్‌లో టీ20లు ఆడనున్న భారత మహిళా జట్టు

న్యూఢిల్లీ: భారత జట్టు ఐర్లాండ్ జట్టుతో రెండు టీ20ల్లో పోరాడనుంది. అదీ జూన్ 27, 29 తేదీల్లో అనంతరం ఇంగ్లాండ్ పర్యటన చేయనుంది. డుబ్లిన్‌లోని మాలాహిదె వేదికగా ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. పదేళ్ల తర్వాత మళ్లీ భారత్ ఐర్లాండ్‌లో అడుగుపెట్టనున్న నేపథ్యంలో అప్పట్లో ఆడిన ముక్కోణపు సిరీస్ మ్యాచ్‌ను గుర్తు చేస్తున్నారు ప్రముఖ క్రీడా నిపుణులు. ఆ వన్డే మ్యాచ్‌లో భారత్ ఐర్లాండ్‌ను తొమ్మిది వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించింది. టీ20 మ్యాచ్‌లో అయితే 2009లో ఐసిసి ప్రపంచ కప్ జరుగుతున్న సమయంలో ఆడింది. ఈ నేపథ్యంలో బిసిసిఐ భారత జట్టు క్రీడాకారుల పేర్లను సైతం ప్రకటించింది. వన్డే మ్యాచ్ ఆడనున్న మహిళా జట్టు ఇప్పటికే విడుదల చేసిన బిసిసిఐ కొంచెం ఆలస్యంగా టీ20 మహిళల జట్టును ప్రకటించనుంది. వన్డే మ్యాచ్ దక్షిణాఫ్రికాకు భారత్‌కు మధ్య 2017-2020 సంవత్సరానికిగాను మహిళా జట్టు క్రికెట్ వివరాలిలా ఉన్నాయి.




భారత వన్డే మహిళల జట్టు....
మిథాలీ రాజ్ (కెప్టెన్), హర్మన్‌ప్రీత్ (వైస్ కెప్టెన్), సుష్మావర్మ (వికెట్ కీపర్), ఏక్తా బిస్తి, స్మృతి మంథాన, పూనమ్ యాదవ్, పూనమ్ రౌత్, రాజేశ్వరి గైక్వాడ్, జెమ్మీ రోడ్రిగెస్, జులన్ గోస్వామి, దీప్తి శర్మ, శిఖా పాండే, మోనా మేశ్రమ్, పూజా వస్త్రాకర్, వేద కృష్ణమూర్తి, తనియా బాటియా (వికెట్ కీపర్)

కెర్గోస్ వాళ్లని మనం ఓడించి తీరాలి

నొవాక్ డిజోకొవిక్

న్యూఢిల్లీ: నిక్ కెర్గోస్‌కు నొవాక్ డిజోకొవిక్ సలహాలిస్తున్నాడు. ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్ కోసం కెర్గోస్ తలపడుతున్న నేపథ్యంలో ప్రపంచ స్టార్ టెన్నిస్ క్రీడాకారుడు నొవాక్ డిజోకొవిక్ తన జట్టుకే చెందిన కెర్గోస్‌కు ఫెదరర్, నాదల్‌ను ఓడించే సూచనలిస్తున్నాడు. ఇప్పటికే పందొమ్మిది సార్లు స్విస్ ఛాంపియన్ అయిన రోజర్ ఫెదరర్ మళ్లీ తన సత్తా చూపించుకునేందుకు మెల్‌బోర్న్ వేదికగా జరగనున్న ఈ పోటీలో పాల్గొననున్నాడు. వారం రోజుల్లో మొదలు కాబోతున్న పోటీలకు సిద్ధమవుతున్నందున టెన్నిస్‌లోని మెలకువలను నాదల్, డిజోకొవిక్‌కు వివరిస్తున్నాడు. డిజోకొవిక్ కొద్ది రోజుల ముందు వరకు తన మోచేతి భాగంలో ముందు వైపు గాయం కారణంగా విరామం తీసుకున్నాడు. 22 ఏళ్ల ఆస్ట్రేలియన్ క్రీడాకారుడైన కెర్గోస్ గతేడాది బ్రిస్బేన్ ఇంటర్నేషనల్ విజేత. ఈ పోటీలనుద్దేశించి డిజోకెవిక్‌ను అడగగా వీరిద్దరూ ఆస్ట్రేలియా తరుపున ఫైనల్స్‌లో కలిసి ఆడారు. వారిద్దరూ బాగా రాణించేవాళ్లే. నిక స్వదేశంలో రెచ్చిపోయి ఆడగలడు. అతనితో పాటుగా కొక్కినాకిస్ కూడా అతనితోపాటుగా మంచి ప్రతిభ ఉన్న క్రీడాకారుడే. అయినా ఎవరు చెప్పగలరు. ప్రతి ఒక్కడు తనలో ఉన్న దాన్ని బయిట పెట్టేంత వరకు...? అని



పేర్కొన్నాడు. నేను సిద్ధంగానే ఉన్నా. ఆస్ట్రేలియా టైటిల్ బరిలో ఖచ్చితంగా కప్పు గెలుస్తాననే నమ్మకముందని డిజోకొవిక్ అభిప్రాయపడ్డాడు.

కోల్‌కతాలో ఘనా ఆటగాళ్ల దీనగాథ..!

కోల్‌కతా: ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున ఉన కోల్‌కతాలోని ఫుట్‌బాల్ క్లబ్స్ తరుపున మ్యాచ్‌లు ఆడాలనే కోరికతో భారత్‌కు వచ్చిన ఘనా ఫుట్‌బాల్ ఆటగాళ్లు ఊహించని కష్టాలు ఎదుర్కొంటున్నారు. రిచర్డ్ తెయి అకమియా, టెటి ఫిలిప్ ఆడ్జా అనే ఇద్దరు క్రీడాకారులు గత ఏడాది నవంబర్‌లో ఇక్కడ అడుగుపెట్టారు. స్థానిక ఏజెంట్ వారికి క్లబ్ జట్టులో అవకాశం కల్పిస్తానంటూ నమ్మబలికి 500 డాలర్లు తీసుకుని పత్తా లేకుండా పోయాడు. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్రీడాకారుల సమస్య తెలుసుకుని ఆఫ్రికాకి చెందిన ఓ ఏజెంట్ వారు కోల్‌కతాకి వెళ్లేందుకు సాయం చేశాడు. కానీ...గత రెండు నెలలుగా ఏ క్లబ్ ఈ ఘనా ఆటగాళ్లకి తమ జట్టులో చోటివ్వలేదు. స్వదేశానికి వెళ్లేందుకు డబ్బులు లేకపోవడంతో కోల్‌కతా వీధుల్లోనే ఈ క్రీడాకారులు కాలం వెళ్లదీస్తున్నారు. కనీసం ఒక్క ఛాన్స్ ఇస్తే తమ సత్తా నిరూపించుకుంటామని ఈ ఘనా ఆటగాళ్లు చెప్తున్నా...ఫలితం లేకపోయిందట. మరో వారం రోజుల్లోనే తమ వీసా గడువు పూర్తవుతుందని...ఘనాకి తిరిగి వెళ్లలేకపోతే...స్థానిక పోలీసులు అరెస్టు చేస్తారంటూ వారు ఆందోళన చెందుతున్నారు.

స్వదేశం నుంచి డబ్బులు పంపమని తమ సన్నిహితుల్ని కోరామని...గడువు పూర్తయ్యేలోపు ఇంత దూరం వచ్చిన తమకి కనీసం ఒక క్లబ్ జట్టులోనైనా అవకాశం కల్పిస్తే సంతోషిస్తామని ఘనా క్రీడాకారులు కోరుతున్నారు.


ఘనా ఫుట్‌బాల్ ఆటగాళ్లు అకమియా, టెటి ఫిలిప్ ఆడ్జా

అధికారం ఉంది కదా అని నీ ఇష్టమొచ్చినట్లు చేస్తావా?

వివేక్ పై టిసిఏ ధ్వజం.

హైదరాబాద్: కొన్ని రోజులుగా హెచ్‌సిఏ ఏదో ఒక రకంగా వివాదాల్లో ఉంది. ప్రస్తుతం ప్రభుత్వ సలహాదారు, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) అధ్యక్షుడు జి.వివేక్ పై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టిసిఏ) తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. జిల్లాల్లో క్రికెట్ టోర్నీలు నిర్వహించిన వివేక్...ఆ పేరుతో కోట్ల రూపాయలు దిగమింగారని టిసి ఏ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రటరీ గురువా రెడ్డిలు ఆరోపించారు. బుధవారం హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడిన టిసిఏ ప్రతినిధులు హెచ్‌సిఏ అక్రమాల చిట్టాను సాక్ష్యాలతో సహా బయిటపెట్టారు. మ్యాచ్‌లు నిర్వ హించకుండానే అబద్దాలు చెప్పి...క్రికెట్‌లో ఓన మాలు కూడా తెలియని వివేక్ రాజకీయాలను అ డ్డం పెట్టుకుని హెచ్‌సిఏ అధ్యక్షుడయ్యారు. జిల్లా ల్లో టోర్నమెంట్లు నిర్వహించకున్నా ఆ పని చేసి నట్లు చెప్పుకుని నిధులు కాజేశారు. గత రెండు సంవత్సరాలలో రూ.2కోట్ల నిధులు దారి మళ్లించారు. హెచ్‌సిఏ కార్యదర్శి (శేష్ నారాయణ్) సస్పెన్షన్ విషయంలో నిబంధనలు పాటించలేదు. వెంకటస్వామి పేరు మీద ట్రోఫీ నిర్వహించడానికి హెచ్‌సిఏ జనరల్ బాడీ అను మతి ఉందా...? వివేక్ తన విశాఖ సంస్థ ప్రచారం కోసం క్రికెట్ సంఘాన్ని వాడుకుంటున్నారని లక్ష్మీనారాయణ అన్నారు.

నిజాలు తేలేవరకు పోరాటం ఆపేది లేదు....

తెలంగాణ జిల్లాలన్నీ హెచ్‌సిఏ పరిధిలోకే వస్తా యని వివేక్ మాట్లాడటం విడ్డూరంగా ఉంది. టిసీఏ ఛైర్మన్‌గా మంత్రి ఈటల రాజేందర్, చీఫ్ ప్యా ట్రన్‌గా కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయలు ఉన్నారు. క్రికెట్ కోసం ఇంతగా కష్టపడుతోన్న టిసీఏకి బిసిసిఐ గుర్తింపు విష యంలో హెచ్‌సిఏ అనుమతి అవసరమేలేదు. వివేక్ ఆధ్వర్యంలో హెచ్‌సిఏలో కొనసాగుతోన్న అక్రమపర్వాలపై చట్టపరమైన పోరాటం చేస్తామని గురువారెడ్డి వ్యాఖ్యానించాడు.

క్రీడా సమాఖ్యలకు 'లోధా కమిటీ' గుబులు

'వార్త' క్రీడాప్రతినిధి-తిరుపతి

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ)లో నెలకొన్న పరిణామాల నేపథ్యంలో సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన లోధా కమిటీ దేశ క్రీడా సామ్రాజ్యాన్నే మార్చేసింది. బిసిసిఐలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిన లోధా కమిటీ ప్రభావం ఇతర క్రీడా సమాఖ్యలపై పడుతోంది. ప్రజాప్రతినిధులు, కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులు, కోచ్‌లు, క్రిమినల్స్, 70 ఏళ్లు నిండిన వారు క్రీడా సమాఖ్యల్లో ఉండకూడదని లోధా కమిటీ ఏడాది కిందట సిఫార్సు చేసిం ది. ఈ నేపథ్యంలో బిసిసిఐ అధ్యక్షుడు, కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ సహా అందరూ పదవులు కోల్పోవాల్సి వచ్చింది. తొలుత పదవుల నుంచి తప్పుకోవడానకి అనురాగ్‌తో సహా పలువురు బిసిసిఐ పెద్దలు నిరాకరంచారు. అయితే సుప్రీం కోర్టు కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించడంతో కోర్టుకు క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది. లోధా కమిటీ సిఫార్సులు అమలు కావడంతో పదవులను నుంచి తప్పుకున్నారు. ఈనేపథ్యంలో అన్ని క్రీడా సమాఖ్యల్లో లోధా కమిటీ సిఫార్సులను అమలు చేయాలని పలువురు అంతర్జాతీ క్రీడాకారులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. మరో పక్క లోధా కమిటీ సిఫార్సులు అమలయ్యేలా చూడాలని గత ఏడాది మే 30న రాజస్థాన్ హైకోర్టులో ప్రతీక్ కస్లీవాల్ పిటిషన్ దాఖలా చేశారు. దీంతో జెస్టీస్ జయనేంద్రకుమార్ రంకా పిటిషన్‌ను విచారణకు స్వీకరించి లోధా కమిటీ సిఫార్సులు సబబేనని పేర్కొన్నారు. ఈనేపథ్యలో జులై 21 అన్ని క్రీడా సమాఖ్యల్లో లోధా కమిటీ సిఫార్సులు అమలు చేయాలని తీర్పు చెప్పారు. దీంతో లోధా కమిటీ సిఫార్సులు ఏ క్షణంలో అయినా అమలయ్యే సూచనలు కన్పిస్తున్నయి. జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడా సమాఖ్యల్లో లోధా కమిటీ గుబులు పట్టుకుంది.

రాష్ట్రంలో 80 శాతం ఖాళీ

రాష్ట్రంలో లోధా కమిటీ సిఫార్సులు ఖచ్చితంగా అమలైతే 80 మంది కొలవుల నుంచి తప్పుకోవాల్సి వస్తుంది. ఎక్కువ శాతం మంది కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులు జిల్లా , రాష్ట్ర సంఘాలతో పాటు జాతీయ సమాఖ్యలకు నేతృత్వం వహిస్తున్నారు. దీంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపిలు వివిధ క్రీడా సంఘాలకు అధ్యక్ష కార్యదర్శులుగా కొనసాగుతున్నారు. కొన్ని సంఘాల్లో నేర చరితులు కూడా కొలువు తీరగా, 70 ఏళ్లు పైబడిన వారిలో పున్నయ్య చౌదరి (బాడ్మింటన్), రమణారావు (వాలీబాల్), కోదండరామయ్య (ఒలింపిక్), నిరంజన్‌రెడ్డి (హాకీ) వంటి వారు తప్పుకోవాల్సిందే. మరో పక్క జిల్లా, రాష్ట్ర సంఘాల్లో ప్రజాప్రతినిధుల జాబితా భారీగానే వుంది. మూడు దశాబ్దాల పాటు క్రీడా సంఘాలను అంటి పెట్టుకున్నావారు కోకొల్లలు.

క్రీడా సంఘాల్లో కోచ్‌ల కిరికిరి

క్రీడా సంఘాల్లో కోచ్‌లు, శాప్, శాయ్ అధికారులు ఉండ కూడదనే నిబంధన ఉంది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో శాప్ డిడిగా పనిచేసిన నరసింగమ్ రెడ్డి ఒలింపిక్ ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేయడంతో అప్పటి ప్రభుత్వం కోచ్‌లు క్రీడా సంఘాల్లో ఉండకూడదని జిఓ జారీ చేసింది. దీంతో ఆయన తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. బెంగళూరు 'శాయ్' ప్రాంతీయ కార్యాలయంలో అకౌంటెట్‌గా పనిచేస్తూ ఆంధ్ర కబడ్డీ సంఘం కార్యదర్శిగా ఉన్న కెవిఎన్ నాంచారయ్య పదవినుంచి తప్పుకున్నారు. అయితే ఇప్పటికీ కొంతమంది 'శాప్' కోచ్‌లు క్రీడా సంఘాల్లో అనధికారంగా చలామణి అవుతూ ఇతరుల పేర్లు సూచిస్తున్నారు. ఆయా డిఎస్‌ఎల్లో గుర్తింపు కోసం నమోదైన దరఖాస్తుల్లో స్పష్టంగా వెల్లడవుతోంది. ప్రభుత్వ ఉద్యోగులు సైతం తమ పేర్లు అధికారిక రికార్డుల్లోఅధ్యక్ష, కార్యదర్శులుగా నమోదు కాకుండా జాగ్రత్త పడుతున్నారు. కోచ్‌ల విషయానికి వస్తేమొదట'బాయ్' ఛీప్ కోచ్, తెలంగాణా బాడ్మింటన్ కార్యదర్శి గోపీచంద్‌పై వేటుపడనుంది.

క్రీడా సంఘాల సారథులు పిఇటిలే

రాష్ట్రంలో వివిధ క్రీడా సంఘాలకు సారథులుగా ప్రాతినిథ్యం వహిస్తున్నది మాత్రం పిఇటిలే. ఒక్కో పిఇటి ఐదారు క్రీడాసంఘాలకు నేతృత్వం హిస్తుండడం గమనార్హం. పైగా ఎవరు దిక్కులేరనే విధంగా దశాబ్దాల తరబడి కుర్చీలను అంటిపెట్టుకున్న వారు కోకొల్లలున్నారు. శ్రీకాకుళం నుంచి కర్నూలు వరకు క్రీడా సంఘాల్లో పిఇటిల హవా కొనసాగుతోంది. కార్యదర్శి రెండు పర్యాయాలు, అధ్యక్షుడు మూడు పర్యాయాలకు మించి పదవుల్లో ఉండకూడదని లోధా కమిటీ స్పష్టంగా పేర్కొంది. అయినప్పటికీ ఏ ఒక్కరిలో స్పందన లేక పోవడం దురదృష్టకరం. వీరే కాదు అత్యున్నస్థాయి పదవుల్లో కొనసాగుతున్న ఐఎఎస్, ఐపిఎస్ అధికారులదీ ఇదే తీరు కావడం విశేషం. ఇక ప్రజా ప్రతినిధుల వైఖరి పలు విమర్శలకు దారితీస్తోంది. ఇందుకు రాష్ట్ర ఒలింపిక్ సంఘం నిలువుటద్దం పడుతోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.